కమ్యూనిజం

జనవరి 1984

ఇందిరాగాంధీ - భారతదేశ వామపక్షాలు

యూరో మిసిలీలు -
యూరప్ ప్రజల ప్రతిఘటన

సిద్ధాంత, మనస్తత్వ రంగాలలో పోరాటం

శంకర - కాంట్ - సార్త్రే

కళలు - మార్క్సిజం

.... ఇంకా దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్, క్యూబా, బెల్జియం, లెబనాన్, పోర్చుగల్ దేశాల కమ్యూనిస్టు పార్టీ నాయకుల వ్యాసాలు, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం సమాచారం వగైరా ....

Ci

M. Ramakrishnaiah
KRSA101M135

కమ్యూనిజం

సంపుటి : 9 ★ జనవరి 1984 ★ సంచిక : 9

ఈ సంచికలో....

మా మాట – సంపాదకీయం

శ్రీమతి గాంధీ – భారతదేశ వామపక్షాలు —నీలం రాజశేఖరరెడ్డి

సిద్ధాంత, మనస్తత్వరంగాలలో పోరాటం —వై. విజయకుమార్

యూరో మిసైల్లు వద్దు ! – యూరప్ ప్రజల ప్రతిఘటన
—ఈడ్పుగంటి నాగేశ్వరరావు

కమ్యూనిస్టులు – యుద్ధ వ్యతిరేక పోరాటం —వి. జగ్లాడిన్

కౌంట్ – సార్త్రె – శంకర —ఏటుకూరి బలరామమూర్తి

శాంతి కొరకు పోరాడవలసిన ఆవశ్యకత —లూయీ వాన్ గెయిదో

బెదిరింపు వైఖ్యం నుండి వచ్చి దురాక్రమణకు రాండాల్ఫో బినేగస్
—లూయీ ఆర్లండో కొరలెస్

విజయం కోసం ఐక్యత రిగ్‌బెరోలు లోపెజ్

కమ్యూనిస్టు ఉద్యమ మూలకందం (కమ్యూనిస్టు లీగు సూత్రాలు - ఇతర రికార్డులు) —ప్రొఫెసర్ మార్టిన్

పెట్టుబడిదారీ దేశాలలో నిరుద్యోగ సమస్య

శాంతి, ప్రగతులకు కళాసేవ చేయాలి —మికిస్ థియోడరాకిస్

నువ్వు అరెస్టయితే – కామ్రేడ్ —అంటోనియో వయాస్ కారెంకో

విముక్తి పోరాటాల మధ్య —మోసెస్ మాభిదా

క్యూబా : కార్మికవర్గ అధికారంలో పావు శతాబ్దం
—రావుల్ వాలెస్ వీవ

లెబనాన్‌లో సామ్రాజ్యవాదుల జోక్యం

ప్రజా విశ్వాసాన్ని చూరగొనడం —జోహాన్ తనీస్

విడి ప్రతి – రూ. 1–50 పైసలు

సంవత్సర చందా – రూ. 15/-

★

సంపాదక వర్గం :

వై. విజయకుమార్

తమ్మారెడ్డి సత్యనారాయణ

ఈడ్పుగంటి నాగేశ్వరరావు

మా మాట

ఔనన్నా కాదన్నా నేడు రెండు ప్రపంచ వ్యవస్థ లున్నాయి.

ఒకటి పెట్టుబడిదారీ సామాజిక వ్యవస్థ. ఇది దోపిడీ వ్యవస్థ—ప్రధాన ఉత్పత్తి సాధనాలన్నీ కొంతమంది పెట్టుబడిదారుల సొంత ఆస్తి. అశేష ప్రజా సామాన్యం తమ శక్తిని రోజు వేతనానికి వీరికి అమ్ముకుంటేగాని బ్రతకలేని స్థితి. అందుకే యీ వ్యవస్థలో ఒకవైపున కొద్దిమంది చేతుల్లో పోగుపడిన అంతులేని సంపద. మరొక వైపున కోటానుకోట్ల ప్రజలు తిండికి, గుడ్డకి, గూడుకు నోచుకోని దుస్థితి. ఆ ఏటి కాఏడు ఉధృతమయ్యే ఆర్థిక సంక్షోభం. శంఖావృత్తంగా పెరిగే నిరుద్యోగం. పైకి పెరగడమే గాని, కిందికి దిగిరాని ధరలు. సామాన్య ప్రజలను పీడించే కరువులు, కాటకాలు, అంటు జాడ్యాలు, అనారోగ్యం—ఒక్కటేమిటి. సమాజానికే అంతుదొరకని రుగ్మత. ఈ రుగ్మతకు మూలమేమిటి, సమస్యలు పరిష్కారం కాకపోవడానికి కారణాలేమిటి, యీ వ్యవస్థను ఎలా మార్చాలి అనే విషయాలను శాస్త్రీయంగా పరిశోధించి వివరిస్తుంది యీ పత్రిక.

'రెండవది సోషలిస్టు వ్యవస్థ— ఇక్కడ దోపిడీకి తావులేని వ్యవస్థ. మానవుడు మానవుడుగా జీవించగల వ్యవస్థ. ఇక్కడ ఉత్పత్తి సాధనాలన్నీ ప్రజల సొత్తు. ప్రజల కోసం సమాజం, సమాజం కోసం ప్రజలు. ఉత్పత్తి శక్తులు నిరంతరాయంగా అభివృద్ధిచెందుతూ దానితోపాటు ప్రజల జీవనస్థాయి ఆ ఏటి కా ఏడు పెంపొందుతూ ప్రజలందరూ సుఖంగా ఉండే వ్యవస్థ. నిరుద్యోగం లేదు. కరువులు కాటకాలు లేవు. సమాజంలో అసూయ, కార్పణ్యం, ద్వేషాలకు తావులేని స్థితికై కృషి జరుగుతున్నది. నవ్య సమాజ నిర్మాణంలో సమస్య లెదురైనా శాస్త్రీయ

దృక్పథంతో పరిశీలించి పరిష్కారం చేయబడతాయి. ప్రస్తుతం 16 దేశాలలో అమలులో ఉన్న సోషలిజం సాధించిందేమిటి, అవి ఎదుర్కొనే సమస్యలేమిటి, వాటినెలా పరిష్కరిస్తున్నారు అనే విషయాలను విశ్లేషించి మీ ముందుంచుతుంది యీ పత్రిక. శాస్త్రీయ సోషలిస్టు సిద్ధాంతాన్ని అనవరతం ప్రచారం చేస్తుంది.

పై రెండు ప్రపంచాలతో పాటు నేడు మూడో ప్రపంచ మొకటి ఆవిర్భవించింది. ఈ ప్రపంచంలో అనేక వర్ధమాన దేశాలున్నాయి. వీటిలో కొన్ని సోషలిస్టు దిశలో ప్రయాణం చేయ సంకల్పించినవి. కొన్ని పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించ దలచుకున్నవి. అందులో కొన్ని స్వతంత్ర ఆర్థికాభివృద్ధిని సాధించదలచుకొన్నవి ఉన్నాయి. వీటిలో అత్యధిక భాగం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నూతన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోసం పోరాడుతున్నాయి. ఈ దేశాల విభిన్న సమస్యలను కూడా యీ పత్రిక ప్రతిబింబిస్తుంది.

నేడు సామ్రాజ్యవాదం, ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచాన్ని అణుయుద్ధం అంచులకు నెడుతూంది. సర్వవినాశకరమైన అణుయుద్ధమా శాంతియా అనేది నేడు ప్రపంచ ప్రజల ఎదుటనున్న జీవన్మరణ సమస్య. సామ్రాజ్యవాదుల యుద్ధోన్మాద చర్యలను ఎండగట్టి ప్రజానీకంలో శాంతి సమర చైతన్యాన్ని రగిలించి శాశ్వత శాంతి సాధన కృషికి దోహదం చేస్తుంది యీ పత్రిక. ఇక మన దేశంలో స్వాతంత్ర్యానంతరం బూర్జువా పాలకవర్గం పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మాణానికి పూనుకుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో సహజంగా ఉండే అన్ని లక్షణాల వలన మన ప్రజల మౌలిక సమస్యలేవీ పరిష్కారం కావడం లేదు. సోషలిజం నిర్మాణం తప్ప మరొక మార్గమేదీ మన ప్రజల మౌలిక సమస్యలను సంతృప్తికరంగా, శాశ్వతంగా పరిష్కరించలేదని నిత్యం ప్రచారం చేస్తుంది యీ పత్రిక. ప్రజలలో సోషలిస్టు చైతన్యాన్ని కలిగించి సోషలిస్టు విప్లవోన్ముఖులను చేసేందుకు సోషలిజంను సాధించేందుకు కంకణం కట్టుకుని కృషి చేస్తుంది యీ పత్రిక.

ఈ కృషిలో అభ్యుదయ కాముకులు ప్రజాస్వామ్యవాదులు, సోషలిజం అభిమానులు మాతో సహకరించి యీ పత్రిక అన్ని విధాలా జయప్రదంగా నిర్వహించేందుకు తోడ్పడతారని ఆశిస్తున్నాము.

—సంపాదకవర్గం

శ్రీమతి గాంధీ - భారతదేశ వామపక్షాలు

శ్రీ ఎన్. రాజశేఖరరెడ్డి

శ్రీమతి ఇందిరాగాంధీ ఎంతగా బుకాయిస్తున్నప్పటికీ రానున్న ఎన్నికలు, అనేక రాష్ట్రాలలో అనుమానాస్పదంగా ఉన్న ఆమె పార్టీ విజయావకాశాలు ఆమె ఆలోచనా ధోరణిని ప్రభావితం చేస్తున్నాయన్నది స్పష్టం. ఆమె తీసుకునే ప్రతి చర్యా, చెప్పే ప్రతి మాటా దీనినే సూచిస్తాయి.

ఇది యింతవరకే చూస్తే పెద్ద అభ్యంతరకరమైనదిగా కనిపించదు. ఒక రాజకీయపార్టీ నాయకురాలిగా, ముఖ్యంగా అనేక దశాబ్దాలుగా రాజకీయ గుత్తాధికారాన్ని అనుభవించి, క్రమంగానే అయిన ఒక రాష్ట్రం తర్వాత మరో రాష్ట్రంలో దానిని కోల్పోతున్న పార్టీ నాయకురాలిగా యిది అసహజం కాదని [illegible]ుంది. తన పాలనను సమర్థించుకోవడానికి, తన పార్టీ ఎన్నికల విజయావకాశాలను [illegible]రుగుపరచుకోవడానికి ఒక రాజకీయపార్టీ నాయకురాలిగా శ్రీమతి గాంధీకి ఖచ్చితంగా ప[illegible] వుంది.

అయితే, ఎంతో అభ్యంతరకరమైన దేమంటే తనకూ, వామపక్ష ప్రజాతంత్ర ప్రతిపక్షాలకూ మధ్యగల తేడాను చూపించడానికి ఆమె ఎంచుకొన్న సమస్యలు. ఆమె కేవలం మితవాద పార్టీలను మాత్రమే ఎదుర్కొంటున్నట్లయితే జాతీయ భద్రత, ఐక్యత సమస్యలపై, అలీన విధానం, విదేశాంగ విధానం, సోవియట్ యూనియన్‌లో, సోషలిస్టు శిబిరంలోని యితర దేశాలతో మైత్రి వంటి విషయాలలో ఆమె వాదనలకు ఎంతో బలమైన ప్రాతిపదిక వుండేది. ఈ సమస్యలపై ఆమె వైఖరి స్థూలంగా భారత ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుంది. కాబట్టి మితవాద పార్టీలపై ఆమె సాగించే దాడికి సర్వత్రా ఆమోదం లభించి వుండేది. జాతీయ భద్రతకు, సమగ్రతకు ముప్పుతెచ్చిపెట్టే అభివృద్ధి నిరోధక, సామ్రాజ్యవాద అనుకూల అభిప్రాయాలు గల పార్టీలు, రాజకీయ వర్గాలు, వ్యక్తులు మన దేశంలో ఉన్నారనడంలో ఎలాంటి సందేహంలేదు. ఈ ధోరణిని అత్యంత నగ్నంగా ప్రదర్శించేది బి. జె. పి. మాత్రమే. అయినా యితర బూర్జువా పార్టీలు, శక్తులలో కూడా ఈ రకమైన అభిప్రాయాలను వ్యక్తంచేసే వర్గాలు వున్నాయి. ప్రతిపక్షం

లపబడేది ఈ రాజకీయ పంథాను కలిగివున్న వారితోనే కూడివున్నట్లయితే శ్రీమతి గాంధీ విమర్శలు, దాడులు ఎంతో విశ్వసించదగినవిగా వుండేవి.

అందువల్లనే భారత రాజకీయ క్షితిజం ఒకవైపు శ్రీమతి ఇందిరాగాంధీ మరో వైపు మితవాద అభివృద్ధి నిరోధకులతో కూడివున్నట్లుగా చిత్రించడానికి శ్రీమతి గాంధీ, ఆమె మద్దతుదారులు ఎంతో కష్టపడుతున్నారు.

సామ్రాజ్యవాద అనుకూల శక్తులది పైచేయి అయ్యే ప్రతిదాన్ని, జాతీయ విచ్ఛిన్నానికి దారితీసే అభివృద్ధినిరోధకుల పాలన నెదుర్కొనే ప్రతిదాన్ని నిరోధించ గల ఏకైక శక్తి శ్రీమతి గాంధీని, ఇందిరాకాంగ్రెస్ మాత్రమేనని చెప్పుకోవడానికి పరిస్థితిని యిలా అవాస్తవికంగా చిత్రించడం వారికి తప్పనిసరి అవుతున్నది.

శ్రీమతి ఇందిరాగాంధీ, ఆమె మద్దతుదారులు చేసే ప్రసంగాలన్నింటిలో ఈ విదేశీ, స్వదేశీ ప్రజలందరి బుర్రలలోకి ఎక్కించడానికి ప్రయత్నిస్తారు. భారత రాజకీయ పరిస్థితికి సంబంధించి ఈ అంచనా వాస్తవ పరిస్థితిని ప్రతిబింబిస్తున్నట్లయితే భారత్ ఈ పాటికి అత్యంత వినాశకర స్థితికి ఎంతో చేరువలో వుండేది. ఎందుకంటే ఇందిరా కాంగ్రెస్ వెనుక ఉన్నది కేవలం 40 శాతం ఓటర్లు మాత్రమే.గనుక. మిగిలిన 60 శాతాన్ని సామ్రాజ్యవాదం వైపు ఉన్నట్లు భావించాలి. కాని, అదృష్టవశాత్తు, యిది వాస్తవం కానేకాదు.

భారత్‌లో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమానికి, సోవియట్ యూనియన్ పట్ల సౌహార్ద భావాలు, జాతీయ ఐక్యత విషయంలో ప్రజల చైతన్యానికి ఇందిరా కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహిస్తున్న దానికంటే ఎంతో విస్తృతమైన ప్రజా తోడ్పాటు ఉంది. సోవియట్ యూనియన్‌తో మన మైత్రి ఒక రక్షణ కవచం వంటిదని, భారత్ గతంలో దీనిపై ఆధారపడిందని, భవిష్యత్తులో కూడా ఆధారపడదగినదన్న వాస్తవాన్ని విశ్వసించని వారు భారత్‌లో బహు కొద్దిమంది మాత్రమే అమెరికా సామ్రాజ్యవాదాన్ని భారత మిత్రునిగా అతి కొద్దిమంది మాత్రమే భావిస్తారు. యిది మన ప్రజలలో గత మూడు దశాబ్దాలుగా స్వానుభవంలో అనేక దశాబ్దాల ప్రజాపుద్యమాల క్రమంలో రూపుదిద్దుకున్న చైతన్యం. ప్రజలను చైతన్యవంతులను చేసిన ఈ క్రమంలో కమ్యూనిస్టుల పాత్ర అధికతర ప్రాధాన్యత గలిగినటువంటిది.

వామపక్షాలు మొత్తంగా, ముఖ్యంగా భారత కమ్యూనిస్టుపార్టీ (సి. పి. ఐ) ఎల్లప్పుడూ మన దేశ విదేశాంగ విధానాన్ని బలపరుస్తు ఉంది. అందులో కొంత ఊగిసలాటలు, తటపటాయింపుల ధోరణినే విమర్శిస్తున్నది. ఉదాహరణకు ప్రపంచ ఉద్రిక్తతలకు "రెండు అగ్రరాజ్యాలు" కారణమని భారత ప్రభుత్వ నాయకులు చేసే ప్రసంగాలు ఈ ధోరణిని శ్రీమతి గాంధీ త్రోసివేసేటట్లు "కేవలం పెదవులపై నుండి

వచ్చే మాటలు" కావు యివి. లేదా ఇందిరాకాంగ్రెస్ ప్లీనరీ సమావేశ రాజకీయ తీర్మానం ఆలపించినట్లుగా "విపత్కరమైన అంతర్జాతీయ వాతావరణాన్ని, అస్థిరీకరణ ప్రమాదాన్ని" అర్థం చేసుకోవడంలో వామపక్షాలు విఫలం కావడమూ కాదు. విపత్కరమైన అంతర్జాతీయ వాతావరణానికి, అస్థిరీకరణ కుట్రలకు కారణభూతమైన నేరస్థునిగా అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఒక్కసారి కూడా పేరుపెట్టి విమర్శించని ఈ తీర్మానం వామపక్ష పార్టీలు రానున్న ప్రమాదాన్ని అవగతం చేసుకోవడం లేదని ఆరోపించడం ఆశ్చర్యకరమైన విషయం.

ఇందిరాగాంధీ నాయకత్వాన భారత ప్రభుత్వ విదేశాంగ విధానం మూలంగా శాంతినికోరే, అలీనవిధానాన్ని అనుసరించే, సోషలిస్టుదేశాలతో మైత్రిని కాంక్షించే విధానం అన్న విషయాన్ని వామపక్ష పార్టీలు ఎన్నడూ నిరాకరించలేదు నిరాకరించవు.

అయితే ప్రభుత్వ విధానానికి మద్దతుని మాత్రమే ప్రకటించి ఆ తర్వాత మౌనంగా వున్నట్లయితే సి. పి. ఐ. వామపక్ష పార్టీలో తమ కర్తవ్యాలను విస్మరించినట్లే అవుతుంది. శ్రీమతి గాంధీ, ఇందిరా కాంగ్రెస్ ఈ విధానాన్ని ప్రభుత్వ స్థాయికి మాత్రమే పరిమితం చేయాలనుకుంటున్న విషయం ఈ పార్టీలకు తెలుసు. అణుయుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా ఈ ముప్పుతెచ్చిపెడుతున్న అమెరికా సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించడంద్వారా ఈ విధానాన్ని ప్రజలలోకి తీసుకెళ్ళడానికి ఇందిరా కాంగ్రెస్ నాయకులు యిష్టపడటం లేదు. శాంతి కోసం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడే అన్ని వామపక్ష ప్రజాతంత్ర పార్టీలను, సంఘాలను నిలుపుకోవడంద్వారా దీనిని ఒక జాతీయ విధానంగా రూపొందించడం వారికి యిష్టం లేదు. దీనిని ప్రత్యేకంగా వారి పార్టీయొక్క పరిధిగా మాత్రమే వుంచుకోవాలని వారు కోరుకుంటున్నారు. యుద్ధము - శాంతి వంటి ముఖ్యమైన సమస్యలపట్ల అసలు లక్ష్యానికే హానికల్గించే అలాంటి సంకుచిత ఒంటెత్తు పోకడతో కూడిన వైఖరి వారినేమి బాధించదు. శాంతికాముకులుగా, అలీన విధానాన్ని విశ్వసించేవారుగా తాము మాత్రమే గుర్తించబడాలని వారు కోరుకుంటున్నారు. సి. పి. ఐ., యితర వామపక్ష ప్రజాతంత్ర పార్టీలతోసహా ప్రతిపక్షాలనన్నింటిపై కనీసం ఈ కీలకమైన సమస్యలపట్ల ఉదాసీన వైఖరిని కలిగివున్నారనే ముద్ర అయినా వేయాలని వారి ఉద్దేశం. యుద్ధాలు-శాంతి, జాతీయ ఐక్యత, భద్రత వంటి సమస్యలను కూడా ఇందిరా కాంగ్రెస్‌కు ఎన్నికల విజయాలను సాధించి పెట్టేందుకు వుపయోగించుకోవాలని కోరుకుంటున్నారు.

శాంతికోసం ఇందిరా కాంగ్రెస్ ఎన్నడూ ఏలాంటి వుద్యమాన్ని నిర్వహించదని, లేదా ఈ సమస్యపై ప్రజలను సమీకరించదనేది వాస్తవం. బహిరంగ సభలలో ఈ సమస్యలను ప్రస్తావించే ఏకైక కాంగ్రెస్‌వాది శ్రీమతి గాంధీ

మాత్రమే. ఆమె కూడ ఈ ముప్పు ఎటునుండి వస్తున్నదన్న విషయాన్ని ఎంతో అస్పష్టంగా, పరోక్షంగా, కొన్నిసార్లు వామపక్షాలపై దాడిచేయడానికి ప్రస్తావిస్తారు. ఇందిరా కాంగ్రెస్ ఒక సంస్థగా ప్రపంచ భద్రతకు, అలాగే మన దేశ భద్రతకు అమెరికా సామ్రాజ్యవాదం నుండి వస్తున్న ముప్పును ఏనాడూ ప్రజల వద్దకు తీసుకెళ్ళలేదు. ఈ విషయమై ఆ పార్టీ ఒక్క ప్రదర్శనగానీ, బహిరంగ సభగానీ నిర్వహించినట్లు ఎవ్వరూ వినలేదు.

యుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా, దానిని ప్రపంచ ప్రజానీకంపై రుద్దడానికి ప్రయత్నిస్తున్న వారికి — అంటే అమెరికా సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా నిరంతర ఉద్యమాన్ని సాగిస్తున్నది సి. పి. ఐ., యితర వామపక్ష పార్టీలు. 1983 సెప్టెంబరు 1 వ తేదీన డబ్ల్యు. ఎఫ్. టి. యు. పిలుపుపై తిరిగి నవంబరు 7 వ తేదీన (రష్యన్ విప్లవ వార్షికోత్సవంనాడు) దేశవ్యాపితంగా వందలాది కేంద్రాలలో బహిరంగసభలు నిర్వహించబడ్డాయి. పరిస్థితి తీవ్రతను ప్రజలకు వివరించడం జరిగింది. గత ఏడాది జరిగిన బ్రహ్మాండమైన ప్రజాప్రదర్శనాలలో పదుల సంఖ్యలో కేంద్రాలలో అనేక లక్షలమంది పాల్గొన్నారు. వాటన్నింటిలో అతి పెద్ద ప్రదర్శన 1982 అక్టోబరు 4 వ తేదీన ఢిల్లీలో జరిగిన శాంతి మహా యాత్ర. యిందులో అయిదు లక్షల మందికిపైగా పాల్గొన్నారు. యిక్కడ ఒక విషయం చెప్పాలి. ఈ ప్రదర్శన ఏ రకంగాను భారత ప్రభుత్వానికి వ్యతిరేకమైంది కాకపోయినప్పటికీ ప్రదర్శనకు ప్రభుత్వం అవరోధాలను కల్పించింది. అనేక వందలమంది ప్రదర్శకులను అరెస్టు చేసింది కూడా. వీటినిబట్టి చూస్తే శాంతి, సామ్రాజ్యవాద వ్యతిరేక విధానాలను ప్రభుత్వ స్థాయినుండి ప్రజలవరకు కూడా తీసుకెళ్ళడానికి ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం యిష్టపడదనే నిర్ధారణకు రావాల్సి వస్తుంది. వీటిని ఇందిరా కాంగ్రెస్ ఎన్నికలకోసం వాడుకోవాలనుకోవడం దీనికి కొంత కారణం కాగా, ఈ ఉద్యమాలు చైతన్యవంతమైన సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలుగా రూపొందడం ఇందిరా కాంగ్రెస్‌కు యిష్టంలేకపోవడం మరికొంత కారణం.

ఈ ఏడాది మళ్ళీ ఎనిమిది వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు డిసెంబరు 26 న సమావేశమై అణ్వాయుధ ప్రమాదానికి వ్యతిరేకంగా, అమెరికా సామ్రాజ్యవాదులు పెచ్చరిల్లిన యుద్ధోన్మాదాన్ని బహిర్గతంచేస్తూ దేశవ్యాపితంగా ప్రజా ప్రదర్శనలు జరపాలని పిలుపునిచ్చాయి. ఢిల్లీలో, రాష్ట్ర రాజధానులలో, యితర ప్రధాన పట్టణాలలో వీటిని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగింది.

ఈ సమస్యపై వామపక్ష పార్టీల కార్యక్రమాలను చూస్తే, అంతర్జాతీయ పరిస్థితి దీవులను అర్థంచేసుకోవడంలో అవి విఫలమయినట్లు కనిపిస్తుందా ? ఖచ్చితంగా కాదు.

మరి శ్రీమతి గాంధీ అలాంటి ఆరోపణను ఎందుకు చేస్తున్నారు? ఎందుకంటే ఆమె దృష్టిలో భారత కమ్యూనిస్టు పార్టీ, వామపక్ష పార్టీలు ఆమె పార్టీకి, ప్రభుత్వానికి లొంగివుండి ఆమె మెప్పును పొందేందుకు ఆమె ప్రభుత్వం అనుసరించే కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక, రైతాంగ వ్యతిరేక, స్వార్థపర శక్తుల అనుకూల విధానాలతోసహా ఆమె విధానాలను, కార్యక్రమాలను అన్నింటినీ బలపరచాలి.

సహజంగానే సి. పి. ఐ., యితర వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు ఆ పని చేయవు.

అయినప్పటికీ, ఈ పార్టీలు ఇందిరా కాంగ్రెస్ ఉమ్మడి వైఖరిని తీసుకోదగిన అంశాలు కూడా వున్నాయి. వీటిలో విదేశాంగ విధానం, జాతీయ సమగ్రత, జాతీయ రక్షణ, సామ్రాజ్యవాద వ్యతిరేకత మన దేశాన్ని చక్రబంధంలో యిరికిస్తున్న సామ్రాజ్యవాదుల కుట్రలకు వ్యతిరేకత, సోవియట్ యూనియన్‌తో మైత్రి మొదలైనవి కొన్ని. ఈ సమస్యలపై జాతీయ ఏకాభిప్రాయం (మితవాద పార్టీలు మినహా) సాధించడం ఖచ్చితంగా సాధ్యమే, వాంఛనీయం కూడా. అలాంటి ఏకాభిప్రాయం వస్తే వాటిని అంతర పార్టీ వివాదాల పరిధినుండి వేరుచేయవచ్చు. రాజకీయ, ఎన్నికల పోరాటాలు యితర ఆంతరంగిక, ఆర్థిక విధానాలపై మాత్రమే సాగించుకోవచ్చు.

ఖచ్చితంగా అందువల్లనే జాతీయ ఏకాభిప్రాయం కోసం బొంబాయి ఎ.ఐ.సి.సి. సమావేశాలలో శ్రీమతి గాంధి పిలుపు నిచ్చినప్పుడు మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు వెంటనే దానికి అనుకూలంగా ముందుకొచ్చారు. మరి కొందరు కూడా అదే వైఖరిని తీసుకున్నారు. కానీ ఆ వైఖరి నుండి వెనక్కి వెళ్ళింది శ్రీమతి గాంధీయే. ఆర్. కె. కరంజియా కిచ్చిన యింటర్వ్యూలో జాతీయ ఏకాభిప్రాయ సాధనకోసం ప్రతిపక్ష పార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు ఆమె స్పష్టంగానే విముఖతను ప్రకటించారు.

దీనిలో ఆమె అలాంటి ఏకాభిప్రాయాన్ని కోరుకోవడం లేదని తేలిపోయింది. ఆమె పార్టీని దేశాన్ని రక్షించే ఏకైక సంస్థగా ప్రజల ముందుంచడమే ఆమె లక్ష్యం. దాని నుండి ఎన్నికల రంగంలో సానుకూల ఫలితాలను పొందే సంకుచిత లక్ష్యాన్ని ఆమె కలిగివున్నది.

శ్రీమతి గాంధీ యిప్పుడు ప్రాంతీయతత్వం, జాతీయ సమగ్రతలకు ముప్పు వంటి నినాదాలను నిత్యం వల్లిస్తున్నారు. దీనిని ఆమె తన ఎన్నికల ప్రచారంలో చివరకు వామపక్ష ప్రజాతంత్ర పార్టీలకు వ్యతిరేకంగా కూడా ఒక ముఖ్యమైన అంశంగా చేయాలని భావిస్తున్నట్లు వినిపిస్తున్నది. చివరకు ప్రతిపక్ష నాయకుల

శ్రీనగర్ సమావేశం నిజమైన ఫెడరల్ సూత్రాల ప్రాతిపదికగా కేంద్ర-రాష్ట్ర సంబంధాల పునర్వ్యవస్థీకరణకు చేసిన ప్రతిపాదనలను కూడా దేశ విచ్ఛిన్నానికి పిలుపు నివ్వడంగా ముద్రవేస్తున్నారు. కేంద్రంలో తన చేతుల్లో ఎక్కువ అధికారాలను కేంద్రీకరించి పెంచుకోవాలనే దుర్బుద్ధిలో ఆమెకు ఆరోగ్యకరమైన ఫెడరల్ సూత్రాలు కూడా విచ్ఛిన్నకరమైనవిగా కనిపిస్తున్నాయి. (ఫెడరల్ సూత్రాన్ని నిరాకరించడంలో ఆమె, లోక్‌దళ్-బి.జె.పి. కూటమి ఒకటయ్యారు). సహజంగానే అలాంటి సంకుచిత మనస్తత్వ వైఖరిని తీసుకున్నప్పుడు అన్ని ప్రాంతీయ పార్టీలూ-అవి ఇందిరా కాంగ్రెస్‌తో ఎన్నికల పొత్తు కలిగివుంటే తప్ప-వేర్పాటువాద చర్చలుగానే కనిపిస్తాయి. ఢిల్లీ కార్పొరేషన్ ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్‌కు అనుకూలంగా, అమేథీలో రాజీవ్ గాంధీ తరపున ప్రచారం చేసినప్పుడు ఫరూక్ అబ్దుల్లా జాతీయతావాదే. కాని జమ్ము,కాశ్మీర్ ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్ కోర్కెలను ఆయన తీర్చనప్పుడు వేర్పాటువాది, మతోన్మాది అయిపోయాడు. డి.ఎం.కె. గత ఎన్నికలలో ఇందిరా కాంగ్రెస్‌తో పొత్తు కలిగివున్న పార్టీ, యిటీవలి వరకూ పుదుచ్చేరిలో ఇందిరా కాంగ్రెస్‌తో కలిసి మిశ్రమ ప్రభుత్వంలో భాగస్వామి కూడా. అఖిలభారత అన్నా డి.ఎం.కె తో ఎన్నికల పొత్తు పెట్టుకోవడం ఎక్కువ లాభదాయకమని శ్రీమతి గాంధీ యిప్పుడు భావిస్తున్నందున డి.ఎం.కె.ను జాతీయ ఐక్యతకు ముప్పు తెచ్చిపెట్టే శక్తిగా ప్రకటిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. కేరళలో ఇందిరా కాంగ్రెస్ నాయకత్వాన గల మిశ్రమ ప్రభుత్వంలో అన్ని ప్రాంతీయ, మతతత్వ, కులతత్వాన్ని పార్టీలూ భాగస్వాములే. ఇది చూస్తే ఎవరికైనా ఒక విషయం అడగాలనిపిస్తుంది : కేరళలో ఇందిరా కాంగ్రెస్ నాయకత్వాన గల మిశ్రమ ప్రభుత్వం వెలుపల వున్నవారిలో అభివృద్ధి నిరోధక శక్తులెవరు ? ఎవరికి వ్యతిరేకంగా ఇందిరా కాంగ్రెస్ ఈ సంఘటన నెట్టింది ?

ఇందిరా కాంగ్రెస్ సుమారు మూడు దశాబ్దాలపాటు రాజకీయ గుత్తాధికారాన్ని అనుభవించింది. కేంద్రంలో అధికారంలో వుంది. అన్ని రాష్ట్రాలనూ జిల్లాపరిషత్‌లలోను, ఎక్కువ మున్సిపాలిటీలలోను అధికారంలో వుంది. భారత చరిత్రలో ఆ దశ ముగిసింది. ఇతర రాజకీయ పార్టీలు కనీసం అయిదు ముఖ్యమైన రాష్ట్రాలలో అధికారానికొచ్చాయి. ఇప్పుడు ఇందిరా కాంగ్రెస్ అధికారాలు వున్న రాష్ట్రాలలో కూడా అది మైనారిటీ ఓట్ల తోడ్పాటుతోనే కొనసాగుతున్నట్లు ఎన్నికల సరళి సూచిస్తోంది. ఇటీవలనే జరిగిన ఉప ఎన్నికలలో పోలింగ్ సరళి చూసిన ఇందిరా కాంగ్రెస్‌కు కేవలం 39.4 శాతం ఓట్లు మాత్రమే లభించాయి. మొత్తం పోలింగ్ జరిగిన 11 అసెంబ్లీ స్థానాలలో 8 స్థానాలను అది గెలుచుకోగలిగినా, ఎన్నికలు జరిగిన మూడు లోక్‌సభ స్థానాలలో దీనికి ఒక్కటి మాత్రమే దక్కింది.

ఏక పార్టీ గుత్తాధికారం రోజులు గతించాయని యివన్నీ సూచిస్తున్నాయి. ఇందిరా కాంగ్రెస్ పార్టీ అన్నింటిలో పెద్ద పార్టీగా కొనసాగుతోంది. కానీ ఏకైక

పాలక పార్టీ మాత్రం కాదు. కాంగ్రెస్ అఖండ పాలనే దేశ ఐక్యతకు ప్రాతిపదిక అన్న భావనకు కాలం చెల్లింది. ఇప్పుడు వివిధ ప్రాంతాలలో, రాష్ట్రాలలో అనేక పార్టీలు అధికారంలో వున్న నూతన పరిస్థితులలో జాతీయ ఐక్యతను నెలకొల్పాల్సి వుంది.

ఈ వాస్తవాన్ని శ్రీమతి గాంధీ, ఇందిరా కాంగ్రెస్‌లు గుర్తించాలి. అందు కనుగుణంగా వారు మారాలి. అది వారికి కొంత బాధ కలిగించినా తప్పదు. ఈ నూతన పరిస్థితులలో ఆమె తన మితవాదులకు వ్యతిరేక పోరాటాన్ని సాగించాల్సి వుంటుంది. (కేరళలో వామపక్షాలకు వ్యతిరేకంగా వారితో కలిసినటు కాకుండా ఆమె నిజంగా వారితో పోరాడాలనుకుంటే....) దేశ ఆంతరంగిక విషయాలలో ఆమె అనుసరిస్తున్న స్వార్థపర వర్గాలకు రాయితీల నిచ్చే విధానాలు, పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించడం, గుత్తాధిపతులు పెరగడాన్ని అనుమతించడం (సోషలిజం గురించి మాట్లాడుతూనే), భూసంస్కరణల చట్టాలు కాగితంపై వున్న భూస్వామ్య విధానంతో రాజీపడడం, తన ఎన్నికల అవసరాలకు అనుకూలంగా వున్నప్పుడు మితతత్వాన్ని అంగీకరించడం, అవసరాలకు మించి కేంద్రంలో, తన చేతుల్లో ఎక్కువ అధికారాలను వుంచుకోవడం మొదలైన ఆమె మితవాదుల వ్యతిరేక పోరాటానికి శక్తినిచ్చే విధానాలు కావు. వాస్తవంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులపై ఆయుధాలను ఎక్కుపెట్టి మితవాద శక్తుల వ్యతిరేక పోరాటం అని చెప్పడం కేవలం వాగాడంబర నినాదం మాత్రమే అవుతుంది.

***

సిద్ధాంత మనస్తత్వ రంగాలలో సామ్రాజ్యవాదుల పోరాటం

వై. విజయకుమార్

అమెరికా సామ్రాజ్యవాదుల దుస్సాహసిక పంథా వెర్రితలలు వేస్తూంది. రీగన్ యుద్ధోన్మాద ప్రలాపాలు పెచ్చరిల్లుతున్నాయి. తన పెత్తందారీ కాంక్షలను సాధించుకునేందుకు ప్రత్యక్ష చర్యలకు కూడా గుడ్డిగా తలపడుతున్నాడు. గ్రెనడాపై సైనిక దురాక్రమణ జరిపాడు. నికరాగువా విప్లవ రిపబ్లిక్‌ను చుట్టుముట్టి ధ్వంసం చేస్తానని బహిరంగంగానే ప్రగల్భాలు పలుకుతున్నాడు. క్యూబా పైన కారాలు, మిరియాలు నూరుతున్నాడు. మధ్య ప్రాచ్యంలో లెబనాన్‌లో అమెరికా ఇజ్రాయిల్ సైన్యాలు సంయుక్తంగా జాతీయ దేశభక్తియుత శక్తులపై అమానుష కృత్యాలను కొనసాగిస్తున్నాయి. దాడి దళాలతో నిండిన మూడు విమాన వాహక నౌకలతోసహా 30 అమెరికా యుద్ధనావలు లెబనాన్ తీరానికి పంపబడ్డాయి. పశ్చిమ యూరప్ దేశాలలో జెనీవా సంప్రదింపులను భగ్నంచేసి ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని త్రోసిపుచ్చి మొండిగా పెరిషింగ్ II క్రూయిజ్ మిస్సైలీలను నెలకొల్పే కృషిని అమెరికా ప్రారంభించింది. తనతోపాటు తన సహచర దేశాలన్నీ కూడా యుద్ధ సన్నాహాలను తీవ్రతరం చేయాలని వాషింగ్టన్ డిమాండ్ చేస్తూంది. దక్షిణ కొరియా, జపాన్‌లకు రీగన్ తాజాయాత్ర లక్ష్యం యిదే. నాటో కూటమితో పాటు వాషింగ్టన్ - టోక్యో సియోలిల మధ్య త్రైపాక్షిక సైనిక కూటమి ఏర్పాటు చేయాలనేది రీగన్ సంకల్పం.

పైన చెప్పిన సైనిక చర్యలతోపాటు సామ్రాజ్యవాదులు ప్రపంచ పురోగతిని అడ్డుకునేందుకు పెద్ద ఎత్తున సిద్ధాంత, మానసిక యుద్ధ తంత్రాన్ని రూపొందించారు.

శాంతియుత సహజీవనాన్ని సహించలేని సామ్రాజ్యవాదం

సామ్రాజ్యవాదులు ప్రపంచ శాంతిని, శాంతియుత సహజీవనాన్ని, ప్రశాంత వాతావరణాన్ని సహించలేరు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం సామ్రాజ్యవాదులు

యుద్ధవాతావరణాన్ని కొనితెచ్చేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. అప్పుడప్పుడు అలాంటి ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించగలిగారు. కాని మొత్తంమీద సోషలిస్టు ప్రపంచం, శాంతికాముక రాజ్యాలు, ప్రజాస్వామిక ఉద్యమం, శాంతిశక్తుల పుణ్యమా అని ప్రపంచ శాంతిని భగ్నం చేయలేకపోయారు.

శాంతియుత వాతావరణంలో సామ్రాజ్యవాదులకు గిట్టని అనేక పరిణామాలు జరిగాయి; యుద్ధానంతరం 16 సోషలిస్టు రాజ్యాలు ఏర్పడి పటిష్టవంతమైన ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమై సామ్రాజ్యవాదులకు సవాలుగా పరిణమించింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో సామ్రాజ్యవాద వ్యతిరేక విముక్తి ఉద్యమాలు విజృంభించి స్వాతంత్ర్యాన్ని సాధించాయి. సామ్రాజ్యవాదులకు కొరకబడని బలమైన అలీన ప్రపంచం తయారయింది. దాదాపు 20 వరకు కొత్తగా స్వతంత్రం సాధించుకున్న దేశాలు సోషలిజం దిశలో ప్రయాణం చేయ సంకల్పించాయి. ఎల్ సాల్వడార్, నమీబియా, దక్షిణాఫ్రికాలాంటి దేశాల్లో సామ్రాజ్యవాదులకు వారి తొత్తులకు వ్యతిరేకంగా విముక్తి పోరాటాలు విజృంభించాయి.

రెండవవైపున ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ రానురాను తీవ్ర ఆర్థిక సంక్షోభపు సుడిగుండంలో యిరుక్కుపోయి సతమతమవుతూంది. ఆ వ్యవస్థలో నిరుద్యోగం, పేదరికం, ప్రజల దైన్యావస్థ రోజురోజుకూ పెరుగుతున్నాయి. సామాజిక వైరుధ్యాలు ప్రబలుతున్నాయి.

క్రమేపి అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలోని వారితో సహా ప్రపంచంలో ప్రజలు సోషలిజం వైపు ఆకర్షించబడుతున్నారు. సోషలిస్టు వ్యవస్థలో తప్ప తమ మౌలిక సమస్యలు పరిష్కారం కావనే భావన విశ్వాసంగా మారుతూంది. అందుకే సామ్రాజ్యవాదులకు గంగవెర్రులు. ఈ పరిణామక్రమం యిలానే కొనసాగితే తమ వ్యవస్థ ఉనికికే ప్రమాదం రాగలదని వారి భయం. సహజసిద్ధమైన యీ ప్రపంచ క్రమానికి అడ్డుకట్టలు వేయాలని వారి తాపత్రయం. తత్ఫలితమే యీనాడు సామ్రాజ్యవాదులు అమెరికా సామ్రాజ్యవాదుల ఆధిపత్యాన సాగిస్తున్న సిద్ధాంత మానసిక యుద్ధం. సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ స్పష్టం చేసినట్లు యీ మధ్యకాలంలో అంతర్జాతీయ రంగంలో సిద్ధాంత పోరాటం ఉధృతమయింది. సామ్రాజ్యవాదం యీ పోరాటాన్ని కావాలని ఉధృతం చేసింది. సిద్ధాంత ప్రచార సాధనాలను సోషలిజంకు వ్యతిరేకంగా విచ్ఛిన్న కార్యకలాపాలకు ప్రాతిపదికగా వినియోగించాలనేదే దాని ఏకైక లక్ష్యం.

సిద్ధాంత మనస్తత్వ యుద్ధం

అనేక కోణాలనుంచి నాటో భాగస్వామ్య దేశాలచేత ముఖ్యంగా అమెరికా చేత సాగించబడుతూంది. ఇది సోషలిస్టు దేశాలు, వర్ధమానదేశాలు, జాతీయవిముక్తి

శక్తులు, ఉద్యమాలపైన ఎక్కుపెట్టబడింది. అంతర్జాతీయ ఉద్రిక్తతలను రెచ్చగొట్టి, ఆయుధపోటీని విపరీతంగా పెంచి, కోట్లాది మానవులను సిద్ధాంతపరంగానూ సాంస్కృతికంగాను తనకు మానసికంగా బానిసలను గావించి, అభ్యుదయ ప్రపంచ పురోగతికి అడ్డుకట్టలు వేసి ప్రపంచంపై తమ ఆధిపత్యాన్ని తిరిగి సాధించాలనే నీచమైన కోర్కె దీని లక్ష్యం.

ఈ యుద్ధం ప్రధానంగా ప్రపంచ శాంతికి, ఉద్రిక్తోపశమనానికి కంకణం కట్టుకుని పనిచేస్తున్న సోషలిస్టు దేశాలపైన సాగించబడుతూంది. సోషలిస్టు దేశాలకు వ్యతిరేకంగా విషపూరిత ప్రచారానికి, ఆ దేశాలపై యుద్ధానికి బాహాటంగా పిలుపు యివ్వడానికీ కూడా సామ్రాజ్యవాదం సిద్ధపడుతూంది.

ఈ సిద్ధాంత మానసిక యుద్ధానికి వెనుక మరొక ముఖ్యమైన ఉద్దేశం ఉంది. తమతమ దేశాలలోని సాధారణ ప్రజలను మభ్యపెట్టి బ్రెయిన్ వాష్‌చేసి, గుత్తపెట్టుబడిదారుల ప్రజావ్యతిరేక విధానాలను, దురాక్రమణ విధానాలను కప్పిపుచ్చుకునేందుకు దీనినొక సాధనంగా వినియోగిస్తున్నారు.

ప్రచార సాధనాల దుర్వినియోగం

కమ్యూనిజంపైన "ధర్మయుద్ధాన్ని" ప్రకటించాలని రీగన్ బహిరంగంగా పిలుపు యిచ్చాడు. అందుకే కమ్యూనిజంపైన, సోషలిస్టుదేశాలపైన, ముఖ్యంగా సోవియట్ యూనియన్‌పైన అంతర్జాతీయ స్థాయిలో ముమ్మరంగా విషపూరిత దుష్ప్రచారాన్ని సాగించేందుకుగాను, సామ్రాజ్యదేశాలలోని ప్రచారసాధనాలన్నింటిని బహుళజాతి గుత్త సంస్థలు స్వాధీనం చేసుకుంటున్నాయి. ముఖ్యంగా సైనిక సామాగ్రి నుత్పత్తి చేసే గుత్త సంస్థలు ప్రచార సాధనాలపై పెత్తనాన్ని సాధిస్తున్నాయి. తద్వారా నాటో కూటమి దేశాలలోను, యూరోపియన్ ఆర్థిక కుటుంబ దేశాలలోను గల ప్రచార సాధనాలన్నింటిని ఒక చట్టంలోకి తెచ్చి వాటిని సమీకరించి ప్రపంచమంతటా బాకాలూదడం ప్రారంభించాయి. ఈ మధ్య అనేక నూతన ప్రచార సంస్థలు యీ దేశాలలో నెలకొల్పబడ్డాయి. అమెరికా, పశ్చిమ యూరప్, జపాన్‌లతోకలిపి ఒక త్రైపక్ష కమీషన్, క్లబ్ ఆఫ్ రోమ్ నాటో దేశాల ప్రచార సమన్వయ కమిటీ మొదలైనవి వెలిశాయి. అన్నింటినీ మించి అమెరికన్ ఉపాధ్యక్షుడు జార్జిబుష్, బ్రిటిష్ ప్రధాని మార్గరెట్ థాచర్, పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ హెల్మెట్ కోల్‌ల సమక్షంలో పశ్చిమ యూరప్ దేశాలలోని అత్యంత అభివృద్ధి నిరోధక పార్టీలను లండన్‌లో సమావేశపరచి సరికొత్తగా "అంతర్జాతీయ ప్రజాస్వామ్య యూనియన్" అనే పేరుతో సోషలిస్టు వ్యతిరేక అంతర్జాతీయ సంస్థనొకదానిని ఏర్పరిచారు.

అమెరికా మార్కు "ప్రజాస్వామ్యం" ప్రాతిపదికను బలపరచుకునేందుకు తమ దురాక్రమణ పంథాను బలపరిచేందుకు అనువైన అన్ని యూనియన్లను, రాజకీయ పార్టీలను, విశ్వ విద్యాలయాలను "స్వేచ్ఛాప్రచారం" పేరుతో తమ ప్రచార సాధనాలుగా వినియోగించుకోవడమే పై సంస్థల లక్ష్యంగా రీగన్ 1982 జూన్ 8 న బ్రిటిష్ పార్లమెంటులో ప్రకటించాడు.

నీచస్థాయి ప్రచారం

పై ప్రచార సాధనాలన్నింటి ద్వారా కమ్యూనిజంను చరిత్ర చెత్తబుట్టలో పారవేయాలని, బైబిల్‌లో జీసస్ క్రైస్తు చెప్పినట్లు ఆధునిక ప్రపంచంలో దుష్ట శక్తికి ప్రతిబింబంగా ఉన్న సోషలిస్టు ప్రపంచాన్ని దానికి నాయకత్వం వహిస్తున్న సోవియట్ యూనియన్‌నూ మట్టుపెట్టే ధర్మయుద్ధం కొనసాగించాలని రోజూ ఎడతెరిపి లేకుండా ఊదరకొడుతున్నారు.

సామ్రాజ్యవాదులు అంతర్జాతీయంగా సోవియట్ వ్యతిరేక ఉన్మాదాన్ని రెచ్చగొట్టేందుకు బూజుపట్టిపోయిన సోవియట్ వ్యతిరేక ప్రచారాన్ని సాగిస్తున్నారు. సోవియట్ యూనియన్ నుండి సైనిక ప్రమాదం ఏర్పడుతూందనీ, సోవియట్ యూనియన్ ప్రపంచాన్ని కబళింప జూస్తూందనీ, సామాజిక విప్లవాలను యితర దేశాలకు ఎగుమతి చేస్తూందనీ అభూత కల్పనలతో పెద్ద యెత్తున ఊపిరి సలపకుండా ప్రచారం చేస్తున్నారు.

నిజా నిజాలను మరుగుపరచి సోవియట్ యూనియన్‌పై బురద చల్లడమే వారి లక్ష్యం. ప్రపంచ శాంతి పరిరక్షణకు, సాధారణ నిరాయుధీకరణకు, ముఖ్యం అణు ఆయుధాల నిరాయుధీకరణకు సోవియట్ యూనియన్ ఎప్పటికప్పుడు చొరవతో చేస్తున్న నిర్దిష్ట ప్రతిపాదనలను వక్రీకరించడమే వారి ధ్యేయం. పైగా సోవియట్ యూనియన్ మానవ హక్కులను ఉల్లంఘిస్తూందనీ, అంతర్జాతీయ టెర్రరిజంను ప్రోత్సహిస్తూందనీ గోల లేవదీయడం, "సోవియట్ భూతాన్ని" సృష్టించడం వారి ఆశయం.

సోవియట్ ప్రమాదం పేరుతో సామ్రాజ్యవాదులు యుద్ధోన్మాద మనస్తత్వాన్నీ, సైనిక పరమైన దేశభక్తి తత్వాన్నీ, స్వీయజాతి దురభిమానాన్నీ ప్రజలలో రెచ్చగొట్టాలనీ ప్రయత్నిస్తున్నారు. ప్రజల మనసులను కలుషితం చేసేందుకు వాస్తవాలను మరుగు పరచడం, అబద్ధాలను పదే పదే పల్లించడం, నిందారోపణలను మాటి మాటకీ చేయడం, రాజకీయ దురభిప్రాయాలను సృష్టించడం, వెనుకబడిన దేశాలను బెదిరించడం – ఒకటేమిటి అన్నిరకాల నీచపద్ధతులను చేపడుతున్నారు. వీటిని చెవులు గింగురులెత్తే వరకు ఏనీ ఏనీ వివిధ దేశాల ప్రజలు

సోవియట్ యూనియన్‌తో సహకరించడంగానీ, సహజీవనం గానీ అసాధ్యమనీ, దానితో యుద్ధం అనివార్యమనీ భావించేటట్లు చేయాలని వారి తాపత్రయం.

ఈ మధ్య యూరప్ దేశాలలోని కొంతమంది అమాయక ప్రజలు ప్రధానంగా సోవియట్ యూనియన్ నుండే ప్రమాదం రావచ్చని భావిస్తున్నట్లు ఆ దేశాలలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ తెలుపుతూంది. అయినప్పటికీ అశేష ప్రజానీకాన్ని వీరు మోసం చేయలేకపోయారనేది స్పష్టం. యూరప్ దేశాలలోను, ప్రపంచ వ్యాపితంగాను రోజు రోజుకు పెరుగుతున్న యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు,అమెరికా వ్యతిరేక ప్రకటనలు తెలియజేస్తున్నాయి. అంతర్జాతీయ పరిస్థితులలో అస్థిరతను సృష్టించి, ఉద్రిక్తలను పెంచే విధానంగానీ, పరిమిత అణుయుద్ధాన్ని అనుమతించవచ్చుననీ అది కొంతవరకు అవసరమే ననీ నమ్మింపజేసే ప్రయత్నం అంత తేలికగా జయప్రదం కాజాలదు.

అయినా ఉపేక్ష ఆత్మహత్యాసదృశం. ఉన్మాది ఎప్పుడైనా ఏమైనా చేయవచ్చు. యుద్ధ ప్రమాదం గతంలో ఎప్పటికన్నా కూడా ఎక్కువయింది.

అందువలన నేటి పరిస్థితుల్లో ప్రపంచ శాంతిని పరిరక్షించాలన్నా, సామాజిక జీవితంలో యుద్ధానికి శాశ్వతంగా చోటు లేకుండా చేయాలన్నా, ప్రపంచ ప్రగతిని సాధించాలన్నా ప్రపంచ ప్రజానీకం దృఢసంకల్పంతో యుద్ధానికి వ్యతిరేకంగా పోరాడినపుడే సాధ్యం. ప్రజలకు అలాంటి చైతన్యాన్ని కలిగించాలంటే యుద్ధము-శాంతి సామాజిక ప్రగతి సమస్యలపైన సిద్ధాంత పోరాటానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.

***

యూరో మిసిలీలు వద్దు! : యూరప్ ప్రజల ప్రతిఘటన

ఈడ్పుగంటి నాగేశ్వరరావు

అమెరికా ఆధునిక అణ్వాస్త్రాలు – పెర్షింగు II, క్రూయిజ్ మిసిలీలు – పశ్చిమ యూరప్‌లో నెలకొల్పడం (నవంబరులో) ప్రారంభమవటంతో 1983 సంవత్సరం ముగిసింది. ఇప్పటికి యీ సన్నాహాలు నాటో సభ్య దేశాలయిన బ్రిటన్, పశ్చిమ జర్మనీ, ఇటలీలకు పరిమితమయినా, త్వరలోనే–1984 సంవత్సరంలో–మరో రెండు దేశాలకు యివి విస్తరించనున్నాయి. అవి బెల్జియం, నెదర్లాండ్స్ దేశాలు.

ప్రపంచ రాజకీయ పరిణామాలలో కొంతకాలంగా నెలకొని వున్న ఉద్రిక్తతా వాతావరణం, రీగన్ ప్రభుత్వం తీసుకున్న యీ దుస్సాహసిక చర్యతో, నేడు అది ఒక ప్రమాదకర స్థాయికి చేరుకుంది. అమెరికా సైనిక తత్వ విధానం యిలాగే కొనసాగితే యీ సంవత్సరంలో మొత్తం 572 మిసిలీలు ఏర్పాటు జరిగి పోతుంది. 1990 సంవత్సరం నాటికి వెయ్యికి పైగా మిసిలీలు, దానికి అమర్చే వుండే కొన్ని వేల అణ్వస్త్రాలు పశ్చిమ యూరప్ గడ్డపై సిద్ధంగా వుండాలనేది అమెరికా సామ్రాజ్యవాదుల వ్యూహం.

అమెరికా లక్ష్యం స్పష్టమే. సోవియట్ యూనియన్, ఇతర వార్సా దేశాలపై సైనిక ఆధిక్యతను సాధించడం ద్వారా, కోల్పోతున్న ఏక ప్రపంచ ఆధిపత్యాన్ని పునస్థాపించుకోవడం. ఆ రోజులు గతించాయనే వాస్తవాన్ని అమెరికా పాలకులు గ్రహించలేదు. దీనిలో భాగంగానే, సోవియట్‌ను నాశనం చేస్తానని ప్రగల్భాలు పలకడం, సోషలిజాన్ని రూపుమాపుతానని రంకెలు వేయడం, రీగన్ తన విధానంగానే ప్రకటించాడు. 1984–88 కాలానికి గాను రూపొందించిన అమెరికా రక్షణ మార్గ దర్శకత్వాల భూమికలో ఇది స్పష్టంగా వివరించారు.

యూరో మిసిలీల (పెర్షింగ్, క్రూయిజ్‌లు) ఏర్పాటుకు కొన్ని తక్షణ ప్రయోజనాలు ఆలోచనలు కూడ వున్నాయి. అణు యుద్ధం జరిగినా అది యూరప్‌కు

పరిమితమయివుంటుందనే భ్రమను అమెరికా ప్రజలలో కల్గించి, తన యుద్ధ సన్నాహాలకు అమెరికా ప్రజల మద్దతుపొందే దుష్ట తలంపుతోనే రీగన్ ప్రభుత్వం, పరిమిత అణు యుద్ధ సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తూ వచ్చింది. అంతే పశ్చిమ యూరప్‌ను పణంగాపెట్టి పబ్బం గడుపుకునే నీచ ఆలోచనలో అమెరికా వున్నట్లు పశ్చిమ యూరప్ బూర్జువాపర నాయకులు సైతం కొందరు అంగీకరిస్తున్నారు.

ఏమైనా అమెరికా సైనికతత్వ. దురాక్రమణపూరిత విధానాల కారణంగా యుద్ధ ప్రమాదం నేడు వాస్తవ రూపం ధరించింది. ఇది ప్రధానంగా నేడు యూరప్‌లో కేంద్రీకృతమయింది. యూరో మిసిలీలు యూరప్‌కు భయంకరంగా తయారయినాయి. ఈ వాస్తవాన్ని పశ్చిమ యూరప్‌లోని విభిన్న రాజకీయ పార్టీలు, ప్రజా సంస్థలు, ట్రేడ్ యూనియన్లు, మత సంస్థలు మేధావులు, మాత్రమేకాక, సామాన్య ప్రజానీకం ముఖ్యంగా, కార్మికులు, గృహిణులు, విద్యార్థులు సైతం గ్రహించటం, దానికి వ్యతిరేకంగా వారంతా ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవడం గొప్ప పరిణామం. యుద్ధానంతర (1946 తరువాత) దశలో యూరప్ అంతటిని ముంచెత్తిన ప్రజావెల్లువ ఇంతటిది మరొకటి లేదు. అమెరికా పెర్షింగ్ II, క్రూయిజ్ మిసిలీలను నెలకొల్పుతున్న దేశాలలోనేకాక, ఇతర పెట్టుబడిదారీ దేశాలలోకూడ యిది ఒక మహత్తర ఉద్యమంగా మారింది. 20 వ శతాబ్దపు "గొప్ప జాగృతి ఉద్యమం"గా దీనిని వర్ణిస్తున్నారు.

ప్రత్యేకంగా ప్రస్తావించవలసిన అంశం, 1983 అక్టోబరు 22 న, ఆ తరువాత వారం రోజులపాటు పశ్చిమ యూరప్‌లో వెల్లువెత్తిన ప్రజా ప్రదర్శనలు, లండన్, పారిస్, రోమ్, వియన్నా, బోన్, బెర్లిన్, హేగ్, స్టాక్‌హోం, బ్రెస్సెల్స్, మాడ్రిడ్, ఏథెన్స్, లిస్బన్ తదితర నగరాలలో, విభిన్న రూపాలలో యూరోమిసిలీల స్థాపనను నిరసిస్తూ, అమెరికా యుద్ధసన్నాహాలను ఖండిస్తూ లక్షోపలక్షలకొలదీ ప్రజలు వీధులలోకి వచ్చి నినదించారు. ప్రపంచమంతటా దాదాపు లక్ష కేంద్రాలలో ప్రజా కార్యాచరణ ఏదో ఒక రూపంలో జరిగినట్లు అంచనా. కొందరికి యిది ఆశ్చర్యం కల్గించగా, అమెరికా పాలకవర్గాలకు, మార్గరెట్‌థాచర్, కోల్ లాంటి కరుడగట్టిన ప్రభుత్వాధినేతలకు యిది పాములు, జెర్రులు పాకినట్లయింది.

ఆయుధ పోటీలో యిమిడివున్న అంశాలు, అమెరికా మిసిలీలు తెచ్చిపెడుతున్న ఉపద్రవం ప్రజలు నానాటికీ అధిక సంఖ్యలో తెలుసుకుంటున్నందువల్లనే యింతటి ఆగ్రహం వ్యక్తమవుతున్నది. బ్రిటన్‌లో థాచర్ ప్రభుత్వ విధానాలు ప్రజా కంటకంగా తయారయినాయి. ఉపాధ్యాయులకు ఉద్వాసన, కార్మికులకు రెట్రెంచిమెంటు, నర్సులకు ప్రభుత్వ ఆస్పత్రులు మూతతో వుద్యోగాలు ఊడిపోవడం జరుగుతున్నాయి. సంక్షేమ నిధులలో కోత, ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటు పెట్టుబడిదారులకు ధారాదత్తం చేయడం, ధరలు పెరగటం, నిరుద్యోగ సమస్య తీవ్రమవడం, సర్వత్రా సంక్షోభం — ఎందుచేత? అనే ప్రశ్న ప్రజ

లలో తలెత్తడమేకాదు; దీనికి కారణం ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాలు ముఖ్యంగా సైనికతత్వ విధానాలు అని ప్రజలు తెలుసుకుంటున్నారు. రక్షణ బడ్జెటు పెరిగిపోతున్నది. ప్రజావసరాల ఉత్పత్తులు పడిపోతున్నాయి. మొత్తంగా పెరుగుదలరేటు పడిపోయింది. వీటన్నిటికీతోడు ఆధునిక మిసైళ్ల ఏర్పాటువల్ల ఏర్పడుతున్న ఉద్రిక్తత పరిస్థితి.

కనుకనే 1983 సంవత్సరం అంతటా బ్రిటన్‌లో అన్ని ప్రాంతాలలో యూరో మిసిలీలకు తీవ్ర నిరసన వ్యక్తమయింది. బ్రిటిష్ ప్రజలు సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఇట్టి ప్రజా కార్యాచరణ ఆశ్చర్యం కల్గించేమాట వాస్తవమే. కాని బ్రిటన్‌లో పరిస్థితులు ఆ విధంగా మారిపోతున్నాయి.

బ్రిటన్‌లో అమెరికాకు 102 సైనిక స్థావరాలు వున్నాయి. గ్రీన్‌హాం కామన్ స్థావరంలో క్రూయిజ్ మిసిలీలు ఇప్పటికే కొన్నిటిని నెలకొల్పారు. ఈ స్థావరానికి మిసిలీ భాగాలను మోసుక వస్తున్న ట్రక్కులను దారి పొడుగునా ప్రదర్శకులు అటకాయించారు. స్థావరం వద్ద 24 గంటలపాటు కొన్నిరోజులపాటు ప్రదర్శకులు రిలే నిరసనలు, దైతాయింపులు, తదితర రూపాలలో కార్యాచరణకు పూనుకున్నారు. ముఖ్యంగా స్త్రీలు పెద్ద ఎత్తున సమీకృతులయ్యారు. కుటుంబాలకు కుటుంబాలే తరలివచ్చాయి. బ్రిటన్ మంత్రి మైఖేల్ హెసిల్‌టన్, ప్రదర్శకులను కాల్చివేస్తామని బెదిరించినా, ప్రదర్శకులు ఖాతరు చేయలేదు. బర్మింగ్‌హాం, మాంచెస్టర్, లీసెస్టర్, నాటింగ్‌హాం లాంటి నగరాలలో పెద్ద ప్రదర్శనలు జరిగాయి. కొన్ని ప్రాంతాలలో శాసనోల్లంఘన రూపంలో, మరికొన్ని ప్రాంతాలలో దివిటీ ప్రదర్శనల రూపంలో ప్రజా కార్యాచరణలు జరిగాయి. మిసిలీల ఏర్పాటు అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు, అమెరికా రాజ్యాంగ న్యాయ శాస్త్రానికి విరుద్ధమైనదని రీగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొంతమంది బ్రిటిష్ మేధావులు న్యాయ స్థానాలకు వెళ్ళారు. "అణ్వస్త్ర నిరాయుధీకరణ ఉద్యమం" పతాకం క్రింద యీ ప్రతిఘటనోద్యమం సాగుతున్నది.

ఈ ఉద్యమ ప్రధాన కార్యదర్శి బ్రూస్ కెంట్, బ్రిటిష్ సైనికులకు ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ, హేగ్ కన్వెన్షన్, జెనివా కన్వెన్షన్ సూత్రాలను ఉల్లంఘించే ఎట్టి ప్రభుత్వ ఆదేశాలను అమలు జరపవద్దని, ప్రపంచ మారణహోమానికి పాల్పడవద్దని అభ్యర్థించారు.

లార్డ్ మౌంట్ బాటన్ చనిపోయే ముందు చేసిన ఒక ప్రసంగ పాఠాన్ని కరపత్రంగా ముద్రించి లక్షల సంఖ్యలో బ్రిటన్‌లో పంచిపెట్టుతున్నారు. బెదిరిపోయిన థాచర్ ప్రభుత్వం వీటిని స్వాధీనం చేసుకుని ఉద్యమాన్ని నిరోధించేందుకు ప్రయత్నిస్తున్నది. మౌంట్‌బాటన్ ప్రసంగం సారాంశం ఏమిటి? "అణ్వస్త్ర యుద్ధం జరిగే పక్షంలో ఎవరికి ఏ అవకాశం వుండదు; ప్రాణంతో ఎవరు బయటపడరు; అందరూ హతులైపోతారు". ఈ భావాలను, మార్గరెట్ థాచర్

ప్రభుత్వం సహించలేకపోతున్నది. అనేకమంది మాజీ సైనికాధిపతులు యీ ఉద్యమంలో పాల్గొంటున్నారు. ఫీల్డు మార్షల్ లార్డ్ కార్వర్, బ్రిగేడియర్ హర్ చోటిల్ వగైరాలు.

బ్రిటీష్ లేబరుపార్టీ, బ్రిటీష్ కమ్యూనిస్టుపార్టీ, అనేకమంది మతాచార్యులు, ప్రముఖ శాస్త్రజ్ఞులు, మేధావులు, ఈ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. బ్రిటీష్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో (1983 నవంబరులో జరిగింది) ఒక మతాచార్యుడు సందేశమిస్తూ ప్రపంచ శాంతి పరిరక్షణకు అందరూ సమైక్యంగా కృషిచేయాలని ఉద్బోధించాడు. ఇది బ్రిటన్‌లో పెద్ద సంచలనాన్ని సృష్టించింది. ప్రజాభిప్రాయ సేకరణ ఫలితాలనుబట్టి మెజార్టీ ప్రజానీకం (60శాతం) యూరో మిసిలీలను వ్యతిరేకిస్తున్నారు.

మరొక ముఖ్య దేశం పశ్చిమ జర్మనీ (ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ). ముట్‌లాంగన్, హెల్‌బ్రోన్, న్యూలమ్ సైనిక స్థావరాలలో పెరిషింగ్-II మిసిలీలు ఏర్పాటు ప్రారంభమయింది.

పశ్చిమ జర్మనీలో ప్రస్తుతం అధికారంలోవున్న క్రిష్టియన్ డెమాక్రటిక్ ప్రభుత్వానికి ముందున్న సోషల్ డెమాక్రట్ ష్మిత్ ప్రభుత్వం మిసిలీల ఏర్పాటును అంగీకరించింది. ఆ తరువాత జరిగిన ఎన్నికలలో సోషల్ డెమాక్రట్లు ఓడిపోవడంతో మితవాద క్రిష్టియన్ డెమాక్రట్లు గెలిచారు. ఫలితంగా కోల్ ప్రభుత్వం ఏర్పడింది. గత రెండు ప్రపంచ యుద్ధాలు జర్మనీ గడ్డ నుండి ప్రారంభమయ్యాయి. మూడో ప్రపంచ యుద్ధం జర్మనీ భూభాగం నుండి జరగరాదని జర్మన్ ప్రజలు ఉద్ఘోషిస్తున్నారు. ఆ నినాదం నేడు జర్మనీ అంతటా మారు మ్రోగుతోంది.

జర్మనీ ప్రజాతంత్ర రిపబ్లిక్ అధ్యక్షుడు హోనేకర్ యిచ్చిన ఆ నినాదం నేడు జర్మనీ ప్రజా నినాదంగా మారింది.

స్టట్‌గర్ట్, బోన్, బెర్లిన్, హంబర్గు, ఫ్రాంకుఫర్టు లాంటి పెద్దనగరాలలో పెద్ద ఎత్తున ప్రజా ప్రదర్శనలు జరిగాయి. అక్టోబరు ప్రదర్శనలో పశ్చిమ జర్మనీలో మొత్తం 20 లక్షల మంది పాల్గొన్నారని అంచనా.

ముట్‌లాంగన్ సైనికస్థావరంవద్ద కొన్ని నెలలపాటు వేలాది శాంతియోధులు "ఆయుధీకరణ"కు వ్యతిరేకంగా బైఠాయింపు చేశారు. కొన్ని నగరాలలో రాత్రి పూట కాగడా ప్రదర్శనలు చేశారు. అక్టోబరు చివరి వారంలో దాదాపు 150 కిలో మీటర్ల పొడవునా లక్షలాది ప్రదర్శకులు ఒకరికొకరు చేతులు దండలుగా మార్చి "మానవ సంకెళ్ళు"గా ఏర్పడి అపురూపమైన ప్రదర్శన చేశారు.

నవంబరులో రాజధాని బాన్‌లో పార్లమెంటు సమావేశమయినపుడు లక్షలాది ప్రజానీకం దానిని చుట్టుముట్టారు. అంతకుముందు విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యాలయాన్ని, రక్షణశాఖ కార్యాలయాన్ని ప్రజలు దిగ్బంధనం చేశారు. లక్షల

సంఖ్యలో కరపత్రాలు పంచారు. యూరో మిసిలీల ఏర్పాటును ఏక కంఠంతో నిరసించారు. ప్రజలను చెదరగొట్టేందుకు నీటి గొట్టాలను, బాష్పవాయువును సైనిక దళాలు ప్రయోగించాయి. సైనిక శకటాలు వీధులలోకి వచ్చాయి.

డిశంబరులో మిసిలీల భాగాలు స్థావరాలకు చేరాయి. డిశంబరు 10 నుండి ఆ ప్రాంతంలో నిరసన ఉద్యమం తీవ్రరూపం తీసుకుంది. యువకులు, కుటుంబాలతో సహా కదలి వచ్చి "దిగ్బంధన" రూపంలో నిరసన తెలియచేస్తున్నారు. ఇది వివిధ రూపాలలో జరుగుతున్నది. ఈ ఉద్యమానికి మాజీ సైనికాధికారులు లెఫ్టనెంట్ కల్నల్ ఆల్ఫ్రిడ్ మెక్టర్‌షేమర్, మేధావులు ప్రొఫెసర్ రిక్టర్ లాంటి వారు నాయకత్వం వహిస్తున్నారు.

గతంలో యూరో మిసిలీలను ఆహ్వానించిన సోషల్ డెమాక్రటిక్ పార్టీ నేడు దానిని వ్యతిరేకిస్తున్నది. విల్లీబ్రాంటు బెర్లిన్ మహాప్రదర్శనలో ప్రధాన ప్రసంగం చేశాడు. రీగన్ విధానాలను నిశితంగా విమర్శించాడు. క్రింది స్థాయిలో సోషల్ డెమాక్రట్లు, కమ్యూనిస్టులు, గ్రీన్ పార్టీ (బూర్జువా ప్రతిపక్షపార్టీ) వారు యీ ఉద్యమంలో ప్రముఖపాత్ర వహిస్తున్నారు. సోషల్ డెమాక్రట్ల నాయకత్వంలో వున్న ట్రేడ్‌యూనియన్లు డిశంబరులో యూరో మిసిలీలను నిరసిస్తూ 5 నిముషాల పాటు దేశ వ్యాపితంగా చారిత్రాత్మక సమ్మె చేశాయి.

హాలెండ్‌లో యుద్ధ వ్యతిరేక ఉద్యమం ప్రజా విజృంభణ రూపం తీసుకుంది. దీనిని "డచ్ వ్యాధి"గా నాటో దేశాలు చిత్రించాయి.

అదేవిధంగా యూరప్‌లో ప్రసిద్ధ సోషల్ డెమాక్రటిక్ పార్టీ నాయకులు క్రీస్కీ (ఆస్ట్రియా), ఓల్ఫ్‌పామీ (స్వీడన్) రీగన్ విధానాలను నిరసిస్తున్నారు. నాటో కూటమి అనుసరిస్తున్న విధానాలకు గ్రీసు, డెన్మార్కు దేశాలు అభ్యంతరాలు తెలుపుతున్నాయి. మిసిలీల ఏర్పాటుకు వ్యతిరేకంగా డచ్ పార్లమెంటు ఓటు చేసింది. విల్లీబ్రాంటు మాటల్లో చెప్పాలంటే ప్రజల మొండెటుకు వ్యతిరేకంగా పశ్చిమ యూరప్‌లోకి పెరిషింగ్ - II, క్రూయిజ్ మిసిలీలు దిగుమతి అవుతున్నాయి.

"మిసిలీల ఏర్పాటును నిరోధించటంలో మేం జయప్రదం కాలేకపోయాం. ఇపుడు పరిస్థితి మారింది. అది మరింత జటిలమయింది. కాని యిపుడు మా కర్తవ్యం అణ్వాస్త్రాల నుండి దేశాన్ని విముక్తి చేయడం" అని ఒక ప్రముఖ శాంతి ఉద్యమ నాయకుడు లెఫ్టనెంట్ కల్నల్ మాక్టర్ షీమర్ అన్నాడు.

ఆ కర్తవ్య సాధనకై 1984 లో శాంతి ఉద్యమం మరింత బలోపేతంగా సాగుతుందని ఆశిద్దాం.

***

కమ్యూనిస్టులూ, యుద్ధ వ్యతిరేక పోరాటం

ప్రొఫెసర్ వి. జగ్లాదిన్

అంతర్జాతీయ విధాన సమస్యలపట్ల కమ్యూనిస్టులు సదా అత్యంత శ్రద్ధ కనబరుస్తారు. ఎందుకు ?

మొదటి కారణం : కమ్యూనిస్టు వుద్యమ ప్రారంభంనుంచి, మార్క్స్, ఎంగెల్స్ కాలంనుంచి యీ వుద్యమం వాస్తవమైన అంతర్జాతీయోద్యమంగా అభివృద్ధి చెందుతూవచ్చింది. అందువల్ల న్యాయమైన, ప్రజాతంత్ర అంతర్జాతీయ విధానంకోసం జరిగే పోరాటం సహజంగానే సదా "కార్మికవర్గాల విముక్తికోసం జరిగే సాధారణ పోరాటంలో ఒక భాగంగా" (కారల్ మార్క్స్, ఫ్రెడ్రిక్ ఎంగెల్స్ యెరిన రచనలు, ప్రగతి ప్రచురణాలయం, మాస్కో, 1976, సంపుటి 2, పేజీ 18) వుంటూ వచ్చింది. కమ్యూనిస్టులు యెప్పుడుకూడా వర్గ, జాతిపీడనకూ, దోపిడీవర్గ విదేశాంగవిధానానికీ ప్రత్యేకించి, దుర్మార్గమైన యుద్ధరూపంలోని విధానానికి వ్యతిరేకం. అందువల్ల లెనిన్ రూపొందించిన సోవియట్ ప్రభుత్వం జారీచేసిన మొట్టమొదటి డిక్రీలలో ఒకటిగా శాంతి డిక్రీ వుండటం ఆశ్చర్యమేమీకాదు.

రెండవది : సామాజిక జీవిత అంతర్జాతీయ క్రమం సహజంగానే వర్గ విప్లవకర పోరాట బాహ్య పరిస్థితుల ప్రాముఖ్యం పెరగడానికి దారితీస్తుందనే వాస్తవాన్ని కమ్యూనిస్టులు పరిగణనలోకి తీసుకోకుండా వుండలేరు. అంతర్జాతీయ వ్యవహారాలనూ, ప్రపంచంలోని సోషలిజం, సామ్రాజ్యవాద శక్తుల మధ్య సహ సంబంధాన్నీ, మారుతున్న అంతర్జాతీయ పరిస్థితిలోని మొత్తం ధోరణులనూ పరిగణనలోకి తీసుకోకుండా వర్గ పోరాటమార్గాన్ని నేడు కచ్చితంగా నిర్ధారించడం అసాధ్యం.

మూడవది: 1970 వ దశకంలోనూ 1980 దశకం తొలిరోజుల్లోనూ తలెత్తిన అంతర్జాతీయ పరిస్థితి స్వభావం నుండి వుత్పన్నమైన అంతర్జాతీయ సమస్యలపట్ల కమ్యూనిస్టులు నేడు యెంతో శ్రద్ధ కనబరుస్తున్నారు. ఉద్రిక్తత, తలపాటుల

తీవ్రత దాని లక్షణంగా వుంది; వీటిని దురాక్రమణదారీ సామ్రాజ్యవాద శక్తులు, ప్రత్యేకించి అమెరికన్ సామ్రాజ్యవాదం రెచ్చగొడుతోంది; వీటి ఫలితంగా అణు యుద్ధం ప్రజ్వరిల్లే ప్రమాదం పెరుగుతోంది.

ఈ కాలంలో అంతర్జాతీయ సమస్యలపట్ల అత్యంత శ్రద్ధ కనబరిచింది. కమ్యూనిస్టులు మాత్రమేకాదు. తలపాటును వ్యతిరేకంగా శాంతికోసం ప్రచారం చేసేందుకు నేడు యెన్నడూలేని స్థాయిలో విస్తృత శక్తులు ముందుకు వస్తున్నప్పటికీ కమ్యూనిస్టులు నిర్వహించాల్సిన ప్రత్యేక పాత్ర వుంది. యుద్ధ వ్యతిరేకోద్యమంలో పాల్గొనడంలో వారికి ముఖ్య ప్రయోజనముంది.

యుద్ధ వ్యతిరేకోద్యమంలో కమ్యూనిస్టులు చురుకుగా పాల్గొనడమనేది అందరి అభీష్టాలకు అనుగుణంగా వుందనడంలో సందేహం లేదు. ఈ వుద్యమానికి కమ్యూనిస్టు వ్యతిరేక, ప్రత్యేకించి సోవియట్ వ్యతిరేక రంగును సామ్రాజ్యవాద శక్తులు పులుమదలచుకొన్నాయి. ఇది వుద్యమాన్ని బలహీనపరిచి అందులో పాల్గొనేవారిని తప్పుదారి పట్టించడానికి మాత్రమే తోడ్పడుతుంది; యెందుకంటే యుద్ధప్రమాదాన్ని సృష్టిస్తున్నది సోషలిజంకాదు; సామ్రాజ్యవాదం, అమెరికా నాటోలలోని దురాక్రమణదారీ వర్గాలు సృష్టిస్తున్నాయి.

యుద్ధవ్యతిరేక సంఘటనలోని యితరులను మినహాయించి ఆ సంఘటనలోని ఒక విభాగానికి మీరు ప్రాధాన్యత యెందుకు యిస్తున్నారని అప్పుడప్పుడు కొందరు ఆగ్రహంతో అడుగుతుంటారు. కమ్యూనిస్టులు యితర యుద్ధ వ్యతిరేకశక్తులకన్నా మిన్న అయినట్లు ప్రదర్శించాలనే కోరికతో యితర యుద్ధ వ్యతిరేక వుద్యమకారులను పూర్వరంగంలోకి నెట్టాలనే లేదా వారిని అదుపు చేయాలనే తలంపుతో—దేవుడు అలా సంకల్పించకూడదు—కమ్యూనిస్టులను ఒక బృహచ్ఛక్తిగా మార్చాలని కాదా? అని అడుగుతుంటాడు.

అటువంటిదేమీలేదు. శాంతికోసం జరిగే పోరాటంలో కమ్యూనిస్టుల ప్రత్యేకమైన, వాస్తవంలో ప్రముఖమైన పాత్ర ఒక వస్తుగతాంశం; అది కమ్యూనిస్టు వుద్యమ అంతస్సారంనుంచే వుద్భవించింది; యెందుకంటే సోషలిజం, కమ్యూనిజం, శాంతి అవిభాజ్యమైనవి. కమ్యూనిస్టులు నిర్వహించిన యీ పాత్రను గుర్తిస్తూ యెవరినైనా పూర్వరంగంలోకి నెట్టాలని లేదా యెవరినైనా అదుపు చేయాలని యెవరూ కోరుకోరు.

కమ్యూనిస్టు వుద్యమం కార్మికవర్గానికి రక్తమాంసాలవంటిది. ఈ కారణం వల్లే కమ్యూనిస్టులు మాత్రమే యుద్ధానికి వ్యతిరేకంగా అత్యంత చురుకైన, అచంచలమైన యోధులుగా నిబద్ధులై వున్నారు. కారణం, యుద్ధాలవల్ల బాగా దెబ్బతినేది కార్మికవర్గమూ, యితర శ్రామికప్రజలే. "యుద్ధం తన భారాన్ని ప్రధానంగా

కార్మికవర్గంపై మోపి, దానికి జీవనాధారం లేకుండా చేయడమేకాక, దాని రక్తం చిందించేవిధంగా ఒత్తిడి చేస్తుందికదా." అని మొదటి యింటర్నేషనల్ రెండవ మహాసభ తీర్మానంలో వుంది. ప్రపంచ చరిత్ర అనుభవం దీనిని ధ్రువీకరించింది.

ఈ రోజుల్లో అంటే 20వ శతాబ్దాంతంలో యుద్ధం ప్రజ్వరిల్లకముందే కార్మికవర్గం, మొత్తం శ్రామిక ప్రజలు యిబ్బందుల పాలౌతున్నారు. సామ్రాజ్యవాద శక్తులు అన్నిటికి పరివ్యాప్తమయ్యే విధంగా చేపట్టిన యుద్ధ సన్నాహాలు జాతీయ వనరుల్లో యిన్నెన్నడూ లేనంత పెద్ద వాటాను హరిస్తూ శ్రామిక ప్రజల నెత్తిన తీవ్రమైన భారాన్ని మోపాయి. ఆర్థికవ్యవస్థ సైనికీకరణతోపాటు శ్రామిక ప్రజల పౌరహక్కులపై దాడి సాగుతోంది. ఈ కారణాలవల్లే కమ్యూనిస్టులు ఆయుధపోటీకి వ్యతిరేకంగా అత్యంత వుధృత వుద్యమాన్ని చేపట్టి తీరాలికదా? కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీలు దీన్ని తమ ప్రత్యక్ష బాధ్యతగా పరిగణిస్తున్నాయి.

ఇక చివరిది: మౌలికమైన సామాజిక-ఆర్థిక సంస్కరణలను అమలు జరపడం; దోపిడి, పీడన, దురాక్రమణ యుద్ధాలకు కారణమైన సామాజిక మూలాలను నిర్మూలించడం—యిది కార్మికవర్గ లక్ష్యం, అందువల్ల కమ్యూనిస్టుల లక్ష్యం కూడా. యుద్ధానికి వ్యతిరేకంగా అత్యంత స్థిరమైన, అంకితమైన యోధులుగా కమ్యూనిస్టులు వుండడం, కొనసాగడం సహజమైన విషయమే.

"మానవజాతిపై ముంచుకొస్తున్న అణుయుద్ధ ప్రమాదం యావత్ కమ్యూనిస్టు వుద్యమ కార్యకలాపాల ప్రధాన భావాన్ని కొత్త పద్ధతిలో మదింపు వేసేటట్లు చేస్తుంది. మానవుడు మానవుణ్ణిచేసే దోపిడీకి, పీడనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు యెప్పుడూ పోరాడుతూనే వచ్చారు. మానవ నాగరికతను పరిరక్షించడంకోసం, జీవించడానికి మానవునికున్న హక్కుకోసం యీనాడుకూడా వారు పోరాడుతున్నారు." అని 1983 జూన్‌నాటి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ ప్లీనరీ సమావేశంలో యూరి అంద్రొపొవ్ చెప్పారు.

శాంతి పరిరక్షణకోసం తాము చేసే పోరాటానికి సార్వత్రిక ప్రజాతంత్ర స్వభావం కలదనే పరిజ్ఞానంతో కమ్యూనిస్టు పార్టీలు ముందుకు సాగుతున్నాయి. పైగా ఆధునిక సామ్రాజ్యవాద అంతస్సారాన్ని దాని దురాక్రమణతత్వ సైనిక విధానం స్పష్టంగా వెల్లడిస్తోందనీ, ఒక వ్యవస్థగా ప్రస్తుత పెట్టుబడిదారీ విధాన సార్వత్రిక సంక్షోభంలోని తీవ్రతకు యిది సుస్పష్టమైన తార్కాణమనీ కమ్యూనిస్టులకు బాగా తెలుసు. ఇది అసలు పరిస్థితి అయినందువల్ల నేడు వస్తుగతంగా సామ్రాజ్యవాద దురాక్రమణదారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడటం అంతర్జాతీయ రంగంలో వర్గపోరాట ప్రధానరూపాల్లో ఒకటిగా వుంది.

సామ్రాజ్యవాద ప్రస్తుత దురాక్రమణదారీ పంథా తగినంతగా వెల్లడైన వెను వెంటనే దానిపట్ల కమ్యూనిస్టులు తమ సూత్రబద్ధమైన పంథాను నిర్వచించారు.

ముఖ్యంగా, 1970 వ దశకం చివర్లో ప్రతి దేశంలోని, ప్రపంచంలోని ప్రతి భాగంలోని కమ్యూనిస్టు పార్టీలు దురాక్రమణదారీ సామ్రాజ్యవాద విధానానికి వ్యతిరేకంగా క్రియాశీల ఉద్యమాన్ని చేపట్టాయి.

ఈ కర్తవ్య సాధనలో సోషలిస్టు దేశాల కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీలు అత్యంత క్రియాశీలపాత్ర నిర్వహిస్తున్నాయి.

విభిన్న సామాజిక వ్యవస్థలు గల దేశాల మధ్య ప్రస్తుతమున్న సమస్యలకు సంప్రతింపుల్లో పరస్పర అంగీకృత పరిష్కారంకోసం యెదురుచూస్తున్న, శాంతి కోసం పాటుపడుతున్న సోవియట్ కమ్యూనిస్టుపార్టీ, సోషలిస్టు కుటుంబ దేశాలకు చెందిన యితర సోదర పార్టీలు సోషలిస్టు దేశాల ఆర్థిక, రక్షణ సోమర్థ్యాలను పెంచడంలో, అవసరమైనచోట సామ్రాజ్యవాదాన్ని పట్టుదలతో తిప్పికొట్టడంలో కాకలు తీరిన, కాలపరీక్షలో నెగ్గిన తమ పంథాను అనుసరిస్తున్నాయి.

1970 వ దశకం చివరిలో 1980 వ దశకం ఆరంభంలో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టు దేశాలకు చెందిన యితర సోదర పార్టీలు ప్రపంచ రాజకీయాలకు పరివ్యాప్తమైన ప్రధాన సమస్యలపై ముఖ్యమైన అనేక శాంతిచొరవలు తీసుకున్నాయి. యుద్ధాన్ని నివారించే సమస్య నుండీ ఆయుధ పోటీని అంతం చేసేదాకా గల సమస్యల పరిష్కారంకోసం అవి నిర్మాణాత్మక ప్రతిపాదనలు చేశాయి. ప్రాగ్ మహాసభ రాజకీయ సమాలోచనా కమిటీ తీర్మానాలకూ, ఆ తర్వాత మాస్కోలో జరిగిన యేడు సోషలిస్టు దేశాల పార్టీల, ప్రభుత్వాల, నాయకుల సమావేశం (1983) ఆమోదించిన తీర్మానాలకు విస్తృత రాజకీయ ప్రతిస్పందన వ్యక్తమైంది.

సోషలిస్టు దేశాల కమ్యూనిస్టులు పెట్టుకున్న లక్ష్యాలనే అంటే శాంతికోసం, నిరాయుధీకరణకోసం వారు పెట్టుకున్న లక్ష్యాలనే సోషలిస్టేతర దేశాల కమ్యూనిస్టు పార్టీలు పెట్టుకున్నాయి. అయితే, సహజంగానే వారి కార్యకలాపాలు సోషలిస్టు దేశాల కమ్యూనిస్టుల కార్యకలాపాల రూపానికి తప్పనిసరిగా భిన్నంగా వుంటాయి. పెట్టుబడిదారీ దేశాల్లో ప్రత్యేకించి నాటో కూటమికి చెందిన పెట్టుబడిదారీ దేశాల్లో సామ్రాజ్యవాద దురాక్రమణ పథకాలను, అన్నిటికన్నా మించి అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ పథకాలను ప్రతిఘటించడానికి కార్మికవర్గాన్ని, విస్తృత శ్రామిక ప్రజానీకాన్ని సమీకరించడం ప్రధాన లక్ష్యంగా వుంటుంది.

యుద్ధనివారణకోసం జరిపే పోరాటాన్ని యుద్ధసన్నాహాలు, ఆయుధపోటీ ఫలితంగా తీవ్రమయ్యే ఆర్థికసంక్షోభ పర్యవసానాలను అధిగమించడానికి జరిపే

ప్రయత్నాలతో సన్నిహితంగా సమన్వయపరచడం—యిది సోషలిస్టేతర దేశాల కమ్యూనిస్టు పార్టీ యుద్ధ వ్యతిరేక కార్యకలాపాల సహజలక్షణం. అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్, బెల్జియం, జపాన్ యితర పెట్టుబడిదారీ దేశాల్లోని కమ్యూనిస్టు పార్టీల కార్యాచరణ పంథా యిదే.

అదేసమయంలో యుద్ధానికి వ్యతిరేకంగా, ఆయుధపోటీకి వ్యతిరేకంగా జరిగే పోరాటాన్ని, దేశదేశాల ప్రజల జాతీయ స్వాతంత్ర్యంకోసం, మాజీ వలస దేశాల పరాధీన దేశాల ఆర్థిక వెనుకబాటుతనాన్ని అధిగమించడంకోసం జరిగే పోరాటంలో అతి ముఖ్యమైన భాగంగా కమ్యూనిస్టులు పరిగణిస్తారు. భారతదేశం, లెబనాన్, ఎల్ సాల్వడార్, రీ యూనియన్, గాడిలూప్, మార్టినిక్ తదితర దేశాల కమ్యూనిస్టులు యీ సమస్యను పరిగణిస్తున్నతీరు యిదే.

గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని దేశాల కమ్యూనిస్టు పార్టీలు జాతీయ శక్తిగానే కాకుండా మండల, అంతర్జాతీయ రాజకీయ శక్తిగా కూడా యెంతో క్రియాశీలంగా రంగంపైకి వచ్చాయి. యిది ఆ కమ్యూనిస్టు పార్టీలు జరిపిన అనేక ద్విపక్ష బహుళపక్ష సమావేశాల్లో ప్రదర్శితమైంది.

ప్రస్తుతం సోషలిస్టు కుటుంబదేశాల కమ్యూనిస్టు పార్టీల నాయకుల మధ్య క్రమం తప్పకుండా జరుగుతున్న సమావేశాలు, వాటితోపాటు అంతర్జాతీయ, సైద్ధాంతిక సమస్యలపై యీ పార్టీల కేంద్రకమిటీల కార్యదర్శుల సమావేశాలను యీ సందర్భంగా ముఖ్యంగా పేర్కొనాల్సి వుంది.

మధ్యప్రాచ్య, లాటిన్ అమెరికా దేశాల కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీల మధ్య విస్తృతంగా అభివృద్ధి చెందిన మండల సహకారం కూడా పేర్కొనతగ్గది.

గత కొద్ది సంవత్సరాలుగా అంతర్జాతీయ స్థాయిలో కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీల మధ్య అనేక సమావేశాలు జరిగాయి.

ఈ సమావేశాల చర్చనీయాంశాల్లో యెప్పుడూ శాంతికోసం, నిరాయుధీకరణ కోసం జరిగే పోరాటం కేంద్ర స్థానాన్ని ఆక్రమిస్తోంది.

అదేసమయంలో స్థాయిలో, స్వభావంలో పెరుగుతున్న సైనిక బెదిరింపువల్ల శాంతి పరిరక్షణకోసం జరిగే పోరాటంలో అన్ని దేశాల కమ్యూనిస్టులు సహజంగానే తమ నిర్దిష్ట జాతీయ లక్షణాలను, ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటూనే తమ ప్రయత్నాలను అధికం చెయ్యాల్సిన, తమ మధ్య సహకారాన్ని మరింత విస్తరించుకోవాల్సిన అవసరం కలుగుతోంది.

ఒకవైపు కమ్యూనిస్టులు అత్యంత అచంచలమైన యుద్ధ వ్యతిరేకశక్తిగా తమ పాత్రను, బాధ్యతను ప్రగాఢంగా అవగాహన చేసుకోవడం, మరోవైపు

యుద్ధాన్ని నిరోధించి ఆయుధపోటీని నిలుపు చేయాలంటే సమస్త శాంతి కాముక శక్తుల ప్రధానంగా కమ్యూనిస్టులు సహకరించుకోవాలనే (వారిలో కొన్ని దళాలు మాత్రమే కాదు) వాస్తవాన్ని మరింతగా గుర్తించడం నేడు ప్రత్యేకించి ముఖ్యం. దురదృష్టకరమైన విషయమేమంటే కొన్ని సందర్భాల్లో యీ అంశాలను తక్కువ అంచానా వేస్తున్నారు. యీ పరిస్థితి చక్కబడుతుందని ఆశిద్దాం.

మొత్తంమీద శ్రామికవర్గ అంతర్జాతీయత నేడున్నంత ప్రస్తుతమైనదిగా, అవశ్యమైనదిగా మున్నెన్నడూలేదు. నేడు అది చాలా వుధృతంగా పెరిగి వస్తువులో సంపన్నమైన దనడంలో సందేహంలేదు. అంతర్జాతీయ గుత్తపెట్టుబడుల విదేశాంగ విధానాలకు వ్యతిరేకంగా, అత్యంత అభివృద్ధినిరోధక, దురాక్రమణదారీ వర్గాలు జరుపుతున్న అసమర్థనీయమైన ప్రజావ్యతిరేక యుద్ధసన్నాహాలకు వ్యతిరేకంగా పోరాటం జరపడం నేడు దీని అత్యంత ప్రధానం అంశం.

కమ్యూనిస్టు వుద్యమ శాంతి చొరవలను శాంతి శక్తులకు చెందిన విస్తృత, విభిన్నవర్గాలు అవగాహన చేసుకుని తోడ్పాటునిస్తున్నాయి. అయితే, కొందరు పాశ్చాత్య రాజకీయవేత్తలు ఆరోపిస్తున్నట్టుగా ప్రస్తుత యుద్ధ వ్యతిరేకోద్యమం కమ్యూనిస్టు వుద్యమ "శాఖ" గానీ, దాని వుత్పత్తిగానీ కాదు.

సాటిలేని విస్తృతస్థాయి ప్రజాస్వభావం గల నేటి యుద్ధ వ్యతిరేకోద్యమం చాలావరకు స్వయంప్రేరకమైనదే. కమ్యూనిస్టుల చొరవలు, యీ సార్వత్రిక ప్రజాతంత్ర వుద్యమ నినాదాలు చాలా సందర్భాల్లో యేకీభవిస్తున్నాయి. యుద్ధాన్ని నివారించాలనే మహత్తర వుమ్మడి ప్రయోజనమే, యీ విధంగా పొసగడానికి కారణమని చెప్పవచ్చు.

శాంతికోసం, సామ్రాజ్యవాద దురాక్రమణ విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు జరిపే పోరాట సందర్భంగా కూడా సమస్యలు తలెత్తుతాయి. యిది ప్రధానంగా కమ్యూనిస్టు పార్టీల శక్తిలో అసమానాభివృద్ధికి సంబంధించిన అంశం. కొన్ని పార్టీలు యుద్ధ వ్యతిరేక పోరాటాభివృద్ధిలో వెనుకబడి వున్నాయి.

పైగా వర్గశత్రువు సైద్ధాంతిక, ప్రచార విన్యాసాలను తగువిధంగా అన్ని వేళల్లో తిప్పికొట్టలేదు. వుదాహరణకు, సామ్రాజ్యవాదమే కాకుండా సోషలిజం కూడా ప్రస్తుత వుద్రిక్తత పెరుగుదలకు బాధ్యత వహించాల్సి వుంటుందని కొన్ని వర్గాల ప్రజలను ఒప్పించడంలో యీ ప్రచారం విజయం సాధించింది. కొన్ని దేశాల్లో యిలాంటి అభిప్రాయాలు కమ్యూనిస్టు శ్రేణుల్లోకి కూడా చొచ్చుకపోయాయి.

యిక చివరిది. కొన్ని సందర్భాల్లో ముఖ్యంగా పోలెండు, ఆఫ్ఘనిస్తాన్, యిథియోపియా, అంగోలా, ఎల్‌సాల్వడార్ ప్రజల పట్ల తగినంతగా అంతర్జాతీయతా సంఘీభావం వ్యక్తంకాలేదు.

* * *

వర్గశత్రువు ప్రతిఘటన పెరుగుతున్నప్పటికీ, వస్తుగత, ఆత్మగత అపరోధాలున్నప్పటికీ కమ్యూనిస్టు వుద్యమం చేపట్టిన యుద్ధ వ్యతిరేక పోరాటం విజయవంతంగా అభివృద్ధి చెందుతోంది. యీ పోరాటంలో శాంతిశక్తుల పక్షానికి అనుకూలత — అదికూడా గణనీయమైన అనుకూలత — వున్నట్టు యెవరైనా నిస్సందేహంగా చెప్పగలరు. సైనిక - వ్యూహాత్మక లేదా రాజకీయశక్తుల సమతూక పరిస్థితిని తల్లకిందులు చేయడంలో సామ్రాజ్యవాదం విజయం పొందలేక పోయింది, పొందలేదు. యిది ఆశావహానికీ, భవిష్యత్తుపట్ల విశ్వాసానికీ వాస్తవాధారం; యుద్ధనివారణకోసం కమ్యూనిస్టులు జరిపే పోరాటం, ప్రజానీకంలోని విస్తృత విభాగాలు జరిపే పోరాట విజయానికి విశ్వసనీయమైన హామీ.

***

కాంట్, సార్త్రె - శంకర

ఏటుకూరు బలరామమూర్తి

నిర్దిష్టత నుండి సాధారణీకరణకు, వ్యక్తినుండి సమిష్టికి, భౌతిక ప్రపంచం నుండి ఊహాప్రపంచానికి పయనించటం తత్వవేత్తల పద్ధతి. తత్వశాస్త్రాన్ని సాధారణీకరణ శాస్త్రం అన్నా తప్పు లేదు. భౌతిక విజ్ఞానశాస్త్రాలన్నిటికి, గణిత శాస్త్రం ఎలా మకుటాయమానమో, సామాజిక విజ్ఞాన శాస్త్రాలన్నిటికీ తత్వశాస్త్రం శిరస్సమానం అంటే అతిశయోక్తి కాదు.

గణితశాస్త్రం మొదటినుంచి చివరివరకు అంకెలు, బీజాక్షరాలు, రేఖలతో కూడిఉంటుంది. అంతా అనిర్దిష్టతే. కాని గణితశాస్త్రం తోడ్పాటులేనిదే, ఏ భౌతిక విజ్ఞానశాస్త్రంలోనూ ఉన్నత శిఖరాలకు పోలేము. అలాగే తత్వశాస్త్రం అంతా భావనలతో (Concepts) కూడి ఉంటుంది. వీటిని ఏ విధంగానైనా అన్వయించవచ్చు. అన్వయ బాహుళ్యానికి కూడా ఈ అనిర్దిష్టతే కారణం.

భావనాప్రపంచంలోకి వెళ్ళిన తత్వవేత్త ఎంతో ఆత్మజ్ఞానం ఉంటేగాని, భౌతిక ప్రపంచంనుండి భావనాప్రపంచం ఉద్భవించిందనే వాస్తవికతను గుర్తుంచుకోడు. భావవాద తత్వవేత్తలకు ఈ ఆత్మజ్ఞానం లేదు. కనుక ఊహాప్రపంచానికి స్వతంత్ర సత్తాను ఆపాదిస్తారు. భావనా ప్రపంచం నుండే, భౌతిక ప్రపంచం ఉద్భవించిందనేవరకు వెళతారు. కొందరైతే భావనాప్రపంచమే సత్యం భౌతికప్రపంచం మిధ్య అనే స్థాయికి చేసుకొంటారు.

భావనాప్రపంచానికి, భౌతిక పునాది ఉన్నది సుమా అను ఆత్మజ్ఞానాన్ని బలీయంగా నిరూపించిన తత్వశాస్త్రం గతితార్కిక భౌతికవాదం. సోషలిస్టు సమాజ ఆవిర్భావం తర్వాత ఎంతో కాలానికిగాని, గతితార్కిక భౌతికవాదం, మేధావులందరినీ ఆకటుకునే ప్రథమ గణ్యస్థానానికి రాజాలదు. అంతవరకు, ముఖ్యంగా పెట్టుబడిదారీ దేశాలలో, ఇతర తత్వ శాస్త్రాల పక్కపక్కనే, "నేనూ ఉన్నాను సుమా" అని తన అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాలి.

అయితే సుగుణమేమంటే, సోషలిస్టు వ్యవస్థ ప్రపంచంలో మూడోభాగానికి విస్తరించిన ఈనాడు ఈ వ్యవస్థకు చోదకశక్తి అయిన మార్క్సిస్టు సిద్ధాంతాన్ని, ఎవ్వరూ నిర్లక్ష్యం చేసే స్థితిలో లేరు. సోషలిస్టు ప్రపంచంతో ముఖ్యంగా సోవియట్ రష్యాతో సత్సంబంధాలు కలిగిఉన్న భారత దేశంలో ఇదిమరీ వాస్తవం.

రాజకీయ శక్తిగా, చారిత్రక వ్యాఖ్యాతగా, సామాజిక విశ్లేషణా సాధనగా మార్క్సిజాన్ని ఆమోదించటం వేరు, ఉన్నత తాత్త్విక సిద్ధాంతంగా గతితార్కిక భౌతికవాదాన్ని గుర్తించటం మరొకటి.

భారతీయ మేధావులలో, తాత్త్వికులలో హెచ్చు మంది, మొదటి మెట్టుపైకి వచ్చారు. కాని వీరిలో హెచ్చుమందికి ఈనాటికి పాశ్చాత్య తత్వవేత్తలలో కాంట్, భారతీయ తత్వవేత్తలలో శంకరుడు - శిఖరాయమానులు. కొందరు సార్త్రెను ప్రస్తావించి తమ ఆధునికతను నిరూపించుకోవటం లేకపోలేదు.

డిసెంబరులో తిరుపతిలో గతితార్కిక భౌతికవాదంపై గోష్ఠిలోనూ, జనవరిలో వాల్తేరులో జరిగిన అఖిలభారత తాత్త్విక మహాసభలోనూ, రెంటిలోనూ ఇదే వాస్తవం వెల్లడైంది.

కాంట్ విశిష్టత

పాశ్చాత్య తత్వవేత్తలలో కాంట్ ప్రత్యేకత ఏమి ?

1724-1804 సం॥ల మధ్య జర్మనీలో ప్రసిద్ధ ప్రముఖ తత్వవేత్తగా రూపొందిన కాంట్ మొదట్లో శాస్త్రజ్ఞుడు. భూగోళం, సూర్యమండలం అనాదిగా ఒకే విధంగా లేవని, ఆవిర్భావం, పరిణామం అనే సూత్రాలు అన్నీ విశ్వగోళాలకు వర్తిస్తాయని మొట్టమొదటగా ఊహించిన వ్యక్తి కాంట్. డార్విన్ పరిణామవాదం, లాప్లాస్, విశ్వగోళ సిద్ధాంతం - కొంతవరకు కాంట్ భావాలతో ప్రభావితమయ్యాయంటే ఆశ్చర్యం లేదు. శాస్త్రజ్ఞుడుగా మొదలైన కాంట్ సహజంగానే భూర్యాం భౌతికవాదం వైపు మొగ్గాడు.

ఇంద్రియ వ్యాపారం ద్వారానే బాహ్య ప్రపంచాన్ని మానవుడు గ్రహించగలడు. కాని బాహ్య ప్రపంచమే సర్వస్వమా ? కాదు. మూలవస్తువేదో ఉన్నది. దానిని గ్రహించజాలము. అది అజ్ఞేయం.

అంతేకాదు, ఇంద్రియ వ్యాపారం ద్వారా మనం పొందే జ్ఞానం సాకార ప్రపంచానికి చెందినది. మన మనస్సులోనే అనాదిగా స్వయం సిద్ధ భావనలున్నవి. **(A Priori concepts)** అలా ఉండబట్టే ఇంద్రియాలనే సాధనలద్వారా సాకార ప్రపంచ జ్ఞానాన్ని పొందగలుగుతున్నాము.

కాంట్ భావ పరిణామంలో ఇది ఒక దశ. ఆచరణాత్మక భౌతికవాది, అజ్ఞేయవాది ఐనాడు. ఇంద్రియ వ్యాపార ప్రాధాన్యత నుండి స్వయంసిద్ధ భావనలకు పయనించాడు.

మతం అంటే కాంట్‌కు ఏనాడూ విశ్వాసం లేదు. క్రైస్తవ మతాచారాలను, మతగురువులను విమర్శిస్తూ చాలా రచనలు చేశాడు. ఆయన సుప్రసిద్ధ గ్రంథాలు మూడు.

మొదటిది క్రిటిక్ ఆఫ్ ప్యూర్ రీజన్. హేతువాదం పైనా, భౌతికవాదం పైనా ఆధారపడిన ఈ గ్రంథాంతానికి, సృష్టికర్తఐన దైవం లేదనే నిర్ధారణకు కాంట్ వచ్చాడు.

హేతువాదం ప్రకారం దైవం లేకపోవచ్చు. కాని దైవ భావన లేందే మానిషి పుడు నిస్సహాయుడు, నిరాధారుడూ ఔతాడు కదా ? కనుక దైవాన్ని ఊహించు కోవటం సామాన్య మానవాళి కవసరం. ఈ భావాన్ని "క్రిటిక్ ఆఫ్ ప్రాక్టికల్ రీజన్ అనే రెండవ గ్రంథంలో ప్రతిపాదించాడు.

మూడో గ్రంథం క్రిటిక్ ఆఫ్ జడ్జిమెంట్ దైవభావన హేతు విరుద్ధం. ఐనా దైవభావన లేందే మానవుడు జీవించలేడు. లేని దైవాన్ని మానవుడు ఎలా ఊహించ గలడు. మెదడుద్వారా కాదు, హృదయం ద్వారా. నైతికదృష్ట్యా దైవభావన అవ సరం. దీనినే కాంట్ "నైతిక ఆవశ్యకత."

భౌతిక ప్రాతిపదికనుండి, అజ్ఞేయవాద మార్గంద్వారా, మతంతో రాజీపడే కాంట్ భావపరిణామం, ఈనాడు ఎక్కువమంది మేధావులను ఆకర్షిస్తున్నది.

తాత్వికంగా వీరు దైవభావాన్ని నిరూపించలేరు. ఐనా ఆ భావన లేకపోతే బతకలేమనే నిస్సహాయత ఉంది.

కాంట్‌లో ఇతర ప్రత్యేకతలూ ఉన్నాయి. ఫ్రెంచి మహావిప్లవాన్ని ఆయన మనసారా అభినందించాడు. సామాజిక పురోగతి ద్వారా విశ్వశాంతి లభిస్తుం దన్నాడు.

అన్ని రాజ్యాంగాలు ప్రజాతంత్రంగా ఉండాలని, యుద్ధాలను నిషేధించి, విశ్వ సార్వభౌమత్వాన్ని గౌరవించే ప్రపంచరాజ్యం ఏర్పడాలని కాంట్ ఆకాంక్ష. కాంట్ నూటికి నూరుపాళ్ళు శాంతివాది, అభ్యుదయవాది, తాత్వికంగా భావవాదంవైపు మొగ్గే అజ్ఞేయవాది.

ఈ పరస్పర విరుద్ధం లక్షణాలే కాంట్‌పట్ల మేధావుల ఆకర్షణకు కారణం.

"తత్వశాస్త్రం - శాంతి" గోష్టికి వాలేపు సభలో ప్రారంభోపన్యాసం చేసినా పంజాబ్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆర్. జి. పాల్ ప్రపంచ తాత్విక పరిణామాన్ని ప్లేటో నుండి చర్చించారు.

ప్లేటో, అరిస్టాటిల్‌లు ఇద్దరూ జ్ఞానమార్గానుయాయులు. తత్వశాస్త్ర లక్ష్యం జ్ఞాన సంపాదన. తత్వవేత్తకు, ఇది ఔను, ఇది కాదు అని చెప్పవలసిన బాధ్యత కూడా లేదు. రెంటికీ అతీతుడు. "జరిగేదంతా జరగవలసిందే. దానిని గురించి ఖేధమూ వద్దు మోదమూ వద్దు."

తైత్తిరీయోపనిషత్తులో ఒక చెట్టు పైన రెండు చిలకలుంటాయి. ఒక చిలక నిరంతరం తలను కిందికి పైకి ఆడిస్తూ ఉంటుంది. రెండో చిలక సమాధి స్థితిలో ఉంటుంది. మొదటి చిలక ఆత్మ. రెండో చిలక పరమాత్మ — ప్లేటో భావం ఈ భావానికి దగ్గరగా ఉంది.

తత్వశాస్త్రం కేవల జ్ఞానప్రధానమనే వాదన కొంతకాలానికి మారిపోయింది. మార్కస్ అరిలియస్, డాంట్, టాల్‌స్టాయి, కాంట్ వీరందరూ తత్వశాస్త్రం, ప్రపంచాన్ని సుఖమయం చేయాలన్నారు. నిర్లిప్తత కూడదు. జ్ఞానం అంటే సాక్షీభూత నిర్వికార స్థితి కాదు. జ్ఞాన పరిపక్వత సత్కార్యాచరణకు స్రోవతీయాలి. జీవిత వాస్తవాన్ని హేతుబద్ధం చేయటమే జ్ఞానం.

"అత్యున్నత మానవక్షేమానికి, సుస్థిర ప్రపంచ శాంతి ప్రాతిపదిక" అనే కాంట్ వాక్యాలతో, పాల్ తన ప్రసంగం ముగించారు.

సార్త్రె

1905 లో జన్మించిన ఫ్రెంచి తత్వవేత్త, ఫాసిస్టు వ్యతిరేక వీరుడు, శాంతి యోధుడు ఐన సార్త్రె అస్తిత్వవాది.

నేనున్నాను. గతమేమో నాకు తెలియదు. భవిష్యత్తును గురించి చెప్పలేను. గత చరిత్ర అసలు లేదనికాదు. తత్సంబంధమైన వివరణ, విశ్లేషణ, వ్యాఖ్యలపై సార్త్రెకు అంతగా విశ్వాసంలేదు. భవిష్యత్ అంధకారబంధురమనే నిరాశావాదికాదు సార్త్రె. ఇలా భవిష్యత్ ప్రయాణం జరుగుతుందని ఎలా చెప్పగలము. కనుక ఆ విషయంలో మౌనంగా ఉండటం ఉత్తమం అనివార్యం గతం, వర్తమానం, భవిష్యత్తులను కలిపే సూత్రమొకటున్నదని సార్త్రె ఆమోదించాడు.

అస్తిత్వం రెండు రకాలు. జడపదార్థాలకు అంతర స్తిత్వం మాత్రం ఉంది. (Objective existence) మానవులకు అంతర స్తిత్వంతోపాటు బాహ్యాఅస్తిత్వం (Subjective existence) కూడా ఉంది. అంతర స్తిత్వం నుండి బాహ్య అస్తిత్వం

కొరకు మానవుడు నిరంతరం ప్రయత్నిస్తుంటాడు. ప్రకృతి విధించిన నిబంధనలకు అతీతంగా స్వేచ్ఛగా ముందుకు సాగాలనే ఆకాంక్ష మానవుని ప్రత్యేకత.

సార్త్రెలోని వ్యక్తివాదం, స్వేచ్ఛా పిపాసలతోపాటు అతడు నాస్తికవాడు. సార్త్రెకు మొదట్లో ఉత్తేజం యిచ్చిన కెర్క్‌గార్డ్ ఆస్తిక అస్తిత్వవాది, సార్త్రె నాస్తిక అస్తిత్వవాది.

ఇవే ఆధునిక మేధావులకు సార్త్రె ఆకర్షపంతుడు కావటానికి కారణాలు.

సార్త్రె ఆలోచనలో మరో పార్శ్వముంది. బాహ్య అస్తిత్వం కొరకు ప్రయత్నించే ప్రతి వ్యక్తి జ్ఞాత. అవతలి వస్తువు ప్రజ్ఞేవస్తువు కాక వ్యక్తి అయితే లతడూ జ్ఞాత. ఇద్దరు జ్ఞాతల మధ్య వివాదం, స్పర్ధ-బాహ్య అస్తిత్వ వికాస క్రమంలో అనివార్యం. ఇందులో బలవంతుడు గెలుస్తాడు.

డార్విన్ పరిణామవాదంలోని "సమర్థుడే మిగులుతాడు, అసమర్థుడు అణగిపోతాడు" అనే వాదాన్ని సమాజానికి అన్వయింపచేసే పోకడ సార్త్రెలో ఉంది.

విస్తృతావగాహనలో పురోగమనశీలత, కాంతి వాంఛ, సూక్ష్మపరిశీలనలో వ్యక్తి స్ఫూర్తివాదం-ఈ సార్త్రె లున్నందువలననే మన దేశంలో సైతం సార్త్రె కొందరు ఆధునికులకు ఆరాధ్యుడౌతున్నాడు. ఈ మేధావుల దృష్టిలో తాత్విక అసంబద్ధత బలహీనతకాదు, సజీవ లక్షణం. ఏమంటే అసంబద్ధతలు ప్రకృతి లోనూ, సమాజంలోనూ వున్నాయి గనక భారతీయ తాత్విక మహాసభలో, సామాజిక నీతి-తత్వశాస్త్ర విభాగానికి అధ్యక్షత వహించిన డాక్టరు రేఖా జంఝి సార్త్రె పట్ల ఆమె అభిమానాన్ని తన ప్రసంగంలో స్పష్టంగా వ్యక్తీకరించింది.

శంకరాచార్యులు

పై యిద్దరిలోను ఎంతో కొంత వాస్తవిక పునాది వున్నది. జగన్మిథ్యావాది ఐన శంకరాచార్యుల తాత్విక ధోరణికి మేధావులలో యింత విస్తృతి ఎలా ఏర్పడ్డది. ఇది కొంచెం లోతుగా ఆలోచించవలసిన అంశం.

భారతీయ తాత్విక చింతనకు అవినాభావ సంబంధమున్నది.

మరణానంతర సమస్యలను గురించి అంతగా బాధపడక, జీవితాన్ని సుఖపంతం చేసుకోవటంలోనే నిమగ్నులైన వైదికార్యుల ప్రాచీన జీవిత విధానం నుండి వైదిక ధోరణి ఆవిర్భవించింది. వర్గ, వర్ణ సమాజం అప్పటికే ఆవిర్భవించింది. కాని ఆ సమాజంలో అట్టడుగు ప్రజల, ఆర్యేతర తెగల సమస్యలను మానవతా దృష్టితో చూసే మేధో సంఘర్షణ అప్పటికి మొదలు కాలేదు. "పురోహితుడైన అగ్నిని పూజిస్తున్నాను" (అగ్ని మీళే పురోహితం) అనే దశ యిది.

సుమారు వేయి సంవత్సరాలు గడిచాయి. వర్గ పీడన, వర్ణ వ్యత్యాసాలు. వ్యక్తులలో క్రౌర్యం, స్వార్థం, సంకుచితత్వం, బహు దేవతల పరస్పర ప్రకర్షలతో, మేధావి వర్గంలో అంతఃసంఘర్షణ మొదలైంది. "యద్రుశ్యం తన్నశ్యం" (కనపడేదంతా నశించేదే), అనే నైరాశ్యం. తమసోమా జ్యోతిర్గమయ (చీకట్లో నుంచి వెలుగులోకి తీసుకుపోము) అనే ఆరాటం, మొదలయ్యాయి. ఉపనిషత్ తత్వశాస్త్రం రూపొందింది. నిరాకార, నిర్గుణ పరబ్రహ్మ అన్వేషణ, జీవిత లక్ష్యం ఐంది. ఆత్మవత్సర్వభూతాని అనే ఉదారవాదం కొంత ప్రవేశించింది.

ఇదంతా మేధావి వర్గానికే పరిమితం. వేలాది సంవత్సరాలుగా అట్టడుగున పడివున్న పీడిత తాడిత ప్రజల మోక్షం సంగతి ఏమిటి? కేవలం వ్యక్తిమోక్షమే తత్వశాస్త్ర ధ్యేయమా?

కాదు అన్నవాడు గౌతమ బుద్ధుడు. "బహుజనహితాయ, బహుజన సుఖాయ" అనే శంఖనాదంలో క్రింది స్థాయి ప్రజానీకం సామాజిక చట్రంలో ఒక్క అడుగు పైకి లేవటానికి తోడ్పడ్డాడు. కాని యీ పరిణామం 5 దశాబ్దాల తర్వాత మందగించింది. మౌర్య సామ్రాజ్య పతనానంతరం తిరిగి వైదిక వర్ణాచోదక వ్యవస్థ కొంత మార్పుతో తిరిగి ప్రతిష్టితమైంది.

మేధావులు తిరిగి బ్రహ్మచింతనలో పడ్డారు. "అథాతో బ్రహ్మజిజ్ఞాస"తో మొదలైన బాదరాయణ బ్రహ్మ సూత్రాలు షడ్దర్శనావిర్భావం వరకు వెళ్ళాయి.

కాలం యింకా గడిచింది. మేధావులకు సామాన్యులకు అగాధం అపారమైంది. భౌతిక వాస్తవికత నుండి ఎంత దూరం పయనిస్తే అంత గొప్ప తాత్విక చింతనగా భావించే రోజులు వచ్చాయి.

"బ్రహ్మ సత్యం జగన్మిథ్య
జీవో బ్రహ్మైవనాపరం." అని శంకరుని వాణి, క్రీ.శ. 9 శతాబ్దిలో, జగన్మిథ్యావాదం, జీవబ్రహ్మైక్య వాదం ఆవిర్భవించాయి.

ఇట్టి శంకరాద్వైతానికి ఈనాటికి యింత ఆకర్షణ ఏల?

ఇందుకు సమాధానమా అన్నట్లు, భారత తాత్విక మహాసభలో వేదాంతంపై జరిగిన గోష్ఠిని ప్రారంభిస్తూ ప్రొఫెసర్ బాలసుబ్రహ్మణ్యం ఇలా అన్నారు. మద్రాసు విశ్వవిద్యాలయంలో రాధాకృష్ణన్ తాత్విక పరిశోధనా సంస్థకు వీరు డైరెక్టరు.

"జ్ఞాన సమన్వయం, తత్వశాస్త్ర లక్ష్యం, అదొక పరిశీలనా పద్ధతి. నిరంతర వ్యాఖ్యాన, పునర్వ్యాఖ్యానాలకు గురి కావడం ప్రతి తాత్విక ధోరణికీ అనివార్యం.

"పాశ్చాత్య తాత్విక ధోరణులలో మూడు అంతస్తులున్నాయి. డేకార్టె,నాట్యం ఒక అంతస్తు. ఇది అనుభవ వాదం. కాంట్ హెగెల్‌లు రెండో అంతస్తు. ఇది భావ వాదం. మార్క్సు మూడో అంతస్తు. వివిధ విజ్ఞాన శాస్త్రాల సమన్వయ సముచ్చ

యంగా తత్వశాస్త్రం మార్క్స్ చేతుల్లో రూపుదిద్దుకున్నది. మార్క్స్‌ను అధిగమించటం సాధ్యం కాదు.

"భారతదేశంలోనూ మూడు అంతస్తులున్నాయి. బుద్ధుడు, శంకరుడు, రామానుజుడు. మానవునికి సమాజానికి, సమాజానికి ప్రకృతికి సామరస్యం, ఏకత్వం సాధించటం అందరి లక్ష్యం. జీవో బ్రహ్మైవనాపరః అంటే వ్యక్తి, సమాజాల ప్రయోజన విశాలాల ఏకీకరణ.

"అలా వ్యాఖ్యానం చేసినప్పుడే అద్వైతం ఆధునిక కాలానికి అర్థవంత మౌతుంది. తిలక్, వివేకానంద, రాధాకృష్ణన్ అందరూ ఆయా కాలాలకు అనుగుణంగా వ్యాఖ్యానం చేసినవారే. శంకరాది సైతం, అద్వైతాన్ని తన కాలానుగుణంగా వ్యాఖ్య చేశాడు. బ్రహ్మసూత్రాలలోలేని పెక్కు భావనలు, శారీరక భాష్యంలో వున్నాయి.

"అధ్యాస (Super imposition) అట్టి భావాలలో ఒకటి. ఒక వస్తువు స్థానే మరో వస్తువును భావించటం అధ్యాస. ఇదే అవిద్యకు మూలం. పరమాత్మ శకలమైన ఆత్మకు బదులు, శారీరక సామాజిక పరిమితులకు లోనైన ప్రత్యగాత్మను చూడటం అధ్యాస.

"అద్వైత ప్రాతిపదికపై కేరళలో నారాయణగురు వర్ణ వ్యవస్థను ఖండించాడు. రమణ మహర్షి ఆలోచన అలాంటిదే. ఈ విధంగా వ్యాఖ్యానించటం ద్వారా అద్వైతాన్ని భారత జాతీయ తత్వశాస్త్రంగా సుప్రతిష్ఠం చేయగలం.

తన వికాస క్రమంలో అన్నిరకాలైన పరాయీకరణలను అధిగమించి మానవతాపూర్ణ విశ్వ మానవునిగా వ్యక్తి రూపొందగలడనే ఆశాభావం, అహం బ్రహ్మాస్మి మాటలో ఉంది" దాసుబ్రహ్మణ్యంగారి ప్రసంగం ఇలా సాగింది గోష్టిలో పాల్గొన్న పెక్కుమంది ఇదే ధోరణిలో ప్రసంగించారు.

Religion Consciousness is invorted reflect ion ofsocial consciousness (మత భావన, సామాజిక చైతన్యం యొక్క వికృత ప్రతిబింబం) అనే మార్క్స్ భావన ఉండనే ఉంది. వివేకానంద, రవీంద్రనాథ్, రాధాకృష్ణన్ లాంటి వారంతా ఇలాగే వ్యాఖ్యానం చేసిన విషయమూ తెలిసిందే. "తన యందు నిఖిల భూతములందు నొక భంగి సమహితత్వం" జరుపువాడే నిజమైన భగవంతుడనే పోతనగారి మాట జ్ఞప్తికి వస్తుంది. కాని ఎన్ని చెప్పినా, కేవల జ్ఞానప్రధానమైన శంకరుని భావనలకు ఇలాంటి వ్యాఖ్యానం ఇవ్వవచ్చునా, ఆధునికతను శతాబ్దాల వెనుక కాలానికి అపాదించటంకాదా, అనే సంశయం రాకపోదు.

ఏది ఏమైనా, నేటి మేధావుల తాత్వికులలో అధిక సంఖ్యాకుల ఆలోచనా క్రమం, అద్వైతం పట్ల వారికి గల హృదయగతమైన ఆకర్షణ (emotional attachment) గ్రహించటానికి ఈ గోష్టి ఎంతగానో ఉపయోగపడ్డది.

***

శాంతికోసం పోరాడాల్సిన ఆవశ్యకత

లూయీ వాన్‌గెయిటో

ఛైర్మన్, బెల్జియం కమ్యూనిస్టుపార్టీ

[బెల్జియంలో మిస్సైలీల వ్యతిరేక ఉద్యమ ఆవిర్భావం, అందులో కమ్యూనిస్టుల భాగస్వామ్యంపై అడిగిన ప్రశ్నలకు లూయీవాన్‌గెయిటో సమాధానాలు]

మాలాంటి దేశాల చరిత్రలో, యూరప్‌లో అణు విపత్తు నిర్మూలనకై జరిగే పోరాటాల నినాదాల క్రింద బ్రసెల్స్‌లో ఏర్పాటు చేయబడిన అక్టోబరు ప్రదర్శన నిస్సందేహంగా ప్రధాన ప్రాముఖ్యత గల సంఘటన. పచ్చి అభివృద్ధి నిరోధకులతోపాటు బెల్జియంలోని అన్ని రాజకీయ, సైద్ధాంతిక ధోరణులకు ప్రాతినిధ్యం వహించే ప్రజలు యిందులో పాల్గొన్నారు.

నిక్కచ్చిగా చెప్పాలంటే మూడు ప్రధాన ధోరణులున్నాయి. మొటమొదటిది వామపక్ష శక్తులు, అయితే అందరూ కాదు. వారిలో అధిక సంఖ్యాకులు : బెల్జియం లేబరు ఫెడరేషన్, (దాని నాయకులు అనేకమంది దాని కార్యకర్తలు), రెండు సోషలిస్టు పార్టీలు (ఫ్లెమిష్, ఇది మిస్సైలీలకు తన అనంగీకారాన్ని పునరుద్ఘాటించింది; ఫ్రెంచ్ మాట్లాడేది, ఇది కొంతమేరకు తన వూగిసలాటను మానుకొన్నది), కొన్ని చిన్న ప్రాంతీయ వామపక్ష పార్టీలు లేదా వామపక్షాల భావాలుగల సంస్థలు, సహజంగానే కమ్యూనిస్టుపార్టీ.

రెండవది—సంఖ్యాబలం చూస్తే దీనిని మొదటి స్థానంలోనే వుంచాల్సి వుంటుంది—క్రిస్టియన్ పాపులర్ మూమెంటు క్రియాశీల శక్తులకు ప్రాతినిధ్యం వహించే బహుళ సంఖ్యాకులు. ముఖ్యంగా ఫ్లాండర్స్‌లో కాథలిక్ చర్చికి ముఖ్యంగా యువజనుల్లో విస్తృతమైన, శక్తివంతమైన ప్రజా పునాది వుంది; కార్మికవర్గం, యితర సామాజిక పక్షాలు, వర్గాలు. చర్చిలోని పెద్ద వర్గం—మతాచార్యులు, సన్యాసినులు—యీ ప్రదర్శనలో పాల్గొన్నది లేదా దానిని బలపరిచింది. మిస్సైలీల వ్యతిరేక ఉద్యమం, క్రిస్టియన్ మతంలోని అధిక సంఖ్యాకులను తన

వైపు రాబట్టుకున్నది ఫ్లాండర్స్‌లోనే అని చెబితే అది అతిశయోక్తి కావాలి. అయితే యిది అచంచలమైన మెజారిటీ సూత్రం కాదు. ఎందుచేతనంటే భాగస్వామ్యంలోనూ, శాంతి ఉద్యమ లక్ష్యాలను అర్థం చేసుకొనడంలోనూ వివిధ స్థాయిలున్నాయి.

మూడవ ధోరణి–తేల్చిచెప్పాలంటే "రాజకీయాలను సంబంధించనివారుగా" పిలువబడేవారు–మరో మాటలో చెప్పాలంటే సుస్థాపితమైన ఏ రాజకీయ శక్తికీ, వ్యవస్థకు ఏవిధంగానూ అనుబంధింపబడనివారు. ఉదాహరణకు అసంఘటితంగా వున్న యువకుల్లో ఎక్కువ భాగం, ఏ పార్టీకి చెందని వారుంటుంది. అలాగే ఏ ట్రేడ్ యూనియన్‌కు గానీ, ప్రజా సంఘానికిగానీ చెందనివారు. అయితే క్రింది స్థాయిలోని ఏదో ఒక శాంతి కమిటీ పని చేసేవారు. అనేక పారిశ్రామిక పెట్టుబడిదారీ దేశాల్లో గత 15 సంవత్సరాల కాలంలో దృశ్యమానమవుతున్న నూతన సామాజిక ఉద్యమాల్లో ఏదో ఒక మేరకు వారు తమ బలాన్ని ప్రదర్శిస్తూనే వున్నారు; కొందరు పర్యావరణ, పరిసర ప్రాంతాల సంరక్షణా సమస్యల్లో పనిచేస్తున్నారు; మరికొందరు సామాజిక, రాజకీయ జీవనం మొదలగువాటిలో మరింత నీతి నిజాయితీని కోరుతూ పనిచేస్తున్నారు. ఈ రెండు యితర ధోరణులతో పాటు, అణ్వాయుధ పోటీకి వ్యతిరేకంగా విస్తృతమైన ఉద్యమం అభివృద్ధి చెందడం యిటీవలి కాలంలో కనపడుతుంది.

ఈ మూడు ప్రవాహాలు బ్రస్సెల్స్ ప్రదర్శనలో విలీనం అయినాయి. మొత్తం 3,50,000 మంది పాల్గొన్నారు. (ప్రదర్శనలోనినాదాలు : మిస్సైలీలకు స్వస్తి చెప్పండి—నిరాయుధీకరణ దిశగా ఒక అడుగు వేయండి." "బెల్జియంలో గానీ, లేక యూరోప్‌లోగానీ నూతన అణ్వాయుధాలు వద్దు" "న్యూట్రాన్ బాంబు, క్రూయిజ్, పెర్షింగ్–2 మిస్సైలీలు వద్దు", "యస్. యస్. 20 లను నిర్మూలించాలి", "ప్రస్తుతం వున్న అణ్వాయుధాలన్నింటినీ నిర్మూలించాలి", "యూరోప్‌ను అణ్వస్త్రరహిత మండలంగా ప్రకటించండి" "బెల్జియంకు స్వతంత్రమైన క్రియాశీలమైన శాంతి విధానాన్ని కోరండి", అమెరికా, సోవియట్ యూనియన్‌లు అణ్వాయుధ పోటీని స్తంభింపచేయాలి", "అభివృద్ధి కొరకు నిరాయుధీకరణ జరగాలి.") ఇది రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత బెల్జియంలో జరిగిన అతి పెద్ద ప్రదర్శన.

ప్రజా ఉద్యమాలు మరియు రాజకీయ పక్షాలు

ఇక్కడ మరో విషయాన్ని కూడా మనం యిక్కడ గమనించాలి. సుసంఘటితమైన రాజకీయ శక్తులు ప్రదర్శనలో పాల్గొనే విషయంలో సాక్షికంగా తమ స్వంత చొరవను ప్రదర్శించాయి. పరిస్థితుల ప్రభావం వల్ల కొంత బలవంతంగా

యిందులో పాల్గొన్నాయి. నిజంగా యిది మహత్తరమైన విషయం. మొదటగా యిది, ప్రారంభంనుండే మిస్సైలీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొంటున్న వారికి ముఖ్యంగా బెల్జియం కమ్యూనిస్టుపార్టీ, పరిసర ప్రాంతాల సంరక్షణకు కృషి చేసేవారితో కలిసి పనిచేసేవారికి వర్తించుతుంది. అంటే నేను ఫ్లెమిష్ సోషలిస్టు పార్టీని (1979 చివరిలో దాని వైఖరిని పదలివేస్తే) ప్రధానంగా వోల్క్సునీని ప్రస్తావిస్తున్నాను. రెండవ పార్టీ ఒక ప్రాంతీయ జాతీయ భావాలు గల ఫ్లెమిష్ పార్టీ. అయితే యిందులోని పచ్చి మితవాదుల వర్గం విడిపోయి వ్లామ్స్ బ్లాక్ (ఫ్లెమిష్ బ్లాక్) ఏర్పాటు చేశారు.

వోల్క్సునీ సాపేక్షికంగా, జాతీయ ఫ్లెమిష్ మూమెంటులోని అత్యంత ప్రజాతంత్ర, మధ్యేమార్గ శక్తులను ఐక్యపరుస్తున్నదని మనం యిక్కడ గమనించాల్సి వుంటుంది. దీనికి ప్రధానంగా క్రిస్టియన్ మధ్యతరగతి వర్గాల మద్దతు వున్నది. ఈ మధ్యతరగతి వర్గాలు కాథలిక్ చర్చ్, ఫ్లాండర్సులోని రాజకీయ రంగం మీద పెత్తనం గల పెద్ద పార్టీ అయిన క్రిస్టియన్ పీపుల్స్ పార్టీ సాంప్రదాయక వ్యవస్థలు వుండడానికి వ్యతిరేకం.

బ్రస్సెల్స్‌లో గణనీయమైన పలుకుబడిన వల్లోనియాలోని ప్రధాన రాజకీయ పక్షం అయిన ఫ్రెంచ్ భాష మాట్లాడే సోషలిస్టుపార్టీ అంతకుముందున్న వారందరి కంటె మరింత కృతనిశ్చయంతో అట్టోబరు ప్రదర్శనను బలపరచిందని నేను యిదివరకే ప్రస్తావించాను. ఈ తోడ్పాటు ఎంత గొప్పదంటే మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ సిమోనెట్ బహిరంగంగా ఆ పార్టీతో విభేదించాడు.

అయితే కొత్త విషయం, కొత్త పరిణామాలకు సంకేతం అయిన విషయం మరొకటి వుంది. అదేమంటే, అనేక ప్రమలనుంది దాని యం. పి. లతో పాటు క్రిస్టియన్ పీపుల్స్ పార్టీ మొత్తం విభాగం ప్రదర్శనలో పాల్గొన్నది. ఇది పెద్ద రాజకీయ పార్టీ. దీని సభ్యులలో ప్రధానమంత్రి విల్‌ఫ్రీడ్ మార్టెన్స్, విదేశాంగ మంత్రి లియో టెండెమాన్స్‌లున్నారు.

మహత్తరమైన యీ శాంతి ఉద్యమం ప్రధాన ప్రతిపక్ష రాజకీయ శక్తుల మీదనే గాక, ప్రధాన ప్రభుత్వ పార్టీమీద కూడా ప్రత్యక్షమైన వత్తిడులను తెచ్చింది. కొంచెం తక్కువగా దాని ప్రభావం క్రిస్టియన్ పీపుల్స్ పార్టీ దాని ఫ్రెంచ్ భాష మాట్లాడే మిత్ర పార్టీలతో సాదృశమైన సోషల్ క్రిస్టియన్ పార్టీ మీద, చివరకు ప్రభుత్వం మీద పడింది.

నాటో నిర్ణయానికి ప్రభుత్వం తన తోడ్పాటు యిచ్చేముందు, నెదర్లాండ్స్ తీసుకొన్న వైఖరినుండి బెల్జియం వైదొలగి 1983 సంవత్సరం చివర నుండే తన ప్రాంతం మీద 48 క్రూయిజ్ మిస్సైల్సు మోహరించడానికి అనుకూలతను ప్రక

ించక ముందే ప్రతినిధుల సభలో చర్చలు తిరిగి ప్రారంభించాలని ప్రదర్శన అనంతరమే క్రిస్టియన్ పీపుల్స్ పార్టీ డిమాండ్ చేయడంలో ఆశ్చర్యం లేదు.

నిగ్రహం ప్రాధాన్యత

నవంబరు 8, 9 తేదీల్లో పార్లమెంట్‌లో మిస్సైళ్లపై జరిగిన చర్చ, అక్టోబరు ప్రదర్శనలో పాల్గొన్న ప్రజల ఆశలకు చాలా తక్కువ స్థాయిలో వున్నది. బెల్జియం తన నిర్ణయాన్ని కనీసం అధికారికంగా ఆరు నెలలు లేదా మరో సంవత్సరం వాయిదా వేయాలనీ, బ్రిటన్, ఇటలీ, ప్రధానంగా పశ్చిమ జర్మనీలో అమెరికా యూరో మిస్సైళ్లను నాటో మోహరించడం యిదే విధంగా వాయిదా వేయాలని కోరాలని వారు డిమాండ్ చేశారు. ఆ విధంగా 1984 లో సంప్రదింపులకు ద్వారాలు మరింతగా తెరవబడినాయి. కమ్యూనిస్టు యం. పీ. లతో సహా అనేకమంది ప్రతిపాదించినటువంటి, మిగతా అన్ని ప్రతిపక్ష పార్టీలు బలపరిచినటువంటి బెల్జియం నిర్ణయ వాయిదా ప్రతిపాదనలు క్రిస్టియన్ పీపుల్స్ పార్టీకి చెందిన మెజారిటీ పార్లమెంటు సభ్యులచేత తిరస్కరింపబడినాయి.

మిసైళ్లను ఏర్పాటు చేసే సమస్యను నిర్ణయించే గుత్తాధికారం తన సొమ్మేనని ప్రభుత్వం అహంభావాన్ని ప్రకటించినా, బెల్జియంలో ఎలాంటి మిసైళ్లు ఏర్పాటు చేయకుండా వుండే విధంగా తూర్పు–పశ్చిమ దేశాల చర్చల్లో ఏ చిన్న ఒప్పందం అయినా కుదిరేంతవరకు అధికార తీర్మానాన్ని ఆమోదించకుండా వుంటామని ప్రభుత్వ ప్రధాన వర్గాలు స్పష్టీకరించాయి. అలాంటి అవకాశంవున్నంతవరకూ నెదర్లాండ్స్ లాగానే జూన్‌లో జరగాల్సిన యూరో పార్లమెంటు ఎన్నికల వరకు, సాధ్యమైతే ఆ పైన వరకు నిర్ణయాన్ని వాయిదా వేయాలని క్రిస్టియన్ పీపుల్స్ పార్టీతో సంబంధం గల పత్రికలు చెప్పాయి.

ఇలాంటి పరిస్థితిలో మిసైళ్ల వ్యతిరేక ప్రజాఉద్యమం బలం, పలుకుబడి పెరగడం అన్నది అత్యంత ప్రాధాన్యత కలిగినది. నెదర్లాండ్స్‌తో పాటు, బెల్జియం సంప్రదింపుల్లో పాల్గొనాలన్న ఉద్దేశ్యంలోనే వుంటున్నది. లండన్, రోమ్, బాన్‌లలో ఆమోదించబడిన నిర్ణయాల ఫలితంగా ప్రమాదకరమైన పరిణామాలు జరగకుండా నిరోధించగలిగింది. ఆ నిర్ణయాలు జరిగిన మరుక్షణమే మొదటి క్రూయిజ్ మిస్సైలీ విడి భాగాలు గ్రీన్‌హామ్ కామన్ (బ్రిటన్.) కామిసో (సిసిలీ.) కి. ముటలంగేన్‌లో మోహరించేందుకు మొదటి 9 పెర్షింగ్–2 ల విడిభాగాలు రావడం ప్రారంభం అయింది.

అమెరికా నిర్ణయాన్ని [illegible] పార్లమెంటరీ చర్చల ఫలితాలపై అక్టోబరు ప్రదర్శనలో పాల్గొన్న అందరి న్యాయమైన ఆశాభంగాన్ని, [illegible] యీ సందర్భంగా బెల్జియం కమ్యూనిస్టులు పాలుపంచుకున్నారు. అలాగే

సోవియట్ ప్రతి చర్యలను ప్రకటించిన అనంతరం జరిగిన యూరప్‌లోనికి మొదటి మిసిలీల రాక పట్ల కూడా వారు ఆదర్శాను. నిరాశను వ్యక్తం చేశారు. అయినప్పటికీ. 1979 డిసెంబరు తరువాత జరిగినట్టుగా. బెల్జియం. నెదర్లాండ్స్ చూపించడం కొనసాగిస్తున్న "నిగ్రహం" తిరిగి సంప్రదింపులు జరగదానికి దోహదం చేయగలవని బెల్జియన్ కమ్యూనిస్టులు విశ్వసించారు. మధ్యశ్రేణి అణ్వాయుధ స్థావరాలపై రాకపోతే జెనీవాలోనో. యితరత్రానో చర్చలు జరుగగలవని ఆశించారు. అసలు యిక్కడ వున్న ఉద్దేశ్యం ఏమంటే పశ్చిమ యూరోప్ నుండి నాటో మిస్సైలీలు.. అనేక సోవియట్-మధ్యశ్రేణి మిస్సైలీలు ఒకేసారి ఉపసంహరించడానికి ఒప్పందం కుదరాలన్నదే.

కమ్యూనిస్టుల కృషి

కమ్యూనిస్టుల సేవ ఎవ్వరూ చెప్పకుండానే యిట్టే కనబడుతుంది. కమ్యూనిస్టు పార్టీకి గల విస్తృతమైన ప్రజాఉద్యమం రాజకీయ శక్తులను బలంగా ప్రభావితం చేసింది. ప్రభుత్వంపై పెద్ద వత్తిడి తెచ్చింది.

అది ఒక్కటే గాకపోయినప్పటికీ, బెల్జియం కమ్యూనిస్టుపార్టీ. అణు విపత్తును నిర్మూలించడానికి సంబంధించిన విషయాల మీద. చివరకు నిర్ణయాలుగైకొనబడేటటువంటి రాజకీయ శక్తుల స్థాయిలో ప్రజా కార్యాచరణను వ్యతిరేకించడం అన్నది అసంగతమైన విషయం అని నిరంతరంగా, నిలకడగా చెబుతూ వస్తున్నది. మా అభిప్రాయంలో యీ రెండు అంశాల సమ్మిశ్రితం అయితేనే మంచి మార్పులకోసం తాజా అవకాశాలకు నూతన పరిస్థితులు సృష్టించబడతాయి. కీలకమైన యీ ప్రాంతంలో బెల్జియం. ప్రజాస్థాయిలోనూ, ప్రభుత్వానికి సన్నిహితంగా వున్నవాటితో సహా రాజకీయశక్తుల స్థాయిలోనూ జరుగుతున్న వాటికి మధ్య వున్న గొలుసు లేదా సంబంధం పూర్తిగా వివాదం లేకుండా స్పష్టంగా వున్న దేశాలలో ఒకటని నేను విశ్వసిస్తున్నాను.

మా దేశంలో కమ్యూనిస్టుపార్టీ, అది సాధికారంగా ప్రాతినిధ్యం వహించే మహత్తర శాంతి ఉద్యమంలోని ప్రతివారి గుర్తింపును పొందుతున్నది. ఇతర స్నేహ సంఘాలతో పాటు పత్రికా గోష్ఠులలో ప్రసంగించడానికి కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులను పిలుస్తున్నారు. ప్రదర్శన అగ్రభాగాన కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు వుంటున్నారు.

మేము ఎలాంటి పరిస్థితులలో పని చేస్తున్నామో మరింతగా అర్థం చేసుకొనేందుకు ఒక్క విషయం జ్ఞాపకం చేస్తే బాగుంటుందని అనుకొంటున్నాను. అదేమంటే బెల్జియం ఒక దేశం; బ్రస్సెల్స్ దాని రాజధాని; అయితే రెండు పెద్ద అల్ప సంఖ్యాక జాతులు యిక్కడ సహజీవనాన్ని కొనసాగిస్తున్నాయి.

మిస్సిలీల సమస్యకున్న దృక్పథంలో ఫ్లాండర్స్, వల్లోనియా, బ్రస్సెల్స్‌లోనూ యితరత్రా ప్రాంతాల్లోనూ ఒకే అభిప్రాయం వుంది. కొన్ని యితర సమస్యలపై యిలాంటి ఒకే అభిప్రాయం కలగడం కొంచెం కష్టమైన విషయం. సామాజిక పోరాటాల్లో సైతం, శాంతి సమస్యపై కలిగిన సారూప్యతా భావాలు లాంటి వాటిని సాధించడం చాలా కష్టం.

బెల్జియంలో, సోషలిస్టు, క్రిస్టియన్ శ్రామికవర్గ ఉద్యమాలతోపాటుగా, మహత్తర క్రియాశీల సాంప్రదాయాలు కలిగిన యితర కార్యాచరణ శక్తులున్నాయి. అయితే యీ ఉద్యమాల రాజకీయ, సైద్ధాంతిక స్థాయి అంత ఉన్నతమైనది కాదని చెప్పాల్సి వుంటుంది. ఎందుకంటే యివి బలంగా సంస్కరణవాదంచే ప్రభావితం అవుతాయి. ఈ ఉద్యమాలకు సద్యోజనితమైన ఆటుపోటులకు గురి అవుతుంటాయి.

ఉదాహరణకు శ్రామికవర్గ ఉద్యమ సాంప్రదాయక సామాజిక క్రియాశీలత గట్టి సంక్షోభ సమయంలో కలిగే తొలిదెబ్బకు సాపేక్షికంగా లొంగిపోతుందనే విషయం రుజువు అయింది. ఇలాంటి సాంప్రదాయక క్రియాశీలతలో అనార్కో సిండికలిజాన్ని పోలినది వున్నకారణంగా ఉత్పన్నమయ్యే యిలాంటి లొంగుబాటులను అధిగమించడానికి యీ "సద్యోజనిత" ప్రవాహాలు, తమ స్వంత రాజకీయ ఉద్దేశ్యాలను, విస్తరించుచున్న పోరాటాలను మరింతగా అర్థం చేసుకొనేందుకు సహాయం చేయడం అవసరంగా కనపడుచున్నది. సరిగ్గా దీనిమీదనే కమ్యూనిస్టుపార్టీ అచంచలమైన దృష్టిని కలిగియున్నది.

కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలలో పరిమితమైన శక్తిగల చిన్న పార్టీ అని అనుకొంటూ, ప్రజా ఉద్యమాల్లో దీని పలుకుబడి, కార్యకలాపాలు, దాని పరిమాణానికి మించి ఎందుకు వున్నాయో కొంతమేరకు యీ విషయం వల్ల అర్థం అవుతుంది.

ఇది, 1954లో పార్టీ 11 వ మహాసభ ఆమోదించిన విధానం, ఆ తర్వాత ప్రచ్ఛన్న యుద్ధ కాలంలోని తన పిడివాద, ఒంటెత్తు వైఖరిని వదులుకొని ఆ విధానాన్ని విస్తరించిన దరిమిలా కలిగిన ప్రధాన సానుకూల ఫలితం అని మేము భావిస్తున్నాము. 30 సంవత్సరాలక్రితం కలిగిన యీ ఉత్తేజం, వూపు అకస్మాత్తుగా సంభవించలేదు. ఇది కొన్నిసాంప్రదాయాలతో ముడిపడివున్నది. ఉదాహరణకు గతంలో మా పార్టీ మూడవ ఇంటర్నేషనల్ ఏడవ మహాసభ తీర్మానాలను, జార్జి డిమిట్రోవ్ ఆదేశాలను, ఫాసిస్టు వ్యతిరేక సంఘటన పోరాట వ్యూహాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకొన్నది. మరో మాటలో చెప్పాలంటే తన 11 వ మహాసభలో పార్టీ ఒక రకంగా, పూర్తిగా సంక్లిష్టమూ, నిరాశాజనకంగావున్న ప్రచ్ఛన్నయుద్ధకాలం నుండి మరలివచ్చిన సాంప్రదాయమది. ఈ కాలంలో మేము పూర్తిగా ఒంటెత్తువాదం

వలలో చిక్కుకొనిపోయాము. అయినప్పటికీ, దురదృష్టవశాత్తూ యీ ప్రమాదకరమైన పెడమార్గం ఎక్కువకాలం వుండలేదు. కానీ మాకు చాలా నష్టం తెచ్చిపెట్టింది.

మేము చెల్లించిన ఒక మూల్యం యేమంటే మధ్య రకంగా వున్న కమ్యూనిస్టుపార్టీ మరీ చిన్నదిగా కుదించుకపోయింది. నిజమే యిది కొన్ని గుణపాఠాలు నేర్పింది. దాని సంఖ్యాబలం ఎలావున్నా, అందరూ అంగీకరించినట్లుగా, మా కార్మికవర్గ, ప్రజాతంత్ర ఉద్యమంలో ఉపయుక్తమైన పాత్రను నిర్వర్తించింది.

గత చరిత్ర

మన వెనుక 30 సంవత్సరాల అనుభవచరిత్ర వున్నది. అయినా ఒక విషయం చెప్పాలి. అదేమంటే బెల్జియంలో, శాంతి కోసం జరిగే పోరాటంలో మనం గమనించని విషయాలు కొన్ని ఉన్నాయి. ఉదాహరణకు, నా వుద్దేశ్యంలో యుద్ధం తర్వాత పశ్చిమ యూరోప్‌లో మొదటి ప్రధాన సైనికవాద వ్యతిరేక యుద్ధం మన దేశంలోనే జరిగింది. సైనిక సర్వీసుల కాలాన్ని పొడిగించినందుకు వ్యతిరేకంగా యీ యుద్ధం జరిగింది. ప్రచ్ఛన్న యుద్ధం, కొరియా యుద్ధంచే ప్రభావితం అయిన, ఆనాటి, బెల్జియంలోని మితవాద ప్రభుత్వం సైనికీకరణ అభిప్రాయంతో వుండింది. పైగా, ప్రజాతంత్ర స్వాతంత్ర్యాలను, ముఖ్యంగా పౌర సర్వీసులను తగ్గించడానికి ప్రయత్నాలు జరిగాయి. కమ్యూనిస్టుపార్టీ అందులోని ఒక భాగం, దాని యువజన సంస్థలు ప్రధాన శక్తిగా వున్న ప్రజా ఉద్యమం సైనికీకరణ పథకానికు అవరోధంగా నిల్చి ఎదురుదెబ్బ తీసింది. ప్రచ్ఛన్న యుద్ధం పరిస్థితిలో కూడా విజయవంతమైన కార్యాచరణను నిర్వహించగల, కూటవిధాన వాదనలను తిరస్కరించగల చాలా ప్రాముఖ్యమైన ఒక మహా ప్రవాహం బెల్జియంలో కూడా వున్నదని చెప్పడానికి యిది ఒక నిదర్శనం.

ఇంకా చాలా వున్నాయి. ఉదాహరణకు స్టాక్‌హోం విజ్ఞప్తికి మంచి ప్రతిస్పందన లభించింది. ఈ ప్రతిస్పందన ఫలితాలు అధికతర ప్రాముఖ్యత గలవి. ఆ తర్వాత కలిగిన విజయాలు కొత్తరకం ఉద్యమం ముందుకు పోవడానికి దోహదం చేశాయి. బ్రస్సెల్స్‌లో యిటీవల జరిగిన ప్రదర్శనకు యిది ప్రాతిపదిక అయింది.

ఈ పురోగమనాల్లో మొదటిది "30 మిలియన్‌లకు" వ్యతిరేకంగా 1975 లో జరిగిన పోరాటం. ఆ సమయంలో నాలుగు చిన్న నాటో సభ్య దేశాలు – నార్వే, డెన్మార్క్, నెదర్లాండ్స్, బెల్జియం–నుండి తాజారకం సైనిక విమానాలు కొనుగోలు చేసే ప్రశ్న ఉత్పన్నం అయింది. మనదేశం యీ ఒప్పందంలో భాగంగా మొదటగా అనేక సంవత్సరాల కాలంలో 30 బిలియన్‌ల బెల్జియం ఫ్రాంకులు చెల్లించవలసి వుండింది. "సోవియట్ సైనిక ప్రమాదానికి" వ్యతిరేకంగా రక్షణ చర్యగా అధ

కారికంగా అభివర్ణించబడిన యీ కొనుగోలుకు వ్యతిరేకంగా ఆవిర్భవించిన ఉద్యమం బాగా విస్తృతమైన ప్రమాణాలను సంతరించుకున్నది. ఇది సద్యోజనిత ఉద్యమం కాబట్టి దీనిని బలపరచాలా లేదా అన్న ఘాగిసలాట బెల్జియం కమ్యూనిస్టు పార్టీలో వుంది. "అటు వాషింగ్టన్‌ను, యిటు మాస్కోను ఎవ్వరినీ బలపరచవద్దు" అన్న పొరపాటు నినాదాన్ని ప్రకటించారు. అయితే ఆయుధపోటీకి వ్యతిరేకంగా యిది క్రియాశీలమైన నిరసనోద్యమం కాబట్టి మేము పరిస్థితిని చర్చించాము. ఇందులో పాల్గొంటామని ప్రకటించాము. మేము యిలా చేశామంటే యీ నినాదాన్ని అంగీకరించామని కాదు. కుటిల తర్కాన్ని తిరస్కరించే, వాషింగ్టన్ అనుసరించే విధానాలకు అతి సన్నిహితంగా ముడిబడకుండావుండే బెల్జియం విదేశాంగ, సైనిక విధానానికై పిలుపు యిచ్చే మన స్వంత వైఖరిని, వాస్తవ పరిస్థితిని వివరించేందుకు, నిరసనోద్యమంలో చేరేందుకు యిలా చేశాము. 30 బిలియన్ల ఒప్పందానికి నిరసనగా ఆ రోజుల్లో అతి పెద్ద ప్రదర్శన జరిగింది. 10000–15000 మధ్య ప్రజలు అందులో పాల్గొన్నారు. కమ్యూనిస్టులు, సోషలిస్టులు ప్రదర్శన అగ్ర భాగాన నడిచారు. వారితోపాటు అనేకమంది క్రిష్టియన్ లున్నారు.

క్రమేణా అణ్వాయుధాల సమస్య ఉత్పన్నం అయింది. (కీలక ఆయుధాలను మోసుకవెళ్ళే విమానాలతో పాటు–ఇవి యిప్పుడున్న ప్రమాదకరమైన వాటితో పోల్చి చూస్తే కేవలం లక్క పిడతలు మాత్రమే. విచారకరంగా అయినా యీ విషయం చెప్పక తప్పదు.) 1978 న్యూట్రాన్ బాంబు సమస్య మరీ ముందుకు త్రోసుక వచ్చింది. ఆ మరు సంవత్సరం యూరో మిస్సైల్ల సమస్య వచ్చి పడింది. అదే సమయంలో ప్రపంచానికి ముంచుకొస్తున్న ప్రమాదం గురించి ప్రజల్లో చైతన్యం పెరిగింది.

ఇక్కడే నేను ఒక్క విషయాన్ని పక్కాణించి చెప్పవలసి వుంది. కమ్యూనిస్టులతో సహా దానికి వూపు, వుత్తేజం యిచ్చినవారు. ప్రజాదరణ కోసం, వుదాహరణకు సోషలిస్టులు, క్రైస్తవులు ఒకరినొకరు వ్యతిరేకించే ప్రయత్నాలను తిరస్కరిస్తూ విశ్రాంతి ఎరుగకుండా పోరాడకుండా వుండినట్లయితే బెల్జియంలోని మిస్సైల్ల వ్యతిరేక ఉద్యమం మహత్తరమైన స్థాయికి (1979 నుండి యీ నాటికి గల కాలం గురించి నేను మాట్లాడుతున్నాను.) చేరకపోయేది. ఇది మొదటి అంశం. ఇక రెండో విషయం వున్నది. అదేమంటే, సైనిక శిబిరాలకు సరిసమాన దూరంలో వుండాలన్న సూత్రంతోగాక, అటు తూర్పులోనూ యిటు పశ్చిమం రెండింటిలోనూ అణ్వాయుధాలను తగ్గించాలని పిలుపు యిచ్చే వేదికపై యీ ఉద్యమం ఆధారపడి వుంది. కాబట్టి యిది యింత పెద్ద ప్రమాణంలో వుండి ఐక్యతను సాధించగలిగింది. ఆయుధపోటీ విస్తరణకు బాధ్యులైన వారికి వ్యతిరేకంగా, బెల్జియం ప్రయోజనాలను

నేరుగా దెబ్బతీసే వాషింగ్టన్ విధానాలకు వ్యతిరేకంగా, ఉద్యమాన్ని నడిపించడాన్ని యీ వైఖరి ఏ విధంగా నిరోధించదు.

నాటో యూరో మిస్సైలీలకు వ్యతిరేకంగా పోరాడడం అన్న దానికే యీ ప్రస్తుత ఉద్యమం పరిమితం అయివుండినట్లయితే యింతమంది ప్రజలు పాల్గొని వుండేవారు కాదు. ఇందులో కొందరికి మొదట్లో సోషలిస్టు దేశాల పట్ల సానుభూతి లేదు. మేఘాలు వానను తెచ్చిపెట్టినట్లే పెట్టుబడిదారీ విధానం యుద్ధాన్ని తెస్తుందని ఏ విధంగానూ విశ్వసించినవాడు కాదు.

నాటో మిస్సైలు మోహరించబడకుండా వుంచే, సోవియట్ యూనియన్ అత్యంత ఆధునికమైన తన యస్. యస్. –20 మిస్సైలీలను తగ్గించుతుందన్న సోవియట్ ప్రతిపాదనలు ముఖ్యంగా, యూరీ ఆంద్రోపోవ్ చొరవలు అనేకమందిని ఒప్పించాయి. ఏమైనప్పటికీ, తమ భూభాగాలపై మిస్సైలీలను పెట్టే అమెరికా యత్నాలను నాటోలోని యూరోపియన్ సభ్యదేశాలు తిరస్కరించినట్లయితే ఆయుధ విస్తరణను నివారించవచ్చుననీ, సంప్రదింపుల ద్వారా ఒప్పందానికి రావచ్చునని ప్రపంచ ప్రజలు నమ్మారు.

తరువాత ఏమిటి ?

బ్రిటన్, ఇటలీ, పశ్చిమజర్మనీల నిర్ణయం ఫలితంగా, యీ దేశాలలో యూరో మిస్సైలీల మోహరింపు ప్రారంభం అయిన తర్వాత 1983 నవంబరులో పరిణామాలు వేరేమార్గం పట్టాయని చెప్పడానికి విచారిస్తున్నాను. సోవియట్ యూనియన్ మధ్యశ్రేణి అణ్వాయుధ వ్యవస్థల తగ్గింపుపై జెనీవా చర్చలనుండి ఉపసంహరించుకొని ప్రతిచర్యలు తీసుకొంటున్నట్లు ప్రకటించింది. మొదటగా రీగన్ ప్రభుత్వం, దాని గొంతెమ్మ కోర్కెలను ఆమోదించిన పశ్చిమ యూరోప్ ప్రభుత్వాల కారణంగా యీ నూతన పరిస్థితి ఏర్పడింది. ఇలా ఏర్పడిన నూతన పరిస్థితి ఒక్క విషయాన్ని పేర్కొంటున్నది. యూరోప్‌లో ప్రారంభమయ్యే అణు మారణహోమం సంభవించే అవకాశం దిశగా ప్రమాదకరమైన ప్రాంగణాన్ని దాటారు అన్నదే యీ నూతన పరిస్థితి.

ఈ ప్రమాదకరమైన క్రమం వెనక్కి మళ్ళించడానికి వీలులేనిదని బెల్జియం కమ్యూనిస్టు పార్టీ అనుకోవడంలేదని నేను నిశ్చితంగా చెబుతున్నాను. మిస్సైలు మోహరించబడాల్సిన పశ్చిమ యూరోప్ దేశాల్లో యింకా తెరచివుంచబడినటువంటి అవకాశాలను సంపూర్ణంగా అవగాహన చేసుకొన్నట్లయితే దీనిని వెనక్కి మళ్ళించడానికి వ్యవధి వున్నదని అభిప్రాయపడుతున్నాము. ఇప్పటికే జరిగింది జరిగినా తిరిగి చర్చలు పునఃప్రారంభం కావడానికి అవకాశాలున్నాయని నేను చెబుతున్నాను.

మా దృష్టిలో, యీ విషయంలో సుస్థిరమైన అంశం కాకపోయినా ముఖ్యమైన అంశం ఏమంటే నెదర్లాండ్స్‌తో కలిసి బెల్జియం ప్రదర్శించిన "నిగ్రహం" అమెరికా మిస్సైళ్లను అంగీకరించిన సెంట్రల్ యూరోప్‌లోని ఏకైక దేశం పశ్చిమ జర్మనీ. పార్లమెంటులో చర్చ సందర్భంగా, యీ మిస్సైళ్ల మోహరింపునకు జర్మనీలోని సోషలిస్టు డెమొక్రటిక్ పార్టీ స్పష్టంగా తన వ్యతిరేకతను తెలియచేసిన విషయాన్ని ఎవరూ విస్మరించలేదు.

పశ్చిమ జర్మనీకి వచ్చిన తొమ్మిది పెర్షింగ్-2 లతోపాటు మొదటి 41 'యూరో' మిస్సైళ్లు యూరోప్‌కు చేరినప్పటికీ, యీసారి పంపనున్న మిస్సైళ్లు చేరడానికి అనేక నెలల వ్యవధి వున్నదనే ఆశాభావం కలిగినందువల్లనే ప్రధానంగా బెల్జియం, నెదర్లాండ్స్‌లు యీ నిగ్రహాన్ని ప్రదర్శించాయి. కొత్త అమెరికా మిస్సైళ్ల ఉపసంహరణను, 1983 నవంబరు ముందునాటికి వున్న నాటో ఆయుధాల స్థాయికి సోవియట్ మిస్సైళ్ల తగ్గింపును సాధించాలన్న లక్ష్యంతో విస్తృతమైన ప్రాతిపదికపై ప్రయత్నాలు పునఃప్రారంభించడానికి యీ సమయాన్ని వినియోగించవచ్చు. (అంటే మధ్యశ్రేణి ఆయుధ వ్యవస్థపై రద్దుచేయబడిన చర్చలకంటే విస్తృత ప్రాతిపదికపైన) - అందువల్ల రీగన్ వ్యూహాన్ని వమ్ముచేసేందుకు యీ ఆశాభావ వ్యక్తీకరణల తర్వాత తీసుకోవాల్సిన నూతన చర్యలను కూడా గైకొనడం ముఖ్యమైన విషయం.

బెల్జియంలోనూ, యితరత్రా కూడ కొన్ని మాసాలుగా మిస్సైళ్ల వ్యతిరేక ప్రజాఉద్యమం ఇతోధికంగా పెరుగుతున్నది. మనదేశంలోనూ, యితర దేశాల్లోనూ రాజకీయ శక్తుల స్థాయిలో యీ పరిణామాలకు అనువైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ చర్యల విజయానికై సాధించరానిది ఏదీలేదన్న ఆశాభావాన్ని యీ పరిణామాలు కలుగచేస్తున్నాయి.

1984 సంవత్సరం, కొత్త, మరింత ప్రమాదకరమైన అణు విస్తరణ సంవత్సరంగాక, ఆశావహమైన సంవత్సరంగా వుంటుందని ఆశిద్దాం.

***

బెదిరింపు దౌత్యంనుంచి పచ్చి దురాక్రమణకు

రాండాల్ఫో బనేగస్

[హోండూరాస్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు]

లూయిస్ అర్లాండో కొరలెస్

[కోస్టారికా పీపుల్స్ వాన్‌గార్డ్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు]

మధ్య అమెరికాలోనూ, కరీబియా ప్రాంతంలోనూ అమెరికా సామ్రాజ్య వాదం యుద్ధం ప్రారంభిస్తున్నది. తన దుస్సాహసిక సైనిక విధానానికి అనుగుణమైన పద్ధతిలోనే, ఆ ప్రాంతంలో జాతీయ విముక్తి ఉద్యమాన్ని రీగన్ ప్రభుత్వం నిరోధిస్తున్నది. సార్వభౌమాధికార దేశాల వ్యవహారాల్లో ప్రత్యక్ష సైనిక జోక్యానికి కూడా పాల్పడుతున్నది. గ్రెనడాపై జరిగిన దురాక్రమణ ఈ వాస్తవాన్ని నిరూపించింది.

అమెరికా సామ్రాజ్యవాదులు నికరాగ్వా తీరానికి బలమైన యుద్ధనౌకా సమూహాన్ని పంపారు; హోండూరాస్‌కు వేలాదిమంది సైనికుల్ని పంపారు. ఆరు మాసాలపాటు కొనసాగే సైనిక విన్యాసాలకోసం ఆ నౌకలనూ, సైనికులనూ పంపారు. బిగ్ పైన్-2 గా పిలవబడే యీ విన్యాస కార్యక్రమాల్లో 28 వేల మంది సైనికులతోపాటు మూడు విమాన వాహక నౌకలు, (ఇందులో మిసిలీలు కూడా వుంటాయి) 16 ఇతర యుద్ధ నౌకలు, 200కు పైగా విమానాలు, హెలికాప్టర్లు ఇంకా అనేక రవాణా నౌకలు, విమానాలు కూడా పాల్గొంటాయి. ఈ నగ్నమైన బలప్రదర్శనలో, నికరాగ్వాకు దగ్గరలో ఉత్తరతీరంలో నౌకలనుంచీ, విమానాలనుంచి నేలపై దిగే కార్యక్రమాలు సాధనచేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో 5 వేల మంది అమెరికన్ మెరైన్లు పాల్గొంటున్నారు. గ్రెనడాపై దాడి సందర్భంగా యీ కార్యక్రమాల వివరాలు రూపొందించారు. ఈ బిగ్ పైన్-2 తో పాటు ఇతరేతర భారీస్థాయి విన్యాసాలు కూడా కొనసాగుతున్నాయి.

బెదిరింపు దౌత్యంనుంచి ప్రత్యక్ష దురాక్రమణకు ఒక్కడుగు ముందు కేశారు. ప్రస్తుతం వైట్‌హౌస్‌లో కూచున్న పెద్దమనిషి మధ్యఅమెరికా గురించి మాట్లాడుతూ "అది నా ఇంటిముంగిటి తోట" అన్నాడు అహంభావంగా. "ఐతే అందులో నికరాగ్వా ఎల్‌సాల్వడార్ లాటి కలుపుమొక్కలు మొలుస్తున్నాయి. వాటిని తొలగించటానికి నాపాం బాంబులు కావాలి" అని కూడా అన్నాడు.

అమెరికా సాయుధ జోక్యమూ, దురాక్రమణ విధానానికి వాళ్ళు చెప్తున్న సాకు ఏమిటంటే — హవానా, మాస్కోల జోక్యం ఫలితంగా ఆ ప్రాంతంలో విప్లవ ఉద్యమం అభివృద్ధి చెందుతున్నదని. ఈ వాదన, మర్యాదగా చెప్తే, ఎంత అసమర్థనీయంగా వున్నదంటే అమెరికా పాలక బృందంలోని సభ్యులే దీనిని నిరసిస్తున్నారు.

వారు ఆరోపిస్తున్నట్లుగా, మధ్య అమెరికా సమస్యలకు కారణం క్యూబా యొక్కగాని లేక సోవియట్ యూనియన్ యొక్కగాని విస్తరణవాదం కాదు; పొరుగుదేశాలపట్ల నికరాగ్వా ప్రదర్శిస్తున్నదని చెప్పబడుతున్న దురాక్రమణ తత్వం కూడా దానికి కారణంకాదు. ఆ సమస్యలకు కారణం ఆ ప్రాంతపు దేశాల్లోని అంతరంగిక అంశాలే. అమెరికా సామ్రాజ్యవాదంపై ఆ దేశాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయ పరంగా ఆధారపడివున్నాయి. అమెరికా సామ్రాజ్యవాదమేమో మళ్ళీ తన దుడ్డుకర్ర విధానానికి పాల్పడుతున్నది. ఇతర దేశాలను ఎవరు పరిపాలించాలి? ఆ దేశాలు ఏ మార్గం అవలంబించాలి? అనే అంశాలను నిర్ణయించడానికి ఈ దుడ్డుకర్ర విధానం అవలంబించే హక్కు తనకున్నదని అది భావిస్తున్నది.

వాషింగ్టన్, అంతర్జాతీయ టెర్రరిజం (దౌర్జన్యవాదం) ను ప్రభుత్వ విధాన స్థాయికి పెంచింది. గ్రెనడా సార్వభౌమాధికార రాజ్యంపై సాయుధ దురాక్రమణ ఇందుకు ఉదాహరణ. రీగన్ బెదిరింపుల నుంచి జాతీయ విముక్తి ఉద్యమాలకు, విప్లవోద్యమాలకు వ్యతిరేకంగా వాస్తవ యుద్ధం ప్రారంభించేదాకా ముందు కెళ్ళాడు; అంతర్జాతీయ బందిపోటు దాడి దాకా ముందుకెళ్ళాడు. "మానవ హక్కు" లను ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి తానీ చర్యలకు పాల్పడుతున్నట్లు వాషింగ్‌టన్ చెప్పుకుంటున్నది. ఇలా చెప్పుకోవడంకంటే మానవ ద్వేషపూరితమైనది, వంచనాత్మకమైనది మరొకటి వుంటుంది. స్వేచ్ఛాయుతంగా బతకడానికి ప్రజలకు గల హక్కును రక్తపుటేరులలో ముంచడానికి అది మానవ హక్కుల సాకును, ప్రజాస్వామ్యం సాకును వాడుకుంటున్నది. విశ్వవ్యాప్తంగా అంగీకరింపబడిన అంతర్జాతీయ శాసన ప్రమాణాల పట్ల తనకు సంపూర్ణంగా ఖాతరు లేనే లేదన్న విషయాన్ని అమెరికా ప్రభుత్వం తన చేష్టల ద్వారా నిరూపించింది; ఐక్యరాజ్యసమితి ఉత్కృష్ట సూత్రాలను తన పాదాలతో నేలరాచింది. తన విస్తరణవాద

పథకాలను సాధించే సమస్య ఎదురైనపుడు, స్వతంత్రంగా అభివృద్ధి చెందడానికి దేశానికి గల హక్కును వైట్‌హౌస్ గుర్తించదు అన్న సత్యాన్ని ఈ వాస్తవాలు నిరూపిస్తున్నాయి; ఆ దేశాల సంకల్పాన్ని, ప్రజల అభిప్రాయాన్ని గర్వాతిశయంతో వైట్‌హౌస్ ఉల్లంఘిస్తుందన్న సత్యాన్ని కూడా ఈ వాస్తవాలు నిరూపిస్తున్నాయి.

ప్రపంచ వ్యాపితంగా అనేక ప్రభుత్వాలు, వివిధ పార్టీలు, సవ్యమైన ఆలోచనా ధోరణి గల రాజకీయ నాయకులు, సంస్కార జీవులు, అమెరికా అవలంబిస్తున్న సైనిక జోక్య విధానాన్ని నిశితంగా ఖండిస్తున్నారు. మధ్య అమెరికాలోని పరిస్థితికీ, కరీబియన్ ప్రాంతంలోని పరిస్థితికీ "తూర్పు-పశ్చిమ" సంఘర్షణపైకి నింద తోయడానికి వాషింగ్టన్ చేస్తున్న ప్రయత్నాలను తిరస్కరిస్తున్నారు. ఇదే విధంగా సోషలిస్టు ఇంటర్నేషనల్ కూడా యీ ప్రయత్నాలను సమర్థించడానికి నిరాకరించింది. పోర్చుగల్‌లో జరిగిన తన 16 వ మహాసభలో పై విధంగా అది నిరాకరించింది. "ఇప్పటికే దిగజారిన ప్రమాదకర పరిస్థితి"ని రీగన్ ప్రభుత్వ విధానాలు మరింత విషమింప చేశాయని సోషల్ డెమొక్రసీ ప్రతినిధులు స్పష్టం చేశారు.

నికరాగ్వాలో శాండినిస్టు విప్లవాన్నీ, ఆ ప్రాంతంలోని ఇతర దేశాల్లో తిరుగుబాటు ఉద్యమాలనీ గొంతు నులమడానికీ అమెరికా సామ్రాజ్యవాదం తన యుద్ధోన్మాద విధానంలో అనేక మధ్య అమెరికా ప్రభుత్వాలను భాగస్వాములుగా చేసింది. మధ్య అమెరికాలో హోండూరాస్ పాలక సైనిక ముఠా అమెరికా సామ్రాజ్యవాదులకు ప్రధాన కేంద్రంగా వుంటున్నది. 1982 జనవరిలో అధికారంలోకి వచ్చిన యీ ముఠా రెండు లక్ష్యాలు గల విధానాన్ని అవలంబిస్తున్నది. మొదటి లక్ష్యం — పొరుగు దేశాల ప్రజలకు వ్యతిరేకంగా పోలీసుగా వ్యవహరించే కర్తవ్యాన్ని సైన్యానికి అప్పగించడం; తద్వారా సోమాజా నేషనల్ గార్డ్సును తొలగించిన ఫలితంగా ఏర్పడిన శూన్యాన్ని భర్తీ చేయడం. ఇక రెండవది — సాయుధ దళాల ప్రతిష్ఠను కొంతవరకైనా తిరిగి నెలకొల్పడమూ. సోమాజా పాలనను బలపరచడం ద్వారా సాయుధ దళాలు తమ ప్రతిష్ఠను కోల్పోయి వున్నాయి. హోండూరాస్‌లోని ప్రస్తుత పాలకుల లక్ష్యాలు ఇవే. ఈ ప్రభుత్వం ప్రజాతంత్రయుతమైనదిగా నటిస్తూ, ఆచరణలో సామ్రాజ్యవాదుల ఒత్తిళ్ళకు లోనవుతున్నది. కాకపోతే, కార్డోవా-మార్టినెజ్ పొత్తును ఇలా తప్ప మరో విధంగా అర్థం చేసుకోలేము.

హోండూరాస్‌లోని "బలమైన వ్యక్తి" అయిన జనరల్ గస్టావో ఆల్వారెజ్ మార్టినెజ్, పాలక సైనిక ముఠా దారుణమైన నేరాలు చేస్తున్నారు; దేశం గౌరవాన్నీ, సార్వభౌమాధికారాన్నీ లక్ష్యపెట్టడం లేదు. మధ్య అమెరికా ప్రజలకు

వ్యతిరేకంగా హోండూరాస్ భూభాగం సామ్రాజ్యవాదుల కార్యకలాపాల స్థావరంగా తయారైంది. దమనకాండ రూపాల్లో, హత్యాకాండ రూపాల్లో "ప్రవీణులు" సి. ఐ. ఎ. ఏజెంట్లు, "వియత్నాం అనుభవం" వున్నదని చెప్పుకునేవారు. ఇజ్రాయిల్, చిలీ వగైరా దేశాలనుంచి "సలహాదార్లు" అంతా దిగవస్తున్నారు. నికరాగ్వా భూభాగంపై దాడులు జరపడానికీ, ఆ దాడులకు నాయకత్వం వహించడానికీ 15 వేలమంది సోమాజా మాజీ గార్డ్సుకు శిక్షణ ఇవ్వడం వీరి కర్తవ్యం. ఈ బందిపోట్ల కార్యకలాపాలకు, హోండూరాస్ సైన్యానికీ, ఆ ప్రాంతంలో విన్యాసాలు సాగించే అమెరికా దళాలు అండదండలు అందజేస్తున్నాయి. ప్రజలకు వ్యతిరేకంగానూ, ఫారబుందో మార్టీ జాతీయ విముక్తి సంఘటనకు వ్యతిరేకంగాను నేర చర్యలు సాగిస్తున్న సాల్వడార్ సైన్యానికి తోడ్పడే విధంగా హోండూరాస్‌ను అమెరికా వాడుకుంటున్నది. వాషింగ్టన్ సహాయంతో, తన ప్రజలపై యుద్ధానికి పాల్పడిన సాల్వడార్ ప్రభుత్వం ఎఫ్. ఎమ్. ఎన్. ఎల్. ఎఫ్. నాయకత్వాన సాగే విప్లవోద్యమ ఒరవడిని ప్రతిఘటించలేకపోతున్నది. అమెరికా నుంచి సైనిక సహాయం పెరుగుతున్నప్పటికీ అది ప్రతిఘటించలేకపోతున్నది. అందుకే వైట్‌హౌస్ నేతలు హోండూరాస్, గౌటమాలాల "విశ్వసనీయమైన" ప్రభుత్వాలపై అధికాధికంగా ఆధారపడుతున్నారు. 1983 ఆగస్టులో గౌటమాలాలో సైనిక కుట్రను అమెరికా రెచ్చగొట్టింది. వాషింగ్టన్ నుంచి వచ్చిన ప్రత్యక్ష ఆదేశాల మేరకే గౌటమాలా అధ్యక్షుడు రియోస్‌మాంట్ తొలగింపబడినాడనడంలో ఎలాంటి సందేహం లేదు. కుట్ర జరగడానికి కొద్దిరోజుల ముందు హోండూరాస్‌లోని అమెరికాకు చెందిన అగ్రస్థాయి సైనిక నాయకులతో ఆస్కార్ హంబర్టో మెజియా చర్చలు జరిపాడు. కుట్రానంతరం అధ్యక్షుడిగా అధికారం చేపట్టిన వ్యక్తి ఇతడు. సైనిక కుట్ర జరిగిన వెంటనే ఇతడు రీగన్ విధానానికి పద్ధతుగా శాంతి చొరవలను, చర్చలను బహిష్కరించవలసిందిగా తన విదేశాంగ మంత్రియైన ఆండ్రేడ్‌ను ఆదేశించాడు. మధ్య అమెరికాలో రాజకీయ పరిష్కారం సాధించడానికి మెక్సికో, పెనామా, కొలంబియా, వెనిజులాలు శాంతి చొరవలను కొనసాగిస్తూ వుండినాయి. ఈ చర్చలను బహిష్కరించాల్సిందిగా ఆయన ఆదేశించాడు. గౌటమాలా నూతన అధ్యక్షుడు ప్రప్రథమంగా తీసుకొన్న చర్యలు ఇవి——మధ్య అమెరికా రక్షణ సమితిని పటిష్ఠం చేయడానికి ప్రయత్నాలు. సైనిక స్థావరాలకై శిక్షణా కేంద్రాలకై గౌటమాలా భూభాగాన్ని వాడుకోడానికి ఒప్పుకోవడం.

హోండూరాస్, గౌటమాలా కీలుబొమ్మ ప్రభుత్వాలు నిర్బంధకాండను ఉధృతం చేశాయి. వాషింగ్టన్ కోరిన విధానాన్ని అమలు పరచడానికి అవి అలా చేశాయి. లిబరల్ పార్టీ అధికారం హయాంలో హోండూరాస్‌లో వందలాది రా

కీయ హత్యలు జరిగాయి; పందలాదిమంది అక్రమ నిర్బంధానికి (కిడ్నాపింగ్) గురయ్యారు. గౌటమాలలో కూడా భీభత్స పాలన ఉధృతి తగ్గడం జరగలేదు.

కోస్టారికాలోని సోషల్ డెమోక్రటిక్ ప్రభుత్వం కూడా అనేకసార్లు వైట్ హౌస్ పథకాలతో చేతులు కలిపింది. ఈ ప్రభుత్వంలోని అగ్రస్థాయి సభ్యుల ఎరుకతో సాండినిస్టా వ్యతిరేక విప్లవ ప్రతిఘాతకులు నికరాగ్వా సరిహద్దుల్లో తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. ఏది ఏమైనా ప్రజాభిప్రాయం ఒత్తిడికీ, పాలక పార్టీలోని ఒక విభాగం ఒత్తిడికి గురైన కోస్టారికా మంత్రివర్గం అప్పుడప్పుడు ఇతర కేంద్ర అమెరికా ప్రభుత్వాల ఉమ్మడి పంథాకు వ్యతిరేకమైన వైఖరిని చేపట్టక తప్పడంలేదు.

అమెరికాలోని పలుకుబడి గల రాజకీయ వర్గాలలోనే రీగన్ సైనిక దుస్సాహస పథకాలకు ప్రతిఘటన ఎదురౌతున్నది. దేశం "కొత్త వియత్నాం" లోనికి నడిపించబడుతున్నదని వారు భయపడుతున్నారు. అమెరికా పత్రికలలో కూడా ఈ భయం ప్రతిబింబిస్తున్నది. పలువురు అమెరికా పార్లమెంటు సభ్యులు వైట్‌హౌస్ పథకాలను ఖండిస్తున్నారు. అమెరికాలో పౌరుల ఆగ్రహం నానాటికీ పెరుగుతున్నది. ఆ ఆగ్రహం వివిధ నిరసన రూపాల్లో వ్యక్తమవుతున్నది. 1983 ఆగస్టులో వాషింగ్టన్‌లో జరిగిన యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలో దాదాపు 5 లక్షల మంది పాల్గొన్నారు. అమెరికాకు మిత్రదేశాలైనటువంటి, సాధారణంగా వైట్‌హౌస్‌తో ఏకీభవించేటటువంటి అనేక లాటిన్ అమెరికా దేశాలు, యూరప్ దేశాల ప్రభుత్వాలు, మధ్య అమెరికా సమస్యపైనా, కరీబియన్ సమస్య పైనా అమెరికాను బేషరతుగా సమర్థించడంలేదు. అందులో కొన్ని ప్రభుత్వాలు రీగన్ విధానంతో ఏకీభవించడమేలేదు. గ్రెనడా దాడి సమస్యపై వారి వైఖరి ఇందుకు ఉదాహరణ.

ఈ పరిస్థితులలో "శాంతి కోసం వాంఛ" పేరుతో తన పచ్చి సైనికవాద చర్యలను కప్పిపుచ్చుకోడానికి వాషింగ్టన్ ప్రయత్నిస్తోన్నది. ఆ ప్రాంతంలోని సమస్యల శాంతియుత పరిష్కారానికై మెక్సికో, పనామా, కొలంబియా, వెనిజులా ప్రభుత్వాలు చేస్తున్న ప్రతిపాదనలపట్ల నోటిమాటల సేవ ప్రకటిస్తూ రీగన్ మరో వైపునేమో నికరాగ్వా సరిహద్దులకు సాయుధ దళాలు పంపిస్తూ బాహాటంగా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాడు.

క్యూబా, మెక్సికో, ఫ్రాన్స్‌లు ప్రదర్శించిన నిర్మాణాత్మక చొరవల పట్ల సంస్పందించడంలో వైట్ హౌస్ విఫలమైంది. శాంతియుత పరిష్కారానికై నికరాగ్వా చేస్తున్న ప్రతిపాదన లన్నింటినీ వైట్‌హౌస్ విస్మరిస్తున్నది; వాటిపట్ల

మౌనం అయినా ప్రదర్శిస్తున్నది. లేదా ఏ సార్వభౌమాధికార దేశమూ అంగీకరించని ముందు షరతులైనా ప్రతిపాదిస్తున్నది.

అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వాలు కూడా అలాగే వ్యవహరిస్తున్నాయి. హోండురాస్ ప్రభుత్వం తన విదేశాంగ మంత్రి పాస్‌వాల్లికా ద్వారా "శాంతిని అంతర్జాతీయకరణ చేసే విధానం" అనబడే నినాదాన్ని ప్రచారం చేయించింది. ఈ నినాదం బహుళ దేశ చర్చల ప్రాతిపదికపై నికరాగ్వా "సమస్య" ను శాంతియుతంగా పరిష్కరించాలనబడే విధానం అది. ఇలాటి చర్చలలో పాల్గొనడానికి 1983 జులై 19 న నికరాగ్వా తన సంసిద్ధతను వ్యక్తం చేసింది. హోండురాస్ ప్రభుత్వంతో నిష్పక్ష సంధిపై సంతకం చేయడానికి శాండినిస్ట్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఎల్‌సాల్వడార్‌లోని తన అనుయాయులకు ఆయుధాల సరఫరాను సంపూర్ణంగా ఆపివేస్తానని ప్రకటించింది. ఆ ప్రాంతంలో సైనికీకరణకు స్వస్తి చెప్పాల్సిందిగా మనాగ్వా విజ్ఞప్తి చేసింది. అలాగే ఏ దేశంపై దురాక్రమణ చేయడానికైనా విదేశీ భూభాగాలను వాడుకోరాదని, స్వయం నిర్ణయాధికారాన్ని గౌరవించాలని, విదేశ భూభాగాల్లో సైనిక స్థావరాల నిర్మాణానికి స్వస్తి చెప్పాలని కూడా విజ్ఞప్తి చేసింది. శాంతి సాధనకు ఇదంతా కూడా నిస్సందేహంగా తోడ్పడి వుండేది. ఏది ఏమైనా చర్చలకు తానే చేసిన ప్రతిపాదనలను వివిధ సాకులు చూపి హోండురాస్ ప్రభుత్వం తానే తిరస్కరించింది. కాగా మధ్య అమెరికాలో "నికరాగ్వాలోని వామపక్ష ప్రభుత్వం" శాంతికి ప్రధాన అవరోధంగా వుందని ఆరోపిస్తూ అమెరికా తన దురాక్రమణను ఉధృతం చేసింది. నికరాగ్వాకు వ్యతిరేకంగా విద్రోహ చర్యలు సాగించడానికి వైట్‌హౌస్ కోట్లాది డాలర్లు కేటాయించింది. విప్లవ ప్రతీఘాతకులకు, టెర్రరిస్టులకు శిక్షణ ఇవ్వడానికి, వారికి ఆయుధాలు సరఫరా చేయడానికి, ఆర్థిక విద్రోహం జరపడానికి, దుష్ప్రచారం కొనసాగించడానికి ఈ డబ్బులు ఖర్చు పెడుతున్నారు. నికరాగ్వా వ్యతిరేక చర్యల బాధ్యత అప్పగించబడిన సి. ఐ. ఏ. సిగ్గు, శరం వదిలి బాహాటంగా చర్యలు కొనసాగిస్తూనే ఉంది. అమెరికా వైమానిక దళానికి చెందిన రవాణా విమానాలు సాన్ సాల్వడార్ దగ్గరలోని ఇలపాంగో విమానాశ్రయం వద్ద దిగుతున్నాయని అమెరికా పత్రికలే ప్రకటించాయి. సోమొజిస్ట్ బందిపోట్లు ఉన్న ప్రాంతాల్లో సరఫరాలు అందచేయడానికి సాల్వడార్ పైలెట్లు, అమెరికా కిరాయి పైలెట్లు వారానికి కనీసం డజను సార్లు అయినా నికరాగ్వా గగనతలాన్ని అతిక్రమిస్తున్నాయి.

అమెరికా దురాక్రమణ చర్యల ఫలితంగా 1983 సంవత్సరంలోని ఆఖరు 9 మాసాలలో వందలాదిమంది నికరాగ్వన్లు తమ ప్రాణాలను విడిచారు. దాదాపు $1\frac{1}{5}$ బిలియన్ల కార్డొబాల ఆర్థిక నష్టం జరిగింది.

లిన భద్రతకు ప్రమాదం పెరుగుతున్న దృష్ట్యా, నికరాగ్వా ప్రభుత్వం తన రక్షణను పటిష్టం చేసుకోవడానికి అదనపు చర్యలు తీసుకోక తప్పడంలేదు. ప్రధాన ఆర్థిక నిర్మాణాల రక్షణను అభివృద్ధి పరచుకోవడానికి అది తగిన చర్యలు తీసుకుంటున్నది. రిజర్విస్టు దళాలను, ప్రజా సైన్యాలను పెంచుకొంటున్నది. శాండినిస్టు జాతీయ విముక్తి సంఘటన వెనుక నికరాగ్వా ప్రజలు తమ విభేదాలను స్వస్తి చెపుతున్నారు. ఈ కీలకమైన సమయంలో వారి ఉత్కృష్ట లక్షణాలు-అనగా తమ దేశభక్తి కర్తవ్యం పట్ల విశ్వాసం, ఆత్మత్యాగ సంసిద్ధత వగైరా లక్షణాలు గతంలో కంటే నేడు ప్రస్ఫుటంగా వ్యక్తమవుతున్నాయి. తాము స్వాధీనం చేసుకొన్న నికరాగ్వాలోని ఎంత స్వల్ప భూభాగాన్నైనా సరే అట్టిపెట్టుకోవలసిందిగా, కనీసం కొన్ని గంటల పాటైనా అట్టిపెట్టుకోవలసిందిగా విప్లవ ప్రతీఘాతకశక్తులకు సి. ఐ. ఏ. ఆదేశాలిచ్చింది. "ప్రభుత్వం" ఏర్పాటయినట్లు ప్రకటించడానికి అలా చేయవలసిందిగా అది ఆదేశించింది. దీనిని బట్టి సామ్రాజ్యవాదులు భారీ స్థాయిలోనే దాడి జరుపవచ్చునని తెలుస్తున్నది. ఏది ఏమైనా నికరాగ్వా భూభాగాన్ని పట్టుకోడానికి విప్లవఘాతక శక్తులు చేస్తున్న ప్రయత్నాలన్నీ విఫలమవుతున్నాయి. శాండినిస్టు ప్రజాసైన్యాలశాండినిస్టురక్షణ కమిటీల, మిలిషియాల పోరాటసన్నద్ధతక్రమేణా పెరుగుతున్నది. తమపై దురాక్రమణ సాగుతున్నప్పటికీ, భారీ స్థాయిలో రక్షణ చర్యలు తీసుకోవలసి వస్తున్నప్పటికీ నికరాగ్వా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక పరివర్తనలుతెచ్చే చర్యలను అమలు పరుస్తున్నది; విప్లవకర శాసనాలను అభివృద్ధి పరుస్తున్నది.

ఎల్ సాల్వడార్ దేశభక్తులు విజయ పరంపర సాధిస్తున్నారు అమెరికా అధికారులచే శిక్షణ పొందినవారి కార్యకలాపాలను నిరోధిస్తూ వారు విస్తృత ప్రాంతాలపై ఆధిపత్యం నిలుపుకొంటున్నారు. ప్రధాన ప్రజాసమూహాలను ఆ దేశభక్తులు విముక్తం చేస్తున్నారు; ముఖ్యమైన రవాణా రహదారులను స్వాధీనం చేసుకుంటున్నారు. శత్రువుల ముఖ్యమైన సైనిక లక్ష్యాలను ధ్వంసం చేస్తున్నారు. మొత్తానికి తమ చొరవను నిలుపుకొంటున్నారు.

ఇదే విధంగా గౌటమాలాలోని విప్లవ సంస్థలు కూడా సాయుధ పోరాటాన్ని విస్తరింప చేస్తున్నాయి. గౌటమాలా ప్రభుత్వం ఎంతగా దాడులు జరుపుతున్నప్పటికీ తిరుగుబాటుదార్ల ఐక్యతను చీల్చలేక పోతున్నది. ఇక తిరుగుబాటుదార్ల గుండె నిబ్బరం గురించి చెప్పనవసరమే లేదు. అది స్థిరంగా వున్నది. ప్రతిఘటన ఉద్యమంలో నూతన పోరాట యోధులు అధికాధికంగా చేరుతున్నారు.

హోండురాస్, కోస్టారికాలలో గతంలో ఎన్నడూ లేని సామాజిక, ఆర్థిక సంక్షోభ పరిస్థితులు ఉన్నప్పటికీ ఉభయ దేశాల్లోని ప్రజలు ఉత్తమ జీవితంకోసం,

పని హక్కుల కోసం, భూమి కోసం, ప్రజాతంత్ర స్వేచ్ఛల కోసం, మానవ హక్కుల కోసం, శాంతి కోసం కృతనిశ్చయంతో పోరాటం కొనసాగిస్తున్నారు. సంక్షోభం పెరిగే కొద్దీ, యుద్ధ ప్రమాదం ప్రకోపించే కొద్దీ, ఈ పోరాటం ఉధృతమవుతున్నది.

అమెరికా యుద్ధోన్మాద విధానం మధ్య అమెరికాను, కరేబియన్ ప్రాంతాన్ని మొత్తం భూమండలంలోని ఒకానొక అల్లకల్లోల ప్రాంతంగా మార్చివేసింది. ఇక్కడి పరిస్థితి ప్రజ్వరిల్లడమే జరిగితే, దాని పర్యవసానాలను ఊహించజాలం. వాషింగ్టన్ దురాక్రమణ విధానం ఫలితంగా ఉపప్రాంతంలో తలెత్తిన ఉద్రిక్తతల పట్ల ప్రపంచ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

అందరూ కమ్యూనిస్టులూ, ప్రపంచ శాంతిని ప్రియంగా భావించే సమస్తులూ అమెరికా సామ్రాజ్యవాదుల నేరస్థ పథకాలను వమ్ము చేయడమే తమ కర్తవ్యమని దురాక్రమణకు వ్యతిరేకంగా న్యాయమైన పోరాటం సాగించే ప్రజలపట్ల మరింత సంఘీభావం ప్రకటించడమే తమ కర్తవ్యమని భావిస్తున్నారు.

***

(పుస్తక ప్రపంచం)

కమ్యూనిస్టు ఉద్యమ మూలకందం
(కమ్యూనిస్టుల లీగ్ పత్రాలు, యితర రికార్డులు)

ప్రొఫెసర్ మార్టిన్, డి.పిహెచ్.
మార్క్సిజం-లెనినిజం ఇన్‌స్టిట్యూట్, ఎస్.యు.పి.జి. కేంద్ర కమిటీ

ప్రతి క్రియాశీల సాంఘికోద్యమమూ తన చరిత్ర అధ్యయనానికి కృషి చేస్తుంది. తనకుతాను తెలుసుకోవటానికి, అర్థం చేసుకోవటానికి తన సాంప్రదాయాలను పరిరక్షించుకోవటం, సైద్ధాంతిక ప్రత్యర్థుల దాడులనుండి రక్షించుకోవటం దానికి అవసరం. గతంభవిష్యత్‌గూర్చి వూహించటానికి సహాయపడుతుంది. పార్టీ బలంగా వుండటానికి చరిత్ర గుణపాఠాలను అది ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి; తన వ్యూహం ఎత్తుగడలను రూపొందించుకోవటంలో వాటినుండి తగు నిర్ధారణలు తీసుకోవాలి. "సమకాలీన విప్లవ కార్మికోద్యమం" గూర్చి జి.డి.ఆర్.లో ప్రచురించబడిన మూడు సంపుటాల గ్రంథం ఉపోద్ఘాతంలో అది "తన చరిత్రలో తన స్వీయ గతాన్ని గూర్చిన స్వరూపాన్ని చూడటమేగాక, నేటి పోరాటాలకు అవసరమైన ఆయుధాలను తీసుకునే ఆయుధాగారంగా కూడా దానిని ఉపయోగించుకుంటున్నది" అని చెప్పబడింది.

కమ్యూనిస్టు లీగ్ (ఎల్.సి.) నేటి అంతర్జాతీయ కమ్యూనిస్టు, కార్మికవర్గ ఉద్యమ మూలకందంగా వుంది. లెనిన్ ఇలా రాశారు : లీగ్ "చిన్నదే అయినప్పటికీ, అది నిజంగా శ్రామికవర్గపరమైనది" సకల శ్రామికవర్గ పార్టీలకూ నమూనా అయిన ఎల్.సి. చారిత్రక పాత్ర ఎంతోకాలం క్రితమే స్థిరపడింది. లీగ్ కార్యక్రమమైన "కమ్యూనిస్టు ప్రణాళిక" ప్రప్రథమ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంగా యిప్పటికి శతాబ్దం పైనుండీ విప్లవోద్యమంచే పరిగణించబడుతున్నది.

కమ్యూనిస్టు లీగ్‌లో మార్క్స్, ఏంగెల్స్‌లు ప్రధాన పాత్ర వహించారని. ఆదిలో లీగ్‌లో కొద్ది వందలమంది సభ్యులే వున్నారని మనకు బాగా తెలుసు. అయితే,

దాని డాక్యుమెంట్లు, ఇతర రికార్డులూ క్రమపద్ధతిలో, పూర్తిగా సేకరించబడక పోవడంవల్ల లీగ్ చరిత్రను విస్తృతంగా అధ్యయనం చేయటం కష్టమైంది. మాకు చేరిన అనేక రచనలు చాలా అరుదైనవి. అందులో అనేకం ఎన్నడూ ప్రచురించబడనివి. వీటిలో మినహాయింపు మార్క్స్, ఏంగెల్స్‌లచే రచించబడి, వారి ప్రచురిత రచనలలో చేర్చబడినవి; అవేమంటే, మొదటిది, ఎల్.సి నిబంధనలు (1847 డిసెంబరు) కమ్యూనిస్టు పార్టీ మానిఫెస్టో (1848 ఫిబ్రవరి), లీగ్‌కు కేంద్ర సంస్థ ప్రసంగం (మార్చి, జూన్‌లు 1850) ఎల్.సి పత్రాల సేకరణలు సోవియట్ యూనియన్‌లో రెండుసార్లు ప్రచురితమైనాయి (1961, 1977). అయినప్పటికీ ఎల్.సి. కార్యకలాపాలకు సంబంధించిన అనేక రికార్డులు సాధారణ ప్రజలకు తెలియవు.

ఈ అభావాన్ని పూడ్చటానికి సంయుక్తంగా ఒక ప్రచురణ చేయాలని సి.పి.ఎస్.యు కేంద్ర కమిటీ, మాస్కో, జర్మన్ సోషలిస్టు యూనిటీ పార్టీ కేంద్ర కమిటీ, బెర్లిన్‌ల ఆధ్వర్యంలో గల మార్క్సిజం-లెనినిజం ఇన్‌స్టిట్యూట్‌లు 1965 లో నిర్ణయించాయి. 1970 లో ప్రథమ సంపుటి వెలువడింది; ఈ విషయంలో యిది ప్రామాణికమైనదిగా ఇది ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. మొత్తం ప్రతులన్నీ ఒక్కుమ్మడిగా అమ్ముడైనాయి; 1983 లో రెండవ ముద్రణ వెలువడింది. 1982 లో సంపుటి 2 వెలువడింది. చివరి భాగమైన మూడవ సంపుటి 1984 మధ్యలో వెలువడుతుందని భావించబడుతున్నది.

ఈ ప్రచురణలో మొత్తం మీద 812 పత్రాలు, 600 పుటలకు పైగా వ్యాఖ్యానం వున్నది. ఇందులో లీగ్ మహాసభల రికార్డులు, కేంద్రకమిటీ పత్రాలు, లీగ్ నిబంధనలు, కార్యక్రమాలు, ప్రకటనలు, ప్రసంగాలు, కరపత్రాలు, లేఖలు, మినిట్సు, వ్యాసాలు వరుస క్రమంలో అమర్చబడినాయి. అనుబంధంలో పోలీసులచే పరీక్షించబడిన లీగ్ సభ్యుల మరింత వాస్తవికమైన వాఙ్మూలాలు (రోజర్* ప్రసిద్ధ వాఙ్మూలం ఇందులో మొట్టమొదటిసారిగా ప్రచురించబడింది.) ఆగస్ట్ విలిచ్, కారల్ చ్ఛాప్పర్‌లు 1850లో నెలకొల్పిన సొందర్ బుండ్ యొక్క ముఖ్యమైన రికార్డులు, ఎల్. సి. పత్రాలలో ప్రస్తావించబడిన రికార్డులు ఇవ్వబడినాయి.

ఈ పుస్తకంలో చేర్చబడిన కొత్త అంశాలు లీగ్ కార్యకలాపాల వివిధ దృక్కోణాలను వెలుగులోకి తెచ్చాయి. దాని అంతర్జాతీయత గూర్చి మును పెన్నటి కన్నా మరింత సమగ్ర స్వరూపాన్ని ఇస్తున్నాయి. కమ్యూనిస్టు లీగ్ శ్రామికవర్గ అంతర్జాతీయతను తన ప్రాథమిక సూత్రంగా ప్రకటించిన తొట్టతొలి సంస్థగానే, "సకల దేశాల కార్మికులారా ఏకం కండు" అన్న అజరామర నినాదాన్ని వాస్తవికం

---

* పీటర్ గెర్వాడ్ రోజర్ (1814 1865) జర్మన్ కార్మిక వర్గ నాయకుడు. ఎల్.సి. సభ్యుడు. కమ్యూనిస్టుల కొలగ్నే విచారణలో ముద్దాయిలలో ఒకరు.

లోకి మార్చిన సంస్థ కూడా. దానిని పొందికలోను, నిర్మాణ స్వరూపంలోనూ ఇది వ్యక్తీకరించబడింది.

ఫ్రాన్సు, బ్రిటన్, జర్మనీ, స్విట్జర్లాండ్, అమెరికా, బెల్జియం, స్వీడన్, నెదర్లాండ్స్....లలో లీగ్ సముదాయాల కార్యకలాపాల అధ్యయనాన్ని ఈ ప్రచురణ ఇస్తోంది. కొన్ని పత్రాలు మాకు ఇంగ్లీషు, ఫ్రెంచి, స్వీడిష్ భాషలలో, రష్యన్ మూల ప్రతులుగా మాకు అందాయి. నాటికి తొలుత వాటి మూలంలో, తదుపరి జర్మన్‌లో ప్రచురించాము. జర్మన్ కార్మికవర్గ ఉద్యమానికి సంబంధించినవి అనేక రికార్డులున్నాయి. తొలి అంతర్జాతీయ సంస్థ, జర్మన్ కార్మికవర్గ ప్రథమ విప్లవపార్టీ అయిన లీగ్ సభ్యులలో మెజారిటీ జర్మన్ చేతివృత్తులవారు.

నూరేళ్లకు పైబడిన పూర్వానికి చెందిన సమాచారం గూర్చి సమకాలీన పాఠకుని జాగృతం చేయటానికి సంపుటిని క్రోడీకరించిన వారు తమ శక్తి కొలదీ పాటుబడ్డారు. నేడు స్పష్టంగా విదితంకాని విషయాల గూర్చి వివరణలు, యితర ప్రస్తావనలు ఇచ్చారు. విదేశీ వ్యక్తీకరణలను తర్జుమా చేశారు. ప్రత్యేక సమస్యలను వివరించారు. పుస్తకంలో చేర్చిన ఇతర పత్రాలలో సంబంధాన్ని కలిగించేందుకు అదనపు సమాచారాన్ని, అంశాలను ఇచ్చారు.

సమిష్టి నోట్సు, సార్వత్రిక సూచికతో మూడు సంపుటాలను మిళితం చేశారు. ప్రచురణ తీరు లీగ్ చరిత్రను మార్క్సిస్టు-లెనినిస్టు దృక్పథంతో దశలుగా విభజించటం ప్రతిబింబించింది. గ్రంథంలో దిగువ 8 వ అధ్యాయాలు వున్నాయి:

1. న్యాయ లీగ్ ఆవిర్భావం; 1836 నుంచి 1844 వరకు దాని పరిణామ క్రమం.

2. కార్మికవర్గ పార్టీ కొరకు మార్క్స్, ఏంగెల్స్‌ల పోరాటం ప్రారంభం. కమ్యూనిస్టు కరస్పాండెంట్స్ కమిటీలు. న్యాయ లీగ్ మరికొంత పరిణామం (1844—1846 చివరివరకు).

3. కమ్యూనిస్టుల లీగ్ స్థాపన, దాని కార్యక్రమ వివరణ, కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక (జనవరి 1847-ఫిబ్రవరి 1848).

4. విప్లవంలో కమ్యూనిస్టుల లీగ్; కార్మికవర్గ, ప్రజాతంత్ర ఉద్యమంలో దాని కార్యకలాపాలు (ఫిబ్రవరి 1848-జులై 1849).

5. కమ్యూనిస్టుల లీగ్ పునర్నిర్మాణం. విప్లవ అనుభవాన్ని సార్వత్రీకరించటం (1849 ఆగష్టు-1850 సెప్టెంబరు).

6. చీలిక మధ్య కమ్యూనిస్టుల లీగ్, కొలన్గ్న్ కేంద్రకమిటీ పని చేయడం ముగియటం (1850 సెప్టెంబరు చివర-1851 మే).

7. పెరుగుతున్న నిర్బంధానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల లీగ్ పోరాటం. కమ్యూనిస్టుల కొలన్గ్న్ విచారణ (1851 మే చివర-1852 నవంబరు).

8. 1852 తర్వాత లీగ్ సభ్యుల కార్యకలాపాలు. 19 వ శతాబ్దపు విప్లవ కార్మికవర్గ ఉద్యమంపై దాని ప్రభావం.

[అధ్యాయాలు 1 నుండి 4 వరకు సంపుటి 1 లో, అధ్యాయాలు 5, 6 లు సంపుటి 2 లో, అధ్యాయాలు 7, 8 లు, మొత్తం ప్రచురణకు సంబంధించిన సార్వత్రిక సూచిక సంపుటి 3 లో ఇవ్వబడినాయి].

ప్రచురించబడిన పత్రాల అధ్యయనం ఆహ్వానిస్తున్న ప్రధాన నిర్ధారణ లేమిటి?

మొదటిది, ఎల్.సి.అపుట్‌లాస్ లీగ్ నుండిగాక న్యాయ లీగ్ నుండి ఉద్భవించింది. న్యాయ లీగ్ పొందికలో స్వచ్ఛంగా శ్రామికవర్గపరమైనది; స్వభావంలో అంతర్జాతీయత కలిగివుంది. దాని శ్రేణుల నుండే ప్రథమ కార్మికవర్గ పార్టీ స్థాపనకు సన్నాహాలు ప్రారంభమైనాయి; కార్మికవర్గ ఉద్యమాన్ని శాస్త్రీయ కమ్యూనిజంతో సమ్మిశ్రం చేసే క్రమం ప్రారంభమైంది. కమ్యూనిస్టుల లీగ్ న్యాయ లీగ్ నుండి ప్రత్యక్షంగా ఆవిర్భవించింది. [అవుట్‌లాస్‌లీగ్- జర్మన్ రాజకీయ ప్రవాసితుల, పనికోసం విదేశాలకు వెళ్లిన అప్రెంటీస్ చేతి వృత్తి పరుల రహస్యంగా నెలకొల్పిన ప్రజాస్వామిక రిపబ్లికన్ సంస్థ. ఇది 1834 లో పారిస్‌లో స్థాపించబడింది. న్యాయ లీగ్-ఇది అవుట్‌లాస్ లీగ్ నుండి ఉపసంహరించుకోబడిన మరింత విప్లవాత్మక గ్రూపుల ప్రాతిపదికపై 1836-1837 లో పారిస్‌లో స్థాపించబడింది.

రెండు, కార్మికవర్గానికి స్వతంత్ర రాజకీయ పార్టీ కొరకు మార్క్స్, ఏంగెల్స్‌ల పోరాటం 1844 లో నిర్ణయాత్మక దశలో ప్రవేశించింది. అది రెండు సంవత్సరాల తర్వాత కమ్యూనిస్టు కరస్పాండెంట్‌ల కమిటీల రూపం తీసుకుంది. ముందు విడివిడిగా పనిచేసిన శక్తులను ఐక్యపరచే జటిలమైన, తరచుగా పరస్పర విరుద్ధమైన క్రమం అధ్యాయం రెండులోని పత్రాలలో వివరించబడింది. సైద్ధాంతిక పోరాట క్రమంలో న్యాయలీగ్, ఆవిర్భవిస్తున్న మార్క్సిజం వైఖరులు ఏ విధంగా ఒకదానికొకటి ప్రదీప్తమైంది, పరస్పర సహాయకారిఅయినదీ, ఒకరినుండి మరొకరు నేర్చుకున్నదీ, సన్నిహితంగా వచ్చింది అవి సూచిస్తాయి. చరిత్రలో మొట్టమొదట కమ్యూనిస్టుపార్టీ స్థాపన, కార్యక్రమ, సైద్ధాంతిక సూత్రాలకు విధేయతద్వారా, రాజీలేని వాదోపవాదనలద్వారా సమస్యలపై బహిరంగ వివరణద్వారా మాత్రమే

సాధ్యమైంది. కార్యక్రమంగూర్చి మార్క్స్, ఏంగెల్సులు సంయుక్తంగా నిర్వహించిన తొలి సాధారణ చర్చల్లో యిది ప్రత్యేకించి విదితమౌతోంది. చర్చలో వారు పాల్గొన్న ఫలితంగా రూపొందించే కమ్యూనిస్టు ప్రణాళిక కార్మికవర్గ ఉద్యమాన్ని శాస్త్రీయ సోషలిజంతో సమ్మేళనం చేయవలసిన అవసరానికి సైద్ధాంతిక ఆధారాన్ని యిది తొలిసారిగా యిచ్చింది.

మూడు. 1848-1849 కాలానికి సంబంధించిన పత్రాలు యూరోపియన్ విప్లవాల కాలంలో లీగ్ చరిత్రను లోతుగా అధ్యయనం చేయటాన్ని సాధ్యం చేస్తాయి ; అవి లీగ్ కార్యకలాపాల పరిస్థితులు గణనీయంగా మారిన కాలం ; అంతర్-ప్రాంతీయ సంబంధాలు సడలినాయి ; కొన్ని సముదాయాల కార్యకలాపాలు అంతరించాయి. లీగ్ అభివృద్ధిలో అత్యంత ముఖ్యమైన ఈ దశను మార్క్సిస్టు పండితులు ఇప్పటికీ తగినంతగా అధ్యయనం చేయవలసివుంది. మార్క్స్, ఏంగెల్సులు నడిపిన న్యూయెరియునిచ్కె జీటుంగ్ ప్రతిపాదన లీగ్‌కు నిజమైన నాయకత్వ కేంద్రం. దాని కేంద్రకమిటీకి సాధనం ; ఈ దశను అధ్యయనం చేసే విద్యార్థులకు ఇది ప్రారంభ అంశం.

1848 మధ్యలో మార్క్స్ లీగ్‌ని "రద్దు" పరిచారన్న ఆరోపణను అధ్యాయం నాలుగు నిరాకరిస్తోంది. యూరప్‌లో విప్లవాలు ప్రారంభమైన వెను వెంటనే మార్క్స్, ఏంగెల్సులు, యితర లీగ్ సభ్యులూ ఎంత దృఢసంకల్పంతో ముందుకు సాగిందీ, నిర్మాణ నిర్హేతుకతా వాదాన్ని త్రోసిపుచ్చి, విప్లవాత్మక పరిణామాలలో క్రియాశీలంగా పాల్గొనేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని వారు ఎంత ఓపికగా ఉపయోగించుకున్నదీ, కార్మికవర్గ బహిరంగపార్టీ స్థాపనను అణుమాత్రం కూడా సైద్ధాంతిక రాయితీలు యివ్వకుండా విశాల ప్రజాతంత్ర బొత్తులో సహకరించేందుకు సహకరించటానికి వారు ఎంత తీవ్రంగా కృషిచేసిందీ యిది నిరూపిస్తుంది. ఇవన్నీ విప్లవకర పరిస్థితులలో నిజమైన విప్లవ విధానానికి చిరస్థాయిగా నిలిచే సూత్రాలు. మార్క్స్, ఏంగెల్సులు ఏ విధంగా ప్రజాఉద్యమాలలో పనిచేసిందీ, విద్యా విషయక సొసైటీలు, పత్రికలు, ఎన్నికల ప్రచారాలు, పార్లమెంటరీ కార్యకలాపాలనుండి సాయుధ తిరుగుబాటుల్లో క్రియాశీలంగా పాల్గొనటం వరకూ ప్రతి పోరాట రూపాన్ని వారెలా ఉపయోగించుకున్నదీ ఈ అధ్యాయం వివరిస్తోంది

నాలుగు. మార్క్స్, ఏంగెల్సులు ఒక నిర్దిష్ట విధానాన్ని నిర్ణయించేముందు అప్పటి ఆర్థిక, రాజకీయ, సైద్ధాంతిక పరిస్థితిని ఎలా లోతుగా విశ్లేషించేవారో అధ్యాయం ఐదు (సంపుటి 2) చాటుతోంది. తొందరపాటు నిర్ణయాలు తీసుకునేవారు కాదు; ఊహాజనిత ఆశాభావాల జోలికిపోయేవారు కాదు. నిర్బంధకాండ పెరుగుతున్న అత్యంత క్లిష్టమైన పరిస్థితులలో వారు శాస్త్రీయ ప్రాతిపదికపై ఎత్తుగడలను

రూపొందించిన నోయె రైనిషె జీటుంగ్. పొలిటిష్, ఒకొనొమిష్చె రెవ్యూలలో వారి ప్రచురణలో, 1850 మార్చిలో లీగ్‌కు కేంద్రసంస్థ ప్రసంగంలో (సంపుటి 2, పుటలు 136–145), 1850 సెప్టెంబరు 15న కేంద్రసంస్థ సమావేశానికి మార్క్స్ ప్రసంగంలో (అదే గ్రంథం, పుటలు 266–271) విపులీకరించబడింది.

విలిచ్–షాపర్ ముఠాపై లీగ్ సభ్యుల వ్యర్థమైన పోరాటం, లీగ్ నిబంధనలను ఖచ్చితంగా పాటించబడినట్లు, ప్రజాస్వామ్య కేంద్రీకృత సూత్రాలు బాగా వేళ్ళూనినట్లు స్పష్టంగా సూచిస్తాయి. (1850 సెప్టెంబర్‌లో లీగ్‌లో చీలిక తర్వాత విలిచ్–షాపర్ ముఠా సొండర్‌బుండ్ స్థాపించి, దుస్సాహసిక విధానాన్ని ఆమోదించింది).

కొలోన్‌లో కేంద్రకమిటీ పత్రాలు (సెప్టెంబరు 1850–మే 1851) వేరు విభాగంగా ఇవ్వటం ఎల్. సి. చరిత్ర క్రోడీకరణలో నూతన పరిణామం. సమర్థవంతమైన నాయకత్వంవుంటే కమ్యూనిస్టు ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్ళటానికి, చురుకుగా ప్రచారోద్యమం సాగించటానికి, రహస్య సంస్థలను విస్తరించటానికి, ప్రజాతంత్ర ప్రతిపక్షంలో సంబంధాలు నెరపడానికి సరికొత్త అవకాశాలు కనుగొనవచ్చునని అధ్యాయం 6 చాటుతోంది. ఈ అధ్యాయంలోని అనేక పత్రాలు తొలిసారిగా ప్రచురితమైనాయి.

ఐతే, 1852 నవంబరులో, నాటికి అస్తిత్వంలోవున్న ఒకే ఒక లండన్ లీడింగ్ జిల్లా రద్దు కావటంతో ఎల్. సి. కార్యకలాపం పూర్తిగా ముగిసిపోలేదు. వివిధ చిన్న సముదాయాలు, లీగ్ సభ్యులు మార్క్స్‌తో సంబంధం పెట్టుకొని మరి కొన్ని సంవత్సరాలు కృషిని కొనసాగించారు. జర్మనీ, బ్రిటన్, డెన్మార్క్, అమెరికాలలోని మాజీ లీగ్ సభ్యులు మొదటి ఇంటర్నేషనల్‌ని స్థాపించటంలో ప్రముఖపాత్ర వహించారు. 1918 వరకూ రద్దుచేయబడనటువంటి లండన్‌లోని జర్మన్ కార్మికుల కమ్యూనిస్టు ఎడ్యుకేషనల్ సొసైటీ లీగ్ విధుల కొన్నింటిని నిర్వర్తించటం కొంతమేరకు కొనసాగించింది. గత శతాబ్దం రెండవ అర్ధభాగంలో విప్లవ కార్మికవర్గ ఉద్యమంలోని ఈ ముఖ్యమైన దశకు సంబంధించిన రికార్డులు అధ్యాయం 8 లో ఇవ్వబడినాయి. నేటి అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమంపై లీగ్ ప్రభావాన్ని ఈ భాగం పాఠకునికి పరిచయం చేస్తుంది.

ఈ సేకరణే పరిపూర్ణమైనది కాదని ప్రచురణకర్తలకు తెలుసు. ఎల్. సి. కార్యకలాపాలపై నూతన పత్రాలకొరకు అన్వేషణ కొనసాగుతున్నది. కార్మికవర్గం విజయం సాధించటానికి బూర్జువావర్గ సిద్ధాంతాన్ని, రాజకీయాలను విమర్శించటం నిర్ణయాత్మకమైన ముందు అవసరమని ఇప్పటివరకు కనుగొనబడి, అధ్యయనం చేయబడిన పత్రాలు చాటి చెబుతున్నాయి. అగ్రగామిదళం వారసురాలుగా సంఘ

టిలమై, తన స్వీయ కార్మికవర్గ విప్లవాత్మక ప్రపంచ దృక్పథం, శాస్త్రీయ సోష లిజంలకు అనుగుణంగా ప్రజాపోరాటాలను నడిపినప్పుడే విజయం సాధ్యమౌతుంది.

ఎల్. సి. అనుభవం ఇప్పటికీ చెల్లుబడి అవుతుంది. లీగ్ నాయకులుగా మార్క్స్, ఏంగెల్స్‌ల విధానాన్ని పక్రికరించిన బెర్న్‌స్టీన్ రివిజ నిజానికి వ్యతి రేకంగా జరిపిన పోరాటంలో లెనిన్ దీనిని ఉపయోగించి, దీన్నెలా ఉపయోగించు కోవాలో ఆయన తిరుగులేని ఆదర్శాన్ని చూపారు.

సమకాలీన కమ్యూనిస్టు ఉద్యమానికి మాతృకగా, శ్రామికవర్గ అంతర్జాతీ యతను, ప్రజాస్వామిక కేంద్రీకరణ సూత్రాలను ఆచరణలో వర్తింపజేసిన తొలి సంస్థగా, కమ్యూనిస్టుల లీగ్‌ని సరిగ్గా బేరీజు వేయటం మన చారిత్రక చైతన్యంలో ఒక ముఖ్యాంశం. లీగ్ వారసత్వ సృజనాత్మక దృక్పథం నూతన తరహా పార్టీ లో సుస్పష్టమైన స్వభావంగా వుంది. కార్మికవర్గ ఉద్యమ చరిత్ర నుండి ఎల్. సి. ని చెరిపివేయటానికి, లేక లీగ్ సారాంశాన్ని తప్పుగా చిత్రించటానికి కొన్ని సోషలిస్టు ఇంటర్నేషనల్ పార్టీలు చేసే ప్రయత్నాలు సంస్కరణవాదానికి వ్యక్తీకరణ, కార్మికవర్గ ప్రయోజనాలకు ద్రోహం చేయటం తప్ప వేరు కాదు.

***

1984 లో గుర్తుంచుకోదగ్గ తేదీలు

అంతర్జాతీయ కమ్యూనిస్టు, కార్మికవర్గ ఉద్యమాలు, విప్లవ విముక్తి పోరాటాలు, ప్రపంచ చరిత్రలకు సంబంధించి గుర్తుంచుకోదగ్గ తేదీలను తెలియ చేయాల్సిందిగా చాలామంది వరల్డ్ మార్క్సిస్టు రివ్యూ పాఠకులు కోరారు. ఈ దిగువ ఆ తేదీల వివరాలను క్లుప్తంగా ఇస్తున్నాము.

ఈ జనవరితో మహామేధావి, విప్లవకారుడు, ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్టు రాజ్య వ్యవస్థాపకుడు అయిన వ్లాదిమిర్ ఇల్యిచ్ లెనిన్ మరణించి అరవై సంవత్సరాలు నిండుతుంది. లెనిన్ సైద్ధాంతిక వారసత్వానికి సంబంధించిన తేదీలివి. శ్రామికవర్గం అత్యున్నత వర్గ సంస్థ రూపం పార్టీ అని లోతుగా వివరించిన "ఒక అడుగు ముందుకి రెండడుగులు వెనక్కి" వెలుగులోకొచ్చిన 80వ వార్షికోత్సవం మేలో జరుగుతుంది. ఐక్య విప్లవకర కార్మికవర్గ పార్టీని నిర్మించటంలో కార్మికవర్గ, రైతాంగం పొత్తుకు సంబంధించిన ప్రాముఖ్యతను వివరించిన "ప్రజామిత్రులెవరు? సోషల్ డెమోక్రట్లతో వారెలా పోరాడుతున్నారు" ప్రచురితమైన 90 వ వార్షికోత్సవం జూన్‌లో జరుగుతుంది.

శాస్త్రీయ కమ్యూనిజం స్థాపకుల వారసత్వానికి సంబంధించిన తేదీలు. కారల్ మార్క్స్ రచించిన రాజకీయ అర్థశాస్త్ర విమర్శకు సహకారం" వెలుగులోకొచ్చిన 125 వ వార్షికోత్సవం జూన్‌లో, ఫ్రెడరిక్ ఏంగెల్స్ రచించిన "కుటుంబము, వ్యక్తిగత ఆస్తి, రాజ్యం పుట్టుక" ప్రచురితమైన శత వార్షికోత్సవం అక్టోబర్‌లో జరుగుతాయి.

1984 వ సంవత్సరంలో వర్గ పోరాటం, అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమాలకు సంబంధించి జ్ఞాపకముంచుకోదగ్గ తేదీలు కూడ వున్నాయి. పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం ప్రారంభమైనప్పుడు శ్రామికవర్గం బూర్జువాల మధ్యగల సామాజిక సంబంధాన్ని పోరాటం ద్వారా తెలియజేసిన లియోన్స్ నేత కార్మికుల తిరుగుబాటు జరిగి ఏప్రిల్‌కు నూట యాభై సంవత్సరాలు పూర్తౌతుంది. వివిధ దేశాలలో కార్మికవర్గ పార్టీలను స్థాపించి అంతర్జాతీయ శ్రామికవర్గ సంఘీభావాన్ని వ్యాపింపజేసిన కారల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగెల్స్‌లు స్థాపించిన వర్కింగ్

మెన్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ లేదా మొదటి ఇంటర్నేషనల్‌కు ఈ సెప్టెంబరులో నూట ఇరవై సంవత్సరాలు నిండుతాయి.

వివిధ సోషలిస్టు దేశాలలోని ప్రజలు జరుపుకునే విప్లవకర వార్షికోత్సవాలు : క్యూబా విప్లవం విజయవంతమైన ఇరవై అయిదవ వార్షికోత్సవం జనవరిలో జరుగుతుంది. ప్రజల చేతుల్లోకి రాజ్యాధికార మార్పిడి గురించి గట్టిగా వాదించిన పోలిష్ జాతీయ విముక్తి కమిటీ ప్రణాళిక ప్రచురితమైన నలభైవ వార్షికోత్సవం జూలైలో జరుగుతుంది. రుమేనియా ప్రజా విప్లవానికి మార్గం చూపిన ఫాసిస్టు వ్యతిరేక జాతీయ తిరుగుబాటు నలభైవ వార్షికోత్సవాన్ని ఆగస్టులో జరుపుకుంటారు. జకోస్లవేకియా దేశంలో జాతీయ ప్రజాతంత్ర విప్లవానికి బాటవేసిన స్లోవక్ జాతీయ తిరుగుబాటు నలభైవ వార్షికోత్సవంకూడ ఆగస్టులోనే జరుగుతుంది. బల్గేరియాలో జనతంత్ర ప్రజాస్వామ్య పాలన స్థాపించిన బల్గేరియా ప్రజా సాయుధ తిరుగుబాటు విజయవంతమైన నలభైవ వార్షికోత్సవాన్ని సెప్టెంబర్‌లో జరుపుకుంటారు. నవంబర్‌లో మంగోలియా ప్రజా రిపబ్లిక్ అరవయ్యవ వార్షికోత్సవాన్ని అలాగే ఆ దేశ మొదటి రాజ్యాంగ స్థాపనోత్సవాన్ని మంగోలియా ప్రజలు జరుపుకుంటారు.

ఈ సంవత్సరం ఇరాక్ కమ్యూనిస్టుపార్టీ (మార్చి), వియత్నామీస్ కమ్యూనిస్టు పార్టీ (సెప్టెంబర్) ఏభయ్యవ వార్షికోత్సవాలను; లెబనాన్, సిరియా కమ్యూనిస్టు పార్టీల అరవయ్యవ వార్షికోత్సవాలను కూడ చూస్తుంది.

ప్రపంచ కమ్యూనిస్టు పత్రికలకు సంబంధించిన కొన్ని వార్షికోత్సవాల వివరాలు : అరవై సంవత్సరాల క్రితం ఫిబ్రవరి 1924 లో "ఎల్ యూనిటా" అనే ఇటాలియన్ కమ్యూనిస్టు పార్టీ వార్తా పత్రిక మొదటి కాపీ వెలువడింది. జీన్ జూరిస్ స్థాపించిన "ఎల్ హ్యుమానిటీ" ఆ తర్వాతి కాలంలో ఫ్రెంచ్ కమ్యూనిస్టు పార్టీ జాతీయ దినపత్రికగా మారింది. దాని ఎనభయ్యవ వార్షికోత్సవం ఏప్రిల్‌లో జరుగుతుంది. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం "కమ్యూనిస్టు" సైద్ధాంతిక రాజకీయ పత్రిక మొదటిసారిగా ప్రచురితమై ఈ ఏప్రిల్‌కు అరవై సంవత్సరాలు నిండుతాయి.

ఈ జనవరిలో కంపూచియా ప్రజా రిపబ్లిక్ అయిదవ వార్షికోత్సవం, పోర్చుగల్ ఏప్రిల్ విప్లవ పదవ వార్షికోత్సవం జరుగుతాయి. నికరాగ్వాలో విజయవంతమైన సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా విప్లవ అయిదవ వార్షికోత్సవం జూలైలో, ఇథియోపియా ఫ్యూడల్ వ్యతిరేక జాతీయ ప్రజాస్వామిక విప్లవ పదవ వార్షికోత్సవం సెప్టెంబర్‌లో జరుగుతాయి.

చివరగా, మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పటినుంచి ఈ ఆగస్టుకి డెబ్బది సంవత్సరాలు అవుతుంది. ఈనాడు పెరుగుతున్న యుద్ధ ప్రమాదం, మను

పెన్నడూ లేనంతగా ఉధృతమైన సామ్రాజ్యవాద యుద్ధ సన్నాహాలకు వ్యతిరేకంగా జరుగుతున్న శాంతి శక్తుల పోరాటాలు కూడా దీనికి ప్రాముఖ్యాన్నిస్తున్నాయి.

పైన పేర్కొన్న ఎన్నో వార్షికోత్సవాల, గుర్తుంచుకోదగ్గ తేదీల వివరాలను "వరల్డ్ మార్క్సిస్ట్ రివ్యూ" పత్రికల్లో ఇవ్వబడతాయి.

***

పెట్టుబడిదారీ దేశాలలో నిరుద్యోగ సమస్య: ఉద్యోగాలు పోయినవారికి ఉద్యోగాలు దొరుకుతాయా ?

వై. విజయకుమార్

ఈ మధ్య కొన్ని నెలలుగా అమెరికాలోనూ తదితర పెట్టుబడిదారీ దేశాలలోనూ వ్యాపార కార్యకలాపాలు కొంచెం మెరుగయ్యాయి. దీనితో పెట్టుబడిదారీ వ్యవస్థలో బాధాకరమైన సామాజిక సమస్యగా పరిణమించిన మూకుమ్మడి నిరుద్యోగ సమస్య పరిష్కరింపబడగలదనే ఆశ ఆ దేశాల పాలకులలో చిగురించింది. కాని జి. డి. ఆర్. కు చెందిన అంతర్జాతీయ ఆర్థిక, రాజకీయ సంస్థ ఒక సర్వే జరిపింది. ఆ సర్వే నిరుద్యోగ సమస్య తీవ్రతను వివరించింది. దానిని పరిష్కరించే ఆశ ఆచరణసాధ్యం కాదని తెలియజేసింది.

24 పారిశ్రామిక పెట్టుబడిదారీ దేశాలు ఆర్థిక సహకారం అభివృద్ధి అనే సంస్థ (O. E. C. D.) (ఒ. యి. సి. డి.)కు అనుబంధించబడ్డాయి. ఈ దేశాలలో 1975-82 ల మధ్య రిజిస్టర్ చేయించుకున్న నిరుద్యోగుల సంఖ్య కోటి ఏభై లక్షల నుండి మూడు కోట్ల యిరవై లక్షలకు, దాదాపు రెండు రెట్లు పెరిగింది. ఆ దేశాలలోని మొత్తం కార్మికులలో యీ సంఖ్య 8.5 శాతం. మరొకవిధంగా చెప్పాలంటే ప్రతి 12 మంది పనివారిలో ఒకరికి పని లేదు. 1983 ఆఖరుకు నిరుద్యోగుల సంఖ్య యీ దేశాలలో 3 కోట్ల 30 లక్ష లయింది.

1980-82 లో ప్రపంచ ఆర్థిక సంక్షోభం కాలంలో అనేక దేశాలలో పెద్ద ఎత్తున పరిశ్రమల్లో లే ఆఫ్ చేశారు. దానివలన నిరుద్యోగం కొంత పెరిగింది. కాని రెండవ ప్రపంచ యుద్ధానంతరం నిరుద్యోగం పెరుగుదలకు పెట్టుబడిదారీ సంక్షోభం ఒక్కటే కారణం కాదు. అనేక యితర కారణా లున్నాయి. ఉత్పత్తి విధానంలో వచ్చిన మార్పులు, రేషనలైజేషన్ పద్ధతులు, ముడి పదార్థాలు, శక్తి వనరులు, ఆర్థిక సమస్యలు, కార్మికుల స్థితిగతులలో మార్పు తెచ్చిన శాస్త్రీయ

సాంకేతిక విప్లవమూ మొదలైన కారణాలుకూడా ఉన్నాయి. పరిశ్రమలో నిర్మాణ పరమైన మార్పులు తెచ్చిన సంక్షోభం వలన ఎక్కువమంది కార్మికులు పని పోగొట్టుకోవడం గమనార్హం. 1974 నుండి 1983 మధ్య కాలానికి యూరోపియన్ ఆర్థిక కుటుంబ దేశాల ఉక్కు పరిశ్రమలోనే మూడు లక్షల కార్మికులు నిరుద్యోగు లయ్యారు.

ప్రధానమైన ఆరు పెట్టుబడిదారీ దేశాలలో నిరుద్యోగం పెరుగుదలను, దాని వ్యాప్తిని యీ క్రింది వివరాలు తెలియజేస్తాయి :

నిరుద్యోగుల సంఖ్య, వారి శాతం (సంవత్సర సగటు)

	1975 (వేలలో)	1980 (వేలలో)	1982 (వేలలో)	1983 ఏప్రిల్ (వేలలో)	1983 జూలై (వేలలో)
అమెరికా	7,830	7,637	10,751	11,620	10,590
	9.3 శా.	7.1 శా.	9.7 శా.	10.2 శా.	9.5 శా.
ఫెడరల్	1,074	8.89	1883	—	2,202
రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ	4.9 శా.	3.9 శా.	7.5 శా.	9.4 శా.	9.4 శా.
ఫ్రాన్స్	840	1,451	2,015	—	1,894
	4.6 శా.	6.5 శా.	8.9 శా.	8.9 శా.	8.3 శా.
బ్రిటన్	978	1,668	2,924	—	—
	4.2 శా.	6.9 శా.	12 శా.	12.7 శా.	12.4 శా.
ఇటలీ	1,107	1,698	2,068	—	
	5.6 శా.	7.4 శా.	8.9 శా.	12.2 శా.	11.6 శా.
జపాన్	1,000	1,140	1,230	1,720	—
	2.7 శా.	2.0 శా.	2.5 శా.	2.6 శా.	2.5 శా.

ఆధారం: ఒ. యి. సి. డి. దేశాల ది ఎకానమిస్ట్, లేబర్‌ఫోర్స్ అనే పత్రిక యిచ్చిన వివరాలు.

1982 డిసెంబరులో అమెరికాలో నిరుద్యోగ సూచిక 10.8 శాతం ఉంది. 1941 నుండి నేటివరకు యింత పెద్ద శాతం ఎప్పుడూ లేదు. బ్రిటన్, ఫ్రాన్స్‌లలో 1929–33 ప్రపంచ సంక్షోభం నాటికన్నా నేడు నిరుద్యోగం విస్తృతి పెరిగింది. ఇక ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీలో ఆ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండిన నేటివరకు చూస్తే నేడున్నంత నిరుద్యోగం ఎన్నడూ లేదు. నిరుద్యోగం పెరుగుదల రేటు కూడా యీ దేశాలలో పెరుగుతూనే ఉంది. 1982 లో జపాన్‌లో యీ రేటు 16 శాతం ఉంటే, అమెరికా పశ్చిమ జర్మనీలలో 40 శాతం పైగా ఉంది.

నిరుద్యోగం పెరుగుదలను గురించి సంవత్సర సగటు లెక్కలు పూర్తి చిత్రాన్ని యివ్వవు. అమెరికాలో 1981 లో నిజానికి ఉద్యోగాలు కోల్పోయిన వారి సంఖ్య 2 కోట్ల 34 లక్షలు. అంటే మొత్తం కూలిపని వారిలో అయిదవ వంతు. బ్రిటన్‌లో అదే సంవత్సరం 60 లక్షలమంది నిరుద్యోగులు. అంటే ప్రతి నలుగురికీ ఒక్కడు నిరుద్యోగి.

అంతేగాదు. ప్రభుత్వ లెక్కలు రిజిస్టర్ చేయించుకోని నిరుద్యోగులను పరిగణనలోకి తీసుకోవు. కొన్ని దేశాలలో అయితే వాస్తవంలో నిరుద్యోగులు రిజిష్టర్ నిరుద్యోగులలో 50 నుండి 75 శాతం వరకు ఉంటారు. నిరుద్యోగభృతికి అనర్హులైనవారు, ఉద్యోగం దొరకని హైస్కూలు విద్యార్థులు, పట్టభద్రులు, రోజులో కొద్ది గంటలు మాత్రమే పని దొరికినవారు, అసలు ఉద్యోగం ఆశ వదులుకున్నవారు యీ కోవకు చెందుతారు. అమెరికాలో రిజిస్టర్ చేయించుకున్న నిరుద్యోగులు కాక ఎలాగూ ఉద్యోగం దొరకదులే అని నిస్పృహతో రిజిష్టర్ చేయించుకోని నిరుద్యోగుల సంఖ్య 17 లక్షలు.(యు.యస్. న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్ – 1983 సెప్టెంబర్ 5 సంచిక) అమెరికాలో కోటి నలభై లక్షలమంది పూర్తి నిరుద్యోగు లుంటారని ట్రేడ్‌యూనియన్లు తయారు చేసిన లెక్కలు చెబుతున్నాయి. బ్రిటన్‌లో నలభై లక్షలమంది నిరుద్యోగులున్నారని, అదేవిధంగా జపాన్‌లో ప్రభుత్వం చెప్పినట్లు మొత్తం పనివారిలో 2.6 శాతం గాక ఆర్థిక పరిస్థితులనుబట్టి 4 నుండి 8 శాతం వరకు నిరుద్యోగులు ఉంటున్నట్లు అంచనా.

ఈ మధ్య లేబర్ మార్కెట్‌లో పని దొరికే కొద్దిమందికైనా వారి ఉద్యోగాన్వేషణ ప్రయత్నం ఫలించటానికి ఎంతోకాలం సాగుతూంది. 1982 లో పశ్చిమ యూరప్ దేశాలలో కనీసం 6 నెలలవరకు ఉద్యోగం దొరకనివారు మొత్తం నిరుద్యోగులలో మూడవ వంతు ఉన్నారు. అమెరికాలో అలాంటివారు 22 శాతం ఉన్నారు. శాశ్వత నిరుద్యోగ రాకాసికి బలి అయ్యేవారిలో ఎక్కువమంది సామాజికంగా ఎటి రక్షణా లేని అభాగ్యులు, అంటే ముఖ్యంగా స్త్రీలు, యువకులు, ఏభై ఏళ్ళు పైబడినవారు, విదేశీ ప్రవాసులు. పోతే నిరుద్యోగభృతి అందరికీ లభిస్తుందనుకుంటారేమో, కానేకాదు. ఉదాహరణకు అమెరికానే తీసుకుందాం. 1982 లో యీ దేశంలో అధికారికంగా రిజిష్టర్ చేయించుకున్న నిరుద్యోగుల్లో 47 శాతానికి మాత్రమే భృతి ముట్టింది. రిజిష్టర్ చేయించుకోనివారిని కలుపుకుంటే భృతిలేని వారి శాతం చాలా హెచ్చుగా ఉంటుంది.

లక్షలాది శాశ్వత నిరుద్యోగు లుండడం కారణంగానే పెట్టుబడిదారీ ప్రపంచంలో వారసత్వంగా ఎటి ఆస్తి సంక్రమించని నిరుపేదల సంఖ్య ఆనాటి కానాటి పెరుగుతూంది. 1982 లో అధికారికంగా ప్రకటించిన 'దారిద్ర్యరేఖకు' దిగువనున్న వారి సంఖ్య అమెరికాలో మూడుకోట్ల నలభైనాలుగు లక్షలమంది

(జనాభాలో 15 శాతం) యూరోపియన్ ఆర్థిక కుటుంబ దేశాలలో మూడుకోట్ల మంది (జనాభాలో 13 శాతం) ఉన్నారు.

నిరుద్యోగం వలన కలిగే దుష్ఫలితాలు కేవలం పాదార్థిక వసతుల లేమి వరకే పరిమితం కాలేదు. రాను రాను మానసిక, సామాజిక, వైద్యపరమైన యిబ్బందులు కూడా ఎక్కువవుతున్నాయి. అవి యీ క్రింది రూపాలలో ప్రదర్శిత మవుతున్నాయి.

— నేరాల రేటు, ముఖ్యంగా యువకులలో పెరుగుట;
— మత్తు మందులు సేవించడం పెరుగుట;
— మతిభ్రమణం కేసులు ఎక్కువగుట;
— మానసిక వ్యాధుల (గుండెజబ్బులు, పొట్టలో అల్సర్లు, కీళ్ళవాతం వగైరా) సంఖ్య పెరుగుట.
— నిరాశా నిస్పృహలు ఎక్కువగుట.
— సమాజం నుండి దూరమగుట.
— గృహ కలహాలు, పిల్లల అభివృద్ధిలో అవకతవకలు వగైరా సంభవించుట.

ఇప్పుడు ప్రధాన పెట్టుబడిదారీ దేశాలలో నిరుద్యోగానికి సంబంధించి మరి కొన్ని ఆసక్తికరమైన వివరాలు పరిశీలిద్దాం:

అమెరికాలో

1983 లో మొత్తం కార్మికులలో 9.5 శాతం నిరుద్యోగులున్నారు. వీరిలో 8.2 శాతం "తెల్లవారు," 19.5 శాతం "నల్లవారు," 12.3 శాతం లాటిన్ అమెరికన్లు. పనిచేయడానికి సిద్ధంగా ఉన్న యువతీ యువకులలో 22.8 శాతానికి పని దొరకలేదు. వీరిలో 19.5 శాతం "తెల్లవారు," 48.1 శాతం "నల్లవారు." వీరికి ఉద్యోగం ఆశ వదులుకున్న 17 లక్షల మందిని, పాక్షిక నిరుద్యోగులు 66 లక్షలమందిని, అధికారికంగా రిజిష్టరుకాని నిరుద్యోగులను కలిపితే మొత్తం అన్నిరకాల నిరుద్యోగులూ కోటీ తొంభై లక్షలమంది ఉంటారు.

1983 ఫిబ్రవరిలో అమెరికాలోని 50 రాష్ట్రాలలో 30 రాష్ట్రాలలో నిరుద్యోగుల శాతం 10 దాటింది. గత సంవత్సర కాలంలో 9 రాష్ట్రాలలో మొత్తం పనివారిలో 10 శాతం పైగా నిరుద్యోగులు తయారయ్యారు. పశ్చిమ వర్జీనియా రాష్ట్రంలో అయితే 21 శాతంతో నిరుద్యోగం రికార్డు స్థాయికి చేరింది.

ఇక పాక్షిక నిరుద్యోగుల సంఖ్య, నిరుద్యోగులుగా ఉండే కాలం కూడా పెరుగుతూంది. 1981 నాటికన్నా 1982 లో అయిదు వారాలనుండి పద్నాలుగు వారాల వరకు ఉద్యోగం పోయినవారి సంఖ్య 7,60,000 దాకా పెరిగింది.

(25,50,000 నుండి 33,10,000 కు) 15 వారాలపాటు ఉద్యోగం లేనివారి సంఖ్య 12 లక్షలు పెరిగింది. (22,80,000 నుండి 34,80,000 కు) 15 నుండి 26 వారాల వరకు ఉద్యోగం దొరకనివారి సంఖ్య 6 లక్షలు పెరిగింది (11,60,000 నుండి 17 లక్షల 80 వేలకు). 27 వారాల పైబడి ఉద్యోగం లేనివారి సంఖ్య 6 లక్షలు (11 లక్షల 60 వేలనుండి 17 లక్షల 80 వేలకు) పెరిగింది.

ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీలో

1983 ప్రారంభంలోనే నిరుద్యోగుల సంఖ్య 20 లక్షలుంది. అది పెరుగుతూనే ఉంది. 1983 ఫిబ్రవరిలో ఎన్నడూ లేనంత ఎక్కువ మంది నిరుద్యోగులు-25 లక్షల 36 వేల మంది తయారయ్యారు. 1982 లో పనివారిలో 7.5 శాతం నిరుద్యోగులైతే 1983 ఫిబ్రవరిలో వారి శాతం 10 కి మించింది. అప్పుడప్పుడు ఎగుడు దిగుళ్ళున్నా మొత్తంమీద 1981-82 లలో నిరుద్యోగుల సంఖ్య 21 లక్షల దాకా ఉంది. 1982 పశ్చిమార్థ భాగంలో పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభం తీవ్రం కావడమే యిందుకు కారణం.

అన్ని పరిశ్రమలలోను నిపుణులైన కార్మికులే ఎక్కువ నిరుద్యోగానికి గురి అయ్యారు. 1981-82 లలో వీరిలో నిరుద్యోగుల సంఖ్య 74.4 శాతం పెరిగింది. నిరుద్యోగానికి గురియైన నిపుణులలో 38.1 శాతం తెల్ల చొక్కాలవారు, 38శాతం ప్రత్యేక శిక్షణ పొందిన సెకండరీ, ఉన్నత విద్య నభ్యసించిన వారున్నారు. వృత్తి విద్య నభ్యసించినవారిలో నిరుద్యోగం మరింత హెచ్చుగా ఉంది. వారిలో 11లక్షల 13 వేలమంది (40.30%) నిరుద్యోగులు. మొత్తం నిరుద్యోగులలో వీరు 60 % వరకు ఉంటారు.

1982 సెప్టెంబర్ ఆఖరుకు మొత్తం నిరుద్యోగులలో 10.7 శాతం వరకు 20 ఏళ్ళలోపు యువకులు. స్త్రీలు 46 శాతం.

ఆర్థిక సంక్షోభం తీవ్రమయ్యేకొద్దీ ఉద్యోగులు నిరుద్యోగులుగా ఉండే కాలం కూడా పెరుగుతూంది. సెప్టెంబర్ 1981 నుండి సెప్టెంబర్ 1982 మధ్యకాలంలో సంవత్సరానికి మించి నిరుద్యోగానికి గురియైనవారి సంఖ్య రెట్టింపయింది. మొత్తం నిరుద్యోగులలో వీరి శాతం 21.

ఫ్రాన్స్‌లో

నిరుద్యోగుల సంఖ్య 1981 లో 17 లక్షల 70 వేల నుండి 1982 లో 21 లక్షల 60 వేలకు అంటే మొత్తం కార్మికులలో 9.5 శాతం వరకు పెరిగింది. నిర్ణీత వయస్సు మించినవారికి పెన్షన్ యివ్వడం ద్వారానూ, వారంలో ఒక గంట పని దినాన్ని తగ్గించడం ద్వారానూ, యువకులకు ఉద్యోగ వసతి కల్పించడం ద్వారానూ నిరుద్యోగం పెరగకుండా కొంత మేరకు అరికట్టబడింది. పైగా

ప్రభుత్వం లెక్కలు తగ్గించి ప్రకటిస్తూంది. 1980 సెప్టెంబర్‌లో రిజిస్ట్రేషన్ నిబంధనలను క్లిష్టం చేయడంవలన నిరుద్యోగులలో 15 నుండి 20 శాతం వరకు రిజిస్టర్ చేయించుకోలేకపోయారు.

మొత్తం నిరుద్యోగులలో 57 శాతం స్త్రీలు, 42 శాతం 25 ఏళ్ళ లోపు యువకులు. 1982 లో 233 రోజులు సగటున పనివానికి ఉద్యోగం లేకుండా పోయింది.

అయితే 1983 లో అనేకమందికి పాక్షికంగా ఉద్యోగం కల్పించడంవలన కొంతమేరకు నిరుద్యోగం తగ్గినట్లు కన్పిస్తుంది.

బ్రిటన్‌లో

1983 జనవరిలో రిజిస్టర్ చేయించుకున్న నిరుద్యోగుల సంఖ్య 32 లక్షల 20 వేలకు (పనివారిలో 13.8 శాతం) చేరింది. 1930 తర్వాత యింతమంది నిరుద్యోగులు ఎన్నడూ లేరు. 1983 జులైలో యీ శాతం 12.4 కు తగ్గింది. అయితే యీ తగ్గుదల శాశ్వతమని భావించలేము. ట్రేడ్ యూనియన్ల అంచనా ప్రకారం ప్రభుత్వ అంచనాలకంటే 1982 లో నిరుద్యోగుల సంఖ్య 20 లక్షలు ఎక్కువవుంది.

1975 నుండి నేటివరకు చూస్తే మగవారిలో నిరుద్యోగుల సంఖ్య మూడు రెట్లు (4 4 శాతం నుండి 12.7 శాతంకు) స్త్రీలలో నిరుద్యోగుల సంఖ్య నాలుగు రెట్లు (1.6 శాతంనుండి 7.1 శాతం) పెరిగింది.

ఇటలీలో

1975 నాటినుండీ నిరుద్యోగం పెరుగుతూనే ఉంది. 1983 జనవరిలో 22 లక్షల 17 వేలమంది (మొత్తం కార్మికులలో 9.8 శాతం) నిరుద్యోగులు తయారయ్యారు.

నిరుద్యోగులైనవారిలో యువకులు, స్త్రీలే ఎక్కువ. 1982 లో మొత్తం నిరుద్యోగులలో 63 శాతం వరకు 25 ఏళ్ళలోపు యువకులే. సంవత్సరానికి సగటున 50 వేలమంది యువతీ యువకులు నిరుద్యోగ సైన్యంలో చేరుతున్నారు. 1982 లో మొత్తం ఉద్యోగం చేసే స్త్రీలలో 12.4 శాతం, మొత్తం ఉద్యోగస్తులలో 43 శాతం నిరుద్యోగానికి గురిఅయ్యారు.

జపాన్‌లో

సాపేక్షకంగా "అదృష్టవంతమైన" జపాన్‌లో కూడా నిరుద్యోగం పెరగనారంభించింది. అధికార లెక్కల ప్రకారం సగటున 1980 లో 11 లక్షల 40 వేలమంది 1982 లో 14 లక్షల 30 వేలమంది నిరుద్యోగులున్నారు. 1983 మార్చి నాటికి యీ సంఖ్య 17 లక్షల 20 వేలకు (మొత్తం పనివారిలో 2.6 శాతం)

పెరిగింది. ట్రేడ్ యూనియన్ల అంచనా ప్రకారమైతే 25 లక్షలమంది (మొత్తం కార్మికులలో 5 శాతం) పూర్తి నిరుద్యోగులూ, మరొక 40 లక్షలమంది పాక్షిక నిరుద్యోగులూ ఉంటారు.

పైన పట్టికలో యిచ్చిన వివరాలనుబట్టి 1983 మొదటి అర్ధభాగంలో ప్రధాన పెట్టుబడిదారీ దేశాలలో నిరుద్యోగం తగ్గుముఖం పట్టినట్లు కనబడుతుంది. దాని అర్థం పరిస్థితి మెరుగవుతున్నట్లా?

దీనికి ఒ. యి. సి. డి (ఆర్థిక సహకారం అభివృద్ధి సంస్థ) నిపుణులు యిచ్చే సమాధానం చూద్దాం. 1983 సెప్టెంబర్‌లో భవిష్యత్ ఉద్యోగావకాశాలను గురించిన వీరి అంచనా చాలా నిరాశాజనకంగా ఉంది. 1984 ఆఖరుకు ఒ.యి.సి.డి. దేశాలలో మొత్తం పనివారిలో నిరుద్యోగుల శాతం 9.5 కు పెరగగలదని వీరి అంచనా. (1982 లో 8.5 శాతం మాత్రమే ఉంది). 1984 నాటికి మరొక 50 లక్షలమంది నిరుద్యోగులు అదనంగా తయారై మొత్తం 3 కోట్ల 40 లక్షలమందికి చేరుకోగలరు వీరిలో ఒక్క యూరప్‌లోనే 1 కోటీ 95 లక్షలమంది (మొత్తం పనివారిలో 11.5 శాతం) నిరుద్యోగు లుండగలరు.

1975-79 సంవత్సరాల మధ్య పెట్టుబడిదారీ వ్యవస్థలో సుభిక్షా కాలం. ఆనాడు మొత్తం పెట్టుబడిదారీ దేశాలలో నిరుద్యోగుల సంఖ్య 1 కోటి 90 లక్షలు మాత్రమే. ఆ మేరకు నిరుద్యోగాన్ని తగ్గించాలంటే 1980 దశకం ఆఖరు లోపల ఒ. యి. సి. డి. దేశాలు 3 కోట్ల 50 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించగలిగి ఉండాలి. ఈ లక్ష్యాన్ని సాధించడం అసాధ్యమని ఒ. యి. సి. డి. నిపుణులుకూడా భావిస్తున్నారు.

ఈ నిపుణుల జోస్యం ప్రకారమే 1984 ప్రత్యేకంగా యువకులకు, దీర్ఘ కాలంగా ఉద్యోగాలు పోగొట్టుకున్నవారికి పరిస్థితి గడ్డుగా ఉండగలదు. అమెరికా, జపాన్, ఫెడరిక్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్, కెనడా, ఇటలీ, ఆస్ట్రేలియా, ఫిన్‌లాండ్, నార్వే, స్పెయిన్, స్వీడన్—యీ 12 దేశాలలో 1981లో 91 లక్షలమంది, 1982 లో 106 లక్షలమంది, 1983లో 115 లక్షలమంది యువ నిరుద్యోగులున్నారు. 1984 లో వీరి సంఖ్య మరింత పెరుగుతుంది. కొన్ని యూరప్ దేశాలలో యింతకన్న ఎక్కువే ఉంటుందని అంచనా.

సంవత్సరకాలం లేక అంతకుమించి నిరుద్యోగులుగా ఉన్న వారి పరిస్థితి కూడా నిరాశాజనకంగానే ఉండబోతూంది. పైన చెప్పిన 12 దేశాలలో 1979 లో ప్రతి 8 మందికి ఒకరు, 1982 లో ప్రతి 6 గురికి ఒకరు యీ కోవకు చెందిన వారున్నారు. ముఖ్యంగా 8 దేశాలలో—పశ్చిమ జర్మనీ, ఆస్ట్రియా, బెల్జియం, ఫిన్‌లాండ్, ఫ్రాన్స్, నెదర్‌లాండ్స్, స్వీడన్, బ్రిటన్‌లలో—1982 లో ప్రతి ముగ్గురికీ ఒకరు యిలాంటి వారున్నారు. 1982 లో ఫ్రాన్స్‌లో యిలాంటి వారు మొత్తం ఉద్యోగాన్వేషకులలో 36.8 శాతం ఉంటే 1984 నాటికి 45 శాతంవరకు

పెరగవచ్చని. అలాగే బ్రిటన్‌లో 1982 లో 33.3 శాతం నుండి 1984 లో 40 శాతానికి, పశ్చిమ జర్మనీలో 21.2 శాతం నుండి 33 శాతానికి వీరి సంఖ్య పెరగవచ్చునని అంచనా.

అమెరికాలో పెట్టుబడిదారీ వ్యాపారం మిగతా దేశాలకన్నా ముందు మెరుగుపడడంతో యువకులలోనూ తాత్కాలికంగా నిరుద్యోగులైనవారిలోనూ నిరుద్యోగం 1984 లో కొంత తగ్గవచ్చు.

కాని అక్కడ జరుగుతున్న ఆర్థిక పునర్వ్యవస్థీకరణ ప్రభావంవలన కార్మికులకు నష్టం వాటిల్లుతుంది. పరిశ్రమలలో ఉద్యోగాలు తగ్గిపోతాయి. సేవా సంస్థలలోను, వ్యాపార సంస్థలలోను ఉద్యోగాలు పెరగవచ్చు. అమెరికాలో ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకునేందుకు అధిక వేతనాలు చెల్లించే పరిశ్రమలలోని ఉద్యోగాలు 30 లక్షలవరకు రద్దు చేయబడ్డాయి. 1985 లోపల వీటిలో 8 లక్షలవరకు పునరుద్ధరించే అవకాశం లేదు. పోతే ఆర్థిక పరిస్థితి మెరుగైనంతకాలం కొత్తగా కల్పించబడే ఉద్యోగాలలో 90 శాతంవరకు సేవాసంస్థలలోనూ వ్యాపారంలోనూ మాత్రమే లభిస్తాయి. ఈ ఉద్యోగాలకు నిపుణత అవసరంలేదు. అందువలన వేతనాలు తక్కువగా ఉంటాయి. ఫలితంగా ప్రస్తుతం పెట్టుబడిదారీ దేశాలలో సంభవిస్తున్నట్లుగానే కార్మికుల నిజవేతనాలు పడిపోయి వారి సామాజిక ఆర్థిక దుస్థితి పెరుగుతుంది.

అంతేగాదు, కార్మికుల పని పరిస్థితుల పైన, జీవిత స్థితిగతులపైన మూకుమ్మడి నిరుద్యోగం యొక్క దుష్ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా ట్రేడ్ యూనియన్లు యజమానులతోను ప్రభుత్వంతోను తమ వేతనాల కొరకు పోరాడడం మానేసి ఉద్యోగాలు కాపాడుకోవడం కోసం తాపత్రయపడవలసి వస్తుంది. పెట్టుబడిదారీ దేశాల పాలకులు ఒక్కొక్క కార్మికునికి తక్కువ గంటలు పని యిచ్చి ఆ మేరకు వేతనాలు తగ్గించి ఎక్కువ మందికి పని కల్పించడం ద్వారా, అంటే పాక్షిక ఉద్యోగుల సంఖ్యను పెంచుటద్వారా నిరుద్యోగ సమస్య తీవ్రతను తగ్గించేందుకు అవకాశం కలుగుతుంది.

పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం మారకుండ నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదు. దాని వస్తుగత నియమాల ఫలితంగానే కోట్లాది నిరుద్యోగులు ఉండడం సంభవిస్తుంది. నేడు కాస్త మెరుగైన ఆర్థిక పరిస్థితులు 1984 లో కొనసాగిన (అలా కొనసాగడం సాధ్యమా లేదా అనే ప్రశ్న యెలావున్నా) ఆ వస్తుగత నియమాలు మాత్రం మారవు. మూకుమ్మడి నిరుద్యోగం అంతరించడం జరగదు. ఐతే కొంతమేరకు తగ్గితే తగ్గవచ్చు. నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతుందని ఆశలు రేకెత్తించేందుకు ప్రయత్నం చేస్తున్నా సమస్యను శాశ్వతంగా పరిష్కరించగలమని పెట్టుబడి అధిపతులకే

విశ్వాసంలేదు. ఈ మధ్యకాలంలో ఐదుసార్లు సంభవించిన పెట్టుబడిదారీ మాంద్యం ఫలితంగా రానురాను నిరుద్యోగం పెరుగుతూందని చెబుతూ అమెరికా పత్రిక వాషింగ్‌టన్‌పోస్టు ప్రతిమాంద్యంతో శంఖా వృద్ధిగా నిరుద్యోగం పెరుగుతూనే ఉంటుందని నిర్ధారించింది. అమెరికాలోనూ, యితర పెట్టుబడిదారీ దేశాలలోనూ యీ వైఖరి వెల్లడవడం చూస్తూనే ఉన్నాము.

***

విజయం కోసం ఐక్యత

రిగబెర్టో లోపెజ్
కేంద్రకమిటీ సభ్యుడు
గాటెమాలన్ పార్టీ ఆఫ్ లేబర్ (జి. పి. ఎల్.)

గౌతమాలా విప్లవోద్యమంలో ఐక్యతాక్రమ ప్రస్తుత దశపై మీ అంచనా ఏమిటి ?

జి. పి. ఎల్. లో సహా ప్రధాన విప్లవ సంస్థల మధ్య సయోధ్య సంఘటిత పడే దశకు చేరుకోవడంతో మనదేశంలో సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాటం విస్తృతం కావటానికి సానుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దాని ప్రధానాంశాల్లో మొదటిది, ముఖ్యమైనది. ఈ సంస్థలమధ్య అవగాహన, బాంధవ్యాలకు కర్తృత్వ ప్రాతిపదిక ఏర్పడటం. నిర్దిష్టంగా పేర్కొనాలంటే గౌతమాలన్ నేషనల్ రివల్యూషనరీ పార్టీ (జి. ఎన్. ఆర్. యు.)[1] సభ్యులపట్ల మా పార్టీలో విశ్వాసం పెరగడం.

ఈ పరిణామం బాహ్య అవసరంకొద్దీ వచ్చిందే. విజయం అన్ని సమరశీల సంస్థల్నీ, అలాంటి వేదికలతో ఐక్యపరచడంపై ఆధారపడిఉంది. నియంతృత్వం అనుసరిస్తున్న ఎత్తుగడలవల్ల ఇది అనివార్య మయింది. ఒక్కుమ్మడి ప్రతీఘాత తిరుగుబాటు పన్నాగాన్ని నియంతృత్వం అనుసరిస్తున్నది. అందువల్ల ప్రతి సంస్థ దేనికదే విడివిడిగా పోరాటం కొనసాగిస్తే మనం సాధించేది బహు తక్కువ. ఐతే ఐక్యతాక్రమం వెనుకఉన్న ప్రధానాంశం, నిస్సందేహంగా, మా పోరాటానికి పెరుగుతున్న ప్రజల తోడ్పాటే. దీర్ఘకాలంగా విప్లవ సంఘాల మధ్య కొనసాగిన విభేదాలు ప్రజాభిప్రాయానికి ప్రతిబింబంగా లేవని రికార్డు చెబుతోంది.

---

1 గౌతమాలా సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని సాగిస్తున్న పలువిప్లవ సంస్థల సముదాయమే జి. ఎన్. ఆర్. యు.

— ఎడిటర్

ఒకవైపు మితిమీరుతున్న క్రూర నిర్బంధ విధానం, మరోవైపు ప్రజల్లో పెరుగుతున్న రాజకీయ చైతన్యంతో ఏర్పడిన నూతన రాజకీయ పరిస్థితి మమల్ని ఐక్యకార్యాచరణ వైపుకి వెళ్ళేందుకు, అధికారం కోసం పోరాటానికి తగిన ఎత్తుగడ రూపొందించేందుకు పురిగొల్పింది.

—— ఈ పోరాట స్వభావాన్ని, దాని ప్రధాన చోదకశక్తులను మీ రెలా చిత్రీకరిస్తారు ?

స్వభావరీత్యానే అదొక ప్రజా విప్లవ యుద్ధం. కార్మికులు రైతులు, (ఎక్కువగా ఇండియన్లు) అర్ధశ్రామికులు, మధ్యవర్గ ప్రతినిధులు, విద్యార్థులు-మున్నగు వివిధ వర్గాల ప్రజలు, సామాజిక సముదాయాలని ఐక్యంచేస్తున్న గౌతమాలన్ నేషనల్ రివల్యూషనరీ యూనియన్ దాని రాజకీయ కేంద్రం.

జనాభాలోని ఇండియన్లపైనే ఎక్కువ దమనకాండ సాగిస్తూ, వారిని గెంటి వేయడానికి పూనుకోవడం వల్లనే అత్యధికంగా వారు ఈ పోరాటంలో పాల్గొంటు న్నారు. పైగా మా సంస్కృతిని, చరిత్రా ప్రజాచైతన్యం నయా వలసవాద పెట్టుబడిదారీ అభివృద్ధి నమూనాలకన్నా, ఇండియన్ గౌతమాలాకే మరీ దగ్గరగా ఉన్నాయి. దీనికి అన్నింటికన్నా మించిన కారణం యింకోటి ఏమిటంటే, ఈ అభివృద్ధి భూమి విభాగాలపై హక్కులను హరింపచేసి, జాతి సంబంధాలను తుడిచి పెట్టి, ఇండియన్ ప్రజలపై దాడులకు మూలం కావడం.

నిర్మాణ పరమైన ఇబ్బందులెన్నో ఉన్నప్పటికీ కార్మికవర్గం చాలా క్రియా శీలంగావుంది. చట్టబద్ధమైన కార్మికసంఘ కార్యకలాపాలకు అవకాశాలు అత్యంత పరిమితం. ఐనప్పటికీ, అది యించుమించు చట్టబద్ధమైనవిగా కనబడే వాటినుంచి రహస్య కార్యకలాపాల వరకు అన్నీ బహుముఖపద్ధతులను అనుసరించి, ముఖ్యంగా పారిశ్రామిక సంస్థల స్థాయిలో రహస్య కమిటీల ద్వారా తన సమరశీల కార్యాచరణను విస్తృతం చేస్తున్నది. కార్మికవర్గ చైతన్యస్థాయి కూడా స్పష్టంగా పెరిగింది. ఈ వర్గం విప్లవోద్యమానికి అత్యంత విశ్వాసనీయమైన సుదృఢ పునాది అని ఎవరైనా సరే నమ్మకంతో చెప్పొచ్చు. దానిలోని భాగస్వాములంతా కూడా శ్రామికవర్గ స్వభావాన్ని కలిగి మా పోరాట లక్ష్యాలను గుర్తెరిగారు.

—— దాని భవితవ్యంపై మీ అభిప్రాయమేమిటి ?

నేను నొక్కి చెప్పదలచుకున్న దేమిటంటే ప్రభుత్వ సైన్యం ఇంకా దాడులను కొనసాగిస్తూనేవుంది. వీటినుంచి తప్పించుకోవటానికి అవకాశాలుతక్కువ ఉన్నాయి. 1954 నుంచి అమెరికా సామ్రాజ్యవాదానికి గౌతమాల ఒక ప్రతీఘాత తిరుగుబాటు ప్రయోగశాలవలె ఉంది. ఈరోజు నియంతృత్వం రాజకీయంగా వేరు పడిపోయినప్పటికీ, ప్రజల్లో మాకు సానుభూతి పెరిగినప్పటికీ ఇంకా మేము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. అదే సందర్భంలో మా పోరాటం కొన్ని రాజకీయ, సైనిక విజయాల్ని సాధించింది. మా పోరాటం మరింత విస్తృతంగా మారి

అవి లోపుగా ప్రజల్లోకి చొచ్చుకుపోయి, విప్లవశక్తులు చొరవ తీసుకోగలిగిన ఒక కొత్త దశలోకి మేం అడుగు పెడుతున్నామని భావిస్తున్నాం.

—సెంట్రల్ అమెరికాలో మొత్తంమీద పరిస్థితి ఇటీవల ఉద్రిక్తంగా మారింది కదా! దానిపై మీ వ్యాఖ్య ఏమిటి?

ఈ పెరుగుతున్న ఉద్రిక్తతలకు ఆ ప్రాంతంలో ఉధృతమయిన పోరాటం కూడా ఒక కారణం. అక్కడ సామ్రాజ్యవాదం స్థానిక పాలకులు తమ పద్ధతులను ప్రజలపై రుద్ది, విప్లవ ప్రతిఘాత పథకాలను అమలు జరపడం సాధ్యంకాదని తెలుసుకుంటున్నారు. గ్రెనడా దురాక్రమణ రీగన్‌కు కేవలం పరాభవ విజయం మాత్రమే. ఈ జోక్యం రాజకీయ పర్యవసానాలు అమెరికాకి చాలా ప్రతికూలంగా ఉన్నాయి. వాషింగ్టన్ నగ్నస్వరూపం స్పష్టంగా బయటపడింది. ఈ ఖండంలో సామ్రాజ్యవాద వ్యతిరేక జాగృతికూడా మరింత పదునయిందనే నేననుకుంటున్నాను. రీగన్ ప్రభుత్వం అనుకున్నట్లుగా తన కొల్లగొట్టే విధానాన్ని అతి క్రూరంగా కొనసాగించినప్పటికీ, దానిని మరింత పట్టుదలతో ప్రతిఘటించటానికి మా ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు.

— ఈ ఐక్యతాక్రమంలో మీ పార్టీ తక్షణ కర్తవ్యాలేమిటి?

మొదటిది, ముఖ్యమైనది, తన శ్రేణులను సంఘటితపరచడం. గౌతమాలన్ పార్టీ ఆఫ్ లేబర్ అనేక కష్టాల నధిగమించి, ఐక్యతాక్రమాన్ని సంతరించుకున్న పోరాట పటిమగల సంస్థ. పార్టీలో అంతర్గత సమస్యలు కూడా ఉండేవి. అయితే అవి చీలికకు దారితీయలేదు. కానీ కొందరు విప్లవకారులు సంస్థను విడిచి వెళ్ళారు.

ఇదే సందర్భంలో కమ్యూనిస్టు భావాలు పార్టీ వెలుపలకూడా విస్తరించాయని మేం గుర్తించాం. మార్క్సిస్టు నిబద్ధత కలిగిన ప్రజలందరినీ గౌతమాలన్ పార్టీ ఆఫ్ లేబర్ పతాకచ్ఛాయలోకి తీసుకురావలసిన పరిస్థితులు ఇప్పుడు ఏర్పడినాయని కూడా నేననుకుంటాను.

పార్టీ ముందు మరో తక్షణ కర్తవ్యం కూడా వుంది. అది గౌతమాల విప్లవానికి సంయుక్త సారథ్యాన్ని సంఘటితం చేయడానికి సాధ్యమైనంతవరకు ప్రయత్నించడం. గౌతమాలన్ నేషనల్ రివల్యూషనరీ యూనియన్‌లో తన కృషిపై ప్రాధాన్యతా దృష్టిని కేంద్రీకరిస్తూనే ప్రజావిప్లవం వ్యూహం ప్రకారం జరుపుతున్న సాయుధ పోరాటంలో క్రియాశీలంగా పాల్గొంటున్నది. ఇపుడు కనీస సంయుక్త కార్యక్రమంపై సంతకాలు[2] జరిగాయి. గనుక, పార్టీ తన ప్రయత్నాల్ని సంయుక్తంగా నిర్దేశించుకున్న కార్యక్రమంతో పాటు నిరంతరం కార్యాచరణపై

---

2. ఈ ప్రస్తావన ఫిబ్రవరి 82 లో ఆమోదించబడిన జి.ఎన్.ఆర్.యు. డాక్యుమెంటులోనిది. జి. ఎన్. ఆర్. యు. లోని విప్లవ సంస్థల ఆశయాలను, లక్ష్యాలను ఇది నిర్దేశించింది. "నియంతృత్వానికి వ్యతిరేకంగా కలిసి మనం" అన్న శీర్షికతో వరల్డ్ మార్క్సిస్టు రివ్యూ (నెం. 9, 1982) లో ఒట్టో సాంచెజ్ రాసిన వ్యాసం చూడండి. —ఎడి.

విళిపింది. ఈ కార్యాచరణని మేము, ప్రజలలో చేసే పనితో మిళితం చేసి, రాజకీయ భవితవ్యం దిశగా దానిని మలచి, చివరిగా నియంతృత్వాన్ని, దాని దౌష్ట్యాలను అంతం చేయడానికి అవకాశాన్ని పొందటానికి ప్రయత్నిస్తున్నాం.

గౌతమాల విప్లవాన్ని లక్ష్యంగా పెట్టుకొని మా పార్టీ. జాతీయ స్వాతంత్ర్యం, ప్రజా సంక్షేమం, మా ప్రాంతంలో సామ్రాజ్యవాద వ్యతిరేకోద్యమానికి ప్రధానంగా కృషిచేస్తోన్న ఐక్యతా శక్తి గౌతమాలా నేషనల్ రివల్యూషనరీ యూనియన్‌లో చేరటానికి ప్రయత్నిస్తోంది.

మేం పురోగమిస్తున్నాం. ఐక్యత సాధించి విజయం పొందుతాం.

***

ప్రజా విశ్వాసాన్ని చూరగొనడం

జోహర్ తనీన్

డిప్యూటీ ఎడిటర్ ఇన్ చీఫ్

హకీకతీ ఇంక్విలాబ్ సౌర్, ఆఫ్ఘనిస్థాన్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ కేంద్రకమిటీ (పి. డి. పి. ఎ.) అధికార పత్రిక

— పాఠకుల ప్రతిస్పందనను చూస్తే, వారు ఆఫ్ఘన్ విప్లవం గురించి, మీ దేశంలో వస్తున్న మార్పుల గురించి సాధికార సమాచారం తెలుసుకోవాలని కుతూహల పడుతున్నారు. ప్రచార సాధనాల్లోని ప్రస్తుత పరిస్థితిని గురించి మాకు మీరేమైనా చెబుతారా?

ఆఫ్ఘన్ విప్లవ ప్రచార సాధనాలు తరుణ వయస్సులో వున్నాయి. అయినప్పటికీ దేశంలో ఇప్పటికే "జాతీయ దిన పత్రికలు, ఇతర పత్రికలున్నాయి. పార్టీకి చెందిన ప్రొవిన్షియల్ వార్తాపత్రికలు 18 వున్నాయి. అలాగే 42 ఇతర పత్రికలున్నాయి. వివిధ పాఠకులకు ఇవి సమాచారాన్ని అందజేస్తున్నాయి. ఇంకా అనేక పత్రికల్ని ప్రజా సంఘాలు, సంస్థలు ప్రచురిస్తున్నాయి. ట్రేడ్ యూనియన్లు, యువజన, మహిళా రైతు సంఘాలకు సొంత పత్రికలున్నాయి. వరల్డ్ మార్క్సిస్టు రివ్యూ అనేక సంవత్సరాల నుంచి మా దేశంలో ప్రచురితమవుతున్నది. పి. డి. పి. ఎ. సభ్యులందరికీ, కార్యకర్తలకు సైద్ధాంతిక బోధనకు ప్రధాన సాధనంగా ఈ పత్రిక రూపొందింది. [illegible] వార్తా సంస్థ తన నిర్వహణాపరిధిని విస్తరిస్తోంది. 34 విదేశీ వార్తా సంస్థలతో అది సంబంధాన్ని కలిగివుంది. కాబూల్ న్యూటైమ్స్‌ను ఇంగ్లీషులో ప్రచురిస్తున్నది.

ఇంకా అనేకమంది ప్రజలు నిరక్షరాస్యులైనందున రేడియో, టెలివిజన్, పైన మేము ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నాం. టెలివిజన్ చూసే ప్రేక్షకులు దాదాపు పదిలక్షల మంది వున్నారు. ఈ సంఖ్య ఇంకా పెరుగుతోంది. విదేశాలకు ఉద్దేశించిన ప్రసారాలతో సహా రేడియో కాబూల్ రోజుకి 30 గంటలు ప్రసారాలు

చేస్తుంది. ప్రధానమైన జాతుల భాషల్లో ప్రసారాలు కొనసాగించే స్థానిక రేడియో స్టేషన్లు ఆరు పెద్ద నగరాల్లో వున్నాయి.

హఖీఖత్ ఇంక్విలాబి సుర్ అంటే "ఏప్రిల్ విప్లవ నైజం" మీ వార్తా పత్రిక గురించి మాకు చెప్పండి.

ఈ పత్రిక మొదటి సంచికను 1980, జనవరి 2వ తేదీన ప్రచురించారు. ఆ రోజు మేము పోలి చర్ఖి జైలు రాజకీయ ఖైదీల విడుదలపై ఒకనివేదికను ప్రచురించాం. కొత్త పార్టీ, ప్రభుత్వ నాయకత్వ రాజకీయ కార్యక్రమాన్ని వివరించాం. అమిన్ కూల్చివేత అనంతరం విప్లవాన్ని విజయవంతం చేసేందుకు లక్ష్యాలను నిర్దేశించి, కార్యక్రమాన్ని ప్రకటించాం.

సెప్టెంబర్ 1980 నుంచి హఖీఖత్ పి. డి. పి. ఎ కేంద్రకమిటీ అధికార పత్రిక అయింది. ఇది నాలుగు పేజీల దినపత్రిక. బుధవారాలు ఎనిమిది పేజీలను ప్రచురిస్తారు. దరి, పుష్తు రెండు భాషల్లో ప్రచురితమవుతున్నది. 50 వేలకు పైగా సర్క్యులేషన్. అత్యధిక ప్రజలు అక్షరాస్యులు కాని దేశంలో ఇదొక గొప్ప విజయం. ఉదాహరణకు, విప్లవానికి ముందునుంచి ప్రచురితమవుతున్న; అత్యంత ప్రాచుర్యం కలిగిన అనిస్ పత్రిక ఈనాటికి కూడా పదివేల కాపీలకు మించి అమ్ముడవడంలేదు. మా సిబ్బంది పరిమాణం చాలా చిన్నది. సాంకేతిజ్ఞులతో సహా కేవలం ముప్పయ్ అయిదు మంది మాత్రమే. మాకు రాష్ట్ర కేంద్రాల్లో ఎనిమిది మంది, ఇతర పెద్ద పట్టణాల్లో 15 మంది విలేకరులున్నారు.

జర్నలిస్టుగా వుండటం ఈ రోజు ఆఫ్ఘనిస్తాన్‌లో కష్టతరమే కాకుండా, ప్రమాదం కూడాను. మేం ఆయుధాలు కలిగివుంటాం. ప్రయాణాల సందర్భంగా కొన్ని సందర్భాల్లో దుండగులు దాడిచేసినపుడు వాటిని ఉపయోగించాల్సి వుంటుంది కూడా. నా సహచరుల్లో ఒకరు తుపాకి కాల్పుల్లో గాయపడ్డాడు. మరొకతను చనిపోయాడు. మా జర్నలిస్టులు ఇంకా తగినంత అనుభవం పొందలేదు. చాలా మందికి ఉన్నత విద్యార్హతలు కూడా లేవు. అయినప్పటికీ వారు విప్లవానికి, ప్రజలకు సేవ చేసేందుకు, ప్రజల భాష నేర్చుకోవటానికి కృషిచేస్తున్నారు.

ఈ ప్రయత్నంలో మాకు ఎంతో తోడ్పడుతున్న సోషలిస్టు దేశాల మిత్రులకు మేం రుణపడివున్నాం. మా నైపుణ్యం పెంచుకోటానికి సహాయపడటమే కాదు, తమ దేశాల్లో మేం చదవటానికి, శిక్షణ పొందటానికి వీలుకల్పిస్తున్నారు. సాంకేతిక సహకారాన్ని కూడా అందజేస్తున్నారు.

—సైద్ధాంతిక కృషిలో ఎలాంటి ఇబ్బందులు మీకు ఎదురవుతున్నాయి?

ఆఫ్ఘనిస్థాన్‌లో జరుగుతున్న సంక్లిష్ట సామాజిక క్రమాలు, మతం నిర్వహిస్తున్న పాత్ర, ఆఫ్ఘన్ సమాజ వెనుకబాటుతనం, గతం కలిగించిన ప్రతికూల ప్రభావం గురించి నేను వివరంగా మాట్లాడను. ఇవన్నీ అందరికీ తెలుసు. అనేక

రంగాలపై మేం ఒకేసారి పోరాటం సాగించాల్సి వుండన్న బాధ్యతను కూడా ఇవి మాకు గుర్తు చేస్తున్నాయి.

ఒక భిన్నమైన అంశంపై నేను వివరించదలుచుకున్నాను. అనేక సంవత్స రాలనుంచి మా దేశంలో బహిరంగంగా ఒక అప్రకటిత యుద్ధం కొనసాగుతోంది. విప్లవంవల్ల తమ వైభోగాలు కోల్పోయిన వారిద్వారా సామ్రాజ్యవాదం ఈ యుద్ధాన్ని సాగిస్తోంది. మరొక యుద్ధం—మానసికంగా భయోత్పాత యుద్ధ వాతా వరణాన్ని—విప్లవ ఆఫ్ఘనిస్తాన్‌కు వ్యతిరేకంగా విదేశీ బూర్జువా ప్రచార సాధనాలు కలిగిస్తున్నాయి. శత్రు రేడియో ప్రసారాలు రోజుకి 90 గంటలు ఆఫ్ఘన్ భాషలో వినిపిస్తున్నాయి. ఇక్కడో ఉదాహరణ : విప్లవానికి ముందు వాయిస్ ఆఫ్ అమెరికా ఆఫ్ఘనిస్తాన్‌కోసం రోజుకి 30 నిమిషాలు చేస్తున్న ప్రసారాన్ని ఇప్పుడు మూడుగంట లకు పెంచింది. ఆఫ్ఘన్ వ్యతిరేక ప్రచారాన్ని ప్రధానంగా చదువురాని, అమాయక ప్రజలకోసం ఉద్దేశించారు. వీరిని ప్రజా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మార్చటమే వారి ఉద్దేశ్యం. అందుకే దేశంలో ఇస్లాంకు బెదిరింపు వచ్చి పడిందని విషప్రచారం చేస్తున్నారు.

అందువల్లే విప్లవ పత్రికల ప్రధాన కర్తవ్యాలు తప్పుడు సమాచారాన్ని ఖండించడం, దుష్ప్రచారాన్ని, వదంతుల్ని తిప్పికొట్టడం, పార్టీ, ప్రభుత్వం ఇది వరకే సాధించిన విజయాల్ని, చేయతలపెట్టిన పనులను వాస్తవికంగా, స్పష్టంగా, అర్థమయేలా ప్రజలకు తెలియజెప్పడం. ఈ దిశగానే మేం గొప్ప ప్రయత్నం చేస్తున్నాం. మీకు తెలుసు, ఇటీవలి కాలందాకా ఏమీ తెలియకుండా వున్న ప్రజలు ఇప్పుడు మావైపు ఎక్కువగా మొగ్గుతున్నారు. నిన్ననే మా పత్రికకి పాఠకుల నుంచి మూడువేల ఉత్తరాలు వచ్చాయి. ఆఫ్ఘన్ పత్రికా చరిత్రలో ఇది అపూర్వం. ఇవన్నీ స్వయంగా రాసి సంతకాలు చేసిన లేఖలే.

—దాన్ని మీరెందుకు నొక్కి చెబుతున్నారు ?

మాపై యుద్ధం సాగుతుందని మరచిపోవాకండి. వార్తాపత్రికలు శత్రువుల విప్లవ ప్రతీఘాత దుండగులు) చేతుల్లోకి కూడా వెళ్తాయి. అందులో ప్రచురితమైన ఒక లేఖ హత్యను సైతం దారితీయవచ్చు. వార్తాపత్రికల పంపిణీకి యుద్ధం తీవ్రమైన అడ్డంకుల్ని కలిగిస్తున్నది. ఈ దుండగులు పత్రికల్ని పంపిణీచేసే వాహనాలమీద దాడులు చేస్తున్నారు. పత్రికల్ని పంపిణీచేసే వలంటీర్లను హత్య చేస్తున్నారు. అలాగే పార్టీ పత్రికలనుంచి నిజం తెలుసుకోవాలనుకునేవారిని బెది రిస్తున్నారు. అయినప్పటికీ ప్రజలు మరింత ఎక్కువ తరుచుగా మాకు రాస్తున్నారు. చివరకి తమ పేర్లు, చిరునామాలు ఇవ్వటానికి కూడా వారు భయపడటంలేదు. ఉత్తరాలు చూసేందుకు హాఖీఖత్ ఒక ప్రత్యేక విభాగాన్ని కలిగివుంది.

—ప్రత్యేకంగా ప్రాచుర్యంలో వున్న ఇతర రెగ్యులర్ శీర్షిక లేమిటి?

"పాఠకులతో ముచ్చట" అందులో ఒకటి. ఉదాహరణకు ఓసారో లేఖ వచ్చింది—పార్టీ సభ్యులెందుకు ప్రత్యేక సదుపాయాలు పొందుతారని. మా జర్నలిస్టులు నగరంలో పర్యటించి పార్టీ సభ్యులను కాకుండా వివిధ వర్గాల ప్రజలను ఈ విషయమై వారేమనుకుంటున్నారని ప్రశ్నించారు. లభించిన సమాధానాలు ఈ అనుమానాన్ని తేటతెల్లం చేశాయి. నిజానికి పార్టీ సభ్యులకున్న "ప్రత్యేక సదుపాయాలు" ఏమిటంటే విప్లవ కర్తవ్యాల నిర్వహణకు సంబంధించిన అదనపు ఇబ్బందులు. ఒక్కొక్కసారి జీవితానికి కూడా ప్రమాదం వాటిల్లే కష్టాలు.

మరో రెగ్యులర్ శీర్షిక "కళ్ళు తెరుచుకుంటున్నాయి." ఇది బహుళ ప్రచారం పొందిన శీర్షిక. ఇందులో మేం విప్లవ ప్రతిఘాతకులు, శత్రువుల ప్రచారంతో మోసపోయి తరువాత వాస్తవాలు తెలుసుకొని ప్రజా ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని బలపరుస్తున్న ప్రజల దృష్టాంతాలను ప్రచురిస్తున్నాం. "పార్టీ పని : అనుభవం సమస్యలు" శీర్షిక క్రింద పి. డి. పి. ఎ. కార్యకర్తలు ప్రతి వారం పాఠకులకు తమ అనుభవాలు వివరిస్తారు.

మొత్తంమీద మేము నూతన సమాజ నిర్మాణంలో పత్రికా సాధనాల్ని ప్రజల నిజమైన సమిష్టి బోధకులుగా, ఆర్గనైజర్లుగా రూపొందించటానికి కృషి చేస్తున్నాం.

***

కొత్త సంవత్సరం ప్రారంభమయింది

1983 వ సం॥ అంతమయింది. కనుక గడిచిన ఏడాదిలో జరిగిన పరిణామాలను ప్రాథమికంగా సమీక్షించొచ్చు. 1983 సం॥ ఎటువంటిది ? గత ఏడాది అనుభవాన్నిబట్టి 1984 వ సం॥ నుండి మనం ఏం ఆశించొచ్చు.

ఇటువంటి ప్రశ్నలు అనేకమంది అడుగుతున్నారు. ప్రతివారు తమ సొంత పద్ధతిలో ఈ ప్రశ్నలకు సమాధానం చెప్తారు. ఎందుకంటే ప్రతి ఒక్కరూ తమ సొంత ఆసక్తిని బట్టి, ప్రయోజనాలను బట్టి, గత అనుభవాన్ని బట్టి, తన ప్రజల ఆశలు- ఆకాంక్షలను బట్టి గతాన్ని అంచనా వేస్తారు. అంతేగాక నేటి ప్రపంచంలో సామాజిక పోరాట ధృవాలలో దేనికి కట్టుబడి ఉన్నారు- అనే దానిపైన ఈ ప్రశ్నకు సమాధానం ఆధారపడి ఉంటుంది.

నిర్దిష్ట వాస్తవికత ఎంతో వైవిధ్య పూరితంగా ఉంది. దానివల్ల విభిన్న అభిప్రాయాలకు అంచనాలకు అవకాశం ఏర్పడుతోంది. అయితే భూమ్మీద ఉన్న అందరి ప్రయోజనాలను ప్రభావితం చేసే అంతర్జాతీయ పరిణామాలు కొన్ని ఉన్నాయి శాంతిశక్తులకు, యుద్ధశక్తులకు నేడు జరుగుతున్న పోరాటం అటువంటి పోరాటమే.

1970 దశకంలో ప్రజలు అంతర్జాతీయ సౌమనస్య వాతావరణం మరింత పెరుగుతుందని ఆశించారు. అణ్వాయుధాల ప్రమాదం తొలగించడంద్వారా సౌమనస్య వాతావరణం సృష్టించవచ్చని భావించారు. తద్వారా శాంతియుతంగా బతకడం సాధ్యమవుతుందని, సామాజిక—ఆర్థిక రంగాలలో తీవ్రంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడం సాధ్యమవుతుందని భావించారు. దురదృష్టవశాత్తూ తర్వాతికాలంలో వచ్చిన పరిణామాలు, ముఖ్యంగా 1983 లో వచ్చిన పరిణామాలు అందుకు భిన్నమైన దిశలో పయనించాయి. సైనిక సంఘర్షణల వలయంలో మానవజాతి మరింతగా చిక్కుకుంది. మారణాయుధాల భారంతో మానవజాతి మరింత ఉక్కిరి బిక్కిరి అయింది. 1983 లో అంతర్జాతీయ వాతావరణం బాగా కలుషితమైంది. అదే సమయంలో, యుద్ధానికి వ్యతిరేకంగా మహోద్యమాలు చెలరేగిన ఏడాది కూడా యిదే.

దాపరికం లేని దురాక్రమణ విధానం

విదేశాంగ విధానంలో ప్రతికూల మార్పులకు మూల కారణాలేమిటి? దీనికి ప్రధాన కారకులు పచ్చి మితవాద సామ్రాజ్యవాద శక్తులే. ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదం, దాని సైనిక పారిశ్రామిక సముదాయం బూర్జువా వ్యవస్థకీ, సోషలిస్టు వ్యవస్థకీ ఉన్న ఘర్షణ సమస్యని బలప్రయోగంతో పరిష్కరించాలను కొంటోంది. ఆ రకంగా అది ప్రపంచాన్ని అణుయుద్ధ ప్రమాదపు అంచుకి నెట్టాలను కొంటోంది.

సైనిక బలంపై ఆధారపడి సోషలిజాన్ని, విమోచనోద్యమాన్ని వ్యతిరేకించ డం ద్వారా తమ ప్రాబల్యాన్ని నిలబెట్టుకోవాలని ఈ శక్తులు భావిస్తున్నాయి. అందుకని సైనికరంగంలో సోషలిస్టు దేశాలపైన ఆధిక్యత సంపాదించాలని, సైనిక వ్యూహాత్మక సమతూకాన్ని దెబ్బతీయాలని ఆలోచిస్తున్నాయి. 1983 సం॥నికి సామ్రాజ్యవాదులు తమ పథకాలను కొనసాగించడంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది.

అమెరికా అధ్యక్ష పదవిలో రొనాల్డ్ రీగన్‌ని కూర్చోబెట్టిన శక్తులు సైనికాధి కృత అనేది ప్రధాన విధానంగా ఉండాలనే శక్తులు. అదే సమయంలో ప్రపంచంలో అన్ని ప్రాంతాల్లోను 'అమెరికా జీవిత విధానాన్ని స్థాపించడానికి రాజకీయ, ఆర్థిక, సైనిక చర్యలన్నిటినీ వాడుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.

ఇప్పటికే అత్యధికంగా ఉన్న అమెరికా సైనిక ఖర్చు ఒక్కసారే అపారంగా పెరిగింది. 1981 వ సం॥లో 16 వేలకోట్ల డాలర్లకు పెరిగింది. 1982 వ సం॥లో 18 వేల 7 వందల కోట్ల డాలర్లకు పెరిగింది. 1983 వ సం॥లో అది 24 ల 5 వందల కోట్ల డాలర్లకు పెరిగింది. 1983 సం॥ సెప్టెంబరు 15 వ తేదీన అమెరికా సెనేట్, అమెరికా ప్రతినిధులసభ 1984 సం॥కి 28 వేల కోట్ల డాలర్ల సైనిక బడ్జెట్‌ను ఆమోదించాయి.

దీర్ఘకాలంపాటు కొనసాగే అణుయుద్ధానికి అవసరమైన పాదార్థిక వనరులను సమకూర్చుకోడానికి ఈ సైనిక ఖర్చు పెట్టబడుతోంది. అంతిమ విజయం సాధించొచ్చనే భ్రమలు అమెరికా అభివృద్ధి నిరోధకులకు దండిగా ఉన్నాయి. ఈ 'విజయాన్ని' ఖాయంచేసుకోడానికి అమెరికా ఒక పునరాయుధీకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా మిస్సైల్ విధ్వంసక వ్యవస్థలు, అనేక రకాల అంతరిక్ష ఆయుధాలు ఉంటాయి. 'మొదటి దెబ్బ' తీయడానికి అనువయిన ఆయుధాలను పెంచుతున్నారు. ఈ అత్యంత ఆధునిక ఆయుధాలతో మొదటి దెబ్బ తీయడంద్వారా అమెరికా అజేయంగా మారుతుందని వారాశిస్తున్నారు. అటు పిమ్మట మొత్తం ప్రపంచాన్ని ఒక యుద్ధ ఖైదీగా పరిగణించొచ్చని వారాశి స్తున్నారు.

ఈ అంచనాలతోనే గత ఏడాది అమెరికా పశ్చిమయూరపులో 600 మీడియం రేంజ్ మిస్సైలీలను నెలకొల్పడం ప్రారంభించింది. సోవియట్ యూనియన్‌పైన వ్యూహాత్మక ఆధిక్యతను సాధించడమే దీని లక్ష్యం. ఎందుకంటే పశ్చిమ యూరపులో నెలకొల్పబడిన అమెరికా మిస్సైలీలు సోవియట్ భూభాగాలను చేరతాయి. కాని సోవియట్ మీడియం రేంజ్ మిస్సైలీలు అమెరికా భూభాగాలను చేరలేవు. కనుక ఈ అమెరికా మిస్సైలీలు, బ్రిటన్ ఫ్రాన్సుల్లో ఉన్న అణ్వాయుధాలు వగైరాలు మొదటిదెబ్బ ఆయుధాలుగా పనిచేస్తాయని అమెరికా ఆశపడుతోంది. అణుయుద్ధాన్ని యూరపువరకే పరిమితం చేయొచ్చని అమెరికాను యుద్ధానికి దూరంగా ఉంచగలమని వాదిస్తున్నారు.

అందుచేతనే సోవియట్ యూనియన్‌లో జరుగుతున్న ఆయుధాల పోటీని అంతంచేసే చర్చలను భగ్నంచేయడానికే అమెరికా పూనుకొంది. సాల్ట్ II ఒప్పందాన్ని అమెరికా తిరస్కరించింది. అణ్వాయుధాల పరీక్షలను సంపూర్ణంగా నిషేధించాలనే ప్రతిపాదనని అది వ్యతిరేకిస్తుంది. ఇతర దేశాలకు అమ్ముతున్న ఆయుధాలపైన ఆంక్షలు పెట్టాలనే ప్రతిపాదనను కూడ అది తిరస్కరించింది. హిందూమహాసముద్రంలో సైనిక కార్యకలాపాలను తగ్గించాలనే ప్రతిపాదనను కూడ అది తిరస్కరించింది.

గత ఏడాది అమెరికా అనుసరించిన విదేశాంగ విధానం లక్ష్యం తన నాటో సహచరులను 'అట్లాంటిక్ వాద' బంధాలతో బంధించి ఉంచాలనే విధానం. సోవియట్ వ్యతిరేక, కమ్యూనిస్టు వ్యతిరేక 'పవిత్ర యుద్ధం'లో నాటో దేశాల వనరులను వినియోగించడమే దాని లక్ష్యం.

దీనికి ఉదాహరణ 1983 సం॥ మే 28-30 తేదీల్లో విలియమ్స్ బర్గ్‌లో జరిగిన ఏడు బడా పెట్టుబడిదారీ దేశాల సమావేశం ఇంతకుముందు జరిగిన సమావేశాలు ఎక్కువగా ఆర్థిక సమస్యలను చర్చించేవి. వాటిలాగాక ఈ సమావేశం సైనిక విధానంపైన ఒక ప్రత్యేక ప్రకటనను విడుదల చేసింది. జెనీవా చర్చలు విఫలమవడంవల్ల తాము పశ్చిమయూరపులో అమెరికా మిస్సైలీలను నెలకొల్పుతున్నామని ఆ ప్రకటన తెలియచేసింది. నిజానికి జెనీవా చర్చలను ద్రోహం చేసింది అమెరికాయే.

ఈసమావేశానికి హాజరైన పెట్టుబడిదారీదేశాలు తమ "భద్రత"ను "భౌగోళిక ప్రాతిపదిక"పై పరిగణించాలని తీర్మానించాయి. ఇది అమెరికా ప్రయోజనాలకు అనుగుణమైన తీర్మానం. ప్రపంచమంతా తన సైనిక బలగాలను మోహరించి ఉంచింది అమెరికాయే. తన సొంత 'భద్రత' పేరుతో ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో అతిగా జోక్యంచేసుకుంటోంది కూడ అమెరికాయే. ఈ 'భౌగోళిక' వైఖరిని మిగిలిన నాటో దేశాలతోపాటు జపాన్, దక్షిణకొరియాలు కూడ అనుసరించాలని అది ఆశిస్తోంది. ఇప్పుడు వాషింగ్‌టన్, టోక్యో, సియోల్ రాజకీయ ముఠా

ఏర్పడుతోంది. దీనివల్ల ఆగ్నేయాసియా ప్రాంతంలోను అస్థిరీకరణ ప్రమాదం పెరుగుతోంది.

బడా పెట్టుబడిదారీ దేశాల వ్యూహం కేవలం ప్రకటనలు విడుదల చేయడం వరకే పరిమితమై లేదు. 1983 సం॥లో తమకు నచ్చని ప్రాంతాల్లో అనేకచోట్ల సైనిక బలాలను సామ్రాజ్యవాదం ప్రయోగించింది. విప్లవ గ్రెనడాపై అమెరికా దురాక్రమణ వాషింగ్టన్ 'శాంతి నేతల' నిజస్వరూపాన్ని బయటపెట్టింది. వారి దురహంకార ప్రవర్తన సార్వత్రికంగా ఆగ్రహావేశాలను కల్పించింది. అమెరికా సన్నిహిత సహచరులు సైతం గ్రెనడాపై దాడిని ఖండించక తప్పలేదు. సాయుధ బలాన్ని ప్రదర్శించడం రీగన్ నాయకత్వంకింద అమెరికా ప్రభుత్వ విధానంగా మారింది. అది ప్రపంచ శాంతికి ప్రమాదకరం. ప్రతి దేశాన్ని అమెరికా సామ్రాజ్యవాదం తన 'ప్రయోజనాల పరిధి'లో లెక్కించుకుంటోంది. రీగన్ నాయకత్వం యూరపులో నెలకొల్పబోతున్న మిస్సైళ్ల మీట నొక్కడానికి ఆత్రుతపడుతోంది.

విప్లవ ప్రతీఘాత శక్తులతో కిరాయి మూకలకు శిక్షణ నిచ్చి ప్రగతిశీల ప్రభుత్వాలపైకి అమెరికా, దాని మిత్రులు ఎగదోలుతున్నారు. నికరాగ్వా, ఎల్ సాల్వడార్, అంగోలా, మొజాంబిక్, ఆఫ్ఘనిస్తాన్, కంపూచియా ఈ విధానాల వల్ల దెబ్బతింటున్న దేశాలు. అమెరికా సైనిక కార్యకలాపాలు పెరుగుతున్నాయి. నికరాగ్వా సముద్రతీరంలో 1983 సం॥లో డజన్ల కొలదీ యుద్ధనౌకలను అమెరికా తెచ్చిపెట్టింది. ఆ దేశాన్ని బెదిరించడం మాత్రమేగాక ఎల్ సాల్వడార్‌లో ప్రజా ఉద్యమాన్ని అంతంచేయడమే రీగన్ ప్రభుత్వ ఉద్దేశం. మధ్య అమెరికాలో దురాక్రమణ చర్యలు, గ్రెనడాపై దాడి, క్యూబాకు వ్యతిరేకంగా బెదిరింపులు ఇవన్నీ వేరు వేరు అంశాలు కాదు. ఒకదానికొకటి ఈ అంశాలన్నిటిమధ్య సంబంధం ఉంది. నాటో కూటమి రీతిలోనే సాటో కూటమిని అంటే దక్షిణ అట్లాంటిక్ సైనిక కూటమిని నెలకొల్పాలని అమెరికా ఆలోచిస్తోంది. సాటో కూటమిలో చిలీ, దక్షిణాఫ్రికాలాంటి దేశాలను చేర్చాలని దాని ఉద్దేశం. ఈ రెండు దేశాలకు దక్షిణ అట్లాంటిక్ ప్రాంతంలో పోలీసు బాధ్యతలను అప్పచెప్పాలనేది దాని ఉద్దేశం. మాల్వినాస్‌లో (ఫాక్‌లాండ్స్) నాటో కూటమికి చెందిన అణ్వాయుధ స్థావరాన్ని నెలకొల్పాలనే ఆలోచన ఈ పథకంలో భాగం మాత్రమే.

సామ్రాజ్యవాదుల ఈ సైనిక చర్యలు అనేక వర్ధమాన దేశాల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయి. ఈశాన్య ఆఫ్రికా, దక్షిణాసియాల్లో ఈ దేశాల సంఖ్య పెరిగింది. 1983 సం॥ ప్రారంభంలో సెంట్‌కామ్‌ను ఏర్పరుస్తున్నట్టు వాషింగ్టన్ ప్రకటించింది. సెంట్‌కామ్ అంటే ఈ ప్రాంతాలన్నిటికీ కలిపి ఒక కేంద్ర సైనిక బలగాల వ్యవస్థని స్థాపించడమే. వాషింగ్టన్‌కి ఇష్టంలేని దేశాలపైన అణ్వాయుధాలను ప్రయోగించాలనే అమెరికా వైఖరి దీనివల్ల మరింత స్పష్టమవుతోంది.

అమెరికా సైనిక దళాల అధిపతి జనరల్ ఎడ్వర్డ్ మేయర్ దక్షిణ కొరియాలో తన పర్యటన సందర్భంగా ఈ విషయాన్ని పూర్తిగా కుండబద్దలుకొట్టినట్లు చెప్పాడు.

దూరప్రాచ్యంలో కూడ సైనిక బలప్రదర్శన నిర్వహించబడుతోంది. సిరియాపైన సామ్రాజ్యవాద సైనిక బలగాల వత్తిడి ఇందుకు ఉదాహరణ. అమెరికా, ఇతర నాటో దేశాలు లెబనాన్ అంతర్గత వ్యవహారాల్లో ప్రత్యక్షంగా జోక్యంచేసుకుంటున్నాయి. ఛాద్ వ్యవహారంలోగాని, లెబనాన్‌లోగాని వలసవాదకాలం పూర్తయిన తర్వాత ఫ్రాన్సు ఇంతగా ఎప్పుడూ ఏ దేశపు అంతర్గత వ్యవహారాల్లోను జోక్యం చేసుకోలేదని ఫ్రాన్సుకు చెందిన అంతర్జాతీయ సంబంధాల సంస్థ అధ్యక్షుడు డొమెనిక్ మొయిజీ పేర్కొన్నాడు.

పెట్టుబడిదారీ ప్రపంచాన్ని తీవ్రమైన వైవిధ్యాలు విభజిస్తున్నప్పటికీ వర్గ ప్రాతిపదికపైన మొత్తం ప్రపంచ పెట్టుబడిదారీ వర్గాన్ని ముఖ్యంగా అభివృద్ధి నిరోధక విభాగాన్ని ఐక్యంచేయడానికి అమెరికా గుత్తాధిపతులు తంటాలుపడుతున్నారు. ఈ 'పవిత్రకూటమి' సోషలిజం ఎడల ద్వేషాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తుంది. సామాజిక జాతీయ విమోచనోద్యమాల్ని అణచివేయాలనే సిద్ధాంతాల్ని ప్రచారం చేస్తోంది. చారిత్రక క్రమాలను సాయుధబలంతో ఆపి దోపిడీ వ్యవస్థను శాశ్వతంగా నేలబెట్టి ఉంచడానికి వారు ప్రయత్నిస్తున్నారు.

అమెరికా దురాక్రమణ విధానాలను కేవలం సోవియట్ ప్రమాదానికి సమాధానంగా బూర్జువా ప్రచారసాధనాలు చూపించడానికి ప్రయత్నిస్తున్నాయి. కేవలం నాటో కూటమి తన బలహీనతలను తొలగించుకోడానికి ప్రయత్నిస్తోందే తప్ప దాడిచేసే ఉద్దేశం లేదని అవి వాదిస్తున్నాయి. వాస్తవాలను ఎవరి ఇష్టంవచ్చినంత వారు వక్రీకరించవచ్చు. అయితే వాస్తవాలు వాస్తవాలు గాకుండా పోవు. అమెరికా సైనిక పశుబలంతో పనులు జరిపించుకోవాలని ప్రయత్నిస్తుందనేది తిరుగులేని వాస్తవం.

1983 వ సం॥లో తలెత్తిన ప్రతికూల పరిణామాలు శాంతి కాముకుల నందర్నీ కలవరపరుస్తున్నప్పటికీ మరో ప్రపంచ యుద్ధం జరగకుండా కాపాడటం సాధ్యమే అనే అంశంలో విశ్వాసాన్ని కోల్పోనవసరంలేదు. సక్రమంగా అంచనా వేయడానికి ప్రపంచంలో రెండు విధానాల మధ్య ఉన్న సమతూకాన్ని సరిగా పరిశీలించాలి. శాంతి విధానానికి అండగా అన్ని ఖండాల్లోనూ కోట్లాది మంది ప్రజలున్నారు. వారందరికీ సోషలిస్టు దేశాల అండదండ లున్నాయి. వస్తుగతంగా చూస్తే ఈ కోట్లాదిమంది ప్రజల ప్రయోజనాలు సోషలిస్టు లక్ష్యాలతో ఏకీభవిస్తాయి. పోతే యుద్ధ విధానాలకు ప్రజల అండదండలు లేవు. ఏదో కొద్దిమంది గుత్తాధిపతులు, సైనిక — రాజకీయ నాయకులు తప్ప ఇంకెవరూ సమర్థించడం

లేము. శాంతి శక్తులన్నీ కలిస్తే శాంతిని కాపాడ్డం సాధ్యమే. 1983 సం॥ ఈ ధోరణిని ప్రదర్శించింది.

శాంతిని బలపరచే వారు నిరాశావాదానికి లోనుగావాల్సిన అవసరంలేదు. 1983 సం॥ లో సోషలిస్టు దేశాల బలం మరింత పెరిగింది. శాంతిని రక్షించడానికి జరుగుతున్న పోరాటంలో అవి మరింత నికరంగా కృషి చేశాయి. ప్రపంచ వ్యాపితంగా సాగిన యుద్ధ వ్యతిరేక ఉద్యమానికి ఉన్న శక్తిస్తోమతాలు కూడ వెల్లడయ్యాయి.

సోషలిజం ఒక ప్రధానం శాంతి శక్తి

గత ఏడాది తన ప్రధాన లక్ష్యం సాధించడంలో అమెరికా విఫలమయింది. సోషలిజం మీద సైనికాధిక్యత సాధించడమే దాని ప్రధాన లక్ష్యం. అమెరికా దాని సైనిక బలాన్ని హద్దూపద్దూ లేని విధంగా పెంచుకున్నప్పటికీ, సోషలిస్టు ప్రపంచానికి వ్యతిరేకంగా ఆర్థిక, మనస్తత్వ, రాజ్య రంగాలలో పెద్దఎత్తున బ్లాక్ మెయిలింగ్ విధానాన్ని అనుసరించినప్పటికీ అది తన లక్ష్యాన్ని సాధించలేకపోయింది. ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాల్లో సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాలు సాధించిన స్థాయినిబట్టి అవి అన్ని సందర్భాల్లోను సైనిక సమతూకాన్ని నిలబెట్టుకోగలుగుతాయని చెప్పొచ్చు.

ఏమయినప్పటికీ కొత్త మారణాయుధాల ఉత్పత్తిలోను వాటిని నిల్వ ఉంచడంలోను పోటీ పెరగటం ప్రమాదకరమైన అంశం. అర్థరహితమైన దండగమారి ఖర్చు పెరుగుతోంది. మానవ శక్తి స్తోమతలు, పదార్థిక వనరులు వృథా అవుతాయి. ఈ విధానం సోషలిస్టు దేశాల్లోని ప్రజల ప్రయోజనాలతో పాటు మొత్తం ప్రపంచ ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకం. కనుక సోషలిస్టు దేశాల్లోని ప్రభుత్వాలు యుద్ధం దిశగా పయనిస్తున్న అన్ని ధోరణులను ఆపడానికి అనేక రకాల ప్రయత్నిస్తున్నాయి.

1983 సం॥ లో సోషలిస్టు దేశాలు అనేక శాంతి ప్రతిపాదనలు చేశాయి. 1983 సం॥ జనవరిలో వార్సా సంధి దేశాల రాజకీయ సలహా సంఘం ప్రాగ్‌లో సమావేశమయ్యింది. ఆ సమావేశంలో అది తన రాజకీయ ప్రకటనలో ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొంది. అంతర్జాతీయ సంబంధాల్లో మార్పు తీసుకురావడం ద్వారా శాంతిని, అంతర్జాతీయ భద్రతని కాపాడటం తమ ఉద్దేశమని ఆ ప్రకటన పేర్కొంది.

ఆ ప్రకటన ఇలా పేర్కొంది : "అణు యుద్ధాన్ని మొదలుపెట్టి దాన్లో గెలవగలమనుకోడం భ్రమ. ఒకసారి అణుయుద్ధమంటూ ప్రారంభమయితే దానిలో విజేతలంటూ ఉండరు. మొత్తం ప్రజలను అది నాశనం చేస్తుంది. మొత్తం మానవజాతి నాగరికత అంతం అయిపోయే ప్రమాదముంది."

కనుక సకల దేశాలు యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నించాల్సిన అవసరం ఉంది. పరస్పరం అణ్వాయుధాలను ప్రయోగించబోమనే ప్రతిన చేయాలని ప్రాగ్ సమావేశం ప్రతిపాదించింది. వార్సా సంధి దేశాలకు, నాటో కూటమి దేశాలకు మధ్య ఈ విషయమై ఒక శాంతి ఒప్పందం కుదరాలని ఆ సమావేశం ప్రతిపాదించింది.

ఈ శాంతి చొరవకు ఒక చారిత్రక ప్రాధాన్యత ఉంది. ఫలప్రదమైన చర్చల కోసం పరస్పర విశ్వాస వాతావరణాన్ని సృష్టించడానికి ఇది తోడ్పడుతుంది. అణు యుద్ధాన్ని అన్ని ప్రభుత్వాలూ ఖండించేలా చేయడమే దాని లక్ష్యం. సామ్రాజ్య వాదుల దురాక్రమణ విధానాలకు వ్యతిరేకంగా ఇది అత్యంత ప్రధానమైన పోరాట రూపం. అది సోవియట్ కమ్యూనిస్టుపార్టీ శాంతి కార్యక్రమానికి అనుగుణమైనది. సోదర సోషలిస్టు దేశాలు, శాంతికాముక ప్రపంచ ప్రజానీకం ఈ విధానాన్ని సమర్థిస్తున్నాయి.

ఏమయినప్పటికీ, 1983 లో సోషలిస్టు, సామ్రాజ్యవాద విధానాల మధ్య తలెత్తిన ఘర్షణ అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించడంలో ఎవరు ఏ వైఖరి అనుసరిస్తారో స్పష్టమైంది. ఒకవైపున, చర్చల్లో ఏక పక్షంగా ప్రయోజనం పొందే అమెరికా వైఖరి వల్ల ఇరుపక్షాల మధ్య ఒప్పందం కుదరడానికి అవకాశంలేకుండా పోతోంది. మరోవైపున సోవియట్ యూనియన్ ఇతర సోషలిస్టు దేశాలు పట్టు విడుపుల వైఖరి అనుసరిస్తున్నాయి. నిర్దిష్ట అంశాలపైన రాజీపడటానికి అవి సిద్ధంగా ఉన్నాయి. అది వాటి బలహీనతకు నిదర్శనం కాదు. నేటి అంతర్జాతీయ రాజకీయ వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని అనుసరిస్తున్న విధానమది.

ప్రతి రాజీలో ఇరుపక్షాల పట్టు విడుపులు ఉండాలి. రాజీ ఏకపక్షంగా సాధ్యం కాదు. రాజీలే లేకపోతే పరస్పర ఉద్దిష్టమైన ప్రయోజనాలే లేనట్టు.

పరస్పరం రాజీ వైఖరినవలంబించడం అవసరమని సోషలిస్టు దేశాలు భావిస్తున్నాయి. నిష్పక్షపాతమైన ఏ వ్యక్తయినా సోషలిస్టు దేశాల తర్కబద్ధమైన వైఖరిని అర్థం చేసుకుంటారు. ప్రపంచ శాంతిని కాపాడటం, సమానత్వం, సమాన భద్రత అనేవి సోషలిస్టు దేశాలు ప్రతిపాదిస్తున్న ప్రధానమైన సూత్రాలు. అంతర్జాతీయ సమస్యలకు పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాలను సోషలిస్టుదేశాలు ఈ సూత్రాల ప్రాతిపదికపైనే ప్రతిపాదిస్తున్నాయి. సార్వత్రిక నిరాయుధీకరణకు సంబంధించి సమస్యలను సమగ్రంగా పరిష్కరించడానికి వారు సిద్ధంగా ఉన్నారు. అణ్వాయుధాలను తిరస్కరించడం, వాటిపై నిషేధం విధించడం, వాటి నిల్వలను అంతం చేయడం అనేవి సోషలిస్టు దేశాల వైఖరిగా ఉంది. అయితే ఈ సమస్యలు ఏకపక్షంగా పరిష్కారం కావు. కనుక ఇద్దరికీ అంగీకారయోగ్యమైన ఒప్పందాన్ని కుదుర్చుకోక తప్పదు. మొత్తం అణ్వాయుధాల సమస్యను పరిష్కరించక పోయినా అణుయుద్ధ ప్రమాదాన్ని ఏదో ఒక మేరకు తగ్గించడానికి తోడ్పడే

ఒప్పందాలకోసమైనా ప్రయత్నించాలి. దశలవారీగా ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించాలి.

తీవ్రమైన ఘర్షణలు తలెత్తిన గత ఏడాది కూడ ప్రధానమైన అంతర్జాతీయ సమస్యలు అనేకం దౌత్యనీతి ద్వార పరిష్కారమయ్యాయి. మాడ్రిడ్ సమావేశం కొన్ని సానుకూలమైన ఫలితాలను సాధించింది. అది పరస్పర అవగాహనకు అవి విజయం. (మాడ్రిడ్ సమావేశం 1983 సం॥ సెప్టెంబరులో జరిగింది.)

ఇటువంటి సమావేశాలను సోషలిస్టు ప్రపంచం ప్రోత్సహిస్తోంది. గత ఏడాది సోవియట్ యూనియన్ సైనిక ఘర్షణని తగ్గించడానికి, ఆయుధాల పోటీని పరిమితం చేయడానికి మిగిలిన వార్సా సంధి దేశాలతో కలిసి అనేక శాంతి ప్రతిపాదనలు చేసింది.

దురదృష్టవశాత్తూ సోవియట్ యూనియన్ చేసిన నిర్మాణాత్మక ప్రతిపాదనలకు అవతలి పక్షం నుంచి వచ్చిన జవాబు అంతే నిర్మాణాత్మకంగా లేదు. వాషింగ్టన్, బాన్, లండన్, రోమ్ లు తర్కబద్ధమైన కంఠాన్ని వినడానికి నిరాకరిస్తున్నాయి. పశ్చిమ జర్మనీలో, బ్రిటన్‌లో, ఇటలీలో మీడియంరేంజ్ మిస్సైలీలను నెలకొల్పడం ప్రారంభమయింది. పెర్షింగ్ - 2, క్రూయిజ్ మిస్సైలీలు పశ్చిమ యూరపులో నెలకొల్పే మొదటి దశ పూర్తయింది.

ఉన్న పరిస్థితిని అన్ని కోణాల నుంచి పరిశీలించిన తర్వాత సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి యూరీ అంద్రపోవ్ పేర్కొన్నట్టుగా సోవియట్ నాయకత్వం అవసరమైన అనేక ప్రతిచర్యలను తీసుకోవాలని నిర్ణయించింది. యూరపులో అణ్వాయుధాలను పరిమితం చేయడం విషయంలో జెనీవా చర్చల్లో ఎటువంటి ఒప్పందం కుదరకుండా అమెరికా తన మోకాలు అడ్డుపెట్టింది. అయినా జెనీవా చర్చలను ఈ పరిస్థితుల్లో కొనసాగించి ఉంటే అమెరికా చేసే చర్యలకు ఒక ముసుగుగా అవి ఉపయోగపడిఉండేవి. ఆ రకంగా యూరపు భద్రత, అంతర్జాతీయ భద్రత మరింత ప్రమాదంలో పడేది. కనుక ఈ పరిస్థితుల్లో జెనీవా చర్చలు కొనసాగించడం వృథా మాత్రమేగాక, హానికరం కూడ అని సోవియట్ యూనియన్ నిర్ణయించుకొంది.

సోవియట్ యూనియన్ యూరపు భాగంలో యింతకుముందు మీడియంరేంజ్ మిస్సైలీలపై ఏకపక్షంగా తనకు తానే విధించుకున్న మారిటోరియంని అది ఎత్తేసింది.

జర్మను ప్రజాతంత్ర రిపబ్లిక్, చెకొస్లవాకియా ప్రభుత్వాల అంగీకారంతో లాంగర్ రేంజ్ మిస్సైలీలను యీ దేశాల భూభాగాలపైన నెలకొల్పడానికి నిర్ణయించడం జరిగింది.

సోవియట్‌కి అణ్వాయుధాల ప్రమాదాన్ని అమెరికా మరింత ఎక్కువ చేస్తోంది. యూరపులోని మిస్సైలీలకు ప్రతిగా సోవియట్ యూనియన్ కూడ

మిస్సైల్లు మోహరించక తప్పదు. యూరపులో నెలకొల్పబడిన అమెరికా మిస్సైల్లకు యివి సమాధానం చెప్పకలుగుతాయి.

అయితే సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాల భద్రతను రక్షించుకోడం కోసం యితర చర్యలు కూడ తీసుకోబడతాయి.

ప్రజలు ఏ ప్రభుత్వ విధానాల మంచి చెడుల నయినా నిర్ణయించేది ఆ ప్రభుత్వాల మాటలను బట్టికాదు. వాటి చేతను బట్టి మాత్రమే. 1983 సం॥ ప్రారంభంలో కొంతమందికి కొన్ని భ్రమలుండేవి. అమెరికా విధానాలు సానుకూల వైఖరి తీసుకోవచ్చనే ఆశలుండేవి. అయితే యీ ఏడాది అంతా జరిగిన పరిణామాలు వారి ఆశల్ని అడియాశలు చేసాయి. భ్రమలను బద్దలుగొట్టాయి. ఇంతకు ముందెన్నడూ లేని స్థాయిలో ఆయుధాల పోటీ, లజ్జారహితమైన దురాక్రమణ దాడులు, రకరకాల రెచ్చగొట్టే చర్యలు, నేరపూరితమైన విచ్ఛిన్నకర కార్యకలాపాలు, పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకత అనేవి నేటి అమెరికా పాలకుల మానవ విద్వేష విధానంలోని అంతర్భాగాలు. ప్రపంచ ప్రజల భవితవ్యాలకు తామే అధినాధులమని చెప్పే యీ అభినవ నటసార్వభౌములు ప్రపంచంలో సోషలిజానికి స్థానంలేదని బహిరంగంగానే చెప్తున్నారు.

1983 సెప్టెంబరు ఒకటో తేదీన అమెరికా పాలకులు కావాలని పంపిన కొరియా విమాన ఉదంతం పరిశీలిస్తే, సోవియట్ వ్యతిరేకతతో అంధులయిన అమెరికా సామ్రాజ్యవాదులకు ఎటువంటి నీతి, నియమాలూ లేవనీ వారెంతకయినా సమర్థులనీ అర్థమవుతుంది. ఈ రెచ్చగొట్టే చర్యని ఆధారం చేసుకొని మరోసారి సైనిక బడ్జెటుని అపారంగా పెంచే వైఖరిని వారు తీసుకొన్నారు.

సామ్రాజ్యవాదం ప్రస్తుత విధానం ఆర్థికంగా అభివృద్ధిచెందిన దేశాలతోపాటు వర్ధమాన దేశాల్లో కూడ సైనిక బడ్జెట్ పెరగడాన్ని ప్రోత్సహిస్తుంది. వర్ధమాన దేశాల్లో కొన్ని అమెరికా సామ్రాజ్యవాదానికి తోకలుగా మారి వారి ఆయుధాలకు మార్కెట్లుగా ఉపయోగపడుతున్నాయి. ఆ దేశాలు సామాజిక అభివృద్ధికి వినియోగించాల్సిన నిధులన్నింటినీ ఆయుధాలకోసం తగలేస్తున్నాయి. ఈ విధానం వల్ల ఆ దేశాలు సామ్రాజ్యవాదంపై మరింత పరాధీనమవుతున్నాయి. వాటి భద్రతకు, సర్వసత్తాకతకు ప్రమాదం పెరుగుతోంది. కనుక సామ్రాజ్యవాదుల విధానాలు ప్రమాదం తెచ్చిపెడుతోంది కేవలం సోషలిస్టు దేశాలకు మాత్రమే కాదు, వర్ధమాన దేశాలకు కూడ.

అదృష్టవశాత్తూ సామ్రాజ్యవాదానికి ఉద్దేశాలకు తగినంత బలం లేదు. చరిత్ర గమనాన్ని ఎవరూ వెనక్కు మళ్ళించలేరు. సోషలిస్టు దేశాలు బతికే తీరుతాయి. సోషలిస్టు సమాజ నియమాలకు అనుగుణంగా అవి అభివృద్ధి సాధిస్తాయి. ఆ రకంగా ఒక శాంతికాముక సామాజిక వ్యవస్థగా శక్తిసామర్థ్యాలు పెరుగుతూనే ఉంటాయి. అంతిమ విజయం శాంతి యోధులదే అనటానికి యిదే హామీ.

యుద్ధ వ్యతిరేక ఉద్యమం బలోపేతమవుతోంది

అణ్వాయుధాల ఉత్పత్తిలోను, వాటిని పోగుచేయడంలోను జరుగుతున్న పోటీవల్ల మానవజాతి ఎదుర్కొంటున్న ఏ ప్రధాన సమస్యనూ పరిష్కరించడం సాధ్యంకాదని సోషలిస్టు ప్రపంచం భావిస్తోంది. ఆయుధాలపైన అర్థరహితంగా ఖర్చు పెడుతున్న పాదార్థిక వనరులను, మానవశక్తి నైపుణ్యతలను ప్రపంచ సమస్యల పరిష్కారానికి వినియోగించ కలిగినప్పుడే అవి పరిష్కారమవుతాయి. సైనికవాద శక్తులను అంతం చేయాలి. ప్రపంచం అగాధంలో పడిపోకుండా కాపాడుకోవాలి. రానురాను మరింత ఎక్కువమంది ప్రజలు యీ అంశాన్ని గుర్తిస్తున్నారు. అన్ని ఖండాలలోను శాంతి ఉద్యమం వేగంగా పెరుగుతోంది.

గత ఏడాది వచ్చిన పరిణామాలను చూస్తే శాంతి ఉద్యమం విస్తృతి అర్థమవుతోంది. దానిలో అనేక కొత్త విభాగాల ప్రజలు పాల్గొన్నారు. అనేక కొత్త ప్రాంతాలకు విస్తరించింది. సామ్రాజ్యవాద దురాక్రమణ విధానాలనటుంచి అంతర్జాతీయ అభివృద్ధి నిరోధకశక్తులు నిర్ణయాత్మక విజయాలను సాధించలేకపోయాయి. అయితే అవి ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల ప్రజలకు చాల హాని చేయకలిగిన మాట నిజమే. అయితే నియంతృత్వ ప్రభుత్వాలు తమ బలాన్ని కోల్పోతున్నాయి. సామ్రాజ్య వ్యతిరేక ప్రజాతంత్ర పోరాటాలు మరింత బలోపేతమవుతున్నాయి. శాంతియుత భవిష్యత్తుకోసం పోరాడేవారు విభిన్న శ్రేణులనుండి రంగంలో కొస్తున్నారు. అందులో అలీనదేశాల ప్రభుత్వాలున్నాయి. వాటితో పాటు సాంప్రదాయకంగా యుద్ధ వ్యతిరేక ఉద్యమాల్లో పాల్గొనే వ్యక్తులున్నారు.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో, అనేకమంది ప్రముఖులు అణ్వాయుధాల పోటీ ఎడల తమ ఆందోళన వ్యక్తం చేశారు. 1983 సం॥లో న్యూఢిల్లీలో జరిగిన అలీన దేశాల 7వ సమావేశం యిదే వ్యక్తం చేసింది. సామ్రాజ్యవాద సైనిక రాజకీయ విధానాలు శాంతికి జాతీయ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తున్నాయని అది పేర్కొన్నాయి. ప్రగతిశీల సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రభుత్వాలను కూలదోసే సామ్రాజ్యవాదుల విధానాన్ని ఆ సమావేశం ఖండించింది.

అనేక ప్రభుత్వాలు, ప్రపంచ ప్రజలు కూడ స్థానికంగా భద్రతను సాధిస్తే అది ప్రపంచ భద్రతకు తోడ్పడుతుందని భావిస్తున్నారు. లాటిన్ అమెరికాకు చెందిన కాంటడోరా బృందం అటువంటి చొరవను ప్రదర్శించింది. ఈ సామ్రాజ్య వ్యతిరేక పోరాట శక్తుల ప్రభావం కిందే జరిగింది. మధ్య అమెరికాలోని అనేక సమస్యలకు శాంతియుత పరిష్కారాన్ని కనుక్కోడానికి వారి వైఖరి తోడ్పడుతుంది. మధ్య అమెరికా దేశాలమధ్య చర్చలు జరిగేటప్పుడు ఆ ప్రాంతదేశాల, ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలి తప్ప అమెరికా ప్రయోజనాలను గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు.

సామ్రాజ్యవాదానికి కొన్ని సైనిక రాజకీయ వాగ్దానాలు చేసిన ప్రభుత్వాలు సైతం అమెరికా పరిధివల్ల తాము ఎక్కడ యుద్ధానికి దిగాల్సివస్తుందోనని భయపడుతున్నాయి. సోషలిజం, ప్రజాస్వామ్యం, జాతీయ విమోచన ఉద్యమ శక్తులకు వ్యతిరేకంగా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి నిరోధక సైనిక, రాజకీయ కూటాలను నెలకొల్పే సామ్రాజ్యవాద విధానాలను అత్యధిక అలీన దేశాలు వ్యతిరేకిస్తున్నాయి.

యూరపులో యుద్ధ వ్యతిరేక ఉద్యమం పెరుగుతోంది. యూరపు ప్రజలు రెండు ప్రపంచ యుద్ధాలను చూసారు. కనుక అమెరికా విధానాల్లోని ప్రమాదాలను వారు త్వరగా గ్రహిస్తున్నారు. 1983 సం॥ ఆఖరులు కాలంలో శాంతి ఉద్యమం ఉధృతంగా చెలరేగింది. ముఖ్యంగా అమెరికా మిస్సైలీలు నెలకొల్పబడిన ప్రదేశాల్లో యీ ఉద్యమం మరింత ఉధృతంగా ఉంది. ఫెడరల్ జర్మనీలో 74 శాతం ప్రజలు అమెరికా మిస్సైలీలు నెలకొల్పడానికి వ్యతిరేకం. వారు మరోమారు జర్మనీనుండి యుద్ధం జరగరాదని కోరుకుంటున్నారు. దాదాపు 75 శాతం బ్రిటిష్ పౌరులు, 79 శాతం బెల్జియం పౌరులు యూరో మిస్సైలీలను వ్యతిరేకిస్తున్నారు. యుద్ధ వ్యతిరేక చర్యలు కూడ పెరుగుతున్నాయి. నిరాయుధీకరణ కార్యాచరణ వారం సందర్భంగా 1983 సం॥ అక్టోబరులో కోట్లాదిమంది ప్రజలు యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలలో పాల్గొన్నారు. బ్రిటన్‌లో, నెదర్లాండ్సులో, ఫెడరల్ జర్మనీలో, డెన్మార్క్‌లో, అమెరికాలో, పోర్చుగల్‌లో, కెనడాలో, ఆస్ట్రియాలో, ఫిన్లాండులో, స్వీడన్‌లో, ఇటలీలో, ఐస్‌లాండ్‌లో, ఫ్రాన్సులో, బెల్జియంలో యింకా తదితర దేశాల్లో యీ ప్రదర్శనలు జరిగాయి.

ఈ యుద్ధ వ్యతిరేక ఉధృతిని తట్టుకోలేక అమెరికా, నాటో దేశాల ప్రచార సాధనాలు యీ ఉద్యమాన్ని బలహీనపరచడానికి, విభజించడానికి మానసిక యుద్ధాన్ని చేస్తున్నాయి. పెట్టుబడిదారీ దేశాల్లోని శాంతి యోధులకు వారు చెప్పేదేమంటే ఆయుధాల పోటీకి అమెరికా, సోవియట్ యూనియన్ రెండూ సమాన బాధ్యత వహిస్తాయని అనేది. అంతేగాక సోషలిస్టు దేశాల్లో యుద్ధ వ్యతిరేక ఉద్యమం ఉండటానికి ఆ ప్రభుత్వాలు అనుమతించవని, శాంతికోసం ప్రపంచ వ్యాపితంగా జరుగుతున్న పోరాటానికి ఉమ్మడి లక్ష్యాలేమీ లేవని వారు ప్రచారం చేస్తున్నారు. కాని అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్యవాద విధానాల నుండి శాంతికి ప్రమాదం వాటిల్లుతుందనే విషయాన్ని జీవితం ఋజువు చేస్తోంది.

అందుచేతనే పెట్టుబడిదారీ దేశాల్లోని అత్యధిక ప్రజలు, వారితోపాటు ప్రముఖ వ్యక్తులు సోషలిస్టు దేశాలు పెడుతున్న తర్కబద్ధమైన ప్రతిపాదనలను అర్థం చేసుకుంటున్నారు. సోషలిస్టు దేశాలతో చర్చలు జరపాలని, ఆ దేశాలతో సహజీవనం జరపాలని, శాంతిని కాపాడాలని వారు డిమాండు చేస్తున్నారు. ఈ వాస్తవాన్ని అత్యంత అభివృద్ధి నిరోధక ప్రభుత్వాలు సైతం గుర్తిస్తున్నాయి

సోషలిస్టు దేశాల్లో శాంతి ఉద్యమం పెద్దఎత్తున నిర్వహించబడుతోంది. 1983 సం॥ సెప్టెంబరు ఒకటో తేదీన మొత్తం సోవియట్ యూనియన్‌లోని చిన్న పిల్లలందరూ ప్రపంచ శాంతి గురించి మొట్టమొదటి పాఠంతో తమ విద్యా సంవత్సరాన్ని ప్రారంభించారు. అక్టోబరు ఒకటో తేదీన మాస్కోలో 8 లక్షల మంది యుద్ధవ్యతిరేక ప్రదర్శనలు జరిపారు. కోట్లాదిమంది సోవియట్ ప్రజలు నిరాయుధీకరణ కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. బెర్లిన్, ప్రాగ్ వగైరా సోషలిస్టు దేశాల్లోని నగరాల్లో శాంతి ప్రదర్శనలు పెద్దఎత్తున జరిగాయి.

శాంతి ఉద్యమంలో పాల్గొనేవారి జాతీయత ఏదైనప్పటికీ, వారి రాజకీయ నిబద్ధత ఏమైనప్పటికీ, వారి ప్రపంచ దృక్పథం ఏమయినప్పటికీ వారు ప్రపంచ శాంతి విషయంలో ఏకాభిప్రాయం కలిగిఉన్నారనే సంగతిని 1983 సం॥ రుజువు చేసింది.

"మానవజాతి నాలుగు రోడ్ల కూడలిలో ఉంది. పొరపాటు దిశగా ఒక్క అడుగు వేసినా ప్రపంచం అణుయుద్ధ ప్రమాదంలోకి నెట్టబడొచ్చు" అని 1983 సం॥ వేసవిలో ప్రాగ్‌లో జరిగిన ప్రపంచశాంతి సమావేశం పేర్కొంది. కనుకనే కోట్లాది మంది ప్రజలు యుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా వీధుల్లో కొస్తున్నారు.

సామ్రాజ్యవాద అభివృద్ధి నిరోధక శక్తులు అనుసరిస్తున్న నిర్లక్ష్య ప్రమాదకర విధానాలు కొనసాగుతున్నప్పటికీ నేర్పుతో కూడిన వారి సోషలిస్టు ప్రచారాన్ని బట్టబయలు చేయడం ఎంతో కష్టమయినప్పటికి రానురాను అత్యధిక ప్రజలు సామ్రాజ్యవాద విధానాల సారాంశాన్ని గ్రహిస్తున్నారు. సామ్రాజ్యవాదుల పథకాలు అమలు జరగకముందే వాటిని అడ్డుకోట్టాలని వారు నిర్ణయించుకున్నారు.

1984 సం॥ ప్రారంభమయింది. పోరాటం కొనసాగుతుంది. శాంతి కోసమై జరిగే ఈ పోరాటం జయించాలి. ఈ పోరాటంలో ప్రజలదే విజయం.

***

శాంతి, ప్రగతులకు కళ సేవ చేయాలి

– మికిస్ థియొడరాకిస్

గ్రీకు సంగీత విద్వాంసుడు, అంతర్జాతీయ లెనిన్ శాంతి బహుమతి గ్రహీత :

మనం నివసిస్తున్న యుగం ఘటనాత్మకమైనది. వైవిధ్యపూరితమైనది. సామాజిక వెల్లువల కాలమిది. రోజువారీ జీవితంలో శాస్త్ర సాంకేతిక విజయాలను పరిణింపచేస్తున్న కాలం. ఈ శతాబ్దంలోనే సోషలిజం ఆచరణ రూపం ధరించింది. అది బలోపేతమయింది. ఒక సామాజిక వ్యవస్థగా పరిపక్వతను సాధించింది. రెండు ప్రపంచాల మధ్య జరుగుతున్న పోటీ ఈ యుగ సారాంశాన్ని నిర్ణయిస్తోంది ఒక ప్రపంచం ప్రగతి ఫలప్రదమైన సృజనాత్మక కృషి ప్రపంచం. మరో ప్రపంచం కూలిపోతున్న అభివృద్ధి నిరోధక ప్రపంచం. మొదటి ప్రపంచం భవిష్యత్తుని మలిచే ప్రభుత్వం. రెండో ప్రపంచం గతానికి అంటిపెట్టుకున్న ప్రపంచం

సోవియట్ యూనియన్ అనుసరిస్తున్న నికరమైన శాంతి విధానాన్ని ఎదుర్కోలేక సామ్రాజ్యవాదం వాస్తవాన్ని వక్రీకరించడానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి తంటాలుపడుతోంది. దాని ప్రయత్నంలో అది పరమ దుర్మార్గమైన సాధనాలను ఉపయోగిస్తోంది. సోషలిజంపై అది వేయని నిందంటూలేదు. సోషలిజం సంక్షోభంలో వుందని, సంక్షోభం అనేది సార్వత్రికంగా, ప్రపంచ వ్యాపితంగా వున్న ప్రక్రియ అని నిరూపించడానికి ప్రయత్నిస్తోంది.

కొత్త పాతల మధ్య జరుగుతున్న ఈ సిద్ధాంత పోరాటం సాంస్కృతిక రంగంలో కూడా ప్రతిబింబిస్తోంది. పెట్టుబడిదారీ దేశాల్లో ఈ పోరాటం మరింత తీవ్రరూపం ధరిస్తోంది. పాలక బూర్జువా వర్గం ప్రజల సాంస్కృతిక స్థాయిని నిరంతరం తక్కువగా ఉంచేలా చేస్తోంది. కళా విలువలను, కళను, కళాకారుడిని అది నీచమైన స్థానంలో ఉంచుతోంది. వాటికి ప్రతిగా అది తన సిద్ధాంతానికి సేవచేసే కళాసౌందర్య భావనలను ప్రోత్సహిస్తోంది. ప్రచారం చేస్తోంది. దోపిడీవర్గం శాస్త్ర-సాంకేతిక రంగాలలో వచ్చిన విప్లవ విజయాలను ప్రజలపైన తన భావాలను

రుద్దడానికి ఉపయోగించుకుంటోంది. అదే సమయంలో 'శుద్ధకళ' అనబడేదాన్ని అతిగా పొగిడి ప్రచారం చేస్తోంది.

బూర్జువా వర్గం సృజనశీల కృషిని తనకవసరమైన దిశలో మళ్ళించుకోవాలనుకుంటోంది. కళాకారుడిని అది వాస్తవం నుండి బయటికి లాగాలనుకుంటోంది. ఈ పరిస్థితి వల్ల కళాకారుడు వాస్తవాన్ని పొరపాటుగా గ్రహించవలసి వస్తోంది. అతనికి తొందరగా కళా మార్కెట్టులో స్థానం సంపాదించుకోడమే ప్రధాన లక్ష్యమయింది. పెట్టుబడిదారీ విధానం అమ్మకపు సరకులుగా భావించే అన్ని రచనలను లేదా కళా వస్తువులను ఎంత ఎక్కువగా అమ్ముకోగలిగితే అంత విజయవంతుడిగా భావించే పరిస్థితి సృష్టించబడుతోంది. ఈ రకంగా ఉపయోగకరమైనదానికి, సుందరమైన దానికి మధ్య నున్న సంబంధం నాశనమవుతోంది. ఈ రెండూ ఒకదానికొకటి వ్యతిరేకంగా నెలబెట్టబడుతున్నాయి. కళలో మాత్రమే సౌందర్యముంది అని చెప్పే సిద్ధాంతాలు పెట్టుబడిదారీ విధానపు సౌందర్యరహిత స్వభావాన్ని కప్పిపుచ్చాలనుకుంటున్నాయి.

పెట్టుబడిదారీ దేశాల్లోని పాలకవర్గ సాంస్కృతిక విధానాన్ని సజీవ ప్రగతిశీల ప్రజాకళ ప్రతిఘటిస్తోంది. ఈ కళ ప్రజల సాంస్కృతిక అభివృద్ధిని సామ్రాజ్యవాద వ్యతిరేక గుత్త వ్యతిరేక పంథాలోకి మారుస్తుంది. సమాజాన్ని సోషలిజం దిశగా నడిపించడానికి ఇది ఎంతో అవసరం అయిన అంశం. ఈ సమరశీల కళ శాంతి ప్రగతులకు తోడ్పడుతుంది.

సమకాలీన బూర్జువా సిద్ధాంతాలు మార్క్సిస్టు-లెనినిస్టు సౌందర్య సూత్రాలను తిరస్కరిస్తాయి. అవి సోషలిస్టు దేశాల్లోని సాంస్కృతిక రంగంలోని పరిస్థితిని వక్రీకరిస్తాయి. పార్టీ మార్గదర్శక సూత్రాలవల్ల సృజనాత్మక కృషి అంతం అవుతుందని సోషలిజంలో దానికి మనుగడ లేదని వాదిస్తాయి. వివిధ రకాలైన రివిజనిస్టులు, అవకాశవాదులు, సంస్కరణవాదులు దాదాపు ఇదే వైఖరిని తీసుకొంటారు. వారు కుహనా మార్క్సిస్టు పదజాలాన్ని వినియోగించినప్పటికి అంతిమంగా బూర్జువా వర్గ సిద్ధాంతాన్నే వారు స్వీకరిస్తారు. కొంతమంది అతివాద మేధావులనబడేవాళ్ళు వారి సిద్ధాంతాలను మార్క్సిస్టు సౌందర్య శాస్త్రంలో చివరి మాటగా పరిగణిస్తారు. కనుక పాలకవర్గం ఈ భావనలను బాగా ప్రచారం చేస్తుంది. మార్క్సిస్టులను విభజించటానికి ప్రజాభిప్రాయంలో గందరగోళం సృష్టించడానికి వారు ప్రయత్నిస్తారు.

భావవాద సౌందర్య శాస్త్రం 'స్వతంత్ర కళ' అనే నైరూప్య భావనను జీవితానికి సృజనాత్మక కృషికి ఉన్న సంబంధాన్ని తొలగించి దాని స్థానంలో నిలబెడుతుంది. భౌతిక వాస్తవికత నుండి అది కళను విడదీస్తుంది. భౌతిక వాస్తవికతకు కళ వ్యతిరేకమన్నట్లుగ అది వ్యవహరిస్తుంది. కళను జీవితంకంటే వాస్తవికమైందిగా చూపించటానికి ప్రయత్నం చేస్తుంది. అటువంటి వక్రీకరింపబడిన భావాలకు

రోనైన కళాకారుడు తన చిన్న ప్రపంచంలోనికి మెల్లగా జారుకుంటాడు. తన ప్రజల ఇబ్బందులను, వారి ఆకాంక్షలను పట్టించుకోవటం మానేస్తాడు. తన దేశ సమస్యల నుండి దూరంగా పోలేడు.

తన ఏక స్తంభం మేడలో ఉంటూ తన కళను వ్యక్తిగత అనుభవం వరకే పరిమితం చేయటం అతనికి సాధ్యం అవుతుందా? అతనికి అటువంటి స్వేచ్ఛ ఉందా? అతనెక్కడ అవసరమో అక్కడ ఉండాల్సిన బాధ్యత లేదా? అతని మాట, అతని సంగీతం, అతని నుంచే ప్రజల జీవితాన్ని మరింత మెరుగ్గా, మరింత ఆనందదాయకంగా చేయాల్సిన అవసరం లేదా? ఒక కవి, శిల్పి, లేదా చిత్రకారుడు లేక ఏ సృజనాత్మక వ్యక్తి అయినా తన ప్రజలకు సేవచేయాల్సి ఉంది. అతను మానవ జీవితాన్ని పరిరక్షించాలి. తన కళలో ఒక పౌరుడిగా తన ప్రధాన బాధ్యతని నిర్వహించాలి. జీవితాన్ని మరింత సుఖప్రదంగా మల్చడానికి బాగా భవిష్యత్తుని తీర్చిదిద్దడానికి కళ అనేది తోడ్పడాలి. ఇది కళకున్న నిర్వివాదమైన కర్తవ్యం.

నిజమైన కళకు లక్ష్యం, కర్తవ్యం ఇదే. నిజమైన సమస్యలతో దానికి సంబంధం ఉంది. నిజమైన మానవ విలువలను తెలియచేస్తుంది. భౌతిక నియమాలను, సామాజికాభివృద్ధి అవసరాలను అది ప్రతిబింబిస్తుంది. అయితే అది కళాత్మకంగా ఆ పని నిర్వహిస్తుంది.

కళ కున్న గొప్ప విలువ జీవితంలోని అందాన్ని తెలియచెప్పటంలో ఉంది మనిషికి తన అస్తిత్వం యొక్క అర్థాన్ని తన చుట్టూ ఉన్న ప్రపంచంలోని అంతరార్థాన్ని తెలియచేయటంలో ఉంది. కళాఖండాలన్నీ ఈ పని నిర్వహించాయి. లేదా ఈ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించినది మాత్రమే కళాఖండంగా రూపొందించబడ్డాయి. హోమర్ నుండి నెరుడా వరకు అశ్చిలస్ నుండి బ్రెహ్ట్ వరకూ బైజాంటిన్ సంగీతవిద్వాంసుడి నుండి షస్టకోవిచ్ వరకూ గొప్ప కళాకారులందరూ తమ కళా సాహిత్య సృష్టి ద్వారా మన చుట్టూ ఉన్న పరిసరాల వాస్తవికతను మనకు తెలియపర్చారు. సౌందర్య కళాత్మక విలువలలోను ఆయా యుగాల కళాత్మక విజయాలలోనూ అవి అత్యున్నత స్థాయిని సాధించాయి.

భౌతిక వాస్తవికతకి అది ఎంత దగ్గరగా ఉంటే సౌందర్య నియమాలకి అది ఎంత అనుగుణంగా ఉంటే దాని సౌందర్య విలువ అంత గొప్పగా ఉంటుంది. కాలపరిమితి దానిని అంత తక్కువగా బంధిస్తుంది. ప్రాచీన కాలంనాటి కళాఖండాలు ఇవాళికి కూడా విలువ కలిగి ఉండటం యాదృచ్ఛికం ఏమీ కాదు. నిజమైన కళాఖండంలో కన్పించేది కళాకారుల్లో అంతర్గతంగా ఉన్న వైరుధ్యాల ప్రతిబింబమే. అంతేకాక మొత్తం యుగాన్ని, దాని చలనసీలతను, దాని ఘర్షణలను, దాని విలువలను, ఆదర్శాలను అది ప్రతిబింబిస్తుంది. గొప్ప కళాఖండం ఏదైనా కళారంగంలోని గల విజయాలన్నింటిని గ్రహించి వాటిని అత్యున్నత స్థాయిలో ప్రదర్శించగలుగుతుంది.

బూర్జువా రివిజనిస్టు సౌందర్య శాస్త్రం మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతాలను వక్రీకరిస్తుంది. అది మానవ మస్తిష్కంలో పడిన వాస్తవ ప్రతిబింబాన్ని కేవలం అద్దంలో కన్పించే ప్రతిబింబంతో పోల్చి వారు చెప్తున్నారు. కళారంగంలో వాస్తవాన్ని ప్రతిబింబించటం అంటే యాంత్రికంగా ఉన్నది ఉన్నట్లు ప్రతిబింబించటం కాదు భౌతిక వాస్తవికత మానవుని చైతన్యంలో జీవరహితంగా. నైరూప్యంగా ప్రతిబింబించదు. అది చలనరహితంగా వైరుధ్యాల్లేకుండా ప్రతిబింబించదు. భౌతిక వాస్తవికవిత చలన క్రమంలో, తలెత్తే వైరుధ్యాలతోనే వాటి పరిష్కారంతోనే అది మానవ మస్తిష్కంలో ప్రతిబింబిస్తుంది అని తన తత్వశాస్త్ర నోట్ బుక్స్‌లో లెనిన్ పేర్కొన్నాడు.

వాస్తవానికి కళ కళాకారుని చైతన్యంలో భావచిత్రాల రూపంలో ప్రతిబింబిస్తుంది. ప్రతి కళాకారుడు తన ప్రపంచ దృక్పథం నుండి, తన సొంత సిద్ధాంతాల నుండి, తన శక్తి సామర్థ్యాలను బట్టి వాస్తవాలను గ్రహిస్తాడు. కనుక కళ అనేది భౌతిక ప్రపంచానికి స్వీయాత్మక ప్రతిబింబం. అది సామాజిక చైతన్యం యొక్క ఒకానొక రూపం. దాని పాదార్థిక పునాది నుండి సాపేక్షంగా, స్వతంత్రంగా ఉంటుంది. సామాజిక చైతన్య రూపాలన్నీ ఈ పునాదితో ఒకే రకంగా సంబంధం కలిగి ఉండవు. అవన్నీ ఒకే స్థాయిలో స్వతంత్రమైనగానూ ఉండవు. దీనికి మరో ఉదాహరణ నా సొంత దేశం అయిన గ్రీస్. దాని చారిత్రిక (టర్కీ ఆక్రమణ. ఇతర దేశాలపై పరాధీనత వగైరాలు) సామాజిక పరిస్థితి వల్ల (పెట్టుబడిదారీ అభివృద్ధిలో వెనకబాటుతనం, ఫ్యూడల్ అవశేషాలు) ప్రగతిశీల భావాలు ఫ్రాన్స్‌లో వలే శాస్త్రరంగంలోను, తత్వశాస్త్ర రంగంలోనూ వ్యక్తీకరించబడ లేదు. ఆ భావాలు కవిత్వం ద్వారా, పాటల ద్వారా సంగీతం ద్వారా వ్యక్తం అయ్యాయి.

గ్రీకులన్న ఈ ప్రత్యేక స్వభావం గతంలో లాగానే ఈనాడు కూడా నిర్ణయాత్మకమైన పాత్ర వహిస్తుంది. సజీవమైన జానపద కళలు, ముఖ్యంగా సంగీతం మా దేశంలో బాగా అభివృద్ధి చెందాయి. శ్రామిక ప్రజల ప్రయోజనాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉండటంవల్ల జానపద సంపదను ఆకళింపు చేసుకోవటంవల్ల మా దేశంలోని కవితా సాంప్రదాయం, సంగీత సాంప్రదాయం, గ్రీకు ప్రజల సామాజిక ప్రగతికోసం స్వాతంత్ర్యంకోసం చేస్తున్న పోరాటాన్ని తెలియచేస్తుంది. కళాకారులు తమ స్వంత పద్ధతులలోనే ప్రజల సామ్రాజ్య వ్యతిరేక భావాలను వ్యక్తం చేస్తున్నారు.

సమాజానికి సంబంధించి కళాకారుడికి నిర్దిష్టమైన సిద్ధాంత వైఖరి ఉంటుంది. అతని కృషిలో అర్థాన్ని అదే సమకూరుస్తుంది. అతని భావాలు ఎలా అభివృద్ధి చెందుతాయి, ఏఏ సాధనాల ద్వారా వీటిని అతడు వ్యక్తం చేస్తాడు అనేది అతని

సిద్ధాంత వైఖరిపైన ఆధారపడి ఉంటుంది. అయితే కళాకారుడి సిద్ధాంతము, అతని సిద్ధాంత సందేశము అవి ఒకదానితో ఒకటి పూర్తిగా ఏకీభవించకపోవచ్చు. అవి సమానమైన సందర్భాలలో కూడా యాంత్రికంగా సమానం కావు. ఒక కళాఖండం ఆ కళాకారుని ఉద్దేశ్యాలను మించి పెరగవచ్చు. జీవితాన్ని ఒక కళాకారుడు అభివృద్ధి నిరోధకుడుగా పరిశీలించవచ్చు. అతడు మితవాద సిద్ధాంతాన్ని స్వీకరించవచ్చు. అయితే అతడు ప్రతిభావంతుడైతే జీవిత వాస్తవికతలోని వివిధ అంశాలను దాని సారాంశాన్ని వ్యక్తంచేయగలుగుతాడు. అటువంటి సందర్భంలో రచయిత సృష్టి రచయితని మించిపోతుంది. పాఠకునికి గుర్తుండి పోయేది రచయిత సృష్టే గాని రచయిత కాదు.

కనుక 'శుద్ధ' కళ అనేది పూర్తిగా అవాస్తవికం. ఏమైనప్పటికి అది ఒక రాజకీయ వస్తువుగా మారింది. శుద్ధ కళ గురించి మాట్లాడేవారు ఒక సంగతి మర్చిపోతున్నారు. కళ కళకోసమే అని వాదించిన గుస్తావ్ ఫ్లాబెర్ట్, తియోఫైల్ గాటియార్ లాంటి మహా కళాకారులు వాళ్ళ రచనల్లో వాళ్ళ సిద్ధాంత పిపి సూత్రాన్ని పాటించలేదు.

ఇవాళ సామ్రాజ్యవాద అభివృద్ధి నిరోధక వ్యతిరేక విధానాల ద్వారా మానవ జాతి తిరగబడుతోంది. ప్రగతిశీల కళాకారులందరూ తమ సృజనాత్మక శక్తులన్నింటిని శాంతికోసం ప్రజల తపనను ప్రతిబింబించాలి. సమాజాన్ని మార్చటం కోసం, మానవుణ్ణి విముక్తి చేయటం కోసం అతని కళను వినియోగించాలి. కళను ఒక అమ్మకపు సరుకులా మార్చిన సమాజాన్ని కూలద్రోయటానికి కళాకారుడు శ్రామిక ప్రజలకి తన చేయూత నివ్వాలి. సమాజపు భౌతిక చలనాన్ని చలనశీల అభివృద్ధిని కళ ప్రతిబింబించాలి. సృజనాత్మక కృషికి స్వేచ్ఛ అంటే అర్థం ఇదే. అంతేగాని సామాజిక వాస్తవికత నుండి 'స్వాతంత్ర్యము' కాదు. వైయక్త్య అధిభౌతిక, భావవాద భావాలు అంతకంటే కాదు.

హంగరీకి చెందిన మరో సంగీత విద్వాంసుడు బెలాబర్తోడ్ ఇలా అన్నాడు. "నేను సంగీతకారుడిగ మారిన దగ్గర్నించి నేను నిర్దేశించిన సూత్రమొకటే. ప్రజలంతా సోదరులు, సకల యుద్ధాలకి ఘర్షణలకి వ్యతిరేకంగా మానవ జాతి సహోదరత్వం నా సంగీతం ద్వారా ఈ సూత్రానికి నా శక్తిమేరకు నేను తోడ్పడతాను."

బర్తోడ్ తన జీవితం అంతా ఈ సూత్రాన్నే అనుసరించాడు. అతని కళా సర్వస్వం ప్రజలమధ్య సోదరత్వాన్ని పెంపొందించడానికి తోడ్పడింది. అతని కళ ప్రజల నుండే వచ్చింది. బలీయ సాధనాల ద్వారా అతడు తన భావాలను వ్యక్తం చేశాడు. ప్రగతిశీల వర్గ వైఖరిని అతడు తీసుకొన్నాడు. సాంప్రదాయంతో దానికున్న సంబంధాలను కొనసాగించాడు. వాటిని పరిగ్రహించి సృజనాత్మకంగా ఉపయోగించాడు.

సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ దేశాల్లోని పాలకవర్గం ప్రజల్ని తప్పు త్రోవ పట్టిస్తున్నాయని నిజమైన కళావిలువల్ని ధ్వంసం చేస్తున్నాయని, ప్రజల సాంస్కృతిక ప్రగతిని అడ్డుకొంటున్నాయని నేనింతకు ముందే పేర్కొన్నాను. ఈ లక్ష్యాల సాధనకు వారు వినియోగించే పద్ధతులు అనేకం. ఆ పద్ధతుల్లో రెండింటిని నేను ఇక్కడ పేర్కొంటాను.

మొదటిది కళాకారులు ఒక ప్రత్యేకమైనబృందం అని వారుప్రచారంచేస్తారు. ఈ ప్రచారంవల్ల కళాకారుడికీ మిగిలిన ప్రజలకీ మధ్య ఒక అగాధం సృష్టించబడుతుంది. కళాకారులకి అగ్రగామి పాత్ర ఉందని భ్రమలు కలిగించబడుతున్నాయి. అంటే సమాజంయెడల ఆసక్తి చూపించకుండా దానితో ఏమాత్రం సంబంధం లేకుండా కళాకారుడు నివసించాలని వారు ఉద్బోధిస్తారు. కళాకారుని సహజ ప్రేరణకు ఆలంబనమైన ప్రజలను విడనాడి కేవలం లాంఛన గతమైన కళల్ని సృష్టించేలా చేస్తారు.

అటువంటి పరిస్థితుల్లో ఒక కళా సృష్టికి, సమాజానికి మధ్య సంబంధం లేకపోతే దాని బాధ్యత కళాకారుడిపైనే పడుతుంది. సమాజాన్ని రెండు రకాలుగ విభజించబడుతుంది, ఉన్నతమైన, అర్థంగాని కళల్ని అర్థం చేసుకో గలిగిన జ్ఞానులు ఒకవైపు, కళల విషయంలో పూర్తిగా అజ్ఞానం అయిన ప్రజా సమూహం ఒకవైపు ఉండన్నట్లు వారు వ్యవహరిస్తారు. వీరి ఆలోచన ప్రకారం అత్యధికంగా ఉన్న సామాన్య ప్రజలు తాము అర్థం చేసుకోలేనివాటిపై గౌరవ ప్రపత్తులు కలిగి ఉండాలి. తాము అర్థం చేసుకొన్నవాన్ని చులకన భావంతో చూడాలి ఇది వారి సిద్ధాంతం.

ఈ ధోరణి కళా పెరుగుదలకిగాని నిజమైన కళఉండే రచనకి గాని వ్యతిరేకం. ప్రపంచ సాంస్కృతిక చరిత్రలో పాతది కాదని కొత్తదాన్ని సృష్టించిన వారే గొప్ప రచయితలుగ నిలబడ్డారు. అయితే కళారంగంలో వచ్చే విప్లవం గత కళాసంపద అనే పునాదిపైన ఆధారపడి మాత్రమే జరుగుతుంది. కనుక శూన్యంనుండి ఏ విప్లవం జరగదు.

కళారంగంలో విప్లవం గురించి మాట్లాడేపుడు దానిని సామాజిక విప్లవం కంటే ఉన్నతమైందిగా చూపించటం జరిగింది. వారి సిద్ధాంతం ప్రకారం కళే నిజమైన వాస్తవికత. ప్రజలనుండి విడిపోయి దూరం అయిపోతే కళ బూర్జువా వర్గానికి ఎటువంటి పనీ చెయ్యలేదు. నిజమైన సామాజిక సమస్యల బదులు, నిజమైన వర్గ వైరుధ్యాలకు బదులు "కళాప్రయోగాలు," 'కళల్లో విప్లవాలు' జరగట బూర్జువావర్గ మనుగడకి అవసరం.

పెడధోరణి ప్రజలను అసహ్యించుకొంటుంది. ఉదాహరణ నీషే లాంటి తత్వవేత్తలను పేర్కొనవచ్చును. సమాజాన్ని 'జ్ఞానులు,' 'మూఢులు'గ విభజించటం వారి కలవాటు. సంస్కృతి విషయంలో కళల విషయంలో ఇటువంటి వైఖరి

విషయంలో ప్రజల్ని ఒప్పించి నెట్టడానికి ప్రయత్నిస్తారు. 'ఉన్నత ప్రమాణాలు' కలిగిన కళాసృష్టిని చేసే ఎట్టి అవకాశం ప్రజలకు లేదన్నట్లుగా వారు ప్రవర్తిస్తారు. కేవలం నాసిరకం కళల్ని మాత్రమే వారికి అందుబాటులో ఉంటాయి అన్నట్లు వారు ప్రవర్తిస్తారు.

సామ్రాజ్యవాద సాంస్కృతిక విధానంలో మంద సంస్కృతి అనేదాన్ని ప్రచారంలో పెడతారు. నాసిరకం కళల ద్వారా ప్రజల్ని ఉల్లాస పర్చే పేరుతో వారిని తప్పుత్రోవ పట్టించడమే దాని ఉద్దేశ్యం. సాంస్కృతిక విలువల్ని అది భ్రష్టు పరుస్తుంది. సామ్రాజ్యవాద మంద సంస్కృతిలో చౌకబారు, మొరటు ప్రదర్శనలు ఒక భాగం. పెట్టుబడిదారీ దేశాల్లోనే సమస్యల యెడల ప్రజా సామాన్యం కళ్ళు మూసుకొని ఉండటానికి తోడ్పడే ప్రదర్శనలు ఇవి. ఈ మంద సంస్కృతి లక్ష్యాలలో అమెరికా జీవిత విధానాన్ని ఇతర దేశాలపై రుద్దటం ఒకటి. హింసాప్రవృత్తిని పెంచటం, వ్యక్తిగత వాదాన్ని పెంచటం, నిరాశా వాదాన్ని ప్రేరేపించటం, పెట్టుబడిదారీ నిజమైన స్వభావాన్ని దాచి ఉంచటం, పెట్టుబడిదారీ విధానం అనేది సార్వత్రికమని, అనివార్యం అని, శాశ్వతం అని ప్రజల్ని ఒప్పించటం ఈ మంద సంస్కృతి లక్ష్యాలు.

సామ్రాజ్యవాదుల మంద సంస్కృతిని ప్రజల నిజమైన సంస్కృతిలో కలిపి గందరగోళంలో పడరాదు. ప్రజల జాతీయ సాంప్రదాయాలతో నిజమైన జీవితానుభవాన్ని, ప్రజల వివిధ సాంస్కృతిక అవసరాలను సంతృప్తిపర్చే ఆకాంక్షలను, పోరాటాలను ప్రతిబింబించేదే ప్రజాకళ, ప్రజా సంస్కృతి. ఈ సంస్కృతి ప్రజల నుండే వస్తుంది. దాన్ని కళాకారుడు మరింత సుసంపన్నంగా మార్చి ప్రజలదగ్గరకే తీసుకుపోతాడు.

సామ్రాజ్యవాద సంస్కృతి సామ్రాజ్య వ్యతిరేక ప్రజా తంత్రసంస్కృతితో నిరంతరం ఘర్షణ పడుతోంది. సామ్రాజ్యవాదం, జాతీయ సాంప్రదాయాలను నీరు గార్చాలని ప్రయత్నిస్తోంది. అంతేగాక వీటిని రాజకీయ రహితంగా మార్చాలని తంటాలు పడుతోంది. తన సొంత సంస్కృతిని ప్రపంచం అంతా అనుసరించాల్సిన సార్వత్రిక సంస్కృతిగా అది ప్రచారం చేస్తుంది. ఇతర ప్రజలపైన దాన్ని రుద్దటానికి ప్రయత్నం చేస్తుంది. వాస్తవిక యెడల హేతురహిత వైఖరి కళలు ప్రచారం చేయాలని అది ఉద్బోధిస్తోంది.

గ్రీసులో వారి ఈ ప్రయత్నం స్పష్టంగా కన్పిస్తోంది. గ్రీసులోని ప్రచురణ సంస్థలు, పత్రికలు, గ్రామఫోను రికార్డుల కంపెనీలు, చలన చిత్రాలు, చౌకబారు పోకెట్ పుస్తకాల వగైరాలన్నీ సామ్రాజ్యవాద సాంస్కృతిక విధానాన్ని అమలు జరుపుతోంది. ఒక పద్ధతి ప్రకారం ప్రజల్లో ముఖ్యంగా యువజనుల్లో ఈ ప్రచారం జరుగుతోంది.

రాక్ మ్యూజిక్ ఇందుకొక సజీవ ఉదాహరణ. గ్రీస్‌కి పశ్చిమ సామ్రాజ్య

వాద దేశాలు దీన్ని ఎగుమతి చేస్తోంది. వారికి అదొక సిద్ధాంత వేదికగా మారింది. దాని సంగీత విలువలతో పాటు (ఆ విలువలు ఏమైనప్పటికీ) అది ఒక సామాజిక విధిని కూడ నిర్వహిస్తోంది. ఆ సంగీతం పుట్టిన దేశానికి సంబంధించిన సామాజిక విధిని గ్రీస్‌లో నిర్వహించడానికి ప్రయత్నిస్తోంది. ఈ సంగీతం ఒక ప్రత్యేక జీవనవిధానాన్ని గ్రీస్ ప్రజలపై రుద్దుతోంది. ముఖ్యంగా మత్తు మందుల వాడకాన్ని ఇది బాగా ప్రోత్సహిస్తోంది. (అయితే మత్తు పదార్థాల వాడకానికి ఇదే ప్రధాన కారణంకాదు.) రాక్ మ్యూజిక్‌ని అనేక బహుళజాతి రికార్డింగ్ కంపెనీలు ప్రచారం చేస్తున్నాయి. ఎవరికీ బాధ్యత వహించ నక్కరలేని 'అఖండ స్వాతంత్ర్యం' తమ కుందనే తప్పుడు అవగాహనని ఇవి యువజనులకు కలిగిస్తున్నాయి.

అమెరికా జీవిత విధానాన్ని ఇతర దేశాల ప్రజలపై రుద్దటానికి సామ్రాజ్య వాదం వినియోగించుకొనే సాధనాల్లో రాక్ మ్యూజిక్ ఒకటి మాత్రమే. అయితే ఇతర దేశాలలో దీనికి లభించినంత సులభంగా గ్రీస్‌లో దీనికి ఆదరణ లభించదు. ఎందుకంటే జానపద సాంప్రదాయం మా దేశంలో చాలా బలంగా ఉంది. అది ప్రజల పోరాటాలతో ఎపుడూ సంబంధం కలిగిఉంది. వారి బాధలతో గాథలతో, ఆశలతో, స్వప్నాలతోఎ పుడూ దానికి సజీవ సంబంధముం ంది. అందుకనే అది తరబడి శతాబ్దాల సజీవంగా ఉండగలిగింది.

గ్రీసు ప్రతి ఏడాదీ 550 విదేశీ చిత్రాలను కొంటుంది. వాటిలో 75 శాతం అమెరికావే. గ్రీకు చిత్ర పరిశ్రమ ఏటా 20 చిత్రాలను నిర్మిస్తుంది.

జాతీయ, ప్రజా సాంప్రదాయాల నుండి ప్రతి కళాకారుడూ తన సృజ నాత్మక సృష్టికి అవసరమైన అంశాలను సంతరించుకోవడం అతని బాధ్యత అని నేను భావిస్తాను. జాతీయ సూత్రాలతో సంబంధమున్నప్పుడు మాత్రమే కళ సార్వత్రిక స్వభావాన్ని సంతరించుకొంటుంది. ఆ రకంగా అది అన్ని దేశాల ప్రజలనూ పలకరించగలుగుతుంది. వారికి తమ సమస్యలు తెలియజేసి, వాటి పరి ష్కారంలో తోడ్పడగలుగుతుంది. మేము నివసిస్తున్న లాంటి పరిస్థితులలోనే బతుకు తున్న వారికి, మాలాగే స్వాతంత్ర్యం కోసం తపిస్తున్న వారికి ప్రజాతంత్ర గ్రీకు కళ అంకితమవుతుంది.

ప్రజల ఆకాంక్షలను నేను ప్రతిబింబిస్తాను. మనిషి మనిషిని దోపిడీ చేసే వ్యవస్థను అంతమొందించడానికి, సామ్రాజ్యవాదం నుండి ప్రతి దేశం విముక్తి సాధించడానికి, భూగోళంలో శాంతిని పరిరక్షించడానికి నా కళను అంకితం చేస్తాను. మనిషి సర్వ కళలకూ కేంద్ర బిందువు కావాలి. నైరూప్య మానవుడు కాదు. నూతన సమాజం కోసం పోరాడుతున్న నిర్దిష్ట మానవుడి గురించి నేను మాట్లాడుతున్నాను. ఆ పోరాటానికి తోడ్పడేదిగా కళ ఉండాలి.

మానవజాతి చాలా క్లిష్టమైన దశను గడుస్తోంది. దీనికి కారణం సామ్రాజ్య వాద దురాక్రమణ విధానమే.

అన్ని విలువల కంటె నేడు మహోన్నత విలువ ప్రపంచ శాంతి. దానిని కాపాడటానికి ప్రపంచ ప్రజలందరితోపాటు కళాకారులు కూడా కృషి చేయాలి. ప్రపంచశాంతి భగ్నమైతే కళలూ ఉండవు కళాకారుడూ ఉండడు. యుద్ధానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా సాగుతున్న ఉద్యమాన్ని ప్రగతిశీల కళాకారు లంతా, తమ కళాసృష్టి ద్వారా బలపరుస్తున్నారు. ఆ రకంగా వారు కూడా బంగారు భవితవ్యానికి బాటలు వేయటంలో తమవంతు పాత్రని నిర్వహిస్తున్నారు.

***

ప్రశ్న : మీరు నిర్మించిన సోషలిస్టు సమాజం మార్క్స్, ఎంగెల్స్‌ల మనసులో వున్నదానికి భిన్నమైనదా ?

సమా : సోషలిస్టు సమాజం ఎలా వుంటుందో మార్క్స్ కాని, ఎంగెల్స్ కాని వివరంగా వర్ణించలేదు.

వారు దాని మౌలిక సూత్రాలను రూపొందించారు.

వారి బోధల్నిబట్టి, క్రింది ప్రధాన లక్షణాలు లేని సోషలిస్టు సమాజం అనూహ్యం.

—ఫ్యాక్టరీలు, బ్యాంకులు, రవాణా, రవాణా, ఖనిజ నిక్షేపాలపై పౌర యాజమాన్యం;

—దోపిడీవర్గ మేదీ లేకపోవడం;

—ఆర్థిక వ్యవస్థ ప్రణాళికాబద్ధ అభివృద్ధి;

—"శక్తినిబట్టి పనీ, పనినిబట్టి ప్రతిఫలం" అన్న సూత్రాన్నిబట్టి పంపిణీ;

ఈ సూత్రాలన్నీ సోవియట్ యూనియన్‌లో మూర్తీభావం పొంది, సుస్థాపితమయ్యాయి.

"నువ్వు అరెస్టయితే, కామ్రేడ్...."

అంటోనియో డయాస్ లారెంకో

పోర్చుగీసు కమ్యూనిస్టు పార్టీ రాజకీయ కమీషన్ సభ్యుడు

ఈ రచయిత పోర్చుగీసు కమ్యూనిస్టుపార్టీకి చెందిన ఇతరసభ్యులు ఫాసిస్ట్ నియంతృత్వం కింద అనుభవించిన బాధలు సాహిత్యంలో సమ్మోహకత్వం గాని వీరగాథలను మరపింప చేస్తాయి. ఈ రచయిత ఫాసిస్టు వ్యతిరేకి. అయిదు దశాబ్దాలుగా కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు. అతడు 17 సం॥ పాటు జైలులో ఉన్నాడు. ఫాసిస్టు జైలునుంచి అత్యంత ధైర్యసాహసాలతో తప్పించుకు పారిపోగలిగాడు. అతనిపేరు అంటోనియోడయాస్ లారెంకో పోర్చుగీసు కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ రాజకీయ కమీషన్ సభ్యుడు. అవంటే పత్రికం సంపాదకుడు. పోర్చుగీసు రిపబ్లిక్ పార్లమెంట్ సభ్యుడు.

వరల్డ్ మార్క్సిస్టు రివ్యూ విజ్ఞప్తిపై అంటోనిమొదయాస్ లారెంకో తన గాథను, తనతోటి కమ్యూనిస్టు సభ్యుల గాథలను వివరించాడు. "ధైర్యసాహసాల గాథలు" అనే శీర్షిక కింద ఇకనించి ఈ పత్రిక నడుపబోయే అంగానికి ఇది ప్రథమ వ్యాసము.

దాదాపు పోర్చుగీసు కమ్యూనిస్టు పార్టీలోని పాత తరం వాళ్ళందరూ ఫాసిస్టు జైళ్ళలో దీర్ఘకాలంపాటు ఉన్నవారే. పోర్చుగీసు కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యులు మొత్తం ఫాసిస్టు జైళ్ళలో గడిపిన కాలాన్ని లెక్కిస్తే అది మూడు వందల సంవత్సరాలు అవుతుంది. పి. ఐ. డి. ఇ (ఇది సాలజార్ ప్రభుత్వ గూఢచారి సంస్థ. హిట్లర్ గెస్టపో అడుగుజాడల్లోనే ఇది నడిచింది. ఏప్రిల్ విప్లవం తర్వాత ఇది రద్దయింది.) మా పార్టీ సభ్యులను, నాయకులను వెంటాడి వేధించటంలో ప్రత్యేకమైన శ్రద్ధ చూపించింది. రహస్య పరిస్థితుల్లో పనిచేసిన మా కార్యకర్తలందరికి తాము అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నామని తెలుసు. కనుక

వారు తమ రహస్య కార్యకలాపాలను అత్యంత బాధ్యతాభావంతో నిర్వహించేవారు. అప్రమత్తతను ఎప్పుడూ విడనాడేవారు కాదు.

ఏమైనప్పటికి మేం ఎన్ని జాగ్రత్తలు తీసుకొన్నప్పటికీ, ఎంత క్రమశిక్షణను పాటించినప్పటికి అప్పుడప్పుడూ వైఫల్యాలు ఎదురవుతూనే ఉండేవి. కనుక జైలులో ఉండటం ఫాసిజానికి వ్యతిరేకంగా నూతన పరిస్థితుల్లో పోరాటం కొనసాగించటంగానే మేం భావించేవాళ్ళం. కమ్యూనిస్టు పోరాట వీరుల ఓర్పుని, బాధల్ని గ్రహించగల శక్తిని జైళ్ళు పరిశీలించేవి. ఈ కాలంలో సరయిన రాజకీయ సిద్ధాంతాల శిక్షణ లేని కామ్రేడ్స్ నిర్మాణ కార్యక్రమంలో పొరపాట్లు చేయటం జరిగేవి. అయితే సాధారణంగా వారంతా పోలీసులకు దొరికినప్పుడు మాత్రం నిక్కచ్చిగా నిలబడ్డారు.

నాకు సంబంధించి చెప్పాలంటే నేను 1949 డిసెంబరులో అరెస్టయాను. అప్పుడు జైలులో 5 ఏళ్ళు గడిపాను. దానిని పునఃపరిశీలన చేసుకొన్నప్పుడు ఒక విషయం స్పష్టం అవుతుంది. నేను అరెస్టవడానికి కారణం పి. ఐ. డి. ఇ మహా సమర్థవంతం అయిన సంస్థ కావటం వల్ల కాదు. మెలకువ లోపించటంవల్ల నా సొంత పొరపాటువల్ల నేను వారికి దొరికిపోయాను. రహస్య కార్యకలాపాలలో ఇటువంటి పొరపాట్లు జరుగుతూనే ఉంటాయి.

జైలులో పడిన తర్వాత పి. ఐ. డి. ఇ నన్ను ఎలా పసికట్టిందో ఊహించడానికి ప్రయత్నం చేశాను. పోలీసుల చేతుల్లో పడిన తర్వాత ఏ కామ్రేడ్ అయినా అదే చేస్తాడనుకొంటున్నాను. తను పట్టు పడటంలో ఎక్కడ పొరపాటు దొర్లిందో ప్రతి ఒక్కరూ ఆలోచిస్తారు దానినుండి తీసుకోవలసిన గుణపాఠాలు ఏమిటి? ఇంకా బయట ఉన్న తోటి కామ్రేడ్స్ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. అనేటటువంటి విషయాలు తెల్సుకోవలసిన అవసరం ఉంది.

తర్వాత నేను బయట ప్రపంచంతో సంబంధాన్ని పెట్టుకోవటానికి ప్రయత్నించాను. అది సులభం ఏమీ కాదు. నేను ఏ పొరపాటువల్ల పట్టుబడ్డానో తెలియచేసి మిగిలిన కామ్రేడ్స్‌ని హెచ్చరించాలి అనుకొన్నాను. అంతేకాక జైలు పరిస్థితుల్ని వివరించాలనుకొన్నాను. మేం అరెస్టయిన పరిస్థితులను గురించి, రహస్య కార్యకలాపాలకు సంబంధించి పోలీసులకు తెలిసిన విషయాలు గురించి మేం అంతా సాధ్యమైనంత తొందరగా పార్టీకి తెలియచేయడానికి ప్రయత్నించాం. దానివల్ల కొన్ని పొరపాట్లు జరక్కుండా కాపాడటం సాధ్యం అయింది.

జైలర్ల అప్రమత్తతని జోకొట్టడానికి మేం అనేక పద్ధతుల్ని అవలంబించేవాళ్ళం. జైల్లో ఉన్న పోర్చుగీస్ కమ్యూనిస్టులకి అనేక ఆసక్తికరమైన సంగతులు తెల్సు. ఉదాహరణకి టూత్‌పేస్టునుండి, కాఫీనుండి, వెలిగించిన అగ్గిపుల్లల నుండి, పైకి కనిపించని ఇంకు తయారుచేశాం. దానితో మేము గుడ్డలపైన రాసే

వాళ్ళం. పైజామా అంచుల్లో సందేశం ఉన్న గుడ్డపేలిక నొకదాన్ని కలిపి నేసు ఒకసారి కుట్టాను.

మా జైలర్లు మా పైన ఎపుడూ నిఘా వేసి ఉంచటంవల్ల మా పని చాల కష్టతరం అయింది. నా కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించటం చాల కష్టం అయింది. కనుక మేము అనేక రకాలైన, చిత్రమైన పద్ధతులు ఉపయోగించాల్సి వచ్చింది. ఒకరోజున మా తమ్ముడు జైలుకొచ్చి నాకేమైనా కావాలా? అని అడిగాడు. అంటే నేనిలా అన్నాను. "నా పైజామాలు మరీ పొట్టి అయిపోవటం వల్ల వాటిని చూసి వార్డెన్‌లు నవ్వుతున్నారు. అమ్మకి వాటిని పొడుగు చేయమని చెప్పు." దీన్ని అర్థం చేసుకొన్న మావాళ్ళు ఆ పైజామా అంచుల్ని ఊడదీసి నేనిచ్చిన సందేశాన్ని పార్టీకి అందచేయగలిగారు.

మేం యింకా యితర రకాల పద్ధతుల్ని కూడ ఉపయోగించేవాళ్ళం. అయితే అపుడే వాటన్నింటిని వెల్లడించటం యిక్కడ సాధ్యంకాదు.

అయితే మేం ఎన్ని యిబ్బందులు ఎదుర్కొన్నప్పటికి జైలులో ఎప్పటి కపుడూ పార్టీ విధానాలను, జాతీయ, అంతర్జాతీయ విధానాలను తెల్సుకొంటూండే వాళ్ళం. జైలులో మాకు పార్టీ నిర్మాణం జైలులో మేము మా నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకొనేవాళ్ళం. ఆయా జైళ్ళ నిబంధనలకి అనుగుణంగా మేము మా పద్ధతుల్ని మార్చుకొనే వాళ్ళం. అవకాశం దొరికినచోట్ల ఉన్న చిన్న సమావేశాలు జరుపుకొనేవాళ్ళం. తీవ్రమైన రాజకీయ సమస్యలు చర్చించేవాళ్ళం. రాజకీయ తరగతులను నిర్వహించే వాళ్ళం.

మా అవంతి పత్రిక నిరంతరాయంగా జైలులో ఉన్న కామ్రేడ్స్‌కి అందేలా చూసేవాళ్ళం. సాధారణంగా మాకోసం మమ్మల్ని చూట్టానికి వచ్చేవాళ్ళు అవంతిని తెచ్చేవారు. జైలులో వున్నకామ్రేడ్స్‌కోసం ప్రత్యేకంగా కొన్ని పత్రికలని అతి సున్నితం అయిన సన్నటి పేపర్‌మీద ప్రచురించేవాళ్ళం. ఆ రకంగా దాన్ని ఓ చుటలోనో, సబ్బు ముక్కలోనో ఇతర వస్తువులోనో దాయటానికి వీలయ్యేది. దానికి ఎంతో నేర్పు కావాలి. ఎందుకంటే వార్డెన్‌లు ప్రతి పార్శిల్‌ను జాగ్రత్తగా పరిశీలించేవారు. ఏమైనప్పటికి మేం పార్టీతో సంబంధాల్ని అన్ని వేళల్లోనూ కొన సాగించాం.

జైళ్ళలో ఉన్న పార్టీ సంస్థలు తమ సొంత సమాచార పత్రికని సృష్టించేవి. వీటిలో "సాలిడార్ దేద్" "దోలిటిమ్ ప్రిజనల్"అనే పత్రికలు ప్రధానమైనవి. ఈ పత్రికలు అతి చిన్న అక్షరాలతో రాయబడ్డాయి. వీటిల్లో బొమ్మలు కూడ ఉండేవి. ఇది కమ్యూనిస్టుల అజేయమైన ఆత్మశక్తికి నిదర్శనం. ఈ పత్రికలు ఒక జైలు గదినుండి మరొక జైలు గదికి జాగ్రత్తగా అందించబడేవి. పత్రికని పంపిణీ చేయటంలో మేము మా పద్ధతుల్ని ఎప్పటికపుడు ఉదాహరణకి, జైలు గదిలో గోడకి ఓ చిన్న కన్నంపెట్టి దాన్లొంచి పంపించేవారు.

మమ్మల్ని 24 గంటలూ కాపలా కాయటంవల్ల మా కార్యకలాపాల్ని ఎంతో రహస్యంగా, మెలకువతో నిర్వహించాల్సి వచ్చేది. అపుడపుడూ వార్డెన్స్ మాగదుల్లోకి వచ్చి గదంతా వెతికేవారు. కాగితాలు కన్పిస్తే చింపేసేవారు. అనుమానం వస్తే చాపన్నికూడ చింపేవారు. దిల్లల్ని కుర్చీలని కూడ సోదా చేసేవారు. దుప్పట్లు కూడ వదిలిపెట్టేవారుకాదు.

ఒక్కోసారి దమనకాండ మహా పాశవికంగా ఉండేది. ఈ సమయాల్లో ఖైదీలను నిరంతరాయంగా రక్షించేవారు. వారిని చూడటానికి ఎవర్నీ అనుమతించేవారు కాదు. వారిని వ్యాయామం చేయనిచ్చేవారు కాదు. ఒంటరిగదుల్లో బంధించేవారు. కేవలం రొట్టె, నీళ్ళు మాత్రమే ఆహారంగా యిచ్చేవారు. ఇది రోజులతరబడి అమలు జరిగేది. ఒక్కోసారి సంవత్సరాల తరబడి అమలు జరిగేది. ఏమయినప్పటికీ మేము లొంగిపోలేదు. మెరుగయిన పరిస్థితుల కోసం పోరాడుతూనే ఉండేవాళ్ళం. అనేకసార్లు నిరాహారదీక్ష చేశాం. సమావేశాలు జరిపాం. ఫిర్యాదులు చేశాం. అప్పుడప్పుడూ మేము కొన్ని విజయాలను సాధించాం. పుస్తకాలు చదువుకోడానికి అనుమతి సంపాదించాం. ఒంటరిగదుల్లో ఉంచాలనే నిర్ణయాన్ని జైలు అధికార్లు మార్చుకొనేలా చేయగలిగాం. ప్రతిరోజూ కొంతసేపు మేమంతా కలుసుకొనే హక్కు సంపాదించాం.

జైలులో ఉన్నప్పుడు తోటి కామ్రేడ్స్‌ని ఎడ్యుకేట్ చెయ్యటానికి మేము ప్రయత్నించాం. రహస్యంగా రాజకీయ తరగతులు నిర్వహించేవాళ్ళం. చర్చనీయాంశాలను ముందే తయారుచేసేవాళ్ళం. చాలామంది కామ్రేడ్స్, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చిన కామ్రేడ్స్ చదవటం, రాయటం జైలులోనే నేర్చుకొన్న వాళ్ళున్నారు.

రాజకీయ ఖైదీల్లో రెండు రకాల వారున్నారు. ఒక రకం కామ్రేడ్స్ పరిస్థితుల కనుగుణంగా వెంటనే ప్రతిస్పందించేవారు. మరికొంతమంది ఫాసిస్టు చిత్రహింసలకు తట్టుకోలేకపోయారు. వారిలో కొంతమంది లొంగిపోయారు. మరి కొంతమంది ద్రోహులుగా మారారు. అయితే వీరంతా ఒకే రకంగా ప్రవర్తించలేదు. బలహీనత కనిపించిన కామ్రేడ్స్‌ని మళ్ళీ ధైర్యం చెప్పి నిలబెట్టడానికి ప్రయత్నించాం. ఇక ద్రోహులకు సంబంధించి (వారు చాల తక్కువమంది మాత్రమే) వారిని పార్టీ నుంచి వెంటనే తొలగించాం.

ఖైదీల్లో కూడ పార్టీ రచన ప్రచారాన్ని ప్రారంభించింది. శారీరక, మానసిక చిత్రహింసలను తట్టుకునేలా వారికి తర్ఫీదునిచ్చారు. మేము జైలులోనే అనేక కరపత్రాలను పంచిపెట్టాం. "నువ్వు అరెస్టయితే కామ్రేడ్ ...."అనే చిరు పుస్తకం 1947 సం॥లో ప్రచురించబడింది. దాన్ని జైల్లో అందరికీ పంచిపెట్టాం. పోలీసుల నెలా ప్రతిఘటించాలో, ఇంటరాగేషన్‌లో ఎలా వ్యవహరించాలో ఆ పుస్తకం

వివరిస్తుంది. పి.ఐ.డి.ఇ.కి దొరికిపోయిన కామ్రేడ్స్ తర్వాతి కాలంలో ఆ పుస్తకం తమకు ఎంతో మేలు చేసిందని పేర్కొన్నారు.

పార్టీ వ్యూహం. ఎత్తుగడలపై జైలులో ఉన్న కామ్రేడ్స్ చర్చించేవారు. ఫాసిస్టు ట్రేడ్ యూనియన్లలో ఎలా పనిచేయాలి అనే అంశాన్ని చర్చించేవారు. కమ్యూనిస్టుపార్టీ, ఇతర ప్రతిపక్షాలకు ఉండాల్సిన సంబంధాలను కూడ వారు చర్చించేవారు. ఇవి ఒక్కసారి వివాదాలుగా కూడ మారేవి. అప్పుడప్పుడు ఒంటెత్తు పోకడలు పొడసూపేవి.

అయితే జైళ్ళలో ఉన్న కామ్రేడ్స్‌ను ఒంటెత్తువాదం ఆవహించిందని చెప్పడానికి ఏమాత్రం వీలులేదు. అయితే శత్రువుతో తక్షణమే పోరాటానికి దిగాలని కామ్రేడ్స్ కొంతమంది కొన్ని సందర్భాలలో వాదించిన వారున్నారు. అయితే ఈ ఎత్తుగడలను అనుసరించడం ఆత్మహత్యా సదృశకరం అని వేరే చెప్పనక్కరలేదు. ఈ వైఖరి ఎప్పుడూ మంచి ఫలితాలనివ్వలేదు. ఇటువంటివే ఇతర పొరపాటు ధోరణులు అప్పుడప్పుడు తలెత్తిన మాట నిజమే. టెర్రాఫాల్ నిర్బంధ శిబిరం*లో ఒక మితవాద ధోరణి కామ్రేడ్స్ నావహించింది. వారు 'పరివర్తనా విధానం' అనబడేదాన్ని ప్రచారం చేశారు. ఒక పక్క ఒంటెత్తువాదాన్ని విడనాడాలని చెపుతూనే రెండో వైపున మితవాదులతో రాజీపడే ధోరణిఇది. అయితే వారిలో అనేకమంది కామ్రేడ్స్ ఆ పొరపాటు ధోరణులను వదిలించుకొని మళ్ళీ సరయిన మార్గానికి వచ్చారు.

ప్రాధాన్యత కలిగిన మరో అంశాన్ని నేను ఇక్కడ పేర్కొంటాను. అది జైలునుంచి తప్పించుకోవడం అనే విషయం. పోర్చుగీసు కమ్యూనిస్టులు అనేకమంది కాక్సియాస్, పెనిచే మొదలైన ఫాసిస్టు శిబిరాల నుండి వ్యక్తిగతంగా కాని, సమిష్టిగాగాని తప్పించుకోవటంలో సఫలీకృతు లయ్యారు. అయితే సాహసతో కూడిన అనేక పథకాలు విఫలం అయ్యాయికూడ. ఉదాహరణకి నేను ఐదుసార్లు తప్పించుకోవడానికి ప్రయత్నించాను. కాని ఒక్కసారే సాధ్యం అయింది. తప్పించుకోవటంలో ఉన్న ఇబ్బందుల గురించీ, దాన్లో ఇమిడి ఉన్న ప్రమాదాల గురించీ నొక్కి చెప్పడానికే ఈ ఉదాహరణ చెప్తున్నాను. మా కామ్రేడ్స్ జైలు నుంచి తప్పించుకుపోయిన ప్రతి సందర్భం మాకిది రాజకీయంగాను, నైతికంగానూ విజయంగా భావించే వాళ్ళం.

సాధారణంగా జైలు నుండి తప్పించుకు పోవడానికి చాల జాగ్రత్తగా ఆలోచించిన పథకం కావాలి. దానిని సక్రమంగా నిర్వహించడానికి ఎంతో శారీరక మాన

* ఈ నిర్బంధ శిబిరంలోనే పోర్చుగీసు కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బెంటోగన్ కాన్వెస్ 1929 సం॥నుండి 1942 సం॥ వరకు ఉన్నారు. ఆయన 1942 సం॥లో అదే శిబిరంలో చనిపోయారు.

సిక కృషి అవసరం. మాపైన ఎప్పుడూ నిఘా ఉండటం వల్ల మేము అసాధారణ కంగా జాగ్రత్తలు తీసుకోవాలి.

నేను మొట్టమొదట పట్టుబడగానే అధికారులు నన్ను పెనిచే జైలుకి పంపించారు. అది లిస్బన్ (పోర్చుగీసు ముఖ్యపట్టణం)కు వంద కిలో మీటర్ల దూరంలో ఉంది. నన్ను ముందు సమిష్టి గదిలో ఉంచారు. ఆ గదిలో ఇరవై మంది కామ్రేడ్స్ ఉండేవారు. ఆ గదినిండా బూజు ఉండేది. ఇరవైనాలుగ్గంటలూ పెద్ద పెద్ద బల్బులతో గది వెలుగుతూండేది. ఎనిమిది నెలలపాటు మేమంతా కలిసి తప్పించుకు పోవడానికి పథకాలు వేశాం. జైలు గది నుండి బయట ప్రహరీగోడ వరకూ మేమొక కందకం తవ్వాం. దాదాపు పని పూర్తయిపోయింది. మరికొన్ని రాళ్ళు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ లోగా కాపలావాళ్ళు మా కందకాన్ని పసి కట్టారు. మమ్మల్నందర్నీ మరో చోటికి బదిలీ చేశారు.

చాలకాలం గడిచింది. తప్పించుకుపోవాలన్న భావాన్ని నేను విడిచి పెట్ట లేదు. నన్ను ఒంటరి గదిలో ఉంచినపుడు కూడ పారిపోవటానికి ప్రయత్నించాను. నా బట్టల మడతలతో సహా అన్ని ప్రదేశాలను వార్డెన్‌లు ఎప్పటికప్పుడు సోదా చేస్తుండేవారు. ఒక స్పూన్‌ని బ్లేడుగా మార్చాను. ఒక చిన్న వైరు సంపాదించాను. ప్రతీ రాత్రి ఈ సాధనాలతో నేను నా గది తలుపుకి కన్నం చేయడానికి ప్రయ త్నించాను. కన్నం చేయటం పూర్తి కాకముందే ఒంటరి గదిలో ఉంచే నా శిక్షా కాలం పూర్తయింది. జైలు అధికారులు నన్ను మళ్ళీ సమిష్టిగదిలోకి తెచ్చారు. ఆ ఒంటరిగదిని విడిచిపెట్టేముందు ఆ తలుపు కన్నాన్ని వార్డెన్ కంట బడకుండా జాగ్రత్తపడ్డాను.

సమిష్టి గదిలోకి రాగానే జైలులో ఉన్న పార్టీ నాయకత్వానికి నేను ఈ సంగతిని వివరించాను. అపుడు సమిష్టిగదిలో మేం ముగ్గురం కామ్రేడ్స్ మాత్రమే ఉన్నాం. అందులో ఒకరికి రాత్రిపూట కళ్ళు సరిగా కన్పించవు. రెండవ వ్యక్తికి ఈదటంరాదు. కనుక నేనే మరోసారి ప్రయత్నించాలని పార్టీ నాయకత్వం నిర్ణ యించింది.

ఇరవై రోజుల తర్వాత ఒంటరి గదిలోకి వెళ్ళే 'హక్కు' ని మళ్ళీ నేను సంపాదించుకున్నాను. అదృష్టవశాత్తు నన్ను నా పాత గదిలోనే ఉంచారు. మేం చెయ్యాల్సిందల్లా ఒక అమావాస్య రాత్రి వరకూ వేచి ఉండటమే.

అది తొందర్లోనే వచ్చింది. 1954 డిశంబరు నెల అట్లాంటిక్ సముద్రంలో తుఫాన్ చెలరేగుతోంది. అలలు పెద్ద ఎత్తున లేచి పడుతున్నాయ్. నేనున్న గది గోడలు తాకుతున్నాయ్. నేను ఓ నిర్ణయం తీసుకొన్నాను. నా బట్టల్ని చుట్టాను. నా తివాచీని చించి ఒక తాడుగా తయారు చేశాను. మిగతా దంతా క్షణంలో జరిగి పోయింది. చిన్న తోపు తొయ్యంగానే తలుపులో కన్నం ఏర్పడింది. అందులోంచి నేను దూరాను. నా తాడు సాయంతో నేను మెల్లగా సముద్రంలోకి దిగాను. అయితే

ఆ తాడు పొడవు సరిపోలేదు. నాకు ఆలోచించడానికి సమయంలేదు. తాడును వది లేసి మంచులా చల్లగా ఉన్న నీళ్ళలోకి దూకాను. నాకు దూకటంలో దెబ్బ తగిలింది. అయినా లెక్క చేయకుండా ఒడ్డుకి చేరుకోగలిగాను.

నా పరిస్థితి చాల క్లిష్టంగా ఉంది. అది డిసెంబర్ నెల చలి. నేను తడిసి ముద్దయి ఉన్నాను. నా బట్టలు నిండా మంచు ముద్దలు ఉన్నాయి. నా శక్తంతా ఉడిగి పోయింది. శరీరంలో చాల భాగాలనుండి రక్తం కారుతోంది. నాకు మరో గంట న్నర మాత్రమే టైమ్ ఉంది. ఈ లోగా నాలుగు కిలో మీటర్ల దూరం పోగలిగితే పెనిచే నుంచి తప్పించుకోవచ్చు.

నేను దోవ వెతుక్కుంటున్న సమయంలోనే చేపలవాళ్ళకి సంబంధించిన లారీ ఒకటి వచ్చింది. రాత్రంతా చేపలు పట్టిన వాళ్ళని తీసుకుపోనడానికి అది వచ్చింది. ఒక మనిషికి ఖాళీ ఉందా అని నేనడిగాను. ఖాళీలేదు పొమ్మని సమా ధానం వచ్చింది. అయినా నేను వినకుండా లారీ ఎక్కేశాను. చేపలవాళ్ళంతా నా దగ్గరికి వచ్చి నన్నునెట్టటం ప్రారంభించారు. కాస్త ముందుకి పోతే అక్కడ పోలీస్ అధికారులు పాస్ అడుగుతారు. అని వాళ్ళు నన్ను హెచ్చరించారు. ఈ మనుషులు నన్ను గూఢచారి ఖాకి పట్టిస్తారని నాకర్థమయింది. బూట్లులేని కాళ్ళతో తడిసి ముద్దయిన శరీరంతో, గడ్డంతో, రక్తపు మరకలతో ఉన్న నేను ఎవరికైనా అను మానం కల్గించక తప్పదు. అయితే నేను ఈ జూదంలో నా సర్వస్వాన్ని ఒడ్డ టానికే నిర్ణయించుకొన్నాను. వాళ్ళతో నేనిలా అన్నాను, "మీరు నన్ను పోలీసులకి అప్పచెప్పవద్దు. నేను పెనిచే కోటనుండి ఇప్పుడే తప్పించుకొన్నాను. పోర్చుగీసు కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యుణ్ణి నేను" ఈ మాటలు విన్నాక లారీలో ఉన్న మనుషులు తమ మనసు మార్చుకొన్నారు. వాళ్ళు నన్ను జాగ్రత్తగా దాచారు. పోలీసులు కాగితాలను సోదాచేసి లారీని వదిలేశారు.

నేను తప్పించుకుపోయిన మరో ఎనిమిదేళ్ళకి మరోసారి పోలీసులు నన్ను అరెస్టు చేశారు. డిటెన్షన్‌లో ఎలా పోరాడాలో నాకు అనుభవం లేదు. వార్డెన్‌లు వారు పుస్తకాల్ని, నోట్సుని తీసేసుకొన్నారు. ఈసారి నేను ఎనిమిదేళ్ళలో రాసిన ప్రధాన అంశాలన్నింటిని నోట్సు తీసుకోగలిగాను.

ఈ అంశాలను నేను జ్ఞాపకం ఉంచుకోవడానికి కారణం ఉంది. జైలులో పార్టీ నాయకత్వం ఆ నోట్సుకి ప్రాధాన్యత ఉందని భావించింది. మేం జైలునుంచి పంపించిన సందేశాలన్నింటి నుండి సాధారణ అంశాలను పరిగ్రహించటం వల్ల పార్టీ పనిని మెరుగుపర్చొచ్చని నాయకత్వం భావించింది. చేయాల్సినపనులు చెయ్యకూడని పనుల గురించి నేను నోట్సు తీసుకొన్నాను. పొరపాటు ధోరణులతో పాటు ఆసక్తి కరమయిన భావాల్ని గురించి నేను పేర్కొన్నాను. సమ్మె కమిటీలు, కార్మికుల కమీషన్‌లు, ట్రేడ్ యూనియన్ ఉద్యమం వగైరా సంస్థలు నూతన సృజనశీల పద్ధతుల్ని ఉపయోగించాలి. చట్టబద్ధ పరిస్థితుల్లో కొనసాగించగల పోరాటాన్ని

రహస్య పోరాటంలో చక్కగా మేళవించగలిగి ఉండాలి. పోలీసులకు వ్యతిరేకంగా తమ ఉద్యమంలోని ఏజంట్లకి వ్యతిరేకంగా నాయకత్వం ఎంతో జాగ్రత్త తీసుకోవాలి. ఇవాళ పోర్చుగీసు కమ్యూనిస్టుపార్టీ పని పరిస్థితులు మారిపోయాయి. అయినా గత అనుభవం అనేక విషయాల్లో ఉపయోగకరంగా ఉంటుంది.

పన్నెండేళ్ళ జైలు జీవితం తర్వాత ఏప్రిల్ విప్లవంవల్ల నేను విముక్తుడయ్యాను. విడుదలకి ముందు రోజుల్ని నేనెన్నటికి మర్చిపోలేను. ఏప్రిల్ 25కి చాలముందుగానే ఫాసిజానికి రోజులు దగ్గరపడ్డాయనే సంగతిని జైలులో ఉన్న మేమంతా గ్రహించాం. ప్రజలు నియంతృత్వాన్ని సహించడానికి సిద్ధంగాలేరనే సంగతి స్పష్టమయింది.

అప్పట్లో నేను కాక్సియస్ జైలు ఆస్పత్రిలో ఉన్నాను. ఆస్పత్రిలో నేను పారిపోవటానికి పథకం సిద్ధం చేసుకొంటున్నాను. ఈలోగా రానే వచ్చింది. ఏప్రిల్ 25. ఓ సైనికుడు వచ్చి ఇలా అన్నాడు. "అంతా అయిపోయింది. పేల్చి పారేశారు. సైనికులు అధికారాన్ని చేజిక్కించుకొన్నారు." ఒక రేడియోని, టీవీని తీసుకురమ్మని మేం డిమాండ్ చేశాం. వెంటనే జైలు అధికారులు మా డిమాండుని మన్నించక తప్పలేదు. రాజకీయ ఖైదీ లందరూ విడుదల అవుతారని వారి కర్థమయింది.

అయితే ఏప్రిల్ 27 వరకూ మమ్మల్ని విడుదలచేయలేదు. మమ్మల్ని ముగ్గురు కామ్రేడ్స్‌ని విడుదల చేశారు. అతి దీర్ఘకాలంపాటు జైలులోఉన్నవారిలో నేనొకణ్ణి. మేం జైలు గేట్ల నుండి బయటికి రాగానే వేలాదిమంది ప్రజలు మా విమోచనకు స్వాగతం చెప్తుతూ హర్షధ్వానాలు చేశారు. దానికోసమే బతకొచ్చు, దానికోసమే పోరాడొచ్చు. దాని కోసమే ప్రాణా లర్పించవచ్చు.

***

విముక్తి పోరాటాల మధ్య

మోసెస్ మాభిదా

దక్షిణాఫ్రికా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి

దక్షిణాఫ్రికా వలస పీడన ఏదో ఒక అనుకోని సంఘటనవల్ల ప్రారంభం అయినట్లుగా పైపైన పరిశీలించే వారికి అన్పించ వచ్చును. డచ్ ఈస్టిండియా కంపెనీలో దొంగతనం చేసిన ఒక వ్యక్తి గుడ్‌హోప్ అగ్రంవద్దకి తన దళంతో చేరుకొన్నట్లుగ కథ ఉంది. ఆ దళం గుడ్‌హోప్ అగ్రంవద్ద ఉన్నకాలంలో స్థానిక ప్రజలతో సంబంధాలు ఏర్పరచుకొన్నారు. ఆ ప్రాంతంలో పశుసంపద పుష్కలంగా ఉందని వారు గమనించారు. అక్కడ్నించి పశువులను, ఆఫ్రికా ప్రజలను స్వాధీనం చేసుకోవటం ప్రారంభించారు. ఆఫ్రికా వలసగా మారడానికి ఇది ప్రారంభం అని చెప్పాలి. నిజానికి ఈ సంఘటన జరగకపోతే మరో సంఘటన ద్వారా అయినా ఆఫ్రికాఖండం వలసవాద సంకెళ్ళలో చిక్కుకోవడానికి కావలసిన అన్ని పరిస్థితులు ముందే ఉన్నాయి.

ఇంగ్లాండ్, ఫ్రాన్స్, పోర్చుగల్, హాలెండ్ లాంటి యూరప్‌దేశాలు ఆఫ్రికా ఖండాన్ని తమ వలస ప్రాంతంగా మార్చుకోవటం ప్రారంభం అయింది. ఆఫ్రికా ఖండంలో యూరప్ వలసవాదానికి బలికాని ప్రాంతంఅంటూ ఏదీలేదు. అయితే దక్షిణాఫ్రికా అనుభవించినంత సుదీర్ఘంగా వలసవాద పెత్తనాన్ని మరే దేశం అనుభవించలేదు.

వలసవాద శక్తులు రాను రాను తన అధికారాన్ని దోపిడీని పెంచుతున్నారు. ఖనిజసంపద బయట పడినపుడు, వజ్రాలు, బంగారం కనుగొనబడినపుడు, వాటిని వెలికితీయటానికి వలసవాదులకు శ్రమశక్తి అవసరం అయింది. గని పరిశ్రమ ఇతర అనుబంధ పరిశ్రమలు తలెత్తడంతో కార్మికవర్గం కూడ తలెత్తింది.

దక్షిణాఫ్రికా కార్మికవర్గం పొందిన స్థానం దక్షిణాఫ్రికా పెట్టుబడిదారీ అభివృద్ధిపైన ఆధారపడి ఉంది. గత శతాబ్దం చివర్లో యూరప్ వాసులను ముఖ్యంగా బ్రిటన్ వాసులను దక్షిణాఫ్రిగా బంగారం అనే జబ్బు పట్టుకొంది. కొంతమంది.

కార్మికులు బ్రిటన్‌నుండి తీసుకొని రాబడ్డారు. వారు తమతోపాటు ట్రేడ్‌యూని యన్ భావాన్ని పోషలిస్టు భావాలను కూడ తీసుకొచ్చారు. అయితే వారు తమ జాతీయ దురభిమానాలకు కూడా తీసుకొచ్చారు. కార్మికవర్గం తలెత్తిన నాటినుండి అనేక రకాల వైరుధ్యాలు కూడ కలుగుతున్నాయి. ఆ వైరుధ్యాలు ఈనాటికి స్పష్టంగా కన్పిస్తాయి. తెల్ల జాతి కార్మికులకు, నల్ల జాతి కార్మికులకు మధ్య వర్గ సంఘీ భావం ఏర్పడకుండా ఈ వైరుధ్యాలు అడ్డుకొంటున్నాయి.

దక్షిణాఫ్రికాలో ఎవరి స్థానం ఏమిటి ?

దక్షిణాఫ్రికా సమాజాన్ని ఒక పిరమిడ్‌తో పోల్చవచ్చు. పిరమిడ్ అగ్ర భాగాన తెల్లజాతి ప్రజలున్నారు. తర్వాత రంగుజాతి ప్రజలు, ఇండియన్‌లు ఉన్నారు. అట్టడుగున ఆఫ్రికా ప్రజలున్నారు.

కార్మిక వర్గానికి కూడ ఇదే వర్తిస్తుంది. కార్మికవర్గంలో పైస్థాయిలో ఉన్నది తెల్లజాతి కార్మికులే. 1924 సం॥లో ఏర్పడిన చట్టంప్రకారం తెల్ల జాతి కార్మికుల ట్రేడ్‌యూనియన్‌లకు గుర్తింపుంది. నిపుణత అవసరం అయిన ఉద్యోగాలన్నీ తెల్ల జాతి వారికే పరిమితం. 1930 దశకంలో సంక్షోభసమయాల్లో నల్ల జాతి కార్మికులను బయటికి తోసేసి తెల్ల జాతి కార్మికులకు ఉద్యోగాలిప్పా బడ్డాయి. తెల్లజాతి కార్మికులు కూడ తమ యజమానులతోపాటు పట్నాల్లో నివసించే వారు. తమ యజమానుల్లాగానే ఇళ్ళల్లో అనేకమంది నౌకర్లను పెట్టుకొనే వారు.

సమ్మెలు జరిగినపుడు అత్యధిక సందర్భాలలో తెల్లజాతి కార్మికులు పోలీసు లతో కలిసి ఆఫ్రికా కార్మికులను వ్యతిరేకించేవారు. ఒక తిరుగుబాటు జరిగినపుడు లేదా స్వేచ్ఛకోసం పోరాటం జరిగినపుడు గృహవసతి కోసమో లేక మెరుగైన జీవన పరిస్థితుల కోసమో తెల్లజాతి కార్మికులు నల్ల జాతి కార్మికులకి వ్యతిరే కంగా సాయుధ దళాలుగా ఏర్పడేవారు జాతివిమోచన పోరాటం విషయంలో చూస్తే తెల్లజాతి కార్మికులు జాత్యహంకార దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా ఉన్నారు. నిజానికి వారు కార్మికులే అయినప్పటికీ, కార్మిక వర్గానికి పూర్తిగా ద్రోహం చేశారు. పని రీత్యా వారు కార్మికులైనప్పటికీ, వారి ఆలోచనల రీత్యా, సామాజిక కార్యకలాపాలరీత్యా వారు యజమానుల పక్షమే. అయినప్పటికీ స్వతంత్ర దక్షిణాఫ్రికాలో జాత్యాహంకారంలేని ప్రభుత్వ పాలనలో తెల్లజాతి కార్మికులు వారి మౌలిక. సామాజిక పరివర్తనల కోసం చేసుకుంటు దోహదాన్ని చేయడానికి అవకాశం ఉంటుంది.

కానీ యివాల్టి పరిస్థితుల్ని పరిశీలించినపుడు నల్లజాతి కార్మిక వర్గం "తెల్ల కార్మికులకంటే భిన్నమయిందని చెప్పాల్సిన అవసరం ఉంది. యిక రంగుజాతి

కార్మికులను. ఇండియన్ కార్మికులను పరిశీలించిచూస్తే జాత్యహంకార ప్రభుత్వం నుండి వారికి కొన్నిపరిమితం ఐన రాయితీలు ముడుతున్నాయనేది అర్థం అవుతోంది. వీరికి ట్రేడ్ యూనియన్‌లు ఏర్పాటు చేసుకునే హక్కువుంది. అయితే వీరి సంఘాలలో తెల్లజాతి కార్మికులు చేరితే ఆ సంఘాలకి వీరే నాయకులవుతారు. అంతే గాని తెల్లజాతి కార్మికులకు రంగుజాతి ప్రజలు ఇండియన్‌లు నాయకత్వం వహించటం అనే సమస్య తలెత్తదు.

చివరి తరగతికి చెందిన ఆఫ్రికా కార్మికుల్లో అనేక బృందాలున్నాయి.

పట్టణ కార్మికులు :

వీరు శాశ్వత వేతన కార్మికులు. పారిశ్రామిక కార్మిక వర్గంలో అత్యధికులు యీ తరగతి కిందికి వస్తారు. వీరు చిన్నచిన్న పట్టణాల్లోనూ, పెద్ద పట్టణాలలోనూ మురికి కొంపల్లోను బతుకుతుంటారు. వారికీ మిగిలిన ఆఫ్రికా ప్రజలకు తేడా యేమీలేదు. రాజకీయ అణచివేత రీత్యా ఆర్థిక దోపిడీ రీత్యా వారికి మిగిలిన బృందాలకి తేడా యేంలేదు.

వలస కార్మికులు :

గని పరిశ్రమ, భారీ పరిశ్రమ మొదలైన వాటిలో అత్యధికులు యితర ప్రాంతాలనుండి వలస వచ్చిన కార్మికులే. వారికి పనిభారం అపారంగా ఉంటుంది పనిభద్రత యేమాత్రం వుండదు. నిజానికి వలస కార్మికులు ఒక వ్యాపార వస్తువుగా మారారు. లకడిని ఎప్పుడైనా పన్లో పెట్టుకోవచ్చు. ఎప్పుడైనా తొలగించవచ్చు. వారు లేబర్ కాంట్రాక్టు ఉన్నంతకాలం మాత్రమే పట్నాల్లో బతుకుతారు. తర్వాత వాళ్ళకి పట్నాల్లో ఉండే హక్కులేదు. పట్నంలో ఉన్నంతకాలం వారు తమ కుటుంబాలకి దూరంగా ఉంటారు.

వ్యవసాయ కార్మికులు :

దక్షిణాఫ్రికాలో మొత్తం సారవంతం అయిన భూములన్నింటిని ఆఫ్రికా ప్రజలనుండి వలస వాదులు ఊడలాక్కున్నారు. కొంతమంది దక్షిణాఫ్రికా పౌరులు తమ పొలాల్లో తామే కౌలుదార్లుగా పని చేస్తున్నారు. మొత్తం ఆ పొలాల్లో కుటుంబ సభ్యులంతా పని చేస్తారు. వారి వారి రేట్లు చాలా తక్కువ. బాల కార్మికులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు.

ఇంటి నౌకర్లు :

దాదాపు తెల్లజాతి ప్రజల ఇళ్ళన్నింటిలోను నౌకర్లుంటారు వీరికి తమ శ్రమశక్తిని అమ్ముకోవటం తప్ప మరేరకమైన హక్కులూ ఉండవు. వారి జీవన

పరిస్థితులు భయంకరంగా ఉన్నాయని చెప్పవచ్చు. వారికి గరిష్ఠ పనిగంటలు అనేవి ఏమీలేదు. యజమాని ఎంతసేపు పనిచేయమంటే అంతసేపు పని చేయటమే. యిళ్ళ ఆవరణలో మాత్రమే వారు పడుకోవాలి. వారి కుటుంబ సభ్యులతో తప్ప మరెవరితోనూ వారికి సంబంధం వుండకూడదు. వారి జీతం నెలకు సుమారు 7 రాండ్లు వుంది. (ఒక రాండ్ విలువ సుమారు 8 రూ॥లు)

ఆ రకంగా ఆఫ్రికా కార్మికుల పరిస్థితి చాలా దుర్భరంగా మారింది. ఆఫ్రికా కార్మికుడు తన కిష్టం వచ్చిన చోట బ్రతకటానికి వీలులేదు. పట్నాల్లోనూ, గ్రామాల్లోనూ కూడా కొన్ని నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే అతను నివసించగలడు. అతని యింటికి విద్యుచ్ఛక్తి వుండదు. తన బిడ్డలకు సక్రమమైన చదువు ఉండదు. ఆఫ్రికా కార్మికులకి ఓటు హక్కు ఉండదు. తెల్లజాతి వలసవాదుల దృష్టిలో అతడు మూగవాడవ్వట మంచిది. ఏ విధమైన నిరసన తెలియచేయ కూడదు. అతను ఏ స్థానంలోవుంటే అదేస్థానంలో ఎల్లకాలం కొనసాగాలి. అతని పిల్లలకి ఉన్నత విద్య కావాలని అతను ఆశించకూడదు. తను పుట్టిన భూమిలో అతడు భూమి లేనివాడు. అత్యంత పాశవికమైన దోపిడీకి గురవుతున్నవాడు. ఆఫ్రికా వాసి తన పుట్టిన రోజును నిందించుకోవలసిన పరిస్థితిలోనే ఉంటాడు.

పీడిత ప్రజల పోరాట పటిమ పటిష్టమవుతోంది :

దక్షిణాఫ్రికాలో జాతి విమోచనోద్యమ నిర్మాతలు ప్రారంభంలో కొన్ని సంఘాలు నిర్మించడానికి ప్రయత్నం చేశారు. దక్షిణాఫ్రికా పాలకులు కొన్ని పొరపాటు అంచనాలవల్ల జాతి వివక్షతా విధానాన్ని చేపట్టారనే వారిలో కొందరు భ్రమ పడ్డారు. ప్రారంభంలో తమ పశువుల నెత్తుకుపోతున్న వారిని వారుదొంగలు గానే పరిగణించారు. ఆ దొంగల వెనక వలసవాదుల చెయ్యి వుందని వారు ఊహించలేకపోయారు. అందుకనే బ్రిటిష్ ప్రభుత్వానికి తొలిదశలో వారు అనేక వినతి పత్రాలను సమర్పించుకున్నారు.

అయితే 1918 సం॥లో జరిగిన ఆఫ్రికా కార్మికుల మొట్టమొదటి సమ్మె పోరాటానికి ఒక సమరశీల స్వభావాన్ని తీసుకొచ్చింది. కార్మికుల పోరాటానికి నాయకత్వం వహించడం ప్రారంభమయింది. జీతాల పెంపుకోసం, మెరుగయిన పని పరిస్థితుల కోసం పోరాటం ప్రారంభమయింది. అదేసమయంలో ఆర్థిక మెరుగుదల కోసం సాగించే పోరాటం మొత్తం పోరాటంలో ఒక భాగం మాత్రమేనని వారు గ్రహించారు.

అయితే కార్మికవర్గ ఆవిర్భావం తెల్లజాతి కార్మికుల జాత్యహంకారంతో కలిపి వుండటం దురదృష్టకరం. తెల్లజాతి కార్మికుల జాత్యహంకారాన్ని పాం

కులు బాగా ప్రోత్సహించారు. కనుక ఆఫ్రికా కార్మికులు రెండు రకాలుగా పోరాడ వలసి వచ్చింది. ఒకటి - వారి యజమానులకు వ్యతిరేకంగా, రెండోది - తెల్ల జాతి కార్మికుల వర్ణవైషమ్యానికి వ్యతిరేకంగా.

ఆఫ్రికా కార్మికులు, వ్యవసాయ కార్మికులు, తమ సమరశీల ప్రతిఘటన ద్వారా తమ యజమానుల ఆధిక్యతను సవాలు చేశారు. 1946 సం॥లో జరిగిన గని కార్మికుల సమ్మె జాతీయ విమోచనపోరాటంలో కార్మికుల భాగస్వామ్యానికి ఒక తిరుగులేని నిదర్శనం.

1960 సం॥లో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌ను ప్రభుత్వం నిషేధించింది. దాని నాయకులను అరెస్టు చేయించింది. దాంతో కొత్త పోరాట రూపాలను చేపట్టాల్సిన అవసరం వచ్చింది. ప్రభుత్వం రానురాను మరింత దుందుడుకుగా మారింది. పీడిత ప్రజలను లది పాశవికంగా హత్య చేయడం, దూరప్రాంతాలకు ప్రవాసం పంపడం, జైళ్ళలో పెట్టడం, చిత్రహింసలు పెట్టడం మామూలయి పోయింది.

దేశాన్ని బంటుస్తాన్‌లుగా విభజించి నల్లప్రజలను చీల్చివుంచడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది తప్ప మరేవిధంగాను ఈ దురాగతాన్ని సాయుధ పోరాటాన్ని పోరాట వీరులకు అర్థమయింది. 1951 సం॥లో ప్రజల జీవితాన్ని రక్షించడం కోసం సాయుధ పోరాటమే ఏకైక మార్గమని ఆనిద్యకే నిర్ణయం తీసుకో బడింది.

1960 దశకం మధ్యభాగంలో ప్రభుత్వం జాతి విమోచన ఉద్యమ నాయకు లను, కార్యకర్తలను పెద్దఎత్తున అరెస్టులు చేసింది. విప్లవ శక్తులు తిరోగ మించడం తప్పనిసరైంది. దానితో రహస్య సంస్థలను, సాయుధ ప్రజా దళాలను జాగ్రత్తగా పునర్నిర్మించుకోవలసి వచ్చింది. ఈ కాలంలో సమరశీల కార్మికవర్గ పోరాటాలు కూడా మందగించాయి.

అయితే 1973 లో నల్లజాతి కార్మికవర్గం పునస్సంఘటితమై సమ్మె ఆయు ధాన్ని మరోసారి చేపట్టింది. ఆ ఏడాది దక్షిణాఫ్రికా కార్మికోద్యమ చరిత్రలో ఎన్నడూ లేనంత స్థాయిలో సమ్మెలు జరిగాయి. పోరాట స్వభావం పూర్తిగా మారి పోయింది. తక్కువ జీతాలకు వ్యతిరేకంగా, దారుణమైన పని పరిస్థితులకు వ్యతి రేకంగా కార్మికులు తమ నిరసన తెలియజేశారు. పనిలోనుండి తొలగించబడిన సహచరుల కోసం సమ్మెలు చేశారు. తమ సంఘాలను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. అది తెల్లకార్మికులకు మాత్రమే హక్కు. ఇండియన్ కార్మి కులకు, రంగుజాతుల కార్మికులకు కూడా ఈ హక్కు కొంతవరకూ వర్తిస్తుంది. నల్లజాతి కార్మికుల పోరాటాన్ని నీరు కార్చడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి.

వారిపై కాల్పులు జరిగాయి. యజమానులు, పోలీసులు వారిపై కుక్కలను ఉసి గొల్పారు. అయినా కార్మికులు గట్టిగా నిలబడ్డారు.

శత్రువు తిరోగమించాల్సి వచ్చింది. మొదట కార్మిక సమితులు ఏర్పడ టానికి శత్రువు అంగీకరించాడు. కాని కార్మికులు వాటిని తిరస్కరించారు. కార్మి కులు తమ సొంత సంఘాలను తామే ఏర్పాటు చేసుకున్నారు. వాటిని గుర్తించాలని డిమాండ్ చేశారు. 1980 దశకంలో కార్మికులు వెనక్కు మళ్ళరనే విషయాన్ని జాత్యహంకారప్రభుత్వం గ్రహించింది.ఆఫ్రికా కార్మికులు పోరాటపథంలోఉన్నారు వారి డిమాండ్లను సంతృప్తి పరచడానికి ప్రభుత్వం అనేక దుర్మార్గమైన చట్టాలను రద్దు చేసుకుంది. ఆఫ్రికా కార్మికుల్ని ఒక ఉద్యోగిగా గుర్తిస్తానని హామీ లిచ్చింది.

ఇది ఆఫ్రికా కార్మికులకు ఘనవిజయం. ఈ విజయంలో దేశ వ్యాపితంగా కార్మిక సంఘాలేర్పడ్డాయి. వాటిని ప్రభుత్వం, యజమానులు కూడ తప్పనిసరయి గుర్తిస్తున్నారు.

ఈ ప్రధాన లక్ష్యాన్ని సాధించగానే కార్మిక నాయకులు చేతులు ముడుచు కొని కూర్చోలేదు. వారు శ్రామిక ప్రజల హక్కుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తున్నారు. మెరుగైన గృహవసతి కోసం, వారి పిల్లలకు మెరుగైన విద్యా వసతి కోసం వారు పోరాడుతున్నారు. దక్షిణాఫ్రికా ప్రగతిశీల ట్రేడ్‌యూని యన్ సంఘాలు బ్రిటన్ నుంచి, పశ్చిమ జర్మనీనుండి నిపుణులైన కార్మికుల్ని దిగుమతి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఆఫ్రికా కార్మికులకు నిపుణత కలిగిన ఉద్యోగాల్లో ప్రవేశం లేకపోవడాన్ని అవి వ్యతిరేకిస్తున్నాయి.

సమ్మె పోరాటం ఉద్రిక్తమవుతోంది. అసంపూర్ణమైన అధికారిక అంచనాల ప్రకారం 1982 సం॥లో 394 సమ్మెలు జరిగాయి. వీటిలో లక్ష నలభై వేలమంది పాల్గొన్నారు. 1981 సం॥ నాటి కంటే యిది 50 వేలు ఎక్కువ. 1981 సం॥లో 2 లక్షల 26 వేల పనిదినాలు నష్టంకాగా 1982 సం॥లో 3 లక్ష 65 వేల పనిదినాలు నష్టమయ్యాయి. 1982 సం॥లో దాదాపు రోజూ వెయ్యిమంది కార్మికుల సమ్మె చేశారన్నమాట.

కేవలం అధిక వేతనాలు, మెరుగయిన జీవన పరిస్థితులకోసం మాత్రమేగాక యితర దుష్ట చట్టాలకు వ్యతిరేకంగా కూడ కార్మికులు పోరాడుతున్నారు. యజమానులు కార్మికుల్ని యిష్టం వచ్చినట్లు పనిలోంచి తొలగించడాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు. వారి నాయకులను జైళ్ళనుండి విడిపించాలని డిమాండ్ చేస్తు న్నారు. ప్రగతిశీల ట్రేడ్ యూనియన్‌లన్నీ కలిసి ఒక ఐక్య ప్రజాతంత్ర సంఘ టనను స్థాపించడానికి కృషిచేశాయి. ఆ సంఘటన 1983 ఆగస్టులో ఏర్పడింది. దాన్లో ఐదు వందల ప్రాథమిక యువజన సంఘాలున్నాయ్. ఆసంఘటన లక్ష్యం

అన్యాయానికి. వర్ణ వివక్షతకి, జాత్యహంకారానికి వ్యతిరేకంగా పోరాడటం దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇటీవల చేయదలపెట్టిన 'సంస్కరణల'ను యీ ఐక్య సంఘటన తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ సవరణల ప్రకారం, ఇండియన్‌లకు రంగుజాతి ప్రజలకు కొన్ని రాయితీలు దొరుకుతాయి. కాని నల్లజాతి ప్రజల పరిస్థితి యథాతథంగానే ఉంటుంది.

నల్లజాతి ప్రజలు సాగిస్తున్న పోరాటం ఫాసిస్టు వ్యతిరేక పోరాటం. ఆర్థిక డిమాండ్ల పైన పోరాడుతున్న కార్మికులకు క్రమంగా రాజకీయ పోరాట అవసరం అర్థం అవుతుంది. కార్మికులు తమ రాజకీయ అంశాలకు వారి ఆర్థిక పరిస్థితికి మధ్య ఉన్న సంబంధాన్ని క్రమంగా అర్థం చేసుకొంటున్నారు. సామాజిక భద్రత విషయంలో, పన్నుల విధానంలో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాల విషయంలో అన్ని అంశాల్లోనూ వర్ణ వివక్షత కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. చట్టాన్ని అమలు జరపాల్సిన సంస్థలు ఇంటి బయటా కూడ పెట్టుబడిదార్ల కొమ్ము కాస్తున్నాయనే విషయాన్ని కార్మికులు గ్రహిస్తున్నారు. సమ్మెలు, ప్రదర్శనలు, సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహించే సందర్భంలో కార్మికులకు పోలీసులతోనూ, సైనిక దళాలతోనూ ఘర్షణలు జరుగుతున్నాయి. పాలకులు అనేక సందర్భాలలో కార్మికులపై కాల్పులు జరిపిస్తున్నారు. దేశంలో పోరాట వీరులపై న లెక్కకు మించిన కేసులు బనాయించబడుతున్నాయి.

యజమానుల ఒక వర్గంగా కార్మికుల్ని పీడించటంతోపాటు కార్మికవర్గంలో ఉన్న చీలికనుకూడ ఉపయోగించుకొంటుంది. అనేక సందర్భాలలో అది విజయం పొందింది. ఉదాహరణకు సౌత్ ఆఫ్రికా ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అనేది ఒకటుంది. (టి.యు.సి.ఎస్.ఎ) దాన్లో లక్షమంది తెల్లజాతి కార్మికులు మూడు లక్షల ముప్పై వేలమంది నల్ల జాతి కార్మికులు సభ్యులుగ ఉన్నారు. అన్ని సందర్భాలలోనూ అది పాలకపక్షంవైపే ఉండేది. ఈ సంస్థ కార్మిక ఉద్యమంలో చీలికలను, గందరగోళాన్ని సృష్టించడానికె ప్రయత్నిస్తోంది.

ఇటీవల దక్షిణాఫ్రికా ఆర్థికరంగంలో పెరుగుతున్నమాంద్యం, నిరుద్యోగం మొదలైన వాటివల్ల సంఘటిత కార్మికవర్గం పెరుగుదలకు యింత ఆటంకం ఏర్పడినప్పటికీ దక్షిణాఫ్రికాలో ట్రేడ్ యూనియన్లలో కార్మికుల సంఖ్య ఇటీవల గణనీయంగా పెరిగింది. ఒక విప్లవ ఐక్య ట్రేడ్ యూనియన్ ఉద్యమం ఇదివరకటికంటే యిప్పుడు మరింత సాధ్యం. ప్రగతిశీల సంస్థల మధ్య ఐక్యత సాధించటం కోసం ప్రయత్నం జరుగుతోంది. 1983 ఏప్రిల్‌లో అటువంటి ప్రయత్నం ఒకటి జరిగింది.

సౌత్ ఆఫ్రికన్ కాంగ్రెస్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఎస్.ఎ.సి.టి.యు) దేశంలో జాత్యహంకారం లేని నిజమైన సమరశీల ట్రేడ్ యూనియన్ కేంద్రం.

పీడనకు, దోపిడికి వ్యతిరేకంగా ప్రజల హక్కులు, ప్రయోజనాల రక్షణకోసం శ్రామిక ప్రజల్ని సమీకరించటంలో దానికి గొప్ప పాత్ర ఉంది. 1955 లో ఇది స్థాపించబడింది. మొదట్నించి జాతీయోద్యమ విమోచనోద్యమంలో భాగంగా ఉంది. ఈ సంస్థని అధికారికంగా ఎప్పుడూ నిషేధించలేదు. కాని ఆచరణలో ఎప్పుడూ అది రహస్య సంస్థగా పనిచేయాల్సిన పరిస్థితులు కల్గించారు. దాని నాయకులను అరెస్టులు చేశారు. ప్రవాసానికి పంపారు. చిత్రహింసల పాల్జేశారు. కొంతమందిని హత్య చేశారు.

ప్రస్తుత ఫాసిస్టు పాలనలో ఎస్.ఎ.సి.టి.యు. ఇది వరకులా వ్యవహరించలేదు. ఉదాహరణకు కొత్తగా తలెత్తుతున్న ట్రేడ్ యూనియన్ సంస్థలు దీనితో బహిరంగంగా చేరతాయి. అదే సమయంలో కొత్తగా ఊపు పుంజుకొంటున్న ట్రేడ్ యూనియన్ ఉద్యమం, కొన్ని సార్వత్రిక సూత్రాలపైన ఆధారపడి నడిచేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ సంస్థ పటిష్టపడి ఉద్యమ పెరుగుదలకు హామీగా ఉంటుంది. దానికోసం సంస్థ నిర్మాణ రూపాన్ని మరింత బలోపేతం చేయాలి. ఇతర ప్రగతిశీల ట్రేడ్ యూనియన్లతో ఐక్య కార్యాచరణను సాధించాలి. అసంఘటిత కార్మికులను సమీకరించి ఐక్యం చేయాలి. నిరుద్యోగ కార్మికులను సమీకరించాలి. దేశంలో ముప్పై లక్షలకు పైగా నిరుద్యోగ శ్రామికులున్నారు.

శ్రామిక ప్రజల పోరాటంలో అగ్రగామి :

కమ్యూనిస్టు ప్రణాళిక ఇంగ్లీషు ప్రతి (1888) కి రాసిన ఉపోద్ఘాతంలో ఏంగెల్స్ ఇలా పేర్కొన్నారు: "మొత్తం సమాజాన్ని దోపిడీ నుండి, పీడన నుండి వర్గ విపక్షత నుండి విముక్తి చేయకుండా కార్మికవర్గం బూర్జువా వర్గం నుండి తనని తాను విముక్తి చేసుకోలేదు."

ఈ అంశాన్ని గ్రహించిన మా పార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ నాయకత్వం క్రింద నడుస్తున్న జాతీయ విమోచనోద్యమంతో ఐక్యకార్యాచరణను సాధించింది. అసంఘటిత కార్మికుల్లో పనిచేసి ఆఫ్రికన్ ట్రేడ్ యూనియన్ సంఘాలను స్థాపించాల్సిందిగా తన కార్యకర్తలను ప్రేరేపించింది. లేబర్ పార్టీ సంస్కరణల పొర వైఖరులను దాని తర్వాతవచ్చిన కమ్యూనిస్టుపార్టీ విడనాడింది. 1915 లో లేబర్ పార్టీలో చీలిక వచ్చింది. దాన్లోని వామపక్ష విభాగం ఇంటర్నేషనల్ సోషలిస్టు లీగ్‌గా ఏర్పడింది. దాని చొరవపై 1921 లో సౌత్ ఆఫ్రికా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. అది కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌లో భాగస్వామిగా మారింది.

1916 జనవరిలో జరిగిన ఇంటర్నేషనల్ సోషలిస్టు లీగ్ మొదటి మహాసభలో యీ సంస్థ నిర్మాతలలో ఒకరైన బంటింగ్ సూచనపై ఆఫ్రికా ప్రజల

హక్కులచట్టం ఒకటి రూపొందించబడాలని తీర్మానం జరిగింది. రాజకీయ రంగంలో ఉత్పత్తి రంగంలో సమాన హక్కులు కావాలని అది డిమాండ్ చేసింది. ఆఫ్రికా కార్మికులకు తమ సొంత ట్రేడ్ యూనియన్లు ఏర్పరచుకొనే హక్కుండాలని అది డిమాండ్ చేసింది. దక్షిణాఫ్రికా కార్మికవర్గ ప్రముఖ నాయకుడు బిల్ ఆండ్రూస్ అదే సంవత్సరం ఇలా ప్రకటించాడు. "తెల్లజాతి కార్మికులు, నల్లజాతి కార్మికుల ప్రయోజనాలతో తమ ప్రయోజనాలను మిళితం చేయాలి. ఉమ్మడి యజమానులకి వ్యతిరేకంగా కలిసి పోరాడాలి. ఆఫ్రికా కార్మికుడిని తన తోటి సహచరుడుగా మనిషిగా గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. అతణ్ణి వానిసగా పరిగణించటం మానుకోవాలి." బిల్ ఆండ్రూస్ దక్షిణాఫ్రికా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు.

మొదట్నుండి మా పార్టీ కార్మికవర్గాన్ని మార్క్సిస్టు- లెనినిస్టు మార్గంలో ఉంచటానికి ప్రయత్నించింది. 1927 లో నల్లజాతి రిపబ్లిక్ అనే నినాదాన్ని పార్టీ ముందు పెట్టింది. మెజారిటీ నల్లజాతి ప్రజలను పీడించే సామ్రాజ్యవాద విధానానికి యిది జవాబు. మెజారిటీ పాలన ఉండాలని పిలుపిచ్చిన మొట్టమొదటి పార్టీ కమ్యూనిస్టు పార్టీ. పీడిత ఆఫ్రికన్ ప్రజల యెడల వారి వైఖరి కార్మికవర్గ వైఖరి.

దానితో పాటు పాస్ చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం జరిగింది. "గుడ్ హోప్ అగ్రంనుండి కెన్యా వరకూ" పాస్‌లన్నీ తగలబెట్టండి అని పిలుపిచ్చింది. 1930 సం॥ దర్బాన్‌లో పెద్ద ఎత్తున పాస్‌లన్నీ తగల బెట్టబడ్డాయి. ఆ సమయంలో జాత్యహంకార దక్షిణాఫ్రికా ప్రభుత్వం జొహన్స్ ఎన్‌కోసి అనే ప్రముఖ కార్మికవర్గ నాయకుణ్ణి హత్యచేసింది.

ఈ పోరాటం కొనసాగించటంలో మాపార్టీ గొప్ప పాత్ర నిర్వహించింది. దాని తర్వాత మేము యిదే అంశంపైన దేశం మూల మూలల్లో ప్రచారం చేశాం. దీని కోసం ప్రజల్ని సమీకరించాం పోరాడాం. మేం పయనించిన మార్గం సుగమమైంది ఏమీకాదు. చాల విజయాలతోపాటు అపజయాలు ఎదురైనాయి. పీడన, దోపిడీలతోపాటు మా పార్టీలో తప్పుడు పిడివాదం వల్లకూడా ఒక సందర్భంలో నష్టపోయాం. అయితే మళ్ళీ మా పార్టీని సంస్కరించుకొని పురోగమించ గలుగుతున్నాం.

దక్షిణాఫ్రికా కార్మికవర్గంలో కమ్యూనిస్టు పార్టీకి బలమైన పాత్ర ఉంది. పెట్టుబడిదారీ వర్గాన్ని అధికారం నుండి కూలదోసి జనతా ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచకుండా సోషలిస్టు సమాజ నిర్మాణానికి బాటలు వేయకుండా కార్మికవర్గం తన చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహించలేదు. 1983 సెప్టెంబర్‌లో జరిగిన పార్టీ కేంద్రకమిటీ ప్లీనరీ సమావేశపత్రాలు ఇలా తెలియచేస్తున్నాయి. "నల్లజాతి పారి

శ్రామిక సంఘాలకు దక్షిణాఫ్రికా కమ్యూనిస్టుపార్టీ ఆద్యులు. జోహన్స్ ఎన్‌కోసి, విల్ ఆండ్రూస్, జార్జ్ పూనిన్, స్టీల్ గ్లామిని, జె.బి. మార్క్స్, రీ అలగ్జాండర్ వగైరా కమ్యూనిస్టు నాయకులు కమ్యూనిస్టు పార్టీకి, ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి ఒక అవినాభావ సంబంధాన్ని ఏర్పాటు చేశారు.

విప్లవోద్యమానికి మా పార్టీ ఎప్పుడూ అగ్రగామి దళంగా పనిచేసింది. ఒక నూతన దక్షిణాఫ్రికా నిర్మాణం కోసం అది నిరంతరాయంగా కృషి చేస్తుంది. మా పార్టీ సభ్యులు ధైర్యసాహసాలు, పట్టు విడుపులు కలిగిన వారు. విమోచన పోరాటంలో మిత్రుల విశ్వాసాన్ని చూడగలిగినవారు. కార్మికుల, స్వాతంత్ర పోరాట వీరుల లక్ష్యాలను ముందుకు తీసుకుపోవటంలో మా పార్టీ అనేక విజయాలు సాధించింది.

మా పార్టీ పుట్టిన దగ్గర్నుంచి కార్మికవర్గ అంతర్జాతీయత సూత్రాలకు కట్టుబడి ఉంది. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ యెడల, ప్రజల యెడల మాకు సమున్నతమైన గౌరవం ఉంది. రీగన్ ప్రభుత్వం కమ్యూనిస్టు వ్యతిరేక సోవియట్ వ్యతిరేక విషప్రచారాన్ని కొనసాగిస్తున్న యీ సమయంలో సామ్రాజ్యవాదాన్ని బట్టబయలు చేయాల్సిన అవసరం బాగా పెరిగింది. మా పార్టీ అన్ని వేళలా సమరశీల కార్మికవర్గ పార్టీగా వుంది. అన్ని ప్రజా పోరాటాల్లోను మా పార్టీ సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు. పాస్ చట్టాలకు వ్యతిరేకంగా జీతాల పెంపుకోసం, మెరుగైన పని పరిస్థితులకోసం తమ శాయశక్తులా పోరాడుతూ ఉన్నారు. ఫాసిజానికి వ్యతిరేకంగా యుద్ధానికి వ్యతిరేకంగా వారు పోరాడుతున్నారు. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ నాయకత్వం కింద యీనాడు ప్రజా ఉద్యమం అత్యంత విస్తృత పరిణామాన్ని సాధించింది. అది జాత్యహంకార శత్రువుపైన మరింత బలంగా దాడి చేయగలుగుతోంది. ఈ ఉద్యమంలో అనేక శక్తులు పాల్గొంటున్నాయి. అయితే కమ్యూనిస్టు పార్టీకి ఒక విలక్షణమైన పాత్ర ఉంది. మా పాత్రను మిత్రులు, శత్రువులు కూడ గుర్తిస్తున్నారు.

గణాంక అంచనాల ప్రకారం దేశ ఆర్థిక రంగంలో ఆఫ్రికా కార్మికులు వ్యూహాత్మకమైన పాత్ర నిర్వహిస్తున్నారు. కార్మికవర్గ పోరాట చరిత్ర దానిని జాతీయ సామాజిక విమోచన పోరాటానికి నాయకులుగా చేస్తుంది. సౌత్ ఆఫ్రికా కమ్యూనిస్టుపార్టీ యుసఫ్ యందాహూ తన మరణానికి ముందు పార్టీ కేంద్రకమిటీకి సందేశం పంపిస్తూ పార్టీలను ఈ పాత్రను నొక్కిచెప్తూ, ఇలా పేర్కొన్నాడు. "ఈనాడు ఇదివరకెప్పుడూ లేనంత దక్షిణాఫ్రికా కార్మికులు పురోగమిస్తున్నారు. ఈ విషయంలో మనపైన ఒక గొప్ప బాధ్యత ఉంది. మనది కార్మికవర్గ విప్లవ పార్టీ. సోషలిజంకోసం జరిగే పోరాటంలో అగ్రగామిదళ పాత్ర నిర్వహించాల్సిన

పార్టీ మనది. కార్మికవర్గం ముఖ్యంగా నల్ల జాతి కార్మికవర్గం దేశంలో ఉన్న వర్గ వివక్ష వ్యవస్థ కూలదోయగలిగిన శక్తి. మన పార్టీ ఈ వర్గాన్ని ఆర్గనైజ్ చేయటానికి, దానిని ముందుకు నడిపించడానికి మిగిలిన అంశాల కంటే ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి." మా పార్టీ నాయకత్వం కింద నల్లజాతి కార్మికవర్గం గతంలో లాగానే పోరాటంలో అగ్రగామిదళ పాత్ర నిర్వహిస్తోంది. విజయాన్ని సాధిస్తుంది.

***

క్యూబా : కార్మికవర్గ అధికారంలో పావు శతాబ్దం

రావుల్ వాల్డెస్ వీవ

క్యూబా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సభ్యుడు

"కొత్త సంవత్సరం, కొత్త జీవితం" అనే ఒక పాత సామెత వుంది. ఇరవై ఐదేళ్ళక్రితం 1959 సంవత్సరం, మొట్టమొదటి రోజున క్యూబా విప్లవం జయించిన నాడు ఈ సామెత ఒక విశిష్ట ప్రాధాన్యతను సంతరించుకొంది. సామ్రాజ్యవాద పీడనా సంకెళ్ళను తెంచుకొని అది బయటపడింది. దీన్ని సాధించడానికి అది అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. విప్లవం క్యూబా ప్రజలకు నూతన జీవితాన్ని నిర్మించడానికి అవకాశం ఇచ్చింది. మా దేశ చరిత్రలో ఈ పరిణామం వల్ల పాశవిక నియంతృత్వం అంతమయింది. అంతేగాక అన్నిరకాల పీడన, దోపిడీ రూపాలను అది అంతం చేసింది.

అనేక దశాబ్దాల క్రితం మా చరిత్ర చీకటి కూపంలోకి పడిపోయిన నెలలో సరిగా అదేరోజున మా విప్లవం జయించడం విశేషం. ఒక క్యూబా బూర్జువా చరిత్రకారుడు పేర్కొన్న పలుకులను ఇక్కడ ఉల్లేఖించదలచుకున్నాను....జనరల్ జిమెనెజ్ కాస్టెల్లేనస్ జనరల్ బ్రూక్ దగ్గరకు వచ్చి సెల్యూట్ చేసి ఇలా అన్నాడు: జనరల్ : శాంతి ఒప్పందానికి అనుగుణంగా క్యూబాపైన స్పెయిన్‌కున్న సర్వసత్తాకత జనవరి ఒకటి. 1899 సం॥ 12 గం॥లకు అంతమై అమెరికా సర్వాధికారం ప్రారంభమవుతుంది. (ఈ రచయిత పేరు రఫాయెల్ మార్టినెజ్ ఆర్టిజ్)

ఈనాడు మేము క్యూబా విప్లవ రజతోత్సవాలను జరుపుకుంటున్నాం. ఎనభై ఏళ్ళక్రితం జరిగిన ఆ విషాద సంఘటన* మాకింకా జ్ఞాపకం ఉంది.

---

*1895—1898 సం॥లలో క్యూబా విమోచన సైన్యం వీరోచితంగా పోరాడి స్పానిష్ వలసవాద సైన్యాన్ని దాదాపు ఓడించింది. అయితే క్యూబాను ఆక్రమించుకొనే దుర్బుద్ధితో అమెరికా మా దేశ భక్తియుత సైన్యాలు పూర్తి విజయం సాధించకుండా అడ్డుకొంది. అమెరికా మా ప్రజల జాతీయ విమోచన పోరాటాన్ని తనకు అనుకూలంగా మలచుకొంది. 1898 సం॥ ఏప్రిల్‌లో అది స్పెయిన్‌పైని యుద్ధం ప్రకటించింది. దాంతో స్పెయిన్ తన సర్వాధికారాలను క్యూబాకు అప్పజెప్పింది. (1898 సం॥ డిసెంబరులో) స్పెయిన్ సైన్యాలు క్యూబానుండి ఉపసంహరించుకోగానే అమెరికా సైన్యాలు మా దీవిని ఆక్రమించుకున్నాయి.

స్పెయిన్ వలసవాదులపై క్యూబా ప్రజలు సాధించిన విజయాన్ని అమెరికా ద్రోహపూరితంగా దోచుకుంది. అమెరికా సామ్రాజ్యవాద సంకెళ్ళలో ఉన్నామనే సంగతిని క్యూబా ప్రజలు పరిపూర్ణంగా అర్థం చేసుకోకుండా ఉండటానికి అమెరికా అనేక ప్రయత్నాలు చేసింది. క్యూబాలోని బూర్జువా వర్గాన్ని, భూస్వాములను అది ఉపయోగించుకొంది. ఈ వర్గాలు అన్ని అంశాలలోను తమ ఉత్తరదిక్కున ఉన్న పొరుగువాడికి విధేయులై ఉన్నారు. కొత్త పీడకులు తమను తాము విమోచన కారులుగా ప్రచారం చేసుకొన్నారు. చరిత్రని వారు పూర్తిగా వక్రీకరించారు. జోస్ మార్టి, మాక్సిమో గోమెజ్, అంటోనియో మాసియో లాంటి జాతీయ విమోచన వీరుల పాత్రను, ప్రాధాన్యతను కుదించి చూపడానికి వారు ప్రయత్నించారు.

ప్యూర్టోరికో, ఫిలిప్పైన్ల విషయంలో లాగానే క్యూబాని కూడా తమ వలసగా ఉంచుకోవాలని అమెరికా సామ్రాజ్యవాదులు పథకాలు పన్నారు. లెనిన్ పేర్కొన్నట్లుగా 1898 లో జరిగిన సామ్రాజ్యవాద యుద్ధంలో స్పానిష్ కిరీటం నుండి అమెరికా ఊడలాక్కొన్న రత్నాలివి. (ప్యూర్టోరికో, ఫిలిప్పైన్లు).

వాషింగ్టన్ ఈ పథకాన్ని అమలు జరపకపోవడానికి ఉన్న అనేక కారణాలలో ప్రధానమైనవి రెండు. మొదటిది క్యూబన్ ప్రజలు వారి విమోచన దళాలు అమెరికా ఆక్రమణను సహించడానికి సిద్ధంగా లేరు. రెండోది అమెరికా శ్రామిక ప్రజానీకం క్యూబా దేశభక్తుల ఎడల సానుభూతి కలిగివుంది. కనుక అమెరికా వలసవాద పథకాలను వదులుకొని నయా వలసవాద పద్ధతులను అనుసరించాల్సి వచ్చింది. ఆ రకంగా 1902 సం॥లో అది 'స్వతంత్ర్య క్యూబా' ఏర్పాటుకు అనుమతించింది; ఆ ప్రభుత్వం బూర్జువా, భూస్వామ్య వర్గాల ప్రభుత్వం అని వేరే చెప్పనక్కర్లేదు. ఆ రకంగా రాజకీయ స్వాతంత్ర్యం అనే ముసుగును అమెరికా తొడగ కలిగింది. కరేబియా ప్రాంతంలో ఒక నయా వలసవాద 'నమూనా'ను అది సృష్టించ కలిగింది.

ఒక పరాధీన, ఆర్థికంగా వెనుకబడిన బూర్జువా రిపబ్లిక్ ఉన్నంతకాలం దాన్ని అమెరికా సామ్రాజ్యవాదం తన ప్రయోజనాల కనుగుణంగా ఉపయోగించుకోగలిగింది. అమెరికా గుత్తసంస్థలు క్యూబన్ ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని తమ ఉత్పత్తి వ్యవస్థకు తోకగా మార్చాయి. ఏటా అవి క్యూబానుండి లాభాల రూపంలో అంతులేని ధనరాసుల్ని కొల్లగొట్టుకుపోయాయి. క్యూబా ప్రజల జాతీయ చైతన్యం మేల్కొనకుండా క్యూబాలో కార్మిక, కర్షకమైత్రి ఏర్పడకుండా ఉండటానికి ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని అమెరికా బాగా ప్రచారం చేసింది. అంతేగాక ఆర్థిక రాజకీయరంగాల్లో అది క్యూబాపై తన పట్టు బిగించింది. 1952 సం॥లో క్యూబా సైనికాధికారులు జనరల్ బాటిస్టా నాయకత్వం కింద తిరుగుబాటు చేశారు. వీరికి అమెరికా తన పూర్తి మద్దతునిచ్చింది. బూర్జువా 'చట్టబద్ధత' రద్దయింది. ఈ సైని

క్షుద్ర తర్వాత కార్మికులు, చిన్న-మధ్యతరగతి రైతాంగం, ఇతర శ్రామిక ప్రజానీకం మరింత తీవ్రస్థాయిలో దోపిడీకి గురయినాయి. నయా వలసవాద వ్యవస్థలోని అంతర వైరుధ్యాలు మరింత తీవ్రరూపం దాల్చాయి.

బాటిస్టా నాయకత్వం కిందనున్న బూర్జువా-భూస్వామ్య ప్రభుత్వ క్యూబా చరిత్రలో ఇంతకు ముందెన్నడూ లేని స్థాయిలో భయోత్పాత వాతావరణాన్ని ప్రవేశపెట్టింది. ఒక జాతీయ విమోచన దళాన్ని ఏర్పాటు చేసుకోడంద్వారా విప్లవ హింసకు పాల్పడటం తప్ప శ్రామికప్రజలకు మరోమార్గం లేకపోయింది. స్పెయిన్ వలసవాదులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అనుసరించిన పద్ధతుల్ని మరో మారు అనుసరించాల్సిన అవసరం ఏర్పడింది.

1953 సం॥ జూలై 26 వ తేదీ ఉదయం దీనికి అవసరమైన ప్రథమ చర్యలు తీసుకోబడ్డాయి. ఫైడెల్ కాస్ట్రో నాయకత్వం కింద కొంతమంది దేశభక్తి యుత యువకులు మొంకాడా బారకాసులపై దాడి చేశారు. ప్రజలు ద్వేషిస్తున్న నియంతృత్వ ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నిస్తున్న విప్లవకారులు దేశంలో ఉన్నారనే విషయాన్ని వారు ఋజువుచేశారు. ఆ ప్రథమ ప్రయత్నం విఫలమయింది. అయితే తిరుగుబాటుదారులు నిరుత్సాహ పడలేదు.

తర్వాత ఫైడెల్ కాస్ట్రో నాయకత్వం కింద మరోసారి గాన్మా పడవ నుండి 82 మంది వీరులు క్యూబా భూభాగంపై అడుగు పెట్టారు. సియరాన్ మాస్ట్రో పర్వత శ్రేణిలో 25 నెలల పాటు విప్లవ పోరాటం జరిగింది. ఆనాటి మా ప్రజల వీరత్వం, త్యాగనిరతి స్పానిష్ వలసవాదులకు వ్యతిరేకంగా చేసిన పోరాటాన్ని గుర్తు చేశాయి. ఇది ఆఖరి విజయం. కాని చిన్న విజయం మాత్రం కాదు. ఈ విజయం నియంతృత్వ ప్రభుత్వాన్ని కూకటివేళ్ళ పెకలించింది. మా ప్రజలు సరయిన మార్గాన్ని ఎంచుకోడానికి తోడ్పడింది.

స్పానిష్ వలసవాదులను తోసిపుచ్చి అమెరికా యూనిఫారాలతో ఉన్న పసుపుపు క్యూబాను పాలించడం ప్రారంభించిన సరిగా 60 ఏళ్ళకు ఈ ప్రజా విప్లవం జరిగింది. ఒక నూతన వ్యవస్థకు నాంది వాచకం పలికింది. దేశాభివృద్ధిలో గుణాత్మకమైన మార్పువచ్చింది. "1959 సం॥ జనవరి 1 — విప్లవం దేశంలో ఉన్న సామాజికవర్గాల బలా బలాల పొందికను పూర్తిగా మార్చింది" — అని క్యూబా కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం పేర్కొంది. "బూర్జువా భూస్వామ్యవర్గం రాజకీయ అధికారం కూలదోయబడింది. మా దేశ చరిత్రలో మొట్ట మొదటిసారిగా కార్మిక, కర్షకవర్గాల చేతుల్లోకి రాజకీయ అధికారం వచ్చింది" — అని అది పేర్కొంది.

ప్రపంచ శ్రామిక ప్రజానీకం క్యూబా విప్లవ సామ్రాజ్యవాద వ్యతిరేక స్వభావాన్ని అర్థం చేసుకుంది. అయితే దాని పొరుగునున్న మహా భయంకరమైన సామ్రాజ్యవాద దేశాన్ని (అమెరికాని) తట్టుకొని క్యూబా నిలబడగలుగుతుందా అని వారు ఆందోళనచెందారు. నిజానికి 1950 దశకంలో మిగిలిన పెట్టుబడిదారీదేశాల కంటే భిన్నంగా అమెరికా ఇదివరకెన్నడూ లేని స్థాయిలో ఆర్థిక, సైనిక రంగాలలో బలాధిక్యతను సంపాదించుకుంది.

క్యూబా విప్లవ ప్రభుత్వంపై అమెరికా అనేక ఒత్తిడులు తీసుకొచ్చింది. అయినప్పటికీ మా దేశం తన విధానాలకు కట్టుబడి ఉండగలిగింది. ఈసారి విప్లవం చివరివరకూ విజయవంతంగా కొనసాగి తీరుతుంది –" అని విప్లవ విజయం నాడు ఫైడెల్ కాస్ట్రో పేర్కొన్నాడు.

ఈ ఆశావాదాన్ని క్యూబా మిత్రులు అంతా కొనియాడారు. అయితే వారంతా ఇది నిజమవుతుందని మాత్రం నమ్మలేదు. క్యూబాలో సాధించిన రాజకీయ, ఆర్థిక, సామాజిక మార్పుల తిరుగులేని స్వభావాన్ని ఈవాళ ఎవరూ ప్రశ్నించలేరు. మా విప్లవం పటిష్టవంతం కావడానికి సామ్రాజ్యవాద దురాక్రమణ ప్రయత్నాలను తిప్పి కొట్టడానికి, అన్ని రంగాల్లో నుండి ప్రగతిని సాధించడానికి మాకు తోడ్పడిన అంశాలేమిటి?

క్యూబా విప్లవాన్ని శ్రామిక ప్రజల కోసం శ్రామిక ప్రజలే నిర్వహించిన విప్లవం దానికితోడు విప్లవానికి అనేక దేశాల అంతర్జాతీయ సహకారం ఉంది. ముఖ్యంగా సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాల సాయం ఉంది.

ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని క్యూబా విప్లవకారులు శ్రామిక ప్రజల కృషిని దమన యంత్రాంగాన్ని, పీడక పాలక వ్యవస్థను అంతంచేసే దిశగా మళ్ళించారు. మంకాడా తిరుగుబాటులో పాల్గొన్న విప్లవకారులు జోస్‌మార్టీ అమర భావాల పతాకాన్ని స్వీకరించారు. వారు ఒక ప్రజాతంత్ర కార్యక్రమాన్ని ప్రకటించారు. కార్మికులు, రైతులు ఇతర శ్రామిక ప్రజలు ఆ కార్యక్రమాన్ని తమ స్వంత కార్యక్రమంగా భావించారు. క్యూబాలో అంతర్గతంగా ఉన్న పరిస్థితిని విప్లవకారులు మార్క్సిస్టు – లెనినిస్టు దృష్టితో పరిశీలించినప్పటికీ వారు ఆ విషయాన్ని ఎత్తుగడల రీత్యా బహిరంగంగా ప్రకటించలేదు.

లాటిన్ అమెరికాలో చాల తీవ్రమైన మార్పులు జరుగుతున్నాయి. మధ్య అమెరికాలో విప్లవ పోరాటాలు మొత్తం లాటిన్ అమెరికా ఖండంలో ప్రజా కార్యాచరణ ఈ విషయాన్ని గుర్తుచేస్తున్నాయి. తరచు మార్క్సిస్టేతర విశ్లేషణకారులు క్యూబావిప్లవానికి సంబంధించి ఒక ప్రధానమైన అంశాన్ని మర్చిపోతూఉంటారు. రక్తసిక్తమైన మంకాడా భూభాగంలో నాటిన విత్తనం నూతన క్యూబా అనే మహా

వృక్షంగా పెరిగింది. ఆ పోరాటంలో పాల్గొన్న వారంతా చరిత్రలో అత్యంత పురోగామివర్గమైన కార్మికవర్గంతో తమ భవిష్యత్తును ముడివేసుకున్నారు. ఆ రకంగా వారు ప్రపంచ కార్మికవర్గ దళాలలో అంతర్భాగం అయ్యారు.

మొంకాడా వీరులు కార్మికవర్గంలో మిళితంకావడంలో అమెరికా సామ్రాజ్యవాదులకుఅత్యంతఆశ్చర్యం కలిగించింది. అయితే ఇది యాదృచ్ఛిక సంఘటనకాదు. ఎందుకంటే విప్లవకారుల్లో అత్యధికులు పేదకుటుంబాలనుంచి వచ్చినవాళ్ళే. కార్మికవర్గసిద్ధాంతం వారి ప్రపంచ దృక్పథాన్ని నిర్ణయించింది. విమోచనోద్యమంలో అదే వారిని ముందుకు నడిపించింది. ఇదికూడ యాదృచ్ఛికం కాదు. విదేశ స్వదేశ దోపిడీదారులు పూర్తిగ పెత్తనం చేస్తున్న బూర్జువా రిపబ్లిక్కులో శ్రామిక ప్రజలు తమ హక్కుల రక్షణకోసం అనేకసార్లు రంగంలోకి దిగారు. ఇటువంటి కార్యాచరణకు 1910 దశకం నుండి కార్మికవర్గం తన సన్నద్ధతను ప్రదర్శిస్తూ వచ్చింది. వెనకబడిన పరాధీన ఇతర దేశాల్లో లాగేనే క్యూబాలో కూడా కార్మికవర్గంతోపాటు పెటీబూర్జువావర్గం కూడ అమెరికా గుత్త సంస్థలను, క్యూబా దోపిడీవర్గాలను ప్రతిఘటించింది.

మా విప్లవ విజయానికున్న కారణాలను పరిశీలించేటప్పుడు అది దీర్ఘకాలం పాటు కొనసాగిన వలస వ్యతిరేక, సామ్రాజ్య వ్యతిరేక వర్గపోరాటాల ఫలితమని అర్థం చేసుకోవాలి. పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు పైచేయిగావున్న ఆనాటి క్యూబా సమాజంలోపెట్టుబడికి, శ్రమకు మధ్యనున్న వైరుధ్యమే ప్రధాన వైరుధ్యం కనుకనే కార్మికవర్గానికి, బూర్జువా వర్గానికి మధ్య జరిగిన పోరాటం ప్రధాన పోరాటంగా మారింది.

1925 సం॥ లో కార్లోస్ బాలినో, జూలియో ఆంటోనియో మెల్లా అనే ఇరువురు ప్రముఖ దేశభక్తులు క్యూబా కమ్యూనిస్టుపార్టీని స్థాపించారు. మార్క్సిస్టు నిర్వచనం ప్రకారం చెప్పాలంటే క్యూబన్ కార్మికవర్గం "తనలో తాను ఒక ఒక వర్గం ఉన్న దశ నుండి తన కోసమే తానొక వర్గంగా మారింది. మహత్తర అక్టోబరు సోషలిస్టు విప్లవ భావాలు, కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ కార్యాచరణ పార్టీ స్థాపనకు తోడ్పడ్డాయి.

చరిత్ర శాస్త్రం సూటి ఎప్పుడూ మొదలుకాదు, క్యూబా విప్లవ రజతోత్సవ సందర్భంగా మాట్లాడుతూ కార్మికవర్గ పార్టీ వీరోచిత సాంప్రదాయాలను ప్రస్తావించడం భావ్యం. విప్లవానికి ముందు కమ్యూనిస్టుపార్టీ చిన్నదయినప్పటికి అనేక పొరపాట్లు కూడ చేసినప్పటికీ క్యూబాలో కార్మికవర్గ ఉద్యమాన్ని ఆర్గనైజ్ చేసిన పార్టీ అదే. విప్లవ వ్యతిరేక కఠిన పరిస్థితుల్లో మిగిలిన ప్రజలలో పని చేయడం ఎంత కష్టతరమైనదో కార్మికవర్గంలో పని చేయడంకూడ అంతే కష్టతరమైనది.

కమ్యూనిస్టుపార్టీ పుట్టిన దగ్గర నుండి అది జాతీయ విమోచన పోరాటానికి అంకితమయింది. విదేశీ, స్వదేశీ దోపిడీదారుల పీడను తరగడ చేసుకోడానికి సాధ్యమేననే నమ్మకాన్ని అది ప్రజల్లో కలిగిస్తూ వచ్చింది.

గెరార్డో మచాడో నియంతృత్వ ప్రభుత్వాన్ని కూలదోయడంలో 1933 సం॥ లో కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన సార్వత్రిక సమ్మె ప్రధానపాత్ర వహించింది. స్పానిష్ రిపబ్లిక్ రక్షణపై అది అనేకమంది వాలంటీర్లను పంప కలిగింది. విప్లవ ప్రతిఘాతకాలంలో పార్టీని. ట్రేడ్ యూనియన్లను అది కాపాడుకో కలిగింది.

1940 సం॥లో క్యూబాలో ఒక చట్టబద్ధ ప్రభుత్వం ఏర్పడింది. ఆ ప్రభుత్వం ఏర్పడటానికి కమ్యూనిస్టులు కూడ తోడ్పడ్డారు. అదికొన్ని బూర్జువా స్వేచ్ఛలను ప్రకటించింది. ఆ పరిస్థితి కమ్యూనిస్టుపార్టీ కార్మిక, కర్షకుల డిమాండ్లకోసం పోరాటంలో ఉపయోగించుకుంది. విప్లవలక్ష్యం కోసం కమ్యూనిస్టుపార్టీ సభ్యులు స్వార్థ రహితంగా తమను తాము అంకితం చేసుకున్నారని ఫైడెల్ కాస్ట్రో పేర్కొన్నాడు.

ఆ కాలం పార్టీకి సులభమైంది కాదు. విప్లవానికి ముందున్న రెండు బూర్జువా ప్రభుత్వాలు ప్రజలు సాధించుకున్న విజయాలను వమ్ముచేయడానికి, కార్మికవర్గ ఉద్యమాన్ని ఓడించడానికి, కమ్యూనిస్టుపార్టీని నాశనం చేయడానికి ప్రయత్నించాయి. రాజకీయపరిస్థితి రాను, రాను దిగజారింది. ప్రగతిశీల శక్తుల సమరశీలత పెరిగింది. 1940 దశకం చివర్లోను 1800 దశకం మొదట్లోను విప్లవోద్యమం ఊపు నందుకొంది, కార్మికవర్గ పార్టీ ప్రజలతో మరింత సన్నిహితం కావలసిన అవసరం ఏర్పడింది. ప్రజల ఆగ్రహావేశాలు పెరపసాగాయి. దీనికి ఒక కమ్యూనిస్టు కార్యకలాపాలు మాత్రమే కారణంకాదు. ఎడ్వార్డొచిబాస్ స్థాపించిన క్యూబా పీపుల్స్ పార్టీ * నీతి బాహ్యమైన రాజకీయ నాయకులను, అవినీతి పాలకులను తూర్పార బట్టింది. ఆ పార్టీ అనేకమంది అనుయాయులను సంపాదించుకో కలిగింది.

ఆ పార్టీలో చురుకైన కార్యకర్త అనేకమంది. మంకాడా దాడిలోను, జూలై 26 ఉద్యమంలోను పాల్గొనటం సహజమే. వారిలో మార్క్సిజం-లెనినిజం మార్గాన్ని స్వీకరించిన మొట్టమొదటివాడు ఫైడెల్ కాస్ట్రో బాటిస్టా సైనిక కుట్ర తర్వాత దేశంలో పెరుగుతున్న సంక్షోభాన్ని అర్థంచేసుకుని దానినుండి బయట పడటానికి ఆయన పరిష్కారాన్ని చూపాడు. ఇంతటితో అంతం ఈ దారి. ఇద నీవే ముందు మార్గ నిర్మాణకారి! అనేది అంథోనియో మచాడో (ప్రముఖ

---

* ఇదొక పెటీబూర్జువాపార్టీ. దీనిలో కార్మికులు, విద్యార్థులు కూడ ఉన్నారు. దాని నాయకుడు ఎడ్వార్డో చిబస్‌కి క్యూబా యువజనుల్లో మంచి పేరు ప్రతిష్టలున్నాయి. ఈ పార్టీ సభ్యునిగానే ఫైడల్ కాస్ట్రో రాజకీయ జీవితం ప్రారంభమయింది.

రచయిత) రాసిన ఒక పాటలోని పదాలు. విప్లవనాయకుల వీరత్వం జడత్వంలో ఉన్న ప్రజాశక్తిని మేల్కొల్పింది. నియంతృత్వానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా శ్రామిక ప్రజలు తామే ఏర్పరచుకున్న మార్గంలో పురోగమించారు.

సాయుధ కార్మికులు, కర్షకులు విద్యార్థులు నియంతృత్వాన్ని ఓడించారు. అమెరికా సామ్రాజ్యవాదులు అభివృద్ధి నిరోధక బూర్జువా, భూస్వామ్య వర్గాలను అధికారంలో ఉంచడానికి చివరిదాక తంటాలుపడ్డారు. మా దేశ భవిష్యత్తుగురించి తెరవెనుక చర్చలు జరిగాయి. 1899 సం॥ నాటి ఒప్పందంవల్ల తెరవెనుక ఏం జరుగుతుందో ప్రజలు ఊహించకలిగారు. ఈ సారి అమెరికా సామ్రాజ్యవాదుల పథకాలు పారలేదు. 1959 సం॥ జనవరి విప్లవ నాయకుల పిలుపుపై సార్వత్రిక సమ్మె నిర్వహించారు. దోపిడీదారులపై పోరాడటానికి కార్మికవర్గానికి కొత్త అవకాశాలు లభించాయి.

క్యూబా విప్లవం విజయం సాధించిన మొట్టమొదటిరోజునే నిజమైన రాజకీయ అధికారం ప్రజల చేతుల్లోకి వచ్చింది. క్యూబాలో ద్వంద్వాధికారం తలెత్తలేదు. బాటిస్టా నియంతృత్వాన్ని కూలదోయటంతోపాటు బూర్జువా - భూస్వామ్యవర్గాల అధికారంకూడ కూలదోయబడింది. ప్రభుత్వంలో విప్లవ విజయం తర్వాత కొద్దిమంది బూర్జువా నాయకులకుకూడ స్థానం వచ్చినమాట నిజమే. అయితే తర్వాత వచ్చిన రాజకీయ పరిణామాల స్థాయి చూసి ఈ పెద్దమనుషులు బెదిరిపోయారు. ఈ మార్పులను వెనక్కు మళ్ళించలేమనే సంగతి వారికి అర్థమయింది. కనుకనే వారు సామ్రాజ్యవాద, ప్రతీఘాత విప్లవ శిబిరంలోకి జారుకున్నారు.

కార్మిక కర్షక మైత్రిపై ఆధారపడి విప్లవం అభివృద్ధిచెందింది. విప్లవసైన్యం కార్మిక కర్షక వర్గాలకు, పెటీబూర్జువా వర్గంలోని వామపక్ష విభాగాలకూ ప్రతినిధిగా నిలిచింది. క్యూబాలో విప్లవం తర్వాత ఏర్పడిన రాజ్యాధికారం కూడా ఈ వర్గాల ప్రయోజనాలనే ప్రతిబింబించింది.

1959లో ఫైడెల్ కాస్ట్రో దేశ ప్రధానిగా నియమితుడయ్యాడు. దానితో ప్రజల విప్లవ ప్రజాతంత్ర నియంతృత్వంలో మొదటి దశ ప్రారంభమయింది. తర్వాత కార్మికవర్గ నియంతృత్వమనే రెండో దశ ప్రారంభమైంది.

కార్మికవర్గ నియంతృత్వ స్థాపనతో దేశంలో సోషలిస్టు మార్పుల్ని సాధించటానికి అనువైన పరిస్థితులేర్పడ్డాయి. మొదటి రెండు సంవత్సరాల్లోను దేశ ఆర్థిక పునాదులతోపాటు కార్మికవర్గ రాజకీయ అధికారాన్ని పటిష్ఠ చేసుకునే క్రమం కొనసాగింది. సామ్రాజ్యవాద అభివృద్ధినిరోధక శక్తులు తెచ్చిపెడుతున్న చిక్కులకు వ్యతిరేకంగా క్యూబా సామాజిక ఆర్థికరంగాల్లో పరిమిత నికరంగా మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తోంది. రానురాను కొత్త రాజకీయ అధికా

రాన్ని కార్మికవర్గ నాయకత్వపాత్రను శ్రామిక ప్రజానీకం మరింత విస్తృత స్థాయిలో ఆమోదించింది.

1959 సం॥ మేలో క్యూబా ప్రభుత్వం మొట్టమొదటి వ్యవసాయ సంస్కరణ చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఆనాటికి ప్రభుత్వరంగంలో 40 శాతం భూమి సాగులో ఉంది. 30 శాతం భూమి చిన్నరైతుల చేతుల్లో ఉంది. మిగిలిన భూమి పెద్ద రైతుల చేతుల్లో, గ్రామీణ పెటీబూర్జువా వర్గం చేతుల్లోనూ ఉంది. వ్యవసాయ సంస్కరణచట్టం తేవడం అంటే అర్థం అమెరికా సామ్రాజ్యవాదంతో ప్రత్యక్షంగా తలపడటమే. ఎందుకంటే క్యూబాలోనున్న అతి పెద్ద భూ ఖండాలన్నీ అమెరికా చేతుల్లోనే ఉన్నాయి. అమెరికా క్యూబాను ఆర్థిక దిగ్బంధంలో ఉంచడానికి ప్రయత్నించింది. అది క్యూబానుండి చెక్కెర కొనటం బంద్ చేసింది. దానికవసరమైన నూనె సరఫరాను ఆపుచేసింది. మా దేశంలో ఆర్థిక సంక్షోభం సృష్టించడానికి ప్రయత్నించింది. సోవియట్ యూనియన్, తదితర సోషలిస్టు దేశాలు సకాలంలో క్యూబా నాదుకున్నాయి. అవి క్యూబా కవసరమైన నూనె వగైరా సరకులన్నీ సరఫరా చేశాయి.

ప్రజల అండదండలతో, సోషలిస్టుదేశాల సహకారంతో విప్లవ ప్రభుత్వం అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులను సాధించే చర్యలను తీసుకొంది. చెక్కెర మిల్లులన్నీ ప్రభుత్వం జాతీయం చేసింది. నూనె శుద్ధి కర్మాగారాలను, వార్తా ప్రసార వ్యవస్థలను అది జాతీయం చేసింది. సామ్రాజ్యవాదం క్యూబాపై కొత్త దాడులు కొనసాగించినప్పుడుకూడా మా పభుత్వం సోషలిజం దిశగా తన ప్రయాణాన్ని ఆపలేదు. 1960 సం॥ అక్టోబరు 13 వ తేదీన అది బ్యాంకులను, 400 బడా పరిశ్రమలను జాతీయం చేసింది.

ఆర్థిక పునాదిలో వచ్చిన మార్పులతోపాటు సామాజిక ఉపరినిర్మాణంలో కూడ మార్పులొచ్చాయి. 1976 సం॥లో సోషలిస్టుస్వభావం కలిగిన ఒక నూతన రాజ్యాంగాన్ని క్యూబా రూపొందించుకుంది. దానికిముందు ప్రజలంతా రాజ్యాంగ నిర్మాణంకోసం జరిగిన దేశవ్యాపిత చర్చల్లో చురుగ్గా పాల్గొన్నారు.

అయితే నిజానికి ప్రధానమైన మార్పులు జరిగింది, చటపరంగా మాత్రమే లేదు. కార్మికవర్గం మరింత వర్గ చైతన్యాన్ని సంతరించుకొంది. ప్రజల్లో అన్ని విభాగాలు కార్మికవర్గ నాయకత్వ పాత్రనుగుర్తించాయి. మిగిలిన లాటిన్ అమెరికా దేశాలకంటే భిన్నంగా క్యూబా కార్మికవర్గం ట్రాట్స్కీవాద సంస్కరణవాద ప్రభావాలను మొదటినుంచీ ప్రతిఘటించకలిగింది. అది కమ్యూనిస్టు అగ్రగామి దళాన్ని అనుసరించింది. అయినా అనేకఇబ్బందులు, అవాంతరాలు దానికి తప్పలేదు.

క్యూబాలో విస్తృత సంఖ్యలో పెట్టుబార్జువా ఉంది. అది ఒక పక్కన దోపిడీకి గురవుతున్నప్పటికీ సోషలిస్టు వ్యతిరేక భావాలు దాన్ని ప్రభావితం చేసాయి. అది గత కాలంనుండి వారసత్వంగా వచ్చిన ప్రభావం. క్యూబాపైన అమెరికాకి సిద్ధాంతరంగంలో బలమైన పట్టు ఉంటూ వచ్చింది. మిగిలిన లాటిన్ అమెరికా దేశాలన్నిటికంటె క్యూబాపైన దాడి ఎక్కువ కేంద్రీకరించారు. దాంతో పాటు క్యూబాలో విప్లవానికి పూర్వం నిరక్షరాస్యత, సాంస్కృతిక వెనకబాటుతనం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేశాయి. కనుక క్యూబా కార్మికవర్గం అన్యవర్గ ధోరణులను ప్రతిఘటించడం అనే అంశానికి గొప్ప ప్రాధాన్యత ఉంది.

విప్లవ ప్రభుత్వం ఫైడెల్ కాస్ట్రో నాయకత్వానికింద సామ్రాజ్యవాదానికి దాని ఏజంట్లకి వ్యతిరేకంగా విజయవంతంగా పోరాడగలిగింది. రష్యా విప్లవనేత లెనిన్ భావాలు క్యూబాలో సోషలిస్టు నిర్మాణ కాలములో గొప్ప పాత్ర వహించాయి.

క్యూబా విప్లవసైన్యం మిగిలిన విప్లవసంస్థల వలనే ఎంతో సాహసోపేతులైన కొద్దిమంది యువజనులతో కూడి ఉంది. సంఖ్యరీత్యా వారు తక్కువమంది అయినప్పటికీ క్యూబా శ్రామికప్రజలకు వారు అత్యుత్తమ ప్రతినిధులు. వారి లక్ష్యం క్యూబా శ్రామికప్రజలకు స్వేచ్ఛాయుతమైన, ఆనందకరమైనజీవితం సాధించడమే. విప్లవం జయించినతర్వాత క్యూబా ప్రభుత్వం ఏర్పాటుచేసిన మిలీషియా (ప్రజా రక్షక దళం)లో అత్యధిక సంఖ్యలో కార్మిక, కర్షకులు చేరారు. వాంతోపాటు శక్తివంతమయిన ట్రేడ్‌యూనియన్లు, తదితర ప్రజాసంస్థలు ఆవిర్భవించాయి. సోషలిజం లక్షలాదిమంది ప్రజల జీవితలక్ష్యంగా మారింది.

నూతన జీవిత నిర్మాణంలో మా ప్రజలు రెండు ప్రధాన విషయాలు గ్రహించారు. తమను ఫ్యాక్టరీలకు, భూమికి సకల ఉత్పత్తి సాధనాలకు యజమానులుగా చేసిన విప్లవాన్ని తామే కాపాడుకోవాలనేది మొదటి విషయం. తాము ఎంత ఉత్పత్తి చేస్తే అంతే అనుభవించగలుగుతారు అనేది రెండో విషయం.

నూతన క్యూబా అవతరించినప్పటినుండి కార్మికవర్గం దేశాన్ని విదేశ పెత్తనంనుండి, ఆర్థిక వెనుకబాటుతనంనుండి విముక్తి చేయడానికి, సోషలిస్టు సమాజాన్ని నిర్మించడానికి తన అధికారాన్ని ఉపయోగించింది. మా దేశంలో సోషలిజం అడ్డదిడ్డంగా ఉన్న పెట్టుబడిదారీ శిథిలాలపై నిర్మించవలసి రావడంవల్ల ఈ కర్తవ్య నిర్వహణ మరింత కష్టమయింది. ఇంధన వనరులు తగినన్ని లేకపోవడం, సోషలిస్టు దేశాలకు సుదూరంగా ఉండటం వగైరా అంశాలు ఈ కర్తవ్యాన్ని మరింత కష్టతరం చేశాయి. అయినప్పటికీ మా దేశాన్ని 1958 సం॥లో చూసిన వారు ఈవేళ చూస్తే అది సాధించిన విజయాలను, మార్పులను చూసి ఆశ్చర్యపడక

తప్పదు. పెద్ద పెద్ద నగర శివార్లలో ఒకనాడుండే గుడిసెలు, మురికి పరిసరాలు ఈ రోజు లేవు. ఆకలితోనున్న పిల్లలు క్యూబాలో కనిపించరు. వ్యభిచార దళాలు లేవు. నిరుద్యోగం, నిరక్షరాస్యత, వర్ణ వివక్షత, మహిళల అసమానత రద్దయ్యాయి.

క్యూబా పౌరుల సగటు విద్యాస్థాయి 6 వ తరగతి ప్రజల్లో అత్యధికుల కనీస విద్యాస్థాయి రాబోయే కాలంలో 9 వ తరగతి అవుతుంది. కొత్త మేధావి వర్గం తయారవుతోంది. ప్రజాపాలనలో క్యూబా శాస్త్రీయంగా బాగా పురోగ మించిందనడానికి ఇంటర్ కాస్మోస్ కార్యక్రమంలో క్యూబా పాల్గొనగలగడమే నిదర్శనం.

విప్లవానికి ముందు లొంగుబాటుతనం, బానిస విధేయత క్యూబాలో సర్వ సాధారణంగా ఉండేవి. ఇవ్వాళ మాది స్వేచ్ఛాప్రియులయిన దేశభక్తుల దేశం. దేశాన్ని చివరి రక్తపుబొట్టువరకూ కాపాడాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా ఏర్పడిన స్థానిక ప్రజాదళాలే దానికి నిదర్శనం. క్యూబా కార్మికవర్గ అంతర్జాతీయతకు కట్టుబడివున్న దేశం. వర్ధమాన దేశాలు నిరక్షరాస్యత, రోగాలు నిర్మూలించటానికి, కొత్త జీవితాన్ని నిర్మించటానికి, తమ విప్లవ విజయాలను పరిరక్షించుకోడానికీ సాగిస్తున్న పోరాటంలో వేలాది మంది క్యూబా డాక్టర్లు, ఉపాధ్యాయులు మొదలయినవారు తోడ్పడటమే దీనికి నిదర్శనం.

ఇరవై ఏళ్ళకు పైగా అమెరికా క్యూబాను ఆర్థిక దిగ్బంధంలో ఉంచింది. అయినా మా సగటు జాతీయాదాయం మిగిలిన లాటిన్ అమెరికా దేశాలలోకంటె వేగంగా పెరుగుతోంది. 1982 లో మా జాతీయాదాయం 2.7 శాతం పెరగ్గా లాటిన్ అమెరికాలోని మిగిలిన దేశాల జాతీయాదాయం సగటున ఒక శాతం పడిపోయింది.

మా ప్రజల జీవనస్థాయి ఇప్పటికీ తక్కువే అయినప్పటికీ భవిష్యత్తు ఎడల వారి విశ్వాసం, ఆశావాదం అపారం. నిరుద్యోగం, సంక్షోభం లాంటిది క్యూబాలో లేనందువల్ల, అన్నిటికంటె ముఖ్యంగా దోపిడీ రద్దవటంవల్ల ఇది సాధ్యం అయింది. సిమ్రయాలో క్యూబా సభ్యత్వం కలిగి ఉండటంవల్ల సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాల సహాయం దానికి నిరంతరం అందటంవల్ల అది తన సోషలిస్టు పునాదులను బలోపేతం చేసుకోగలిగింది. రాను రాను మా ఆర్థికవ్యవస్థ మిగిలిన సోషలిస్టు దేశాల ఆర్థిక వ్యవస్థలతో జోడించబడుతోంది.

తమ జీవనస్థాయి పెంచాలంటే శ్రమ ఉత్పాదకత పెరగాలని, పొదుపు క్రమశిక్షణ అలవడాలని క్యూబా శ్రామిక ప్రజలకు తెలుసు. ఉత్పత్తిని సమర్థవంతంగానిర్వహించటం అనేది మా ప్రస్తుత ప్రధాన లక్ష్యం.

ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయటంతోపాటు దేశరక్షణ అవసరాలను కూడ క్యూబా ప్రజలు దృష్టిలో ఉంచుకొన్నారు. అదేసమయంలో ఇతర సోషలిస్టు దేశాల్లాగానే క్యూబా కూడ శాంతికోసం, యుద్ధానికి వ్యతిరేకంగా పోరాడుతుంది. నికరాగ్వాకి వ్యతిరేకంగా అమెరికా సాయుధజోక్యం చేసుకోవాలని ఆలోచిస్తుంది. జాతీయ విమోచనకోసం, ప్రజాస్వామ్యంకోసం పోరాడుతున్న సాల్వెడార్ ప్రజలను ఓడించాలని ప్రయత్నిస్తోంది. ఇటువంటి ప్రయత్నాలను తిప్పికొట్టాలని ప్రపంచ ప్రజానీకానికి క్యూబా విజ్ఞప్తి చేస్తోంది.

మంకాడా దాడి 30 వ వార్షికోత్సవ సందర్భంగా మాట్లాడుతూ ఫైడల్ కాస్ట్రో ఇలా పేర్కొన్నాడు: "మనం చాల కష్టతరం అయిన, ప్రమాదకరం అయిన పరిస్థితుల్లో ఉన్నాం. యుద్ధప్రమాదం స్థానికంగానేకాదు. ప్రపంచవ్యాప్తంగా ఉంది. ఇటువంటి పరిస్థితిని ఎదుర్కోవాలంటే కృతనిశ్చయం, ఉక్కు క్రమశిక్షణ కావాలి. శత్రువుచేసే బెదిరింపులకు ఏమాత్రం లొంగరాదు."

క్యూబాలో కార్మిక విప్లవం జయించకపోతే అది తన దేశంలో అమెరికా సామ్రాజ్యవాద పెత్తనాన్ని నిర్మూలించలేక పోయేది. అదే సమయంలో కార్మిక వర్గం రాజకీయ ఆర్థిక రంగాలలో తన ప్రతిభను ప్రదర్శించక పోయినట్లయితే, అది అప్రమత్తతతో దేశాన్ని కాపాడుకోలేక పోయినట్లయితే విప్లవం ఓడిపోయి ఉండేది.

లాటిన్ అమెరికాలో అనేక దేశాలలో అనేక ప్రభుత్వాలు తీసుకొనే మౌలిక చర్యలు విప్లవ ప్రజాతంత్ర పరిధిని దాటిపోలేదు. ఆ దేశాల్లో సామాజిక మార్పు కోసం కార్మికవర్గం తన చారిత్రక పాత్రను నిర్వహించడంలో విఫలం కావటంవల్ల ఆ దేశాల్లోని ప్రజాతంత్రవాదులు అనేక సందర్భాలలో వెనుక్కు మళ్లాల్సి వచ్చింది.

క్యూబా కమ్యూనిస్టు పార్టీ నిర్మాతలు ఈ కర్తవ్యాన్ని ప్రధానమైన కర్తవ్యంగా భావించారు. కనుకనే వారు మొదట్నుండి కార్మికవర్గాన్ని సక్రమమైన పంథాలో ఎడ్యుకేట్ చేశారు. వారి సాంప్రదాయాలను తర్వాత వచ్చినవారు కొనసాగించారు. 1975 సం॥లో జరిగిన మొదటి క్యూబా కమ్యూనిస్టు పార్టీ మహాసభలో మా ప్రజల సుదీర్ఘ పోరాట చరిత్రను ఫైడెల్ కాస్ట్రో వివరించారు. మంకాడా దాడిలో పాల్గొన్నవారు కమ్యూనిస్టులనే సంగతి చాల మందికి తెలీదు. నిజానికి వారి అభిప్రాయాలు కమ్యూనిస్టు పార్టీ సభ్యుల అభిప్రాయాలు ఏకీభవించాయి.

మొదటిది, అంతిమ లక్ష్యం యెడల కార్మికవర్గ ఉద్యమ సూత్రాల యెడల పాత కమ్యూనిస్టులకు కొత్త కమ్యూనిస్టులకు ఏకాభిప్రాయం ఉంది. దానివల్ల

వారంత ఒకే సంస్థగా మారటానికి అవకాశం ఏర్పడింది. మార్క్సిస్టు భావాలతో ఏకీభవించని వారు మార్క్సిజాన్ని తెలియకుండానే వ్యతిరేకించినవారు వాస్తవాలు గ్రహించిన తర్వాత ఐక్య విప్లవ సంస్థలో చేరారు. తర్వాత కాలంలో వారంతా కార్మికవర్గ సిద్ధాంతాన్ని స్వీకరించారు.

రెండోది. ఒక ఉమ్మడి వేదికపైన విప్లవకారులు ఐక్యంకావటం అంటే అర్థం సకల ప్రగతిశీల శక్తులు ఐక్యంకావటమే. దానివల్లనే మేము అమెరికా సామ్రాజ్యవాద దాడిని తిప్పికొట్టగలిగాం. ఆర్థిక, రాజకీయ రంగాలలో అనేక పొరపాట్లు జరిగినప్పటికీ, వాటిని దిద్దుకొని నిలబడగలిగాం. విప్లవకారుల మధ్య అటువంటి ఐక్యతలేకుండాఉంటే, చిన్న తప్పులు కూడ పెద్ద ప్రమాదాలకు దారి తీసేవి. గ్రెనడా ఉదంతం ఈ అంశాన్ని మరోసారి రుజువు చేస్తోంది.

మూడవది. కార్మికవర్గ నాయకత్వంలో క్యూబా ప్రజలు నిజమైన అంతర్జాతీయతా వాదులుగ మారారు. దానికి ప్రతిగా వారికి అంతర్జాతీయ సహాయం ఎప్పుడూ లభిస్తూ ఉంది. సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాలు క్యూబా విప్లవం యెడల ఎప్పుడూ సోదర వైఖరిని కలిగి ఉన్నాయి.

మా ప్రజలు కమ్యూనిస్టు పార్టీని తమ లక్ష్యాలకు ప్రతిరూపంగా భావిస్తారు. దాని నాయకత్వం కింద వారు పురోగమిస్తూ నూతన విజయాలను సాధిస్తున్నారు.

***

లెబనాన్‌లో అమెరికా - నాటో కూటముల జోక్యం ఏం నిరూపిస్తోంది

రఫీక్ శమ్‌హాన్

లెబనాన్ కమ్యూనిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు

లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడిచేసి సంవత్సరం దాటిపోతోంది. అమెరికా సామ్రాజ్యవాదం ఇజ్రాయిల్ దురాక్రమణదార్లకు అన్నివిధాల తోడ్పడినది. వారు ఇపుడు దురాక్రమణలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. అయినా లెబనాన్‌లో వారి లక్ష్యాలు పూర్తిగా నెరవేరలేదు. ఇజ్రాయిల్ సైనికవాదులతో సహా ఏ ఒక్కరూ లెబనాన్ ప్రజలను శరణుజొచ్చేలా చేయలేకపోయారు. స్థానిక ఫాసిస్టులుగాని లెబనాన్ సైన్యంగాని, లెబనాన్ ఫలాంగిస్టులుగాని, అరబ్ అభివృద్ధి నిరోధక ప్రభుత్వాలుగాని ఈ పని చేయలేకపోయాయి. అంతర్జాతీయ ప్రజాభిప్రాయాన్ని ఖాతరుచేయకుండా అమెరికా ఇపుడు రంగంలోకి వచ్చింది. మరికొన్ని నాటో దేశాలు కూడ ఈ జోక్యంలో భాగం పంచుకొంటున్నాయి. ఇది ఒక ప్రధాన సాంప్రదాయక లక్ష్యాన్ని సాధించటానికి జరుగుతున్న జోక్యం. అది లెబనాన్ ప్రజలను లొంగదీసుకోవటం, క్యాంప్‌డేవిడ్ గొలుసులో మా దేశాన్ని మరో లింకుగా మార్చడం. సిరియాను వెనక్కు నెట్టడం, పాలస్తీనా సమస్యను చెరిపి వేయటం మొత్తం మధ్యాసియాపైన తన పెత్తనాన్ని సాగించుకోవటం ఇవీ అమెరికాకున్న ప్రధాన లక్ష్యాలు.

ఇజ్రాయిల్ దురాక్రమణ లాగానే అమెరికా-నాటో జోక్యం కూడా అంతర్జాతీయ ఉద్రిక్తతల కాలంలో జరుగుతోంది. ఈ ఉద్రిక్తతకు ప్రధాన కారణాలు అమెరికన్ సామ్రాజ్యవాదమే. ముఖ్యంగా రీగన్ అధికారంలోనికి వచ్చిన తర్వాత ఈ విధానం మరింత బహిరంగంగా నిర్వహించబడుతోంది. పరిస్థితి తీవ్రంగా మారుతోంది. పరిమిత లేదా సార్వత్రిక అణుయుద్ధానికి దిగటానికీ వారు ప్రయత్నాలు చేస్తున్నారు. పిచ్చెత్తినట్లు సైనిక సన్నాహాలు చేసుకొంటున్నారు. సైనిక

వ్యూహాత్మక సహతూకాన్ని దెబ్బతీటయంకోసం తన దురాక్రమణ పథకాలను నెర వేర్చుకోవడానికి సామ్రాజ్యవాదానికి అవకాశం ఇవ్వడం కోసం వారు తంటాలు పడుతున్నారు. రాను రాను మరిన్ని ఎక్కువ దేశాల్లో సామ్రాజ్యవాదం జోక్యం చేసుకుంటుంది. సముద్రాల్లో యుద్ధ నౌకలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. రాపిడ్ డిప్లాయ్‌మెంట్ దళాలు విదేశాల భూభాగాలపై నెలకొల్పబడుతున్నాయి. అమెరికా సైనిక స్థావరాల సంఖ్య పెరుగుతూనే ఉంది. అమెరికా సైనిక విన్యాసాలు పెరుగు తూనే ఉన్నాయి.

దీనికి మధ్యాసియా ఒక ఉదాహరణ. గత ఆకురాలు కాలంలో 'బ్రయిట్ స్టార్ 83' అనే పేరుతో సైనిక విన్యాసాలు జరిగినాయి. దీనిలో అమెరికా సైనిక దళాలు పాల్గొన్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో అమెరికా యుద్ధ నౌకల సంచారం పెరి గింది. కొన్ని మధ్యాసియా దేశాలు, అమెరికాతో కలిసి సైనిక దళాలకి శిక్షణ ఇవ్వటం అనే పథకం రూపొందించబడుతోంది. సూయెజ్ సరుకులకి రవాణా మార్గా లకి ప్రమాదం వాటిల్లకుండా ఉండేందుకుగాను ఈ సైనిక దళాలకు శిక్షణ ఇవ్వ బోతున్నట్లు వారు పేర్కొంటున్నారు. అసలు లక్ష్యం ఏమిటంటే ఈ ప్రాంతా లలో ఉన్న దేశాలపైన కావాలనుకొన్నప్పుడు దాడిచేయటం ఈ ప్రాంత ప్రజల పోరాటాలను అణచివేయటం అమెరికా దురాక్రమణ వ్యూహానికి అనుగుణంగా మధ్యాసియాను తమ తోకగా తయారుచేసుకోవటం. ఇవి వారి లక్ష్యాలు. ఇదే విషయాన్ని 1983 సెప్టెంబర్ 20 తేదీన అరబ్ దేశాల కమ్యూనిస్టు వర్కర్స్ పార్టీలు తమ ఉమ్మడి ప్రకటనలో స్పష్టం చేశాయి. ఈ ప్రాంతంలో అమెరికా చేసే చర్యలన్నీ సోవియట్ యూనియన్‌కి, అంతర్జాతీయ శాంతికి వ్యతిరేకంగా రూపొందించబడ్డాయి.

లెబనాన్‌లో జరుగుతున్న సంఘటనలు ఈ అంచనా సరయినదని రుజువు చేస్తున్నాయి. లెబనాన్‌లో తనకి ఒక శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకోవడానికి అమె రికా ప్రయత్నిస్తోంది. లెబనాన్‌లో కొద్దికాలం పాటు మాత్రమే అమెరికా నావికా దళాలు ఉంటాయని అమెరికా ప్రభుత్వం ఇస్తున్న హామీలను ప్రజలు మర్చిపోయి చాలా కాలం అయింది. అమెరికా పాలకులు లెబనాన్‌లో తమ సైనిక దళాలను కనీసం 18 నెలలు ఉంచబోతున్నాం అని స్పష్టం చేశారు. మా సముద్ర తీరాలను అమెరికా యుద్ధ నౌకలు పట్టుకు వేలాడుతున్నాయి.

అమెరికా సైనికవాదులు చెప్తున్నట్లుగా వారు అక్కడికి 'ఆత్మరక్షణ' కోసం రాలేదు. వారు లెబనాన్ ప్రజలపైన ప్రత్యక్షంగా దాడి చెయ్యటానికే వచ్చారు. ఇజ్రాయిల్ దురాక్రమణదారులతో వాటా పంచుకోవడానికే వచ్చారు. అమెరికా యుద్ధ విమానాలు పెద్ద స్థాయిలో కేంద్రీకరింపబడి ఉన్నాయి. మా దేశాన్ని తమ ప్రయోజనాల పరిధిలో ఉంచని అనగలిగిన తెంపరితనం అమెరికా అధ్యక్షులకుంది.

లాగా అమెరికా విదేశాంగ మంత్రి జార్జి షుల్జ్ లెబనాన్‌లో పరిస్థితి ప్రశాంతంగా మారినప్పటికి అక్కడ కొన్ని వ్యూహాత్మక ప్రదేశాలలో తమ దళాలు ఉండటం కొనసాగుతుందని పేర్కొన్నాడు. బహుళజాతి దళాలనబడే దళాలు (అమెరికన్ సైనికాధికారులు వాటినలా పిలుస్తున్నారు) బీరుట్ వరకే పరిమితం అయి ఉండవని వారు బహిరంగంగానే చెప్తున్నారు. లెబనాన్ ప్రభుత్వం కావాలని కోరితే ఈ దళాలు లెబనాన్ పర్వతాల వరకూ, అలాగే ఆవలి నది వరకూ విస్తరిస్తాయని వారు ప్రకటిస్తున్నారు.

అమెరికా ఇస్రాయిల్ దేశాలమధ్య పొత్తుకు గల కారణాలు దానివలన వచ్చిన ఫలితాలు స్పష్టం అవుతూనే ఉన్నాయి. అమెరికా, ఇస్రాయిల్‌లు రూపొందించిన ముసాయిదా (మధ్యాసియా పరిష్కారానికి) లలో పెద్ద తేడా ఏమీ లేదు. ఇస్రాయిల్ వైఖరి వాషింగ్టన్‌కు చాలా లాభదాయకంగా ఉంది.

అసలు సంగతి ఇది. ఈ భాగస్తుల మధ్య (ఇస్రాయిల్ అమెరికాల మధ్య) అప్పుడప్పుడూ తలెత్తే భేదాభిప్రాయాలు కేవలం ఎత్తుగడలకి సంబంధించినవి మాత్రమే.

లెబనాన్‌లో అమెరికా రాజకీయ సైనిక చర్యలు పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుస్తోంది. ఎంతో ప్రాణనష్టం జరుగుతోంది. మా దేశాన్ని అస్థిరం చేయటం మాత్రమే కాక అమెరికా దాన్ని కావాలని నాశనం చేస్తోంది. మా సర్వసత్తాకతకున్న పునాదుల్ని బలహీన పరుస్తోంది. లెబనాన్ దక్షిణ భాగంలో తిష్ట వేసుకొన్న ఇస్రాయిల్ లక్ష్యాలు కూడా ఇవే. లెబనాన్ దక్షిణ భాగాన్ని శాశ్వతంగా కబళించి తర్వాత క్రమంగా మిగిలిన అరబ్ భాగాలని స్వాహా చేయడానికి అది ప్రయత్నిస్తోంది.

లెబనాన్‌ని ఇతర అరబ్ దేశాలను మత ప్రాతిపదికపైన విభజించాలని ఇస్రాయిల్ ప్రయత్నిస్తోంది. 1980 దశకంలో 'ఇస్రాయిల్ వ్యూహం' అనే పత్రాన్ని అది విడుదల చేసింది. దానిని ప్రపంచ యూదు దురహంకార సంస్థ తయారు చేసింది. లెబనాన్ వార్తాపత్రిక 'అల్‌నిదా' దీనిని పునర్ముద్రించింది. లెబనాన్ ఇప్పటికీ మెరొనైట్, క్రిస్టియన్, సున్నీ, డ్రూజ్, షియా భాగాలుగా విభజించబడి ఉండాలని ఈ పత్ర రచయితలు సెలవిచ్చారు. మొత్తం అరబ్ ప్రపంచ భవితవ్యం ఏమిటో ఈ పత్రాన్ని చూస్తే అర్థం అవుతుంది.

దురదృష్టవశాత్తు ఫాదర్ అబ్రాహాం, అబే పేస్తాని, చార్లెస్ మలిక్ వగైరా మితవాద క్రైస్తవ సంఘానికి చెందిన వ్యక్తులు మా దేశంలో కూడా 'మరొనైట్ క్రైస్తవ ప్రభుత్వం' అనే నినాదాన్నిస్తున్నారు.

ఇజ్రాయిల్ పాలకుల పథకాల ప్రకారం సిరియా సముద్రతీర ప్రాంతాలలో ఒక షియా ప్రభుత్వాన్ని హోరెబ్‌లో ఒక సున్నీ ప్రభుత్వాన్ని డెమాస్కస్‌లో మరో సున్నీ ప్రభుత్వాన్ని స్థాపించాలని అనుకొంటున్నారు. ఈ సున్నీ ప్రభుత్వాలు రెండిటి మధ్య కూడా విభేదాలు కల్పించటం వారి పథకాలలో భాగం. డ్రూజ్ ప్రజలు కూడ తమ సొంత ప్రభుత్వాలని ఏర్పాటు చేసుకొంటారు. గోలన్ హైట్స్‌ని డ్రూజ్ ప్రభుత్వంలో భాగంగా మార్చవచ్చు. ఈజిప్టు, ఇరాక్ వగైరా ఇతర అరబ్ దేశాలను కూడా ఆఖరికి టర్కీ, ఇరాన్, పాకిస్తాన్ లాంటి దేశాలను సైతం ఈ పద్ధతుల్లో విభజించాలని ఇజ్రాయిల్ పాలకుల పథకం. ఆ రకంగా చిన్న చిన్న దేశాలను రూపొందించి వాటిలో అవి కొట్టుకు చచ్చేలా చేయటం ద్వారా తన సరిహద్దులను భద్రంగా ఉంచుకోగలనని ఇజ్రాయిల్ భావిస్తోంది. అంతే గాక ఆ ప్రాంతం మొత్తం మీద పెత్తనం చేయొచ్చని అది ఆశిస్తోంది.

అయితే అమెరికా తన అత్యంత ఆధునిక మారణాయుధాలతో లెబనాన్ ప్రజలపై ఎందుకు దాడి చేయాల్సి వచ్చింది?

దీనికి సమాధానం కావాలంటే తమ సాయుధ కార్యాచరణ ద్వారా, సమ్మెల ద్వారా, ప్రదర్శనల ద్వారా, సామూహిక కార్యకలాపాల ద్వారా ఇజ్రాయిల్ ఆక్రమణని ఫలాంగిస్టుల అజమాయిషీని వ్యతిరేకిస్తున్న లెబనాన్ ప్రజల వీరోచిత పోరాటాన్ని అర్థం చేసుకోవాలి. మా ప్రజలు లెబనాన్-ఇజ్రాయిల్-అమెరికా ఒప్పందాలని తిరస్కరిస్తున్నారు. ఆ ఒప్పందం ప్రకారం విదేశీ సైన్యాల ఆక్రమణ చట్టబద్ధం అయిపోతుంది. అంతేగాక దక్షిణ లెబనాన్ మిగిలిన దేశం నుండి విడిపోతుంది. సార్వభౌమాధికారం, స్వాతంత్ర్యం అంతం అయిపోతాయి. అమెరికా ఇజ్రాయిల్ దేశాల కీలుబొమ్మగా మారిపోతుంది. మిగిలిన అరబ్ ప్రపంచం నుండి లెబనాన్‌ని వేరు చేస్తుంది. దాని వలన సిరియా భద్రత కూడా దెబ్బ తింటుంది. అంతేగాక ఇజ్రాయిల్ పాలకులు దాడిచేసినప్పుడు ఎదురులేని పరిస్థితులు ఏర్పడతాయి.

అమెరికా-నాటో జోక్యం కొనసాగుతున్న ఈ సందర్భంలో పరిస్థితి ఎలా రూపొందుతుందో గుర్తు చేసుకోవాలి.

1980 మేలో అమెరికా ఆధ్వర్యంలో లెబనాన్‌కి ఇజ్రాయిల్‌కి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. అయితే అది విఫలం అయిందనే సంగతి ఆ ఒప్పందాన్ని సమర్థించేవారికి, విమర్శించేవారికి ఇరువురికి అర్థం అయింది. ఆ ఒప్పందాన్ని తిరస్కరిస్తూ ఇజ్రాయిల్ దళాలు బేషరతుగా మా దేశం నుండి తొలగిపోవాలనే డిమాండ్‌తో ఒక జాతీయ విమోచన సంఘటన ఏర్పడింది. అత్యధిక లెబనాన్ ప్రజలను అది సమీకరించగలుగుతోంది. సిరియా కూడా ఈ ఒప్పందాన్ని తిరస్క-

రించి లెబనాన్ దేశభక్తులను బలపర్చింది. మా ప్రజలకి తెలియకుండా ఇజ్రాయిల్. లెబనాన్, అమెరికా ప్రభుత్వాలు చాటుమాటున చేసుకొన్న ఒప్పందానికి ఇది పరాజయం.

లెబనాన్ జాతీయ ప్రతిఘటన దళాల వీరోచిత కార్యకలాపాలు ఇజ్రాయిల్‌లో కూడ అంతర్గత రాజకీయ పరిస్థితి పైన ప్రభావం కలిగిస్తుంది. ఆక్రమణదారులకు నిరంతరాయంగా పాదార్థికనష్టం జరుగుతోంది. ప్రాణనష్టం జరుగుతోంది. ఇంతకుముందు ఆక్రమించుకొంటున్న భూభాగాల పైన సైనిక దళాలను అట్టిపెట్టి ఉంచటం అసాధ్యం అని ఇజ్రాయిల్ పాలకులకి అర్థం అవుతుంది. యూదు మత దురహంకార ముఠా ఇపుడు సందిగ్ధావస్థలో పడింది. తమ సైనిక దళాలని కాపాడుకోవడానికి ఆత్మరక్షణ చర్యలు తీసుకోవాలా ? లేక పెద్ద ఎత్తున మరోసారి దాడి చెయ్యాలా ? అనే సమస్య దాన్ని పట్టి పీడిస్తోంది. మరోసారి ఇజ్రాయిల్ లెబనాన్ ప్రజలపై పెద్ద ఎత్తున దాడి చేసే అవకాశాన్ని కాదనలేం.

అయితే దురాక్రమణదార్లకి వ్యతిరేకంగా పోరాడుతున్న దేశభక్తి దళాల బలలే నిశ్చయం అన్ని రకాలుగా అందుతున్న సోవియట్ సాయం అలాగే సిరియాకు సోవియట్ యూనియన్ అందిస్తున్న సాయం వీటన్నింటి వల్ల ఒక నూతన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి ఇజ్రాయిల్‌కు అమెరికాకు ఇబ్బందులను పెంచుతోంది. ఈ ఇబ్బందుల వల్ల ఇజ్రాయిల్ పాక్షికంగా తన సైనిక దళాలను కొంతవరకు ఉపసంహరించుకొని 'సురక్షితం' అయిన ప్రదేశాలకు చేరుస్తుంది.

లెబనాన్ అధికారులు సిగ్గులేకుండా ఇజ్రాయిల్ దళాలని ఉపసంహరించుకోవద్దని విజ్ఞప్తులు చేస్తున్నారు. ఇపుడు లెబనాన్ దక్షిణ భాగము లెబనాన్ పర్వత ప్రాంతాల్లో గణనీయమైన భాగాలు బికాలోయ ఇపుడు ఆక్రమణ కిందే ఉన్నాయి. లెబనాన్ పర్వత ప్రాంతాలను జాతీయ దేశ భక్తియుత శక్తులు తమ స్థావరాలుగ మార్చుకున్నాయి. వారిని అణచడానికి లెబనాన్ ప్రభుత్వం ఇజ్రాయిల్, అమెరికా ప్రభుత్వాల సహాయం అర్థిస్తోంది. దానికోసం పశ్చిమ బీరూట్ దక్షిణ భాగాన్ని అమెరికాకు అప్పజెప్పడానికి అది సిద్ధంగా ఉంది. పర్వత ప్రాంతాలనుండి తమ సైన్యాలను వెనక్కి రప్పించడానికి లెబనాన్ పాలకులు తంటాలు పడుతున్నారు

తనదూత రాబర్ట్ మెక్ ఫార్లేన్ ద్వార అమెరికా లెబనాన్ సంక్షోభానికి 'నూతన పరిష్కార మార్గాలు' సూచించింది. ఇతగాడు తర్వాత కాలంలో అమెరికా అధ్యక్షునికి సలహా దారునిగా మారాడు. ఆ పరిష్కార మార్గాలివి – దేశంలో ఉన్న దక్షిణ భాగాల్ని ఇజ్రాయిల్‌కి ధారాదత్తం చేయాలి. బికాలోయలోని కొన్ని భాగాలను, లెబనాన్ పర్వత ప్రాంతాన్ని కూడ దానికి ఇచ్చేయాలి. సిరియా దళాలని ఉపసంహరించుకొనేలా దానిపై వత్తిడి తీసుకురావాలి. తర్వాత జాతీయ సంఘటన

దళాల్ని ఓడించి వారి అజమాయిషీలో ఉన్న భూభాగాలను స్థానిక ఫాసిస్టు దళాలకు అప్పజెప్పాలి.

ఈ ప్రతిపాదనలను డెమాస్కస్ తిరస్కరించడంతో లెబనాన్‌లో అమెరికా విధానం మరింత సంక్షోభంలో పడింది. దీంతో ఆగ్రహం చెందిన అమెరికా సిరియాని, ఇతర శాంతి కాముక ప్రగతి శీల శక్తుల్ని తీవ్రంగా బెదిరించింది. పైగా లెబనాన్‌లో అది బహిరంగంగా జోక్యం చేసుకుంది.

ఇంతవరకు సాధించిన ఫలితాలేమిటి? లెబనాన్ సైన్యాలు ఇంతవరకు పర్వత ప్రాంతాల్లోకి ప్రవేశించలేకపోయాయి. బీరూట్‌కి దక్షిణ భాగంలో కూడా అవి ప్రవేశించలేకపోయాయి. అందుకని అధికారులు ఒక యుద్ధ విరమణ ఒప్పందాన్ని అంగీకరించాల్సి వచ్చింది. ఇది ప్రతిఘటనా శక్తులకు విజయం. దేశభక్తియుత శక్తులు అమెరికా యుద్ధ నౌకలపైన, యుద్ధ విమానాలపైన దాడులు చేయ కలుగుతున్నాయి.

నిర్యుద్ధ సంధి జరిగిన తరువాత ఒక జాతీయ చర్చా సంఘాన్ని ఏర్పాటు చేయగానే ఈ పరిణామం గిట్టని శక్తులన్నీ నిర్యుద్ధ ఒప్పందాన్ని ఉల్లంఘించ డానికి ప్రయత్నించాయి. ఈ ప్రయత్నాలు చర్చా కమిటీ కొన్ని సానుకూల ఫలితాలు సాధిస్తున్న సమయాల్లో మరింత జోరుగా సాగాయి. ఇజ్రాయెలీ ఆక్రమణను అంతం చేయడానికి ఇజ్రాయిల్, లెబనాన్ ప్రభుత్వాల మధ్య 1983 సం॥ మే 17 వ తేదీన జరిగిన ఒప్పందాన్ని రద్దు చేయడానికి అవకాశాలేర్పడుతున్న సందర్భాల్లో వారి ప్రయత్నాలు మరింత ఎక్కువగా సాగాయి. లెబనాన్ జాతీయ విమోచన సంఘటనకు, సిరియాకు,పాలస్తీనా,ప్రతిఘటనోద్యమానికి మధ్య విభేదాలు సృష్టించ డానికి సామ్రాజ్యవాదము,అభివృద్ధి నిరోధకశక్తులు అనేక రకాల ప్రయత్నించాయి. ఇజ్రాయిల్‌తో వ్యూహాత్మక సంఘటన విస్తృతం చేసుకోడానికి అమెరికా ప్రయత్నం చేస్తోంది. లెబనాన్ దేశభక్తియుత శక్తులపైన దాడి చేయడంలో సిరియాపైనకొత్తగాఇజ్రాయిల్‌ను భాగస్వామిగాఉంచుకోవాలని అమెరికాభావిస్తోంది. అయితే ఈ చర్యల ఫలితాలు ఎట్లా ఉంటాయి అనేది ఇప్పుడే చెప్పలేం. వారి పథకాలు నెరవేరితే మరోసారి లెబనాన్ సాయుధ సంఘర్షణల మయమవుతుంది.

ఈ వేళ మనం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వచ్చింది పరిస్థితి ఎట్లా మారినా దానిని పట్టుకోడానికి సిద్ధంగా ఉండాలి. మన సభ్యులు సాను భూతిపరులు మరింత ఐక్యంగా వ్యవహరించాలి. జాతీయ దేశభక్తియుత శక్తుల అజమాయిషీలోనున్న అరాజకత్వాన్ని, అస్తవ్యస్త పరిస్థితిని రూపుమాపాలి. అయితే లెబనాన్ ప్రభుత్వంతన ఏజెంట్ల ద్వారా జాతీయ దేశభక్తియుత శక్తులకు వ్యతిరేకంగా కుట్రలుచేయొచ్చు. అమెరికా కూడ జరుగుతున్న చర్చలను పెడదోవ

పటించడానికి ప్రయత్నిస్తోంది. ఇజ్రాయిల్‌తో ఉన్న ఒప్పందాన్ని మొత్తంగా తిరస్కరించడం ద్వారా, ఇజ్రాయిల్ సైనిక దళాలు ఆక్రమిత ప్రాంతాలనుంచి బేషరతుగా పూర్తిగా వైదొలగటం ద్వారా మాత్రమే, ప్రభుత్వ యంత్రాంగంలో ఫాసిస్టు ఫలాంగిస్టు పార్టీ ప్రతినిధులను తొలగించడం ద్వారా మాత్రమే పైన పేర్కొన్న పరిణామాలను అడ్డుగొట్టడం సాధ్యమవుతోంది. కేవలం ఈ ప్రాతిపదిక పైన మాత్రమే నిజమైన జాతీయ పరిష్కారం సాధ్యమవుతుంది. దేశ స్వాతంత్ర్యాన్ని భౌగోళిక సమగ్రతను పునరుద్ధరించడం సాధ్యమవుతుంది. అరబ్ ప్రపంచంలో లెబనాన్ ఒక న్యాయమైన భాగంగా మార్చడం సాధ్యమవుతుంది. లెబనాన్ సమాజాన్ని పునర్నిర్మించడం సాధ్యమవుతుంది. లెబనాన్ ప్రజాతంత్ర అభివృద్ధికి లెబనాన్ ప్రజలకున్న హక్కుకు ఇది హామీ.

మాదేశం ఇటీవలి కాలంలో ప్రమాదకరమైన అంతర్జాతీయ సంఘటనలకు కేంద్రంగా మారింది. అయితే మధ్య ఆసియాలోనున్న మొత్తం పరిస్థితి ప్రతిబింబమే ఇది. అమెరికా సామ్రాజ్యవాదుల కుట్రలు, అరబ్ అభివృద్ధి నిరోధకుల ద్రోహం ఒక లెబనాన్‌కి మాత్రమే గాక మొత్తం అరబ్ ప్రపంచానికి హాని కలిగిస్తున్నాయి. ఈ పథకాలకు అరబ్ ప్రజానీకం ఎట్లా ప్రతిస్పందిస్తోంది. బాధాకరమైన విషయమేమి టంటే వారింతవరకు చేసింది చాల తక్కువ. అరబ్ దేశమైన లెబనాన్‌ని ఇజ్రాయిల్ ముట్టడిస్తే, దాని ముఖ్య పట్టణాన్ని మూడు నెలల పాటు నాశనం చేస్తే మొత్తం అరబ్ ప్రపంచంలో ఒక్క శక్తివంతమైన ప్రజాప్రదర్శన కూడ ఈ దరుణాలకు వ్యతిరేకంగా జరగలేదు. కనీసం ఇజ్రాయిల్ లోనైనా అటువంటి ప్రదర్శనలు జరిగాయి. కాని అరబ్ ప్రపంచంలో మాత్రం ఎక్కడా జరగలేదు. ఇటువంటి విచిత్ర పరిస్థితిని ఏమని వివరించాలి.

అసలు సమస్య ఆ దేశాల్లో ప్రజలకు వ్యతిరేకంగా సాగుతున్న దమననీతి అని కొందరంటారు. పెట్రో డాలర్ల ప్రభావం వల్ల అని మరికొందరంటారు. వినిమయదారీ తత్వం జనంలోపల గలంపటు కావడం వల్ల అని మరికొందరంటారు. ఇవన్నీ ప్రభావం కలగచేయ కలిగిన ప్రధానమైన అంశాలే. అయినప్పటికీ అసలు సారాంశం అది కాదు. 1979 లో జరిగిన లెబనాన్ కమ్యూనిస్టు పార్టీ 4వ మహాసభ పరిస్థితిని విశ్లేషిస్తూ ఇలా పేర్కొంది: అరబ్ జాతీయ విమోచనోద్యమం సంక్షోభా న్నెదుర్కొంటోంది. ఈ సంక్షోభం అరబ్ దేశాల నాయకత్వాన్ని పట్టి పీడిస్తోంది. అరబ్ ప్రజల్ని కాదు. ఈ సంక్షోభానికి ప్రధానకారణం అరబ్ నాయకత్వపు వర్గ స్వభావమే.

పెట్టీ బూర్జువా వర్గ నాయకత్వం క్రింద ఆయాదేశాలలో వచ్చిన సామాజిక-ఆర్థిక పరివర్తనలు ప్రధాన ఉత్పత్తి సంబంధాల స్వభావాన్ని మార్చలేదు. ఈ సంబంధాలు ఇంకా పెట్టుబడిదారీ సంబంధాలే. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థపై

పరాధీనత తొలగించబడలేదు. మహా అయితే ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక సంబంధాల వ్యవస్థలో ఆ దేశాలు తమ పరిస్థితిని మెరుగు పర్చుకోటానికి ప్రయత్నించాయి. అటువంటి దేశాలలో సామాజిక, ఆర్థిక ప్రగతికి ఆటంకాలెదురవుతూనే ఉన్నాయి. పెట్టుబడిదారీ అభివృద్ధిక్రమం, దాని విస్తృతి వేగంగా పెరిగాయి. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలోని దుగ్మతల ప్రభావం మరింత పెరుగుతోంది. బహుళజాతి కంపెనీలపైన, ముఖ్యంగా అమెరికా కంపెనీల పైన కొత్త రూపాల్లో పరాధీనత పెరిగింది.

కాలం గడుస్తున్న కొద్దీ, పైన పేర్కొన్న వస్తుగత పరిస్థితుల కారణంగా, పెట్టీ బూర్జువా వర్గ ద్వంద్వ స్వభావం కారణంగా ఆయా దేశాల నాయకత్వాలు సామాజిక ప్రయోజనాలకు, జాతీయ ఆకాంక్షలకు దూరమైపోయాయి. కార్మికులు, రైతులు, ఇతర శ్రమజీవుల ప్రయోజనాలతో పాటు పెట్టీ బూర్జువా వర్గంలోని అత్యధికుల ప్రయోజనాల నుండి కూడా ఈ నాయకత్వాలు క్రమంగా దూరమైపోయాయి.

ఈ దేశాలలో అధికారానికి వచ్చిన వారిలో కొద్దిమంది బూర్జువా వర్గంలో కలిసిపోయారు. ప్రభుత్వరంగం ప్రభుత్వ యంత్రాంగంలోని అధికారులను సంపన్నం చేయడానికే తోడ్పడుతోంది. అనేక రకాల ప్రత్యేక హక్కులను సాధించుకోడానికి ఇది వారికొక సాధనంగా ఉంది. ప్రయివేటు సంస్థలు వర్ధిల్లుతున్నాయి. చేతగాని మేనేజుమెంటువల్ల, విచ్ఛిన్న కార్యకలాపాలవల్ల, ఉత్పత్తిలో అరాజకం వల్ల ప్రభుత్వ రంగం క్రమంగా దాని ప్రగతిశీల పాత్రను కోల్పోతోంది. కేవలం పెట్టుబడిదారీ అభివృద్ధినే ప్రోత్సహించడానికి తోడ్పడే రంగంగా ఇది మిగిలిపోతోంది. వ్యవసాయ సంస్కరణలు మధ్యలోనే ఆగిపోయాయి. మధ్య దళారుల పాత్ర పెరుగుతోంది. కార్మికవర్గం, రైతాంగం తదితర శ్రామిక ప్రజల జీవనపరిస్థితులు మెరుగుపడటం కూడ ఆగిపోయింది.

దీనంతటివల్ల మితవాదంవైపు మళ్ళటానికి అవకాశం ఏర్పడుతుంది. ఒక్కోసారి మొత్తం దేశప్రగతిని వెనక్కు మళ్ళించడం జరుగుతోంది. ఒకప్పుడు కూలదోయబడిన వర్గాలు తిరిగి మరోసారి పుంజుకుంటున్నాయి. సామ్రాజ్యవాద యూదు జాత్యహంకార దురాక్రమణకి వ్యతిరేకంగా తీసుకోవలసిన చర్యల్లో లోపానికి అసలు కారణం ఇది. జాతీయ కర్తవ్యాలను వెనక్కు నెటడానికి గల అసలు కారణం ఇదే. తమ సొంత దేశానికి పరిమితం అయిపోయి దానిలో సైతం జాతీ మత మైనారటీ వర్గాలను అణచడం, మతంలోని వివిధ విభాగాల మధ్య విభేదాలను రెచ్చగొట్టడం ఈ నాయకత్వాల పనిగా వుంది. అందుకనే ఈ ప్రభుత్వాలు అరబ్ అభివృద్ధి నిరోధక ప్రభుత్వాలతోను, అమెరికాతోను చేతులు కలుపుతున్నాయి. ఇవి

సోవియట్ యూనియన్ని స్నేహాత్మక సహచరుడుగా భావించడానికి బదులు సామ్రాజ్యవాదులతో ఒప్పందాలు కుదుర్చుకునేటప్పుడు ఆదే బేరాలలో ఒక పావికగా పరిగణిస్తున్నారు. ఒక్కో-సారి అరబ్ సోవియట్ మైత్రిని అపఖ్యాతిపాలు చేయడం కూడ జరుగుతోంది. సోషలిజానికి కట్టుబడి ఉన్నామని ఒక వైపున ప్రకటిస్తూనే సోషలిజానికి వారు అశాస్త్రీయమైన నిర్వచనాలిస్తున్నారు. అంతేగాక తమ దేశాల్లో ప్రజల ఎడల ప్రజాస్వామ్యం ఎడల శత్రువైఖరి అనుసరిస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీలతోను, ఇతర ప్రగతిశీల పార్టీలతోను ఉన్న సంబంధాల్లో వారి డొంగిసలాట ధోరణి మరింత స్పష్టంగా కనిపిస్తుంది. కార్మికవర్గాన్ని, రైతాంగాన్ని, ఇతర శ్రామిక ప్రజానీకాన్ని ఆర్గనైజ్ చేస్తున్న కమ్యూనిస్టు పార్టీల పలుకుబడిని, ప్రభావాన్ని దెబ్బకొట్టడానికి వీరు ప్రయత్నిస్తున్నారు.

కమ్యూనిస్టులు అరబ్ జాతీయ విమోచనోద్యమం ఎదురు దెబ్బలు తింటూ ఉంటే చూస్తూ కూర్చోలేరు. మౌలికమైన మార్పులకోసం సాగుతున్న పోరాటానికి అగ్రగామి దళంగా వ్యవహరించాల్సిన బాధ్యత వారికుంది. అరబ్ కమ్యూనిస్టులమైన మేం ఒక మౌలిక ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సి ఉంది. మేం మా పార్టీల పాత్రను కార్మికవర్గం తన చారిత్రక పాత్ర నిర్వహించేలా చేయగలిగిన స్థాయికి పెంచగలమా ? లేదా అరాచకవాదులు, జాతీయ దురహంకార వాదులు, మత మూఢులు విప్లవప్రక్రియాన్ని విచ్ఛిన్నం చేస్తుంటే చూస్తూ ఊరుకోవడమేనా ?

అగ్రగామి దళంగా మారాలనుకున్న పార్టీ కేవలం మాటల ద్వారా మాత్రమే అలా మారలేదు. ఒక పార్టీ నిర్వహించే నిజమైన పాత్ర పైన ప్రతిదీ ఆధారపడుతుంది. ఆయా ప్రగతిశీల సంఘటనలలో, రాజకీయ సిద్ధాంత పోరాటాల్లో, జాతీయ సామాజిక సమస్యల విషయంలో అది నిర్వహించే పాత్ర పైన ఆధారపడుతుంది. ప్రధాన శత్రువుకు వ్యతిరేకంగా ప్రగతిశీల సంఘటన కార్యకలాపాలు మళ్ళించగలిగినప్పుడు పార్టీ అగ్రగామిదళ శక్తిగా మారుతుంది. అయితే ఈ క్రమంలో ఇతర భాగస్వాముల పాత్రను కుదించాల్సిన అవసరంలేదు. అదే సమయంలో వారిపైన నిరాధారమైన భ్రమలు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. కమ్యూనిస్టు పార్టీ కార్మికవర్గ అగ్రగామి దళంగా దాని స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవాలి. అదే సమయంలో విడివాదానికి లోను కారాదు. అదే విధంగా సహచరులతో నికరమైన మైత్రికోసం ప్రయత్నిస్తూనే వారిపై పరాధీనంగా ఉండే దుస్థితిలో మాత్రం పడరాదు. ప్రజలను తమ పక్షానికి తెచ్చుకోవడమే ప్రధానమైన లక్ష్యం.

మౌలిక సమస్యల ఎడల కమ్యూనిస్టులకూ, నిజమైన విప్లవ శక్తులన్నిటికీ ఒకే అభిప్రాయం ఉంది : దాని చారిత్రక కర్తవ్యం వల్ల, దాని సిద్ధాంతంవల్ల, సమాజంలో దాని స్థానంవల్ల కార్మికవర్గం సామ్రాజ్యవాదంపై పోరాటంలో మిగి

లిన వర్గాలన్నిటికంటె ఎక్కువ ప్రయోజనం కలిగి ఉంది. పాలస్తీనా సమస్యకు న్యాయమయిన పరిష్కారం కోసం అదే అందరికంటె నికరంగా పోరాడుతుంది. ఈ పోరాటంలో కార్మికవర్గం నాయకత్వ పాత్ర నిర్వహించాలి. అయితే ఈ పాత్ర తీర్మానించుకున్నంత మాత్రాన రాదు. ఒక్క దెబ్బలో రాదు. సుదీర్ఘమైన, నికరమైన పోరాటంలో అటువంటి పాత్రను సంపాదించుకోవాలి. అంటే అర్థం ఇతర సామాజిక విభాగాలలో అది కలవకుండా ఒంటరిగా ఉండటం అని అర్థంకాదు.

మా అభిప్రాయంలో, ప్రస్తుత అరబ్ జాతీయ విమోచనోద్యమ నాయకత్వం తాను ప్రకటించుకొన్న జాతీయ కార్యక్రమాన్ని పైతం అమలు జరపగల స్థితిలో లేదు. ఇక సామాజిక రంగంలో తలెత్తే మౌలిక సమస్యల గురించి వేరే చెప్పనక్కర్లేదు. ఇంతకుముందే చెప్పినట్టుగా కార్మికవర్గమే నికరమైన నిజమైన ప్రత్యామ్నాయం అదే సమయంలో ఉన్న వస్తుగత, ఆత్మగత అంశాలను పరిశీలించగా తేలేదేమంటే కార్మికవర్గం ఇప్పుడు తనంతటతానుగా నూతన ప్రజా వెల్లువలకు నాయకత్వం వహించగల పరిస్థితిలో లేదు. జాతీయ విమోచనోద్యమ లక్ష్యాల సాధనకు ఒక ప్రగతిశీల విప్లవ సంఘటన ఏర్పడాల్సిన అవసరం ఉంది. ఈ సంఘటనలో కార్మిక, కర్షక వర్గాల ప్రతినిధులు; గ్రామీణ, పట్టణ పెట్టీబూర్జువావర్గాల ప్రతినిధులు; మధ్య తరహా బూర్జువావర్గ ప్రతినిధులూ, దేశభక్తియుత మేధావులూ ఉంటారు.

కమ్యూనిస్టు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక, ప్రజాతంత్ర వ్యతిరేక నాయకత్వం పోవాలి.

నూతన దశలో నూతన స్వభావం గల నాయకత్వం రూపొందాలి. ఈ సంఘటనలోని భాగస్వామ్య శక్తుల ఉమ్మడి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలి. సంఘటనలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉండాలి. భాగస్వాములకు ఒకరిపై మరొకరికి విశ్వాసం ఉండాలి. ప్రజలను సమీకరించి, సంఘటితం చేసి ఉమ్మడి శత్రువుకి వ్యతిరేకంగా వారు పోరాడేలా చేయడమే సంఘటన ప్రధాన లక్ష్యం. ప్రజల చైతన్యాన్ని పెంచటం ద్వారా వారు వివిధ రాజకీయ నిర్ణయాలలో భాగం పంచుకొనేలా చేయాలి.

ప్రత్యేక అరబ్ దేశాల్లో ఈ సంఘటనలు అంతర్గత సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించాలి. జాతీయ పోరాటానికి ప్రజలను సన్నద్ధం చేయాలి.

మొత్తం అరబ్ ప్రపంచంలో అటువంటి సంఘటన ఏర్పడటం వల్ల లొంగుబాటు వైఖరి, ద్రోహ వైఖరి అసాధ్యం కావాలి. సంపూర్ణ విముక్తి, ప్రగతి, ఐక్యతలకు అవి హామీ కావాలి.

మా ఉద్దేశంలో, ప్రస్తుతం అరబ్ నాయకత్వాన్ని పట్టుకొన్న సంక్షోభానికి పరిష్కారమార్గం యిదే. సామ్రాజ్య వ్యతిరేక సంఘటనను విలోపేతం చేయడానికి, అభివృద్ధి నిరోధక ప్రభుత్వాలపై వత్తిడి తేవడానికి అనువయిన మార్గం యిదే.

దానితోపాటు నేటి సంక్లిష్ట పరిస్థితుల్లో విప్లవ, ప్రగతిశీల శక్తులు ఈ కింది కర్తవ్యాలను నిర్వహించాల్సి ఉంది :

— మొత్తం అరబ్ ప్రపంచం స్థాయిలో ఒక సంయుక్త కార్యాచరణ కార్యక్రమాన్ని రూపొందించటానికి జరుగుతున్న కృషిని కొనసాగించాలి. దాన్ని మరింత తీవ్రతరం చేయాలి. ఆ కార్యక్రమం నిర్వహించాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించటానికి తోడ్పడే సాధనాలను కూడా సూచించాలి. అరబ్ విప్లవకారుల ఐక్యత సాధించడానికి తీసుకోవలసిన చర్యల్ని అది సూచించాలి.

— లెబనాన్‌ని అమెరికా సామ్రాజ్యవాదంనుండి, ఇజ్రాయెల్ యూదు మతహంకారుల నుండి, స్థానిక ఫాసిస్టులనుండి విముక్తి చేయాలి. ఈ మూడు శక్తులు మిగిలిన అరబ్ ప్రపంచాన్నంతటినీ ప్రమాదంలో పడేస్తున్నాయి.

— పాలస్తీనా విప్లవాన్ని సమర్థించడం కోసం అత్యధిక స్థాయిలో ప్రజలను సమీకరించాలి. పాలస్తీనా ప్రజలకు స్వయం నిర్ణయాధికార హక్కు సాధించడం కోసం కృషి చేయాలి. పాలస్తీనా విమోచన సంస్థలో ఐక్యత సాధించడానికి ప్రయత్నించాలి. జోర్డాన్ రథచక్రాలకు పాలస్తీనా విమోచన సంస్థను కట్టివడేసే ప్రయత్నాలను తిరస్కరించాలి.

— సిరియా దేశభక్తియుత వైఖరిని సమర్థించాలి. యిజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా పోరాడుతున్న సిరియాకు అన్నివిధాల సాయం చేయాలి. అమెరికా అండదండలతో పెత్తనం చేస్తున్న ఇజ్రాయెల్ ఆటలు కట్టించడానికి సిరియా, పాలస్తీనా, లెబనాన్ దేశభక్తుల మధ్య ఐక్యత సాధించాలి. ఇందులో ప్రతీ భాగస్వామికి, ప్రతి సభ్యునికీ స్వతంత్ర హక్కుండాలి. అదే సమయంలో ఈ మూడు శక్తుల మధ్య ఐక్య కార్యాచరణ ఉండాలి. "రీగన్ పథకాలను," జోర్డాన్ ప్రత్యామ్నాయాల్ని తిప్పికొట్టాలి.

— దేశ భక్తియుత ఉద్యమాన్ని అభివృద్ధి చేయాలి. వివిధ అరబ్ దేశాల ప్రజాతంత్ర హక్కులకోసం పోరాడుతున్న ప్రజలకు తోడ్పాటునివ్వాలి. అరబ్ అభివృద్ధి నిరోధక పాలక వర్గాలను నిరోధించాలి.

— అరబ్-సోవియట్ సంబంధాల్లో ఒక గుణాత్మకమైన పురోగతిని సాధించాలి. సోవియట్ యూనియన్‌తో సన్నిహిత సంబంధాలను పెంపొందించుకోవాలి.

విప్లవకారులు ముఖ్యంగా కమ్యూనిస్టులు పైన పేర్కొన్న కర్తవ్యాల నిర్వహణలో ప్రధాన బాధ్యత వహించాలి. లెబనాన్‌లో జరుగుతున్న సంఘటనల వల్ల, మొత్తం అరబ్ ప్రపంచానికి ఎదురవుతున్న ప్రమాదంవల్ల ఒక నూతన ప్రజా పోరాటాల వెల్లువ అవసరం ఏర్పడుతోంది. ఈ పోరాటాల వెల్లువను సమర్థించాల్సిన లెబనాన్ దేశభక్తులందరిపైనా ఉంది. మన భూభాగంపై చిందుతున్న నెత్తురు ఇదే కోరుతుంది.

***

శ్రీ శారదామిత్ర అస్తమయం

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సభ్యులు అయిన శ్రీ శారదామిత్ర జనవరి 22 రాత్రి జెకొస్లొవేకియా రాజధాని అయిన ప్రాగ్‌లో మరణించారు.

శ్రీ శారదామిత్ర "వరల్డ్ మార్క్సిస్టు రివ్యూ" మాస పత్రిక సంపాదకవర్గ సభ్యునిగా పనిచేస్తున్నారు. ఆయన మరణ వార్తను కమ్యూనిస్టుపార్టీ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియ చేసింది.

శ్రీ శారదామిత్ర వయసు 59 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె వున్నారు.

శ్రీ శారదామిత్ర మృతిపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది. ఆయన కమ్యూనిస్టుపార్టీకి ఎంతో అండగా వున్నారని, మార్క్సిజం-లెనినిజంలో ఆయన పండితుడని కార్యదర్శివర్గం తెలిపింది.

శ్రీ శారదామిత్ర మృతికి
సి. పి. ఐ. కేంద్ర కార్యదర్శివర్గ సంతాపం

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సభ్యులు, "వరల్డ్ మార్క్సిస్టు రివ్యూ" పత్రిక సంపాదకవర్గ సభ్యులు అయిన శ్రీ శారదామిత్ర మృతిపట్ల పార్టీ కేంద్ర కార్యదర్శివర్గం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది.

కామ్రేడ్ శారదామిత్ర అకాల మరణం పట్ల కార్యదర్శివర్గం తీవ్ర విచారాన్ని, బాధను వ్యక్తం చేసింది.

కామ్రేడ్ శారదామిత్ర పార్టీకి పెద్ద అండ. మార్క్సిజం-లెనినిజంలో ఆయనకు గల మంచి పరిజ్ఞానంవల్ల వరల్డ్ మార్క్సిస్టు రివ్యూ సంపాదకవర్గంలోనే గాక, తనకు సంబంధం ఏర్పడిన సోదర పార్టీల నాయకత్వాలతో కూడా ఆయన మంచిపేరు తెచ్చుకొన్నారు. స్వదేశంలో జరుగుతున్న పరిణామాలను క్షుణ్ణంగా తెలుసుకుంటూ వుండేవారు. భారతదేశంలో జరుగుతున్న మార్పులగూర్చి అవగాహన పెంచుకునేందుకు తరచూ ఇక్కడికి వస్తూండేవారు. దక్షిణ ఆసియా, ముఖ్యంగా బంగ్లాదేశ్, శ్రీలంకలలో పరిణామాలను ఆయన ప్రత్యేకించి అధ్యయనం చేశారు. ఆయన మరణంలో కమ్యూనిస్టుపార్టీ ఒక విలువైన కామ్రేడ్‌నే గాక, అందరి ప్రేమాభిమానాలకు పాత్రుడైన వ్యక్తిని కోల్పోయిందని పార్టీ కార్యదర్శివర్గం ప్రకటన తెలిపింది. ఆయన స్మృతికి కమ్యూనిస్టుపార్టీ జోహార్లు అర్పిస్తోంది. అరుణ పతాకను అవనతం చేస్తోంది.

కామ్రేడ్ మార్గరెట్ మిత్రాకు, వారి ఇరువురు బిడ్డలకూ పార్టీ కార్యదర్శివర్గం హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తోంది.

వారణాసిలో జన్మించిన శారదామిత్ర యువజన సమాఖ్య కార్యకర్తగా రాజకీయ జీవితం ప్రారంభించారు. పార్టీ సభ్యురాలైన ఆయన అక్కయ్య ప్రభావం

...ై ఆయన పార్టీకి దగ్గరైనారు. ఆ తర్వాత కలకత్తాలో విద్యార్థి రాజకీయాలలో, ...సుపరి యువజనోద్యమంలో రాణించారు. ప్రపంచ ప్రజాతంత్ర యువజన సమాఖ్యలో భారత ప్రతినిధిగా పనిచేయటానికి ఆయన విదేశాలకు పంపబడ్డారు. ఆ సంస్థ కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా అనేక సంవత్సరాలు పనిచేశారు. ఆయన సహచరులలో నేడు వివిధ దేశాలలో అగ్రశ్రేణి కమ్యూనిస్టు నాయకులుగా వున్నవారున్నారు వారు: ఎన్రికో బెర్లింగర్ (ఇప్పుడు ఇటలీ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి), వెర్నర్ లాంబెర్జ్ (జి.డి.ఆర్. సోషలిస్టు యూనిటీపార్టీ కార్యదర్శి), మ్యాస్ డెన్నిస్ (ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ అంతర్జాతీయ డిపార్టుమెంటు) తదితరులు.

కామ్రేడ్ శారదామిత్ర స్వదేశం తిరిగి వచ్చాక యువజన రంగంలో పార్టీ కృషిని కొనసాగించారు. అఖిల భారత యువజన సమాఖ్య తొలి ప్రధాన కార్యదర్శి అయినారు. భారత యువత ప్రమోదనాలకు ఎనలేని సేవచేశారు. 1964 లో భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితికి ఎన్నికైనారు. అప్పటినుండి జాతీయ సమితికి తిరిగి ఎన్నిక అవుతూ వచ్చారు.

వరల్డ్ మార్క్సిస్టు రివ్యూ 24 వ వార్షికోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగిన సెమినార్‌కు కామ్రేడ్ శారదామిత్ర సతీసమేతంగా వచ్చారు. కొద్ది రోజుల క్రితమే ప్రాగ్ (జెకొస్లవేకియా రాజధాని) తిరిగి వెళ్ళారు.

***

Printed by E. Nageswara Rao, at Swatantra Art Printers, Vijayawada-4
and Published by him for the Andhra Pradesh Council of C. P. I.
Himayat Nagar, Hyderabad.

90-12-29
54-7-1

COMMUNISM (Telugu Monthly) *Regd. No. H / V 3 / 78*

30-5-23

ప్రకటన

"కమ్యూనిజం", "శాంతి - స్నేహం - సోషలిజం" పాఠకులకు మనవి

పై రెండు మాస పత్రికలను ఇంతవరకు వేరువేరుగా వెలువరిస్తున్నాము. రెండింటినీ మిళితం చేసి ఒకే మాసపత్రికగా తీసుకురావడం మంచిదని భావించాము. 1984 జనవరి నుండి ఈ రెండు పత్రికలు కలిపి ఒక మాసపత్రికగా "కమ్యూనిజం" పేరుతో సుమారు 150 పుటలతో ప్రచురించాలనుకున్నాము ప్రస్తుతం రెండింటికీ కలిపివున్న వెల రు. 1-75 పైసల నుండి కొత్త పత్రిక వెల రు. 1-50 పైసలుగా నిర్ణయించాము. సంవత్సర చందా రు. 15/- వుంటుంది.

"కమ్యూనిజం"కు, "శాంతి-స్నేహం-సోషలిజం"కు వేరువేరుగా ప్రస్తుతం చందాలు చెల్లించినవారందరికీ ఆ చందాలు కొనసాగినంత కాలం ఈ పత్రిక పంపబడుతుంది.

చందాదారులు, చదువరులు మాతో సహకరించి పత్రికను జయప్రదంగా నిర్వహించేందుకు తోడ్పడవలసిందిగా మనవి చేస్తున్నాము.

చందాలు : మేనేజర్, కమ్యూనిజం, చంద్రం బిల్డింగ్స్, విజయవాడ-4 కు పంపండి.

ఆంధ్రప్రదేశ్ సమితి

భారత కమ్యూనిస్టు పార్టీ

Bci

KRSA10 IM135

WORLD MARXIST REVIEW
(Problems of Peace and Socialism)
Theoretical and Information Journal
of the Communist and Workers' Parties

WMR is a unique publication put out collectively by more than 60 Communist and Workers' Parties.

WMR propagates and further elaborates Marxist-Leninist theory in the context of realities of contemporary world development.

WMR provides an opportunity for free exchange of views by Communists on topical, complex and at times controversial problems of the struggle for peace, democracy and socialism.

WMR carries reports on topical issues, including exchange of experience of work by Communists all over the world.

WMR gives a panorama of the socio-political life of different countries and regions, analyses problems of economics, politics and ideology, and elucidates the strategy and tactics of the working people's revolutionary struggle.

WMR has a team of authors such as no other publication has. Among its contributors are leaders of the Communist and Workers' Parties, outstanding scholars and public figures.

WMR IS THE COMMUNISTS' WORD AT THE FIRST HAND.

BC

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KRSA101M135
పుస్తకం పేరు	కమ్యూనిజం
తారీఖు	23 February 2025
ముందు అట్ట	xcs
వెనుక అట్ట	xcs
మొత్తం పేజీలు	153
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	C1, BC1
లేని పేజీలు	NO
తయారు చేసినది	vedavathi
పేజీలు విడదీసినది	vedavathi
స్కాన్ చేసినది	Saranya
పరీక్ష చేసినది	NAVYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good